



# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 213: బుధవారం 1 ఏప్రిల్ 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు32:- వెలరూ/ 9-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్









# చల్లపల్లి ఠాణాలో పేలుడు

- ఐదుగురు పోలీసులకు గాయాలు
- టపాసులను పరిశీలిస్తుండగా ప్రమాదం
- ఎస్సైతో సహా ముగ్గురికి తీవ్ర గాయాలు.. విజయవాడకు తరలింపు
- చల్లపల్లి ఘటనపై కృష్ణా జిల్లా ఎస్పీ వివరణ
- హోం మంత్రి అనిత, ఇంచార్జి మంత్రి దిగ్భ్రాంతి

2





## నేడు పార్లమెంట్ ముందుకు
# అమరావతి బిల్లు

- ఇక శాశ్వత రాజధానిగా అమరావతి
- ఇది తెలుగువారికి ఎంతో గర్వకారణం
- టీడీపీ ఎంపీలు కృష్ణదేవరాయలు, కలిశెట్టి

రాష్ట్ర ప్రజలకు శాశ్వత రాజధానిగా అమరావతి ఉంటుందని లోక్‌సభలో టీడీపీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. అమరావతి తీర్మానం లోక్‌సభ ఆమోదం తరవాత ఇక ప్రజల రాజధానిగా అమరావతి వెలుగొందుతుందని అన్నారు. బుధవారం పార్లమెంట్‌లో అమరావతి చట్టబద్ధత కల్పించే బిల్లును ప్రవేశపెట్టనున్నారని తెలిపారు. ఈ బిల్లు ద్వారా రాజధాని రైతులకి మరింత భరోసా వస్తోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

2

# క్వాంటం హబ్‌గా అమరావతి

## ఏప్రిల్ 14న దేశంలోనే తొలి 'ఓపెన్ క్వాంటం కంప్యూటర్' ప్రారంభం!

- 'మేడ్ ఇన్ అమరావతి' క్వాంటం హార్డ్‌వేర్ లక్ష్యం..
- క్వాంటం అప్లికేషన్లతో ఏపీకే తొలి ప్రయోజనాలు
- 2030 నాటికి ప్రపంచంలోని టాప్-5 క్వాంటం కేంద్రాల్లో ఒకటిగా ఏపీ
- రౌండ్ టేబుల్ సదస్సులో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం




"ఐటీ రంగంలో అప్పట్లో చూపిన చొరవతో హైదరాబాద్‌ను ఎలాగైతే నాలెడ్జ్ ఎకానమీగా మార్చామో, ఇప్పుడు అదే తరహాలో అమరావతిని ప్రపంచ స్థాయి 'క్వాంటం వ్యాలీ'గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సచివాలయంలో మంగళవారం జరిగిన 'క్వాంటం హార్డ్‌వేర్ మాన్యుఫాక్చరింగ్ ఎకోసిస్టమ్' రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 14న దేశంలోనే మొదటి ఓపెన్ క్వాంటం కంప్యూటర్‌ను రాజధానిలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు."

**అమరావతి, మార్చి 31 (మనసులో మాట):** రాజధాని అమరావతిలో ఏర్పాటు చేస్తున్న క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ దేశానికి ఓ నూతన దిశను అందిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. జాతీయ క్వాంటం మిషన్ లక్ష్యాలను తొలిగా అందిపుచ్చుకుని ఏర్పాటు చేసిన అమరావతి క్వాంటం వ్యాలీ దేశానికి ప్రగతి ప్రేరకంగా మారుతుందని అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన అమరావతి క్వాంటం వ్యాలీ క్వాంటం హార్డ్ వేర్ మాన్యుఫాక్చరింగ్ ఎకోసిస్టమ్ పై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు.

మిగతా 2 లో

# నేతన్నలకు 'పవర్' ఫుల్ కానుక

- నేటి నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఉచిత విద్యుత్ అమలు!
- మగ్గాలకు 200, మరమగ్గాలకు 500 యూనిట్లు ఫ్రీ..
- 1.04 లక్షల కుటుంబాలకు లబ్ధి
- ఏడాదికి రూ. 150 కోట్లు వెచ్చించనున్న ప్రభుత్వం..
- ఎన్నికల హామీని నిలబెట్టుకున్న సీఎం

2



2

# జాతీయస్థాయిలో పంచాయతీలకు పురస్కారాలు

- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందనలు

# చంద్రబాబు పట్టుదలతోనే తుంగభద్ర గేట్ల అమరిక

- తుప్పపట్టిన వాటిస్థానంలో కొత్తవి ఏర్పాటు
- కొత్త గేట్లపై మంత్రి పయ్యావుల వెల్లడి



3

# ఇరాన్‌పై అమెరికా భీకర దాడులు

- ఆయుధ నిల్వల డిపోపై దాడి

4





# ఒకేసారి ఐదు లక్షల గ్యాస్ బుకింగ్‌లు

- గ్యాస్, డీజిల్, పెట్రోల్ సరఫరాపై అనేక అసత్య ప్రచారం
- డీలర్లు, ఉన్నతాధికారులతో మంత్రి నాదెండ్ల సమీక్ష
- సోషల్ మీడియా వదంతులను నమ్మొద్దని సూచన

3

## వైసీపీ వలసదారులపట్ల
# అప్రమత్తం

అవసరం కోసం వచ్చే అవకాశవాదులతో జాగ్రత్త

పార్టీలో కష్టపడి పనిచేస్తేనే గుర్తింపు

పార్టీ శ్రేణులకు మంత్రి లోకేశ్ హెచ్చరిక

3



మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక KANCHARLA



# నేడు పార్లమెంట్ ముందుకు అమరావతి బిల్లు

**ఇక శాశ్వత రాజధానిగా అమరావతి**

**ఇది తెలుగువారికి ఎంతో గర్వకారణం**

**టీడీపీ ఎంపీలు కృష్ణదేవరాయలు, కలిశెట్టి**

**న్యూఢిల్లీ, మార్చి 31:** రాష్ట్ర ప్రజలకు శాశ్వత రాజధానిగా అమరావతి ఉంటుందని లోక్‌సభలో టీడీపీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. అమరావతి తీర్మానం లోక్‌సభ ఆమోదం తరవాత ఇక ప్రజల రాజధానిగా అమరావతి వెలుగొందుతుందని అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. బుధవారం పార్లమెంట్‌లో అమరావతి చట్టబద్ధత కల్పించే బిల్లును ప్రవేశపెట్టనున్నారని తెలిపారు. ఈ బిల్లు ద్వారా రాజధాని రైతులకి మరింత భరోసా వస్తోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రైతులు నమ్మకంతోనే.. రాజధానికి భూములు ఇచ్చారన్నారు. రాష్ట్రంలోని పరిస్థితులను కేంద్రం అర్థం చేసుకుందని చెప్పారు. గత జగన్ ప్రభుత్వం రాజధానిని అడ్డుకోవాలని చూసిందని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి రాజధానికి 30 వేల ఎకరాలని.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన మాట మార్చారని గుర్తు చేశారు. వైఎస్ జగన్ ఇప్పుడు అసెంబ్లీకి వచ్చినా? రాకున్నా రాష్ట్ర ప్రజలు పట్టించుకోరని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు పేర్కొన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలకు రాజధానిపై అసలు స్పష్టత లేదని విమర్శించారు. రాజధాని అమరావతికి తాము వ్యతిరేకం కాదని వైసీపీకి చెందిన సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పిన విషయాన్ని ఎంపీ లావు గుర్తు చేశారు. వైసీపీ నేతలు ఒక్కొక్కరు ఒక్కో విధంగా రాజధానిపై మాట్లాడుతున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు రైతులకు మాట ఇచ్చారని.. ఇప్పుడు దానిని నిలబెట్టుకున్నారని వివరించారు. ఏపీ పునర్విభజన చట్టంపై తాను పార్లమెంట్‌లో ఇప్పటి వరకు 20 సార్లకు పైగా మాట్లాడానని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు గుర్తు చేశారు. లోక్ సభకు రాజధాని అమరావతి బిల్లు రాబోతుందని.. ఇది ఒక ఆంధ్రుడిగా తనకు గర్వంగా ఉందని విజయనగరం ఎంపీ కె. అప్పలనాయుడు తెలిపారు. అమరావతి రాజధానిగా ఉండాలని 30 వేల ఎకరాల భూములను రైతులు ఇచ్చారని వివరించారు. 2014లో సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు ఇస్తే రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారని చెప్పారు. దేశంలో ఎక్కడ ఇలా జరగలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భూసేకరణ చంద్రబాబు నాయుడు హయాంలోనే జరిగిందని.. రాజధాని సైతం వారి హయంలోనే గుర్తిస్తున్నారని ఎంపీ అప్పలనాయుడు వివరించారు. అమరావతి రాజధాని నిర్మాణంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఎన్నో కుట్రలు చేశారని విమర్శించారు. వైసీపీ నేతలు సైతం రాజధాని నిర్మాణం జరగకుండా అడ్డుకున్నారని పేర్కొన్నారు. ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఇది చెంపపెట్టు అన్నారు. రాజధాని అమరావతిపై జగన్ తన వక్రబుద్ధి చూపించారని చెప్పారు. అమరావతి బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపిందన్నారు. ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి రూపుదిద్దుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడి దార్శనికత అందరికీ తెలుసునన్నారు. అమరావతి కోసం ప్రాణత్యాగం చేసిన రైతులకు ఈ సందర్భంగా పాదాభివందనం చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎంపి అప్పలనాయుడు చెప్పారు.

# జాతీయస్థాయిలో పంచాయతీలకు పురస్కారాలు

**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందనలు**



**అమరావతి, మార్చి 31:** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ మరోసారి జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచింది. వరుసగా రెండో ఏడాది దీనదయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ జాతీయ పురస్కారాలకు ఎంపిక కావడం రాష్ట్రానికి గర్వకారణమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆనందం వ్యక్తం చేశారు.. ఈ విజయాలు గ్రామీణాభివృద్ధి దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలకు స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించిన పంచాయతీగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలంలోని బొక్కసం పాలెం జాతీయ స్థాయిలో ప్రథమ స్థానాన్ని దక్కించుకోవడం విశేషమని పవన్ అన్నారు. అదేవిధంగా సుపరిపాలన విభాగంలో విశాఖపట్నం జిల్లా శృంగవరం గ్రామ పంచాయతీ మొదటి స్థానంలో నిలవడం అభినందనీయమని తెలిపారు. గ్రామ స్థాయిలో పేదరిక నిర్మూలన, జీవనోపాధి మెరుగుదల అంశాల్లో వైఎస్ఆర్ కడప జిల్లా చెమ్ముళ్లపల్లి గ్రామం జాతీయ స్థాయిలో రెండో స్థానం సాధించగా, మౌలిక సదుపాయాల కల్పనలో స్వయం సమృద్ధి సాధించిన పంచాయతీల్లో ప్రకాశం జిల్లా గుండమల గ్రామ పంచాయతీ మూడో స్థానంలో నిలిచింది. ఇక, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గ పరిధిలోని కుప్పం మండలం జాతీయ స్థాయిలో మూడో అత్యుత్తమ మండలంగా ఎంపిక కావడం ప్రత్యేకంగా నిలిచింది. గత ఏడాది కూడా పంచాయతీరాజ్ శాఖ వివిధ విభాగాల్లో నాలుగు అవార్డులు గెలుచుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ విజయాలకు కారణమైన గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, అధికారులు అందరికీ పవన్ కల్యాణ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. గ్రామీణాభివృద్ధికి తమ కృషిని గుర్తించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్‌కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అవార్డులు తమపై మరింత బాధ్యతను మోపాయని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# క్వాంటం హబ్‌గా అమరావతి

మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమానికి నేషనల్ క్వాంటం మిషన్ డైరెక్టర్ జేబీవీ రెడ్డి, స్టేట్ క్వాంటం మిషన్ డైరెక్టర్ సీవీ శ్రీధర్, ఐబీఎం డైరెక్టర్ అమిత్ సింఘీ, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సీడాక్, సీడాట్, డీఆర్ డీఓ, నేవల్ సైన్స్ టెక్నాలాజికల్ లేబొరేటరీ, బార్క్ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. క్యూబిట్ ఫోర్స్, క్యూబీట్స్, క్వాంటం ఏఐ గ్లోబల్, క్యూపిఐ ఏఐ, ఆటోమియోనిక్స్ , తిరుపతి ఐఐటీ ప్రొఫెసర్ సత్యనారాయణ హాజరయ్యారు. మద్రాస్ ఐఐటీ ప్రొఫెసర్ కామకోటి వర్చువల్ గా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి క్వాంటం కంప్యూటర్ పరికరాల తయారీ కంపెనీలు, క్రయోజనిక్స్, ఫోటోనిక్స్, పవర్ ఎలక్ట్రానిక్స్ కంపెనీల ప్రతినిధులు సైతం హాజరయ్యారు. వారిని ఉద్దేశించి సీఎం ప్రసంగిస్తూ.. రెండేళ్లలో దేశీయంగా క్వాంటం కంప్యూటింగ్ పరికరాల ఉత్పత్తి దిశగా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. త్వరలో సిద్ధం కానున్న ఏక్యూవీ నుంచి క్వాంటం కంప్యూటింగ్ పరికరాలు, ఇతర హార్డ్ వేర్ ఉత్పత్తి, అల్గారిథమ్స్ రూపకల్పన వంటివి చేపట్టాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. 2030 నాటికి ప్రపంచ వ్యాప్తంగా 5 గ్లోబల్ క్వాంటం హబ్స్ లో ఒకటిగా ఏపీని తీర్చిదిద్దేలా కార్యాచరణ చేపట్టాలని రౌండ్ టేబుల్ సమావేశంలో అభిప్రాయం వ్యక్తం అయ్యింది. అమరావతి క్వాంటం వ్యాలీలో దీనికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు హార్డ్ వేర్, ఎకోసిస్టం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. బయోఫౌండ్రీ సహా వివిధ స్టార్టప్ ల సహకారంతో డిజైన్లు, ఆవిష్కరణలు, పరిశోధన చేపట్టాలని సమావేశంలో చర్చించారు. మేడ్ ఇన్ అమరావతి క్వాంటం కంప్యూటర్ పరికరాల ఉత్పత్తికి విస్తృత ప్రయత్నాలు చేయాలని సూచించారు. దేశంలో తొలి క్వాంటం కంప్యూటింగ్ పాలసీ కలిగిన రాష్ట్రంగా ఏపీ ఇప్పటికే క్వాంటం టెక్నాలజీ ప్రయాణాన్ని ప్రారంభించిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విజయవాడలోని మేధా టవర్స్ లో ఇప్పటికే తాత్కాలికంగా క్వాంటం కంప్యూటింగ్ మిషన్ కార్యాలయం కార్యకలాపాలు ప్రారంభం అయ్యాయని వివరించారు.



**ఏపీకే క్వాంటం తొలి ప్రయోజనాలు**

మూడు దశాబ్దాల క్రితం ఐటీని, ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్ టెక్నాలజీని ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్ గా అందిపుచ్చుకుంటున్నామని ముఖ్యమంత్రి వివరించారు. గతంలో ఐటీలో నిపుణుల్ని తయారుచేయడానికి ఇంజనీరింగ్ కాలేజీలు, ట్రిపుల్ ఐటీలను కూడా రాష్ట్రంలో ఏర్పాటు చేసుకున్నామని... ఇప్పుడు క్వాంటం టెక్నాలజీని అందిపుచ్చుకునేలా నిపుణులకు శిక్షణ ఇస్తున్నామని వివరించారు. వైసర్, ఐబీఎం లాంటి సంస్థల సహకారంతో యువతకు క్వాంటంలో నైపుణ్యాలు పెంచుతున్నామన్నారు. అవేర్ ద్వారా రియల్ టైమ్ డేటా సేకరించటంతో పాటు రియల్ టైమ్ లో నిర్ణయాలు జరిగేలా చర్యలు చేపట్టామన్నారు. ఏఐ డాక్టర్, ఏఐ ట్యూటర్, ఏఐ అగ్రానమిస్ట్ లాంటి సేవలు పౌరులకు అందాల్సి ఉ ందన్నారు. ఆధునిక టెక్నాలజీలను తొలిగా అందిపుచ్చుకున్న వారికే ఎప్పుడూ ప్రయోజనాలు దక్కుతాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఐటీ ద్వారా హైదరాబాద్ నాలెడ్జి ఎకానమీగా మారిందని తద్వారా సేవల రంగం పెరిగి దేశానికి ప్రయోజనం కలుగుతోందన్నారు. భవిష్యత్తు అంతా ఇక క్వాంటం కంప్యూటింగ్‌దేనని జాతీయ క్వాంటం మిషన్ లక్ష్యానికి అనుగుణంగా ఏక్యూవీని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్అండ్ టీ సహకారంతో దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ ఏపీలో ఏర్పాటు అవుతోందని సీఎం వివరించారు. రాజధాని అమరావతిలో క్వాంటం వ్యాలీలో నిర్మిస్తున్న 8 టవర్లలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌తో పాటు ఆవిష్కరణలు, పరిశోధనలతో పాటు స్టార్టప్‌లకు కూడా అవకాశం కల్పిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. క్వాంటం హార్డ్ వేర్ దిగుమతి కాకుండా ఇక్కడే తయారు చేసుకోవాలన్న లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలియచేశారు. క్వాంటం పరికరాలు, టెక్నాలజీ, క్రయోజనిక్స్, అల్గారిథమ్స్ ఇలా మనమే తయారు చేసుకునేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీతో అమరావతి ఇక భవిష్యత్ నగరంగా అత్యుత్తమ లివబుల్ సిటీగా మారుతుందన్నారు. దీనికి అవసరమైన టెక్నాలజీని, భాగస్వామ్యాన్ని అందించాలని జాతీయ క్వాంటం మిషన్ ను ముఖ్యమంత్రి కోరారు.

**ఏప్రిల్ 14న అందుబాటులోకి..**

దేశంలోనే తొలి ఓపెన్ క్వాంటం కంప్యూటర్ అమరావతిలో ఏప్రిల్ 14 తేదీ నుంచి అందరికీ అందుబాటులోకి తీసుకురానున్నట్టు క్యూబిట్ ఫోర్స్ సంస్థ డైరెక్టర్ వెంకట్ సుబ్రమణ్యన్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ సతీష్ కుమార్ ముఖ్యమంత్రికి వివరించారు. విద్యార్థులు, పరిశోధకులకు ఈ క్వాంటం కంప్యూటర్ టెస్టింగ్ కోసం సిద్ధంగా ఉంటుందని తెలిపారు. క్వాంటం ఎకోసిస్టమ్ కు అనువుగా టెస్ట్ బెడ్స్, సర్టిఫికేషన్ లాంటివి ఉండాలని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సీడాక్ ఈడీ సుదర్శన్ వివరించారు. క్వాంటం సిమ్యులేటర్స్ తో పాటు బయోసెన్సార్స్, మినరల్ సెన్సార్స్, లేజర్ అప్లికేషన్స్ అమరావతి క్వాంటం వ్యాలీలో అందించేందుకు సిద్ధమని వివిధ క్వాంటం కంప్యూటింగ్ సంస్థలు ముఖ్యమంత్రికి తెలియచేశాయి. జాతీయ క్వాంటం మిషన్ లక్ష్యాలను అందిపుచ్చుకోవటంలో ఏపీ అగ్రస్థానంలో ఉందని ఎన్ క్యూఎం మిషన్ డైరెక్టర్ జేబీవీ రెడ్డి ముఖ్యమంత్రికి తెలిపారు. మొత్తంగా 30కి పైగా క్వాంటం కంప్యూటింగ్ పరికరాల తయారీ కంపెనీలు ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరయ్యాయి. 15 కంపెనీలతో ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకుంది. విజయవాడలోని మేధా టవర్స్ లో 7 సంస్థలు ఇప్పటికే తమ కార్యకలాపాలను ప్రారంభించాయి.

# నేతన్నలకు 'పవర్' ఫుల్ కానుక

- నేటి నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఉచిత విద్యుత్ అమలు!
- మగ్గాలకు 200, మరమగ్గాలకు 500 యూనిట్లు ఫ్రీ..
- 1.04 లక్షల కుటుంబాలకు లబ్ధి
- ఏడాదికి రూ. 150 కోట్లు వెచ్చించనున్న ప్రభుత్వం..
- ఎన్నికల హామీని నిలబెట్టుకున్న సీఎం



**అమరావతి, మార్చి 31 (మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చేనేత వర్గాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు, బుధవారం ఏప్రిల్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా చేనేతలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ చారిత్రాత్మక నిర్ణయం ద్వారా లక్షలాది మంది చేనేత కళాకారుల కుటుంబాల్లో ఆర్థిక స్థిరత్వం చేకూరుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ పథకం కింద సాధారణ చేనేత మగ్గాలకు నెలకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్ లేదా మరమగ్గాలకు నెలకు 500 యూనిట్ల వరకు విద్యుత్తును ప్రభుత్వం ఉచితంగా అందిస్తుంది. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా సుమారు 93,000 చేనేత కుటుంబాలు, 11,488 పవర్ లూమ్ యూనిట్లు ప్రత్యక్షంగా ప్రయోజనం పొందుతాయి. ఈ రాయితీ ద్వారా ఒక్కో చేనేత కార్మికుడి కుటుంబానికి ఏడాదికి రూ. 8,640 వరకు, పవర్ లూమ్ యూనిట్లకు ఏడాదికి రూ. 21,600 వరకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుంది. ఇందుకోసం ప్రభుత్వం ఏటా రూ. 150 కోట్ల భారాన్ని భరించనుంది. గత ప్రభుత్వ హయాంలో సంక్షోభంలో ఉన్న చేనేత రంగాన్ని గట్టెక్కించేందుకు ప్రభుత్వం అనేక కీలక సంస్కరణలు చేపట్టింది. అందులో భాగంగానే చేనేత కార్మికుల పెన్షన్‌ను రూ. 4 వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అలాగే కొత్త యంత్రాల కొనుగోలుపై 90 శాతం రాయితీని అందిస్తూ నేతన్నల పనిముట్ల ఆధునీకరణకు ప్రాధాన్యతనిస్తోంది. నూలు వంటి ముడి సరుకులపై 15 శాతం రాయితీ కల్పిస్తూ నాణ్యమైన సరఫరాకు చర్యలు చేపట్టింది. నేతన్నల ఉత్పత్తులను నేరుగా విక్రయించేలా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి సంస్థల ద్వారా ఈ-కామర్స్ మార్కెటింగ్ సౌకర్యం కల్పించింది. చిన్న క్లస్టర్ల అభివృద్ధి కోసం ఇప్పటికే రూ. 10.44 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం, తాజాగా ఉచిత విద్యుత్ అమలుతో చేనేత వృత్తికి పెద్దపీట వేసింది. విద్యుత్ ఛార్జీల భారం తగ్గడం వల్ల నేతన్నల పనితీరు మెరుగుపడటమే కాకుండా వారి జీవన ప్రమాణాలు పెరుగుతాయని అధికారులు వెల్లడించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం నేతన్నల పక్షాన నిలిచింది.

# చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో పేలుడు

- ఐదుగురు పోలీసులకు గాయాలు
- సీజ్ చేసిన టపాసులను పరిశీలిస్తుండగా ప్రమాదం
- ఎస్సైతో సహా ముగ్గురికి తీవ్ర గాయాలు.. విజయవాడకు తరలింపు
- చల్లపల్లి ఘటనపై కృష్ణా ఎస్పీ వివరణ
- హోం మంత్రి అనిత, ఇంచార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ దిగ్భ్రాంతి

**చల్లపల్లి, మార్చి 31 (మనసులో మాట):** కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఉదయం ఒక్కసారిగా పేలుడు సంభవించడంతో తీవ్ర కలకలం రేగింది. గత ఏడాది అక్టోబరులో అక్రమ నిల్వలపై దాడులు చేసి స్వాధీనం చేసుకున్న టపాసులను, కోర్టు ఆదేశాల మేరకు తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఎస్సై సహా ఐదుగురు పోలీసు సిబ్బంది గాయపడగా, ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. కృష్ణా జిల్లా ఎస్పీ వీ విద్యాసాగర్ నాయుడు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. వివరాల్లోకి వెళితే.. సీజ్ చేసిన టపాసులను స్టేషన్ ఆవరణలో భద్రపరిచారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం వాటిని బుధవారం కోర్టులో ప్రవేశపెట్టేందుకు కోర్టు కానిస్టేబుల్ అబ్దుల్లా, డ్రైవర్ నాగరాజు బయటకు తీస్తుండగా ప్రమాదవశాత్తు పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి గాజు ముక్కలు శరీరంలోకి దిగడంతో కానిస్టేబుల్ అబ్దుల్లా తీవ్రంగా గాయపడ్డారు. డ్రైవర్ నాగరాజుకు కంటి వద్ద గాయాలయ్యాయి. వీరిద్దరితో పాటు ఎస్సై దుర్గాంజనేయులకు కూడా తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, కానిస్టేబుల్ పార్వతి స్వల్ప గాయాలతో చల్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సీజ్ చేసిన టపాసులను కోర్టులో సబ్మిట్ చేసే క్రమంలో కోర్టు కానిస్టేబుల్ అబ్దుల్లా, డ్రైవర్ నాగరాజుకు తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. అదేవిధంగా ఎస్ఐ దుర్గాంజనేయులుకు స్వల్ప గాయాలు కాగా, ముగ్గురిని విజయవాడ ఆసుపత్రికి తరలించామని తెలిపారు. చల్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కానిస్టేబుల్ పార్వతీ, హెడ్ కానిస్టేబుల్ తేజ చికిత్స పొందుతున్నారని, వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని తెలిపారు.

**స్పందించిన ప్రభుత్వం**

ఈ ఘటనపై రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్ర విచారం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు ఆరా తీశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. జిల్లా ఇంచార్జి మంత్రి



వాసంశెట్టి సుభాష్ కూడా ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీస్ స్టేషన్లలో భద్రతా ప్రమాణాలు పాటించాలని, సీజ్ చేసిన పేలుడు పదార్థాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా అదుపులో ఉ ందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎస్పీ స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించాలని ఆదేశించారు. ప్రజల్లో ఎలాంటి భయం అవసరం లేదని, పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని స్పష్టం చేశారు.



# గ్రామంలో డయేరియా వ్యాప్తి

## మాంసం దుకాణాల బంద్

**విజయవాడ, మార్చి 31:** నందిగామ మున్సిపాలిటీ పరిధిలోని చందాపురం గ్రామంలో డయేరియా వ్యాధి ప్రబలుతోంది. పలువురు ఆస్పత్రి పాలయ్యారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని ప్రజలకు అధికారులు సూచించారు. దీంతో ముందు జాగ్రత్తగా మాంసం దుకాణాలను బంద్ పెట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు వారంరోజుల పాటు మాంసం విక్రయాలు నిలిచిపోనున్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని చందాపురం గ్రామంలో డయేరియా వ్యాధి ప్రబలుతుండటంతో అధికారులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మాంసం విక్రయాలపై తాత్కాలిక నిషేధం విధించారు. నందిగామ పురపాలక సంఘం పరిధిలోని అన్ని హోటల్స్, చికెన్ షాపులు, కర్రీ పాయింట్లలో మాంసం విక్రయాలపై నిషేధం విధించారు. కోడి, మేక, గొర్రె, చేపల అమ్మకాలను పూర్తిగా నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఏప్రిల్ 8 వరకు ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని మున్సిపాలిటీ అధికారులు స్పష్టం చేశారు. నందిగామలో డయేరియా కారణంగా జ్వరాలు, విరేచనాలతో చాలా మంది ఆస్పత్రిలో చేరారు. మరికొందరికి ఇళ్ల వద్దే చికిత్స అందజేస్తున్నారు వైద్యులు. డయేరియా ప్రబలడంతో అప్రమత్తమైన మున్సిపాలిటీ అధికారులు మాంసం విక్రయాలపై నిషేధం విధించారు.

# ఒంటిమిట్టలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

**ఒంటిమిట్ట, మార్చి 31:** ఒంటిమిట్టలోని ప్రసిద్ధ కోదండరామ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఏప్రిల్ 1 బుధవారం రాత్రి ఒంటిమిట్ట సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ మహోత్సవానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు హాజరవుతారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సీఎం దంపతులు సమర్పించనున్నారు. కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం, పురవీధులు రంగురంగుల దీపాలు, ప్రకాశవంతమైన ప్రదర్శన బోర్డులతో అలంకరించారు. భక్తుల సౌకర్యార్థం తగిన ఏర్పాట్లు చేయడంతో పాటు, పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. మార్చి 26న అంకురార్పణతో ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఏప్రిల్ 5 వరకు వైభవంగా జరగనున్నాయి. బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శనం చేసుకుంటున్నారు. మంగళవారం ఉదయం మోహిని అలంకారంలో కోదండరాముడు భక్తులకు దర్శనమిస్తున్నాడు. ఇవాళ రాత్రి గరుడ వాహనంపై ఒంటిమిట్ట పురవీధుల్లో స్వామి వారి ఊరేగింపు నిర్వహించనున్నారు.

# కర్నాటకలోని తుంగభద్ర డ్యామ్ గేట్ల బిగింపు

## పనులను పరిశీలించిన మంత్రి పయ్యావులు

**బళ్లారి, మార్చి 31:** కర్నాటకలోని తుంగభద్ర డ్యామ్ గేట్ల బిగింపు పనులను ఎపి మంత్రి పయ్యావుల కేశవ్ మంగళవారం పరిశీలించారు. డ్యామ్ సైట్ నుంచి సిఎం చంద్రబాబుకు ఫోన్ చేసి.. కొత్త గేట్లు అమరుస్తున్న పనులను వివరించారు. గేట్ల బిగింపు పక్రియ పూర్తయ్యేందుకు ఇంకా ఎన్ని రోజుల సమయం పడుతుందని ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఏప్రిల్ నెలాఖరుకు పనులు పూర్తికానున్నట్లు పయ్యావుల చెప్పారు. ఎపి ప్రభుత్వం చొరవతో కర్నాటక కూడా త్వరితగతిన పనులు చేపట్టిందని తెలిపారు. గేట్ల బిగింపు పక్రియ పనులు పూర్తయితే కర్నూలు, అనంతపురం జిల్లాలకు ప్రయోజనం చేకూరుతుందని సిఎం చంద్రబాబు అన్నారు. సీమ జిల్లాలకు మేలు కలిగేలా నిధులు కేటాయింపుపై ముఖ్యమంత్రికి పయ్యావుల ధన్యవాదాలు తెలిపారు.

# పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

**నెల్లూరు, మార్చి 31:** శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో గూడ్స రైలు పట్టాలు తప్పింది. వెంకటాచలం-మనుబోలు మధ్య కొమ్మలపూడి జంక్షన్ వద్ద ఈ ఘటన జరిగింది. గూడ్స్ రైలుకు ఉన్న పాల ట్యాంకర్ ట్రాక్‌పై అడ్డంగా పడిపోయింది. దీంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. విజయవాడ నుంచి తిరుపతికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

# మహావీరుడికి జగన్ నివాళి

**గుంటూరు, మార్చి 31:** వైసిపి కేంద్ర కార్యాలయంలో మహావీర్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. భగవాన్ మహావీర్ చిత్రపటానికి వైసిపి అధినేత జగన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆర్కే రోజా, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, వైసిపి ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి, జైన్ వెల్ఫేర్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మనోజ్ కొఠారి, కుందన్ గాంధీ , ప్రవీణ్ ఫొలాముతా , ప్రవీణ్ కుమార్ జైన్, మనోజ్ జైన్ తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు పట్టుదలతోనే తుంగభద్ర గేట్లు

- తుప్పపట్టిన వాటిస్థానంలో కొత్తవి ఏర్పాటు
- కొత్త గేట్లపై మంత్రి పయ్యావుల వెల్లడి





**అమరావతి, మార్చి 31:** తుంగభద్ర డ్యామ్ గేట్ కొట్టుకుపోతే కళ్లలో నీళ్లు వచ్చాయని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. డ్యామ్ వద్ద నుంచి మీడియాతో మాట్లాడుతూ.. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తే.. రైతుల ప్రయోజనాలు కాపాడాలని ఆదేశించారని తెలిపారు. గేట్లు మొత్తం తుప్పుపట్టాయని.. చేత్తో ముట్టుకుంటే విరిగిపోతున్నాయని అన్నారు. రైతుల ప్రయోజనాలు కాపాడటం కోసం కొత్త గేట్లను అమర్చేందుకు గో ఆల్ అవుట్ అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు వెళ్లాలని సూచించారన్నారు. తుంగభద్ర డ్యామ్ గేట్లు ఉన్నంత పొడవు దేశంలో మరో ప్రాజెక్టుకు లేవన్నారు. ఒక్క సీజన్‌లో రైతుల ప్రయోజనాల కోసం ఇప్పటికే 18 కొత్త గేట్లు అమర్చామని చెప్పారు. భేషజాలకు పోకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు.. కర్ణాటకకు వచ్చి సీఎం సిద్ధరామయ్యతో కాలువ ఆధునీకరణపై చర్చలు జరిపారన్నారు. రైతుల ప్రయోజనాలు శాశ్వతమని.. అందుకే తుంగభద్ర డ్యామ్ గేట్లతో పాటు చైన్‌లను మార్చుతున్నామని చెప్పారు. ఇప్పటికే 18 గేట్లను అమర్చామని.. మొత్తం 33 గేట్లను అమర్చి కాలువ మీద ఉండే రైతులకు నమ్మకం కలిగిస్తామని అన్నారు. అనంతపురం జిల్లా ప్రజల రుణం తీర్చుకోవడానికి అనునిత్యం పని చేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన గో ఆల్ అవుట్ స్ఫూర్తితోనే గేట్లను అమర్చగలిగామని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. తుంగభద్ర రిజర్వాయర్ చరిత్రలో ఇది అద్భుత ఘట్టమని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అన్నారు. పాత తుప్పుపట్టిన గేట్ల స్థానంలో కొత్త గేట్లను అమర్చడం అనేది కాస్త కష్ట సాధ్యమైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సారథ్యంలో పూర్తి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో విపక్షం విషపక్షంలా మారిందని.. రాయలసీమ పట్ల చిత్తశుద్ధితో టీడీపీ పనిచేస్తుందని స్పష్టం చేశారు. రాయలసీమకు ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు 20 నెలల్లో 8 వేల కోట్ల రూపాయలు రాయలసీమ ప్రాజెక్టులకు ఖర్చు చేశామని కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. తుంగభద్ర డ్యామ్‌లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న గేట్లను మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు మంగళవారం పరిశీలించారు. తుంగభద్ర డ్యామ్ సైట్ నుంచి సీఎం చంద్రబాబుకు మంత్రి ఫోన్ చేశారు. డ్యాం సైట్ నుంచే కొత్త గేట్లు అమర్చేందుకు జరుగుతున్న పనులను సీఎంకు ఆర్థిక మంత్రి వివరించారు. గేట్ల బిగింపు పక్రియ పూర్తి కావడానికి ఇంకా ఎన్ని రోజుల సమయం పడుతుందని మంత్రి పయ్యావులను సీఎం అడిగారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి తుంగభద్ర గేట్ల బిగింపు పనులు పూర్తి కానున్నట్లు మంత్రి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవతో కర్ణాటక ప్రభుత్వం కూడా త్వరితగతిన పనులు చేపట్టిందని సీఎంకు పయ్యావుల కేశవ్ వివరించారు. గేట్ల బిగింపు పనులు పూర్తయితే కర్నూలు, అనంతపురం జిల్లాకు మేలు జరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. సీమ జిల్లాలకు మేలు కలిగేలా తుంగభద్ర గేట్ల బిగింపునకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించినందుకు సీఎంకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ధన్యవాదాలు తెలిపారు.

# వైసీపీ వలసదారులపట్ల అప్రమత్తం

- అవసరం కోసం వచ్చే అవకాశవాదులతో జాగ్రత్త
- పార్టీలో కష్టపడి పనిచేస్తేనే గుర్తింపు
- పార్టీ శ్రేణులకు మంత్రి లోకేశ్ హెచ్చరిక



**అమరావతి, మార్చి 31:** వైసీపీ నుంచి తెలుగుదేశంలోకి వచ్చే వలసదారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పార్టీ నేతలకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నామని.. అవసరం కోసం వచ్చే అవకాశవాదులు పార్టీలో కొనసాగుతారనే గ్యారంటీ లేదన్నారు. కష్ట సమయంలోనూ పార్టీని అంటిపెట్టుకుని ఉన్న కార్యకర్తలకే ప్రాధాన్యం ఉండాలని పేర్కొన్నారు. వైసీపీ నుంచి వచ్చే వారిని చేర్చుకునే విషయంలో ఆచితూచి వ్యవహరిస్తూ.. చర్చించి నిర్ణయం తీసుకోవాలని పార్టీ నేతలకు సూచించారు. మంగళవారం అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలతో మంత్రి నారా లోకేశ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా రావొచ్చు.. అందుకనుగుణంగా శ్రేణుల్ని సిద్ధం చేయాల్సి ఉందన్నారు. యాక్టీవ్ కావాలంటూ జిల్లా పార్టీ అధ్యక్షులకు సూచించారు. యూనిట్, బూత్‌లను బలోపేతం చేయాలని వారికి దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలతో సమావేశాలు నిర్వహిస్తూ కష్టపడే పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. పార్టీనే సుప్రీమ్ అనేది ఎమ్మెల్యేలకు సైతం స్పష్టం కావాలన్నారు. వైసీపీ అహంకార ధోరణి వల్ల 151 సీట్లు 11 అయ్యాయని పేర్కొన్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలు ఓర్పు, సహనంతో వ్యవహరించాలని సూచించారు. ప్రతి బూత్‌కు వెళ్లడం ద్వారా 1985 తర్వాత మంగళగిరి నియోజకవర్గంలో పార్టీ విజయం సాధించిందని వివరించారు. రెవెన్యూ విషయాల్లో ఎమ్మెల్యేల జోక్యం ఎంత మాత్రం ఉండకూడదని వివరించారు. ఇసుక, గ్రావెల్ అక్రమ రవాణాలు, పెట్టుబడిదారుల్ని బెదిరించే వ్యవహారాల్లో ఎమ్మెల్యేల పాత్ర ఉంటే పార్టీ ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించదని కుండబద్దలు కొట్టారు. పార్టీ బీ ఫామ్ ఇస్తేనే వాళ్లు మళ్లీ ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తారనే విషయం గుర్తుంచుకోవాలంటూ వారికి సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల పట్ల ప్రజల్లో సానుకూలత ఉన్నప్పుడు, ఒకరిద్దరు ఎమ్మెల్యేలు తీరు పార్టీకి నష్టం చేసేలా ఉంటే ఉపేక్షించేందుకు అధినేత సీఎం చంద్రబాబు సిద్ధంగా లేరని లోకేశ్ తెలిపారు. పెండింగ్ నామినేటెడ్ పదవులన్నీ ప్రాధాన్యత క్రమంలో త్వరగా పూర్తి చేయాలన్నారు. కష్టపడే కార్యకర్తలకు పార్టీలో ఖచ్చితంగా గుర్తింపు ఉండాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, సమన్వయకర్తలు భూమిరెడ్డి, బీదా రవిచంద్ర, సుజయ్ కృష్ణ రంగారావు, దామచర్ల సత్య, దీపక్ రెడ్డి, పెళ్లకూరు శ్రీనివాసరెడ్డి, వేపాడ చిరంజీవి రావు తదితరులు పాల్గొన్నారు. ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్‌లకు మంత్రి లోకేశ్ దిశానిర్దేశర చేశారు. ఒక వ్యవస్థలా టీడీపీని తీర్చిదిద్దుదామన్నారు. వినే నాయకుడు చంద్రబాబు ఉండటం మన అదృష్టమని చెప్పారు. మీరంతా తెలుగుదేశం పార్టీ భవిష్యత్ నాయకులని అభివర్ణించారు. తెలుగుదేశం పార్టీ యూనివర్సిటీ లాంటిదని అభివర్ణించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, రెండో ముఖ్యమంత్రి తెలుగుదేశం ప్రొడక్ట్ అని మంత్రి లోకేశ్ గుర్తు చేశారు. నాయకులను తయారు చేసే కార్ఖానా టీడీపీ అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నిరంతరం మారుతూ వచ్చిందని చెప్పారు. గ్రామ స్థాయి నాయకుడు బాగా పని చేస్తే వారిని గుర్తించి పొలిట్ బ్యూరోలో కూర్చోబెట్టాల్సి ఉందన్నారు. రాబోయే పొలిట్ బ్యూరోలో మీరు ఆ మార్పును చూడబోతున్నారని క్లస్టర్ ఇంచార్జ్‌లకు స్పష్టం చేశారు. చంద్రబాబే మన అధినేత అని తెలిపారు. మనందరం కార్యకర్తలమని పేర్కొన్నారు. ఆయనే మన సేనాధిపతి అని.. మనం సైనికులమని.. దీనిని ప్రతిఒక్కరూ గుర్తుపెట్టుకోవాలని మంత్రి లోకేశ్ సూచించారు. జగన్ రెడ్డి క్రెడిట్ చోరీ డిజార్డర్(సీసీడీ) వ్యాధితో బాధపడుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. అనకాపల్లిలో ఆర్సెలార్ మిత్తల్ స్టీల్ ప్లాంట్, విశాఖలో డేటా సెంటర్, అనంతపురంలో కియా కార్ల పరిశ్రమ, భోగాపురం విమానాశ్రయం, బల్క్ డ్రగ్ పార్క్ వంటి పరిశ్రమలు తానే తెచ్చానంటూ క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని వైఎస్ జగన్ వైఖరిపై మంత్రి లోకేశ్ మండిపడ్డారు. ఆ జబ్బు నుంచి త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. పార్టీ సొంతిల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు వంటిదని నారా లోకేశ్ ఈ సందర్భంగా చమత్కరించారు. అందుకే పార్టీ కోసం అధిక సమయం కేటాయిస్తున్నామని చెప్పారు. పార్టీ వల్లే మనకు ఈ గౌరవం లభిస్తోందన్నారు. మనం ఈ స్థాయిలో ఉన్నామంటే చంద్రబాబు కృషే కారణమని.. కలిసికట్టుగా పనిచేయాలంటూ శ్రేణులకు మంత్రి లోకేశ్ పిలుపునిచ్చారు.

# ఒకేసారి ఐదు లక్షల గ్యాస్ బుకింగ్‌లు

## డీలర్లు, ఉన్నతాధికారులతో మంత్రి నాదెండ్ల సమీక్ష



**విజయవాడ, మార్చి 31 :** వదంతుల కారణంగా ఒకేసారి ఐదు లక్షల గ్యాస్ బుకింగ్‌లు కావడంతో ఇబ్బందులు తలెత్తాయని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సోషల్ మీడియా ప్రభావంతో అనేక వదంతుల కారణంగా ప్రజల్లో గందరగోళం నెలకొంటుం దని ఆందోళన వ్యక్తం చేశారు. అటువంటి వాటిని నమ్మవద్దని ప్రజలకు సూచించారు. సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకుంటూ ఆదేశాలు ఇస్తున్నారని గుర్తు చేశారు. ఎల్.పి.జి వినియోగదారులను పి.ఎన్.జి వైపు మళ్లించేందుకు తమ ప్రయత్నాలు కొనసాగుతున్నాయని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గ్యాస్, డీజిల్, పెట్రోల్ సరఫరాపై అనేక అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మంగళవారం గ్యాస్, ఆయిల్ డీలర్లు, ఉన్నతాధికారులతో మంత్రి నాదెండ్ల మనోహన్ సమావేశమయ్యారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. సరఫరా విషయంలో ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. డొమెస్టిక్ గ్యాస్‌కు సంబంధించి 16 ఏజెన్సీల నుంచి డెలివరీ విషయంలో జాప్యం జరుగుతుందని వివరించారు. ఈ సమస్యలను వెంటనే నివారించాలని వారికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. బ్లాక్ మార్కెటింగ్ చేసే 146 గ్యాస్ ఏజెన్సీలపై సెక్షన్ 6 ఏ కింద కేసులు నమోదు చేశామని చెప్పారు. అందుకు సంబంధించి 4 వేలకుపైగా గ్యాస్ సిలిండర్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. మూడు ఆయిల్ కంపెనీలతో ప్రతిరోజూ మాట్లాడి గ్యాస్ కొరత లేకుండా చేస్తున్నామని తెలిపారు. మంగళవారం నుంచి కమర్షియల్ గ్యాస్ వినియోగానికి 70 శాతం వరకు సరఫరా చేసేందుకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. గృహ వినియోగానికి నగరాల్లో 25 రోజులు, గ్రామాల్లో 45 రోజుల తర్వాత గ్యాస్ బుక్ చేసుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజీల్ నిల్వలపై ఇప్పటికే సమీక్షించామన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే.. మన రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ పుష్కలంగా ఉందని తెలిపారు. 7,900 లీటర్ల పెట్రోల్, 20 వేల లీటర్ల డీజిల్ మనకు రోజు వారీ అవసరంగా ఉందని చెప్పారు. ఈ సమస్య వచ్చిన తర్వాత డీజిల్ 8 శాతం, పెట్రోల్ 2.5 శాతం వినియోగం పెరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కూడా ఎటువంటి కొరత లేకుండా చూస్తున్నామని పేర్కొన్నారు. ఏజెన్సీలు, గోడౌన్ల వద్దకు వెళ్లి హడావుడి చేయవద్దని ఈ సందర్భంగా ప్రజలకు మంత్రి నాదెండ్ల మనోహర్ విజ్ఞప్తి చేశారు. ఆన్ లైన్‌లో బుక్ చేసుకున్న అనంతరం వన్ టైమ్ పాస్వర్డ్ ద్వారానే గ్యాస్ డెలివరీ జరుగుతుందని స్పష్టం చేశారు. గల్ఫ్‌లో యుద్ధం కారణంగా ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. కమర్షియల్ గ్యాస్ వినియోగించే వారు జిల్లాల్లోని జాయింట్ కలెక్టర్ కార్యాలయాల్లో సంప్రదించాలని సూచించారు. కమర్షియల్ గ్యాస్ విషయంలో హోటల్స్, రెస్టారెంట్లు, ఆసుపత్రుల వారికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 17 రోజుల వరకు ఎటువంటి ఇబ్బంది లేనంతగా గ్యాస్, ఆయిల్ నిల్వలు ఉన్నాయన్నారు. ఎల్.పి.జి, పెట్రోల్, డీజీల్‌పై ఎప్పటికప్పుడు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రోజుకు 2.30 లక్షల నుంచి ఎల్.పి.జి గ్యాస్ పంపిణీ 2.70 లక్షలకు పెరిగిందని మంత్రి నాదెండ్ల మనోహర్ వివరించారు. గ్యాస్ పైప్ లైన్ అవకాశమున్న ప్రాంతాలలో.. ఎల్.పి.జి నుంచి పైపుడ్ నాచురల్ గ్యాస్‌కు మారాలని ప్రజలను ఈ సందర్భంగా కోరారు. మూడు నెలల్లో లక్ష మంది వినియోగదారులకు ఈ పైపుడ్ న్యాచురల్ గ్యాస్ వైపు తీసుకువస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. దీపం పథకం కింద ఉన్న వారికి అవగాహన కల్పించి పి.ఎన్.జి వైపు మారేలా చేస్తామన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## సంపాదకీయం

# భారత ఎన్నికల తీరు మారాల్సిందే!

ఎన్నికల సంస్కరణలు చేయకుండా, పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెంచినంత మాత్రాన భారత్ భవిష్యత్ మారదు. రాజకీయ పార్టీలకు మేలు చేసే నిర్ణయాలు తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం లేదు. ప్రధానంగా పదేపదే సభ్యులు కొందరే పార్లమెంటుకు, అసెంబ్లీలకు ఎన్నికవుతున్నారు. దీనిని అరికట్టాల్సి ఉంది. సీట్లు పెంపు తీరును తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి తప్పు పడుతున్నారు. దీంతో దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని అంటున్నారు. దీనిపైనా చర్చించాలి. దేశంలో ప్రజలకు రాజకీయ అవకాశం రావాలి. ముఖ్యంగా దళిత, గిరిజన, మహిళలకు పెద్ద ఎత్తున అవకాశాలు రావాలి. వారిని ఈ దేశ అధికారంలో భాగస్వామ్యం చేయాలి. కానీ అలా జరగడం లేదు. కేవలం కొన్ని సీట్లు వారికి కేటాయిస్తు న్నాయి. రాకీయంగా దళితులు, గిరిజనులకు కనీసం 50శాతం సీట్లు రిజర్వ్ చేయాలి. అందులోనూ గతంలో వరుసగా ఎన్నికవుతూ వస్తున్న వారిని మళ్లీ పోటీకి దూరం చేయాలి. అలాగే రెండు టర్మ్‌లకు మించి అవకాశం లేకుండా సంస్కరణలు చేయాలి. లేదా రాజ్యాంగ సవరణ చేయాలి. అప్పుడే ఇప్పుడు పాతుకు పోయిన వారు బయటకు పోతారు. పార్లమెంట్, అసెంబ్లీలో కొత్తతరం ప్రవేశిస్తుంది. కొత్తగా ఆలోచిస్తారు. ఇటీవల పార్లమెంటులో ఎన్నికల సంస్కరణలపై చర్చ తూతూ మంత్రంగా సాగింది. అసలు విషయాలను పక్కదారి పట్టించేలా చేశారు. ఇలాంటి విషయాలను ఏ ఒక్కరూ ప్రతిపాదించలేదు. అధికార బిజెపి లేదా ఎన్‌డిఎ కూడా పక్కాగా ఎన్నికల సంస్కరణల ప్రతిపాదనలు ప్రకటించడంలేదు. విపక్షనేత రాహుల్ కేవలం సర్‌ను వ్యతిరేకించడం మాత్రమే అలవాటు చేసుకున్నారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఊరేగుతున్న రాహుల్‌కు రాజ్యాంగంలో ఏముందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఎందుకంటే ఎన్నికల ప్రక్రియ విఫలం అవుతోంది. డబ్బున్న వారే ఎన్నికవుతున్నారు. ఒక్కరే పదేపదే చట్టసభల్లో ఉంటున్నారు. వీలయితే జీవితాంతం చట్టసభ సభ్యులుగా ఉంటున్నారు. ఇక దొంగ ఓట్లను చేర్పించి, ఓట్లను చోరీ చేస్తున్నారు. పదేపదే ఎన్నికల నిర్వహణతో దేశ ఖజానాపై భారం మోపుతున్నారు. ఒకేదేశం, ఒకే ఎన్నిక అంటున్న బిజెపి కూడా దీనిపై సమగ్ర విధానం ప్రకటించడం లేదు. మన ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాలను చర్చించి, రాజ్యాంగ సవరణకు పూనుకోవాలి. ప్రధానంగా దేశానికి భారంగా మారిన పదేపదే ఎన్నికల నిర్వహణ విధానం మారాలి. అన్ని రాష్ట్రాల్లో ఒకే తడవలో ఎన్నికలు జరిగేలా చూడాలి. రాజకీయ పార్టీలు నిరంతరం ఎన్నికలు ఉండాలని కోరుకుంటున్నాయి. అలాగే తామే నిరంతరం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయాలని చూసుకుంటున్నారు. ఇదే వీరి ఎన్నికల సంస్కరణగా ఉంది. ఇలాంటి ఎన్నికల వల్ల కొందరే ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నారు. అలాగే ఒక వ్యక్తి రెండుచోట్ల పోటీ చేసే పద్ధతిని కూడా రద్దు చేయాలి. గతంలో రాహుల్ రెండుచోట్ పోటీ చేశారు. మోడీ చేశారు. ఇప్పుడు తమిళనాట విజయ్ కూడా రెండుచోట్ల పోటీ చేస్తున్నారు. దీనివల్ల కూడా ఖజానాపై భారం పడుతుంది. ఇలాంటి విషయాల్లో అన్ని పార్టీలది ఒకటే దారిగా ఉంది. ఎందుకంటే ప్రజాస్వామ్యం ముసుగులో నేతలు నియంతలుగా మారుతున్నారు. ఈ క ÷-రమంలో ఇప్పుడు పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెరగడం వల్ల మరికొందరు చట్టసభల్లోకి వస్తారు. దీంతో ఖజానాపై మరింత భారం పడుతుంది. అలాగే వారికి సౌకర్యాలు పెరుగుతాయి. అందువల్ల ప్రజాప్రతినిధులకు లక్షల్లో జీతాలు, జీతభత్యాలు, పెన్షన్లను కూడా రద్దు చేయాలి. ఒక్కో ప్రజాప్రతినిధి రెండేసి పెన్షన్లు కూడా పొందుతున్నారు. పార్లమెంటుకు పనిచేసి, అసెంబ్లీకి ఎన్నికైన వారు రెండుచోట్లా పెన్షన్లు పొందుతున్నారు. అందుకే చట్టసభలకు తప్ప, సభ్యులకు అధికారాలే తక్కువగా ఉంటే సమస్య రాదు. చట్టసభలకు ఎన్నికైన సభ్యులకు అలవిమాలిన సౌకర్యాలను కూడా తగ్గించాలి. పెన్షన్లు తక్షణం ఎత్తేయాలి. 2026 జనాభా గణన ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది. ఒకే దేశం, ఒకేఎన్నిక అంటే పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలకు ఒకేసారి ఎన్నికల నిర్వహణ జరగాలి. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ జరగాల్సిందే. అలాగే దొంగ ఓట్లు లేకుండా పక్కాగా ఓటరు కార్డు ఉండాలి. నిరంతరం ఓటరు జాబితాను సమీక్షించే విధానం రావాలి. ఎక్కడ నివాసం ఉంటే అక్కడే ఓటేసేలా చట్టబద్దత ఉండాలి. నేతలు రెండు పర్యాయాలకు మించి పోటీ చేసే అవకాశం లేకుండా చూడాలి. ఒక దేశం, ఒక ఎన్నిక అనేది బీజేపీకి ప్రయోజనాలను సమకూరుస్తుందనే వాదనలో పసలేదు. పార్లమెంటు, రాష్ట్ర శాసనసభకు ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల అధికారంలో ఉన్న పార్టీకి పరిస్థితులు అనుకూలమవుతాయని వితండ వాదనతో దీనిని వ్యతిరేకిస్తున్నారు. అందుకే ఎన్నికల సంస్కరణ అనేది ఓటర్లకు సంబంధించినది మాత్రమే కాదు. యావత్తు భారత జాతికి సంబంధించినది. ఇది పార్లమెంటులో ప్రస్తుతం ఉన్న ఎంపిల వ్యవహారం అస్సలు కానేకాదు. తమను అత్యున్నత చట్టసభకు తీసుకువచ్చి, తద్వారా అధికారాన్ని అప్పగించిన ఓటర్లు తమ ఓటు దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సి ఉంది. పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం నియమ నిబంధనలను మార్చాల్సిన ఆవశ్యకత విషయమై పార్లమెంటేరియన్లంతా చర్చించాలి. అలాగే ఎన్నికలలో ధనబలం, కండబలం ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకురావాల్సిన చట్టాల గురించీ చర్చించాలి. ఎన్నికల సమగ్రత, నిష్పాక్షికత చాలా ముఖ్యం అన్న విషయం ఇక్కడ గుర్తించాలి. ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాల కారణంగా రాజకీయ నేతలు అనుసరిస్తున్న వికృతాలను నిరోధించేందుకు పార్లమెంటు చర్చించడం కూడా ముఖ్యం. ప్రధానంగా ప్రజల భాగస్వామ్యం పెరగాలి. పేదలైన ప్రజలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం రావాలి. అవసరమైతే ఇందుకు నిబంధనలు లేదా రిజర్వేషన్లు పెట్టాలి. చట్టసభల్లో నిరంతరం కొత్తవాళ్లు ఎన్నికలైతేనే అవినీతి, మోనోపలి తగ్గుతుంది.

డాక్టర్ కంచర్ల అచ్యుత రావు
ఎడిటర్, మనసులో మాట దినపత్రిక

# ఇరాన్‌పై అమెరికా భీకర దాడులు

- ఆయుధ నిల్వల డిపోపై దాడి

**టెహ్రాన్, మార్చి 31:** ఇరాన్ అణు కేంద్రక నగరం ఇస్ఫహాన్‌పై అమెరికా భీకర దాడులు చేసింది. ఆయుధ నిల్వలు ఉన్న ఓ డిపోపై బంకర్ బస్టర్లతో విరుచుకుపడింది. రెండు వేల పౌండ్ల బంకర్ బస్టర్లతో దాడులు చేయడంతో అక్కడ భారీగా మంటలు చెలరేగాయి. ఈ దాడికి సంబంధించిన వీడియోను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్‌లో పంచుకున్నారు. అయితే దాడికి సంబంధించి ఆయన ఎలాంటి వివరణా ఇవ్వలేదు. ఇస్ఫహాన్‌లో ఇరాన్ ఆయుధ నిల్వలు ఉన్న ఓ డిపోపై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు చేసినట్టు 'వాల్‌స్ట్రీట్ జర్నల్' వెల్లడించింది. ఇస్ఫహాన్‌పై వరుస దాడులు జరగడంతో ఆ ప్రాంతంలో భారీగా మంటలు చెలరేగుతున్నట్టు పేర్కొంది. అయితే ఈ దాడులపై ఇరాన్ ఇప్పటివరకు స్పందించలేదు. కాగా, ఇస్ఫహాన్‌లోని ఓ భూగర్భ కేంద్రంలో సుమారు 540 కిలోల యురేనియం నిల్వలను ఇరాన్ దాచినట్టు వార్తలు వస్తున్నాయి. ఆ యురేనియం నిల్వల లక్ష్యంగానే తాజా దాడులు జరిగినట్టు సమాచారం. కాగా, తమతో ఒప్పందానికి రాకపోతే ఇరాన్‌పై భారీగా దాడులు చేస్తామని ఇప్పటికే ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. మరోవైపు అమెరికాతో ఒప్పందానికి అంగీకరించేది లేదని ఇరాన్‌కు చెందిన పలువురు కీలక నేతలు వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అమెరికా దాడులకు దిగినట్టు తెలుస్తోంది.



# బెంగాలీలను బీజేపీ అవమానం చేస్తోంది

- నా ముఖం చూసి మాత్రమే ఓటేయండి
- సెంటిమెంట్ మాటలతో మమత ప్రచారం



**కోల్‌కతా, మార్చి 31:** భారతీయ జనతా పార్టీపై పశ్చిమ-బెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ నిప్పులు చెరిగారు. బీజేపీని 'అనాగరిక' పార్టీగా అభివర్ణించారు. దేశంలోని బెంగాలీ మాట్లాడే వలస కార్మికులను టార్గెట్ చేస్తున్నారని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వారిని వేధింపులు, అవమానాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. బాంకురాలో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మమతా బెనర్జీ ప్రసంగించారు. టీఎంసీ అభ్యర్థులు ఎవరనేది కాకుండా తన నాయకత్వాన్ని మాత్రమే చూడాలని ఈ సందర్భంగా ఓటర్లను మమతాబెనర్జీ కోరారు. 294 నియోజకవర్గాల్లోనే తననే అభ్యర్థిగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఓటర్ల జాబితాలో అవకతలను ప్రధానంగా ఆమె తన ప్రసంగంలో ప్రస్తావిస్తూ, ఒకేరోజు 30,000 అప్లికేషన్లు దాఖలైనట్టు పార్టీ నేత అభిషేక్ బెనర్జీ వద్ద సమాచారం ఉందని తెలిపారు. బెంగాల్ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేందుకు బిహార్, రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఓటర్లను బీజేపీ దిగుమతి చేసుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తోందని ఆరోపించారు. 'బిహార్‌లో చేసినట్టుగానే రైల్వేలను ఉపయోగించుకుని బయట ప్రాంతాల నుంచి ఓటర్లను రప్పించేందుకు బీజేపీ ప్లాన్ చేస్తోంది' అని అన్నారు. భారత ఎన్నికల కమిషన్‌పై మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ చెప్పినట్టు ఈసీఐ నడుచుకుంటోందని, బీజేపీ-ఈసీ కలిసి ప్రజాస్వామిక, రాజ్యాంగ హక్కులను ఊడలాక్కుంటాయని ఆరోపించారు. ఓటర్ల లిస్ట్‌లో కొందరిని టా÷-గ్గ÷ట్ చేసి తొలగించడం, మరికొందరిని జాబితాలో చేర్చడం జరుగుతోందన్నారు. తప్పుడు ఫారం-6 అప్లికేషన్లతో బీహార్ ఓటర్ల జాబితాలో చేరేందుకు ప్రయత్నించిన పలువురు బీజేపీ కార్యకర్తలు పట్టుబడినట్టు చెప్పారు. ఇది కేవలం ఓటర్ల హైజాకింగ్ కిందకే వస్తుందన్నారు. చట్టబద్ధత కలిగిన 60 లక్షల అప్లికేషన్లు ఇప్పటికే పెండింగ్‌లోనే ఉన్నాయని అన్నారు. బల్క్ ఎంట్రీలను మాత్రం ఫాస్ట్ ట్రాక్ చేస్తున్నారని అన్నారు. ఇదెంతమాత్రం రొటీన్ పక్రియ కాదని, స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు నిర్వహించడంపై జరుగుతున్న దాడి అని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే బెంగాల్‌లో మాంసాహారంపై నిషేధం విధిస్తుందని, దొడ్డిదారిన ఎన్ఆర్‌సీ తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. సాంస్కృతిక ఆంక్షలు, వివాదాస్పద విధానాలు అవలంబిస్తోందని అన్నారు.

# అసోంలో మహిళలకు మూడువేల తాయిలం

- 31 హామీలతో బిజెపి మేనిఫెస్టో విడుదల



గౌహతి, మార్చి 31: త్వరలో ఎన్నికలు జరగనున్న అస్సాంలో మంగళవారం బిజెపి సంకల్ప పాత్ర పేరుతో 31 హామీలతో మేనిఫెస్టోను విడుదల చేసింది. ఈ హామీల్లో కీలకంగా ఉమ్మడి పౌరస్మృతి (యుసిసి), మహిళలకు అరుణోదరు పథకం కింద నెలకు మూడువేల రూపాయల్ని నేరుగా తమ బ్యాంకు అకౌంట్లలో జమ చేయడం వంటివి ఉన్నాయి. మేనిఫెస్టో విడుదల సందర్భంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ మాట్లాడుతూ.. 'అస్సాంని ప్రకాశవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే బిజెపి లక్ష్యంగా పెట్టుకుంది' అని ఆయన అన్నారు. ఉత్తరాఖండ్, గుజరాత్ రాష్ట్రాల మాదిరిగానే అస్సాంలో కూడా యుసిసిని అమలు చేయడమే బిజెపి అజెండా అన్నారు. అలాగే లవ్ జీహాద్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటాం అని ఆయన అన్నారు. యుసిసిని రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల పరిధిలోకి వచ్చే ప్రాంతాల నుంచి మినహాయిస్తామని, గిరిజన వర్గాల్లో దీని అమలు చేయమని ఆయన అన్నారు. రద రహిత అస్సాంను మార్చేందుకు రాబోయే రెండేళ్లలో 18 వేల కోట్లను ఖర్చు చేస్తాం. లక్షపతి దీదీ పథకం కింద 40 లక్షల మంది మహిళలకు 25 వేల రూపాయలు అందిస్తాం. వచ్చే ఐదేళ్లలో రెండు లక్షల జాబ్‌లు ఇస్తాం. ఒక జిల్లా, ఒక కళాశాల, ఒక విశ్వవిద్యాలయం, ఒక ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేస్తాం. అరుణోదరు పథకం కింద ఇస్తున్న రూ. 1250లను పెంచి మహిళలకు 3,000లు అందించడానికి ప్రయత్నిస్తాం అని హిమంతబిశ్వ శర్మ అన్నారు. మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో సిఎం హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, సర్బానంద సోనోవాల్, ఆ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు దిలీప్ సైకియా హాజరయ్యారు.

# నలంద ఆలయంలో వద్ద తొక్కిసలాట

## 8మంది మహిళా భక్తులు మృత్యువాత

**పాట్నా, మార్చి 31:** బీహార్‌లోని నలందలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. నలందలో ఒక ఆలయం వద్ద తొక్కిసలాట జరిగింది. నలంద జిల్లాలోని శీతలా మాత ఆలయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందారు. అందరూ మహిళలే కావడం గమనార్హం. ఈ ఘటనలో మరో 12 మందికి పైగా గాయపడ్డారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఈ తొక్కిసలాట చోటు చేసుకుంది. నలంద జిల్లాలోని బీహార్ షరీఫ్‌కు దాదాపు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న మఘ్రా గ్రామంలోని శీతలాష్టమి ఆలయం వద్ద ఈ తొక్కిసలాట జరిగింది. చైత్ర మాసంలోని చివరి మంగళవారం కావడంతో, ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అధిక సంఖ్యలో మహిళలు మంగళవారం నాడు ఈ గుడికి వస్తుంటారు. నిర్వహణ లోపం కారణంగానే ఈ తొక్కిసలాట జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పదుల సంఖ్యలో మహిళలు స్పృహ తప్పిపోడిపోయిన దృశ్యాలు కలవరపెడుతున్నాయి. బాగా రద్దీగా ఉ ఒడడంతో అంబులెన్స్‌లు కూడా అక్కడకు చేరుకోవడం ఇబ్బందిగా మారింది. గాయపడిన వారికి స్థానికులు సపర్యలు చేస్తున్నారు. చేతులతో ఎత్తుకుని అంబులెన్స్‌ల వద్దకు తీసుకెళ్తున్నారు.

# కేరళలో రాహుల్ ఉధృత ప్రచారం

## ఎల్డీఎఫ్‌తో బీజేపీ కుమ్మక్కు
## అందుకే శబరిమల ఘటనపై మాట్లాడడం లేదు
## మరోమారు విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ నేత



**తిరువనంతపురం, మార్చి 31:** కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో రాహుల్ ప్రచారం ఉధృతం చేశారు. వరుసగా రెండోరోజు ఆయన వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. అయితే అధికార అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్, బీజేపీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. సిద్ధాంతాలకు వ్యతిరేకంగా బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టిందని ఆరోపించారు. అందువల్లే ఈ ఎన్నికల్లో ఎల్డీఎఫ్ గెలవాలని మోదీ కోరుకుంటున్నారని అన్నారు. బీజేపీతో కూడిన ఎల్డీఎఫ్‌కు, కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్‌కు మధ్యే ఎన్నికల పోరాటం జరుగుతోందన్నారు. కన్నూరులో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ మాట్లాడారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తున్న సీపీఎం మాజీ నేతలు వి.కున్హికృష్ణన్, టీవీ గోవిందన్‌లు కూడా రాహుల్ ప్రసంగించిన వేదికపై పాల్గొన్నారు. ఈ ఎన్నికలు రెండు సిద్ధాంతాలకు మధ్య జరుగుతున్న పోరని, తొలిసారి బీజేపీ-లెఫ్ట్ ఫ్రంట్ చేతులు కలపడం అంతా చూస్తున్నామని రాహుల్ అన్నారు. బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టడం ఇష్టంలేకనే ఆ పార్టీలోని కొందరు సీనియర్లు యూడీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని చెప్పారు. లెఫ్ట్ ఫ్రంట్ ఇంకెంతమాత్రం వామపక్ష పార్టీ కాదని, అతివాద రైట్‌వింగ్ పార్టీ అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఎక్కడకు వెళ్లినా ఆలయాలు, మతం గురించి మాట్లాడతారని.. కానీ ఇక్కడకు వచ్చినప్పుడు మాత్రం శబరిమల ఆలయంలో బంగారం తాపడాలు మాయం కావడంపై ఎందుకు మాట్లాడటం లేదని రాహుల్ ప్రశ్నించారు. రాష్ట్రంలో లెఫ్ట్ ఫ్రంట్ తిరిగి గెలవాలని ఆయన కోరుకుంటున్నారని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం లేదని అన్నారు. సీపీఎంను బీజేపీ కంట్రోల్ చేస్తోందని, యూడీఎఫ్‌ను మాత్రం కాదని చెప్పారు. తనకు సవాల్ విసరగలిగే సత్తా కాంగ్రెస్‌కు మాత్రమే ఉందనే విషయం మోదీకి బాగా తెలుసునని అన్నారు. మోదీని కాంగ్రెస్ ప్రతిఘటించడం అందరికీ తెలుసునని, కానీ మోదీని కేరళ సీఎం కానీ, కేరళ సీఎంను మోదీ కానీ విమర్శించడం ఎవరూ విని ఉండరని రాహుల్ అన్నారు.

KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక

అమరావతి

| ఎన్టీఆర్ | కృష్ణా | గుంటూరు |
|---|---|---|
| పల్నాడు | బాపట్ల | ప్రకాశం |

బుధవారం 1 ఏప్రిల్ 2026





# నేతల్లో టెన్షన్ టెన్షన్..!!

- హాట్ టాపిక్ రిజర్వు స్థానాలు
- మహిళా రిజర్వ్ స్థానాలపై ప్రధాన దృష్టి
- ఎస్సీ ఎస్టీ స్థానాలపై కూడా ఫోకస్
- మహిళా బిల్లు పాస్ అయితే 87 స్థానాలు ఖాయం



**అమరావతి, పొలిటికల్ బ్యూరో**
**( మనసులో మాట)**

నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ కాయంగా ఉండటంతో నేతల్లో టెన్షన్ టెన్షన్ మొదలైంది. ముఖ్యంగా రిజర్వ్ స్థానాల పైన గురి ఉంది. దీనికి అనుగుణంగా మహిళా బిల్లు కూడా పాస్ కావడంతో 263 స్థానాలలో 87 స్థానాలు మహిళలకు ఇవ్వాల్సి ఉంది. ఎంతో ఎక్కడ ఏ రిజర్వ్ స్థానం ఖాయం అవుతుందో అర్థం కాక నేతల్లో ఒనుకు మొదలైంది. డీలిమిటేషన్‌తో ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో భారీ మార్పులు చోటు చేసుకునే చాన్స్ ఉంది. దీంతో ఆ స్థానాలను స్థానాలను ఆశిస్తున్న వారు, ప్రస్తుతం సిట్టింగ్‌ల్లో తీవ్ర ఉత్కంఠ కనిపిస్తోంది. ఇదిలా ఉండగా, లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాలని పునర్విభజించాలని భావిస్తున్న నేపథ్యంలో భౌగోళికంగా, రాజకీయంగా కీలక మార్పులు జరుగుతాయి. 50 శాతం సీట్లు పెంచాలని కేంద్రం తీసుకున్న నిర్ణయంతో.. రాష్ట్రంలో అసెంబ్లీ సీట్ల సంఖ్య 263కి పెరుగుతుంది. నియోజకవర్గాల పునర్విభజన కారణంగా.. ఏకంగా 88 అసెంబ్లీ స్థానాలు పెరగడంతో.. యువత, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చట్టసభల్లో మరింత ప్రాతినిధ్యం పెరుగుతుంది. కొత్త నాయకత్వం అభివృద్ధి చెందుతుంది. చదువుకున్న యువత రాజకీయాల్లోకి వచ్చేందుకు ఈ పరిణామం ఉపయోగపడుతుందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్. ఎమ్మెల్యేల సంఖ్య పెరిగితే.. దానికి తగినట్లుగా శాసన మండలిలోనూ సభ్యుల సంఖ్య పెరుగుతుంది. నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని కేంద్ర ప్రభుత్వం పట్టుదలతో ఉన్నాయ్.

**రాష్ట్రంలో మారిపోనున్న రాజకీయ ముఖచిత్రం..**

నియోజకవర్గాల పునర్విభజన అనేది ఇప్పుడు తీవ్ర ఉత్కంఠకు దారి తీస్తోంది. కొత్తగా 88 నియోజకవర్గాలు ఏర్పాటు చేస్తారనే ప్రచారంతో.. రాష్ట్రంలో రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయ్. మరీ ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ స్థానాల్లో జరగబోయే మార్పులపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. ఆయా వర్గాలకు కొత్తగా రిజర్వ్ అయ్యే నియోజకవర్గాలపై.. ఇప్పటి నుంచే లెక్కలు కనిపిస్తున్నాయ్. యాడ్ అయ్యేది ఏంటి.. కోల్పోయేది ఏంటంటూ అంచనాలు వేసుకుంటున్నారు మరికొందరు నేతలు. ప్రస్తుతం చట్టసభల్లో ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు 7 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. ఏపీలో 175 అసెంబ్లీ స్థానాల్లో.. మొత్తం 36 ఎస్సీ, ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గాలుగా ప్రకటించారు. ఇందులో 29 ఎస్సీలకు.. 7ఎస్టీలకు రిజర్వ్ చేశారు. ఐతే ఇప్పుడు డీలిమిటేషన్‌తో నియోజకవర్గాలు పెరిగితే.. రిజర్వ్‌డ్ స్థానాలు కూడా పెరుగుతాయ్.

**అనుకూలమైన నియోజకవర్గాల కోసం వ్యూహాలు**

ఎస్సీ, ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాలను ఆశిస్తున్న వాళు .. ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యేలుగా ఉన్న వాళ్లు.. డీలిమిటేషన్ పరిణామాలతో తీవ్ర ఉత్కంఠ అనుభవిస్తున్న పరిస్థితి. కొత్తగా 88 స్థానాలు రాబోతుండడంతో.. నియోజకవర్గాల ముఖచిత్రం పూర్తిగా మారిపోవడం ఖాయంగా కనిపిస్తోంది. దీంతో నేతలు తమ అనువైన నియోజకవర్గాల ఏర్పాటు కోసం లెక్కలు వేసుకుంటున్నారు. తమకు పట్టున్న ప్రాంతాలను రిజర్వేషన్ కేటగిరీలో పెట్టడాన్ని జీర్ణించుకోలేకపోతున్న కొందరు సీనియర్ నేతలు.. ఇప్పుడు తమ నియోజవర్గాన్ని రిజర్వేషన్ కేటగిరీ నుంచి తప్పించి జనరల్ చేసుకోవాలని.. ముందు నుంచే పావులు కదుపుతున్నారట. ఏమైనా.. నియోజకవర్గాల పునర్విభజన మొదలైతే.. రాబోయే రోజుల్లో రాజకీయం సరికొత్త మలుపులు తీసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.




## ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సీట్లు జిల్లా వారీగా (ఇది ప్రస్తుత అంచనాల ఆధారంగా సిద్ధం చేసిన సమాచారం)

**గ్రేటర్ రాయలసీమ**
**(6 జిల్లాలు)**
అనంతపురం 14-21 (+7)
కర్నూలు 14-21 (+7)
కడప 10-15 (+5)
చిత్తూరు 14-21 (+7)
నెల్లూరు 10-15 (+5)
ప్రకాశం 12-18 (+6)
మొత్తం: 74-111 (+37)

**గుంటూరు కృష్ణా**
గుంటూరు 17-25 (+8)
కృష్ణా 16-24 (+8)
మొత్తం: 33-49 (+16)

**గోదావరి జిల్లాలు**
**(ఈస్ట్‌వెస్ట్)**
ఈస్ట్ గోదావరి 19-28 (+9)
వెస్ట్ గోదావరి 15-22 (+7)
మొత్తం: 34-50 (+16)

**ఉత్తరాంధ్ర**
విశాఖ 15-23 (+8)
విజయనగరం 9-15 (+6)
శ్రీకాకుళం 10<sup></sup>15 (+5)
మొత్తం: 34-53 (+19)

**ముఖ్య గణాంకాలు**
మొత్తం సీట్లు: 175-263 (+88)
మ్యాజిక్ ఫిగర్: 132
ప్రతిపక్ష హోదా: ది26

మంత్రివర్గంప్రస్తుతం: 26
పెంపు తర్వాత: 39 వరకు
పెరుగుదల: +13
ఎమ్మెల్సీలుప్రస్తుతం: 58
పెంపు తర్వాత: 8788 వరకు
పెరుగుదల: +29/+30
ఎంపీలు (లోక్‌సభ)ప్రస్తుతం: 25
పెంపు తర్వాత: 3738 (అంచనా)
పెరుగుదల: +12/+13

రాజ్యసభ ప్రస్తుతం: 11
అసెంబ్లీ సీట్లు పెరిగినా వెంటనే మార్పు ఉండదు. భవిష్యత్తులో జనాభా/ డిలిమిటేషన్ ఆధారంగా మారే అవకాశం. ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ సీట్లు 175 నుంచి 263కి పెరుగుతూ మొత్తం 88 సీట్లు అదనంగా రానున్నాయి. ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే 132 సీట్లు అవసరంఢ మంత్రివర్గం, ఎమ్మెల్సీలు, ఎంపీ సీట్లు కూడా పెరిగే అవకాశం ఉంది.

---

# సత్ప్రవర్తన కలిగి ఉండాలి

**- సీనియర్ సివిల్ జడ్జి వాణి**




**సర్వేపల్లి మనసులో మాట (మార్చి 31)..** తెలిసో తెలియక నేరం చేసి జైలుకు వచ్చిన సత్ప్రవర్తన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి వాణి సూచించారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం నెల్లూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ కే వాణి ఆధ్వర్యంలో మంగళవారం కాకుటూరు నందున్న జిల్లా కేంద్ర కారాగారము నందు న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా సేవా అధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జి వాణి మాట్లాడుతూ ముందుగా ముద్దాయిలను ఉద్దేశించి వారి యొక్క యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి భోజనం వసతులు వైద్య సదుపాయం అడిగి తెలుసుకున్నారు తదుపరి వారి యొక్క కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు లాయర్ లేని వాళ్లకు మేమే ఉచితంగా లాయర్ ను ఏర్పాటు చేస్తామన్నారు. తెలిసో తెలియకో చేసిన తప్పులు మరలా చేయరాదని ఇకనైనా బయటకు వెళ్లిన తర్వాత మంచిగా బతకాలని మీ తల్లిదండ్రులను భార్యాబిడ్డలను సంతోషముగా చూసుకోవాలని తెలిపినారు అలాగే మీకు ఏమి అవసరమైన మా లీగల్ కౌన్సిల్ మెంబర్స్ ను సంప్రదించవలసినదిగా సూచించారు అలాగే మీ కేంద్రకారాగారం నందు పేరా లీగల్ వాలంటరీ నియమించడం జరిగింది. వారి ద్వారా మీకు అవసరమైతే అర్జీల రూపంలో ఇవ్వవలసిందిగా కోరినారు. తదుపరి గ్రీవెన్స్ బాక్స్ను ఓపెన్ చేసి చూసినారు తదుపరి మహిళా ఖైదీలను అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపర్నెంట్ సిహెచ్ బాల మహేష్ జైలర్స్ అంజి నాయక్ డిప్యూటీ చీఫ్ హర్ష ముజీబ్ కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్ కలిసిన బాధిత కుటుంబాలు

# భరోసా ఇచ్చిన జగన్



**దాచేపల్లి , మార్చి 31, ( మనసులో మాట)..** టిడిపి నేతలు చేతుల్లో దెబ్బలు తిని తీవ్రంగా గాయపడిన వైయస్సార్సీపి బాధిత కుటుంబాలు మంగళవారం వైసీపీ అధినేత జగన్ ను కలిశారు. గ్రామాల్లో వైఎస్ఆర్సిపి నేతలు విచ్చలవిడిగా కొడుతున్నారని కాళ్లు చేతులు విరగ్గొట్టి ఎదురు కేసులు మాపైన పెట్టారని భాదిత కుటుంబాలు జగన్ కు వివరించారు. మూడు మాసాల క్రితం పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం లోని దాచేపల్లి మండలం రామాపురం చెందిన ఎంపీటీసీ భర్త ఆకూరి వెంకటరెడ్డిని తెలుగుదేశానికి చెందిన కొంతమంది దాడి చేసి కాళ్లు చేతులు విరగొట్టారు. చనిపోయాడని భావించి వెళ్ళిపోయారు. ఆ తరువాత వైసీపీ నేతలు దాడి చేశారని మా పైనే కేసులు పెట్టారని వివరించారు. అదేవిధంగా గురజాల మండలం చర్లగుడిపాడు కు చెందిన వైసిపి కార్యకర్తలపై టిడిపి మూకలు దాడి చేసి గాయపరిచారని జగన్ కి వివరించారు. గురజాల మండలం చర్లగుడిపాడు గ్రామంలోని బీసీ సామాజిక వర్గానికి (పద్మశాలి) చెందిన కాకుమాను భావనా రిషి, భువనగిరి శ్రీనివాసరావు అనే ఇద్దరు వైఎస్సార్సీపీ కార్యకర్త లు ఫిబ్రవరి నెలలో టీడీపీ గూండాల చేతిలో దారుణ హత్యకు గురికావడంతో తమ కుటుంబాలకు తగు న్యాయం జరిగేలా చూడాలని వైయస్ జగన్‌ను కలిసిన వారి కుటుంబ సభ్యులు.. వైఎస్సార్సీపీలో ఉత్సాహంగా పనిచేస్తున్నారన్న ఒకే ఒక్క కారణంతో తమ భర్తలను టీడీపీ గూండాలు దారుణంగా హతమార్చారని, వారి మరణంతో తమ కుటుంబాలు రోడ్డునపడ్డాయని వైయస్ జగన్ వద్ద తమ ఆవేదన వ్యక్తం చేసిన భావనా రిషి, శ్రీనివాసరావు భార్యలు, కుటుంబ సభ్యులు. పోలీసుల అండతో గూండా రాజ్యం నడుపుతున్నారని, వైఎస్సార్సీపీ క్యాడర్ ఎవరూ భయపడవద్దని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసానిచ్చిన వైయస్ జగన్, టీడీపీ గూండాల దాడులు, దౌర్జన్యాలను ధీటుగా ఎదుర్కొం దామని, పార్టీ లీగల్ సెల్ అవసరమైన న్యాయసహాయం అందిస్తుందని వెల్లడి, వ్యవస్థలు దిగజార్చేలా వ్యవహరిస్తున్న పోలీసుల తీరును తీవ్రంగా తప్పుబట్టిన వైయస్ జగన్. బాధితులను మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, మాచర్ల నియోజకవర్గం పరిశీలకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు ఉన్నారు.





# 2026-27 రాష్ట్ర వార్షిక బడ్జెట్

## ముఖ్యమంత్రి చంద్రబాబు యువనేత నారా లోకేష్ ల

# సమర్థతకు నిదర్శనం

- గిరిజనులకు కూటమి ప్రభుత్వం లో అద్భుత అవకాశాలు
- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి వరప్రసాద్

**అమరావతి, మార్చి 31, (మనసులో మాట):** రాష్ట్రంలో చంద్రబాబు సారధ్యం లోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజన సమాజానికి కొత్త ఆశలు, అవకాశాలు ఏర్పడ్డాయని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి వరప్రసాద్ తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వ పాలన గిరిజనుల అభివృద్ధికి దోహదపడే విధంగా ఉందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత లోకేష్ నాయకత్వంలో గిరిజన సంక్షేమానికి ప్రాధాన్యత పెరిగిందని అన్నారు. నరహరి వరప్రసాద్ మాట్లాడుతూ, గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించడం అభినందనీయమని చెప్పారు. 202627 ఆర్థిక సంవత్సరానికి ఎస్టీల సంక్షేమానికి రూ. 9,190 కోట్లు కేటాయించడం ద్వారా ప్రభుత్వం తమ నిబద్ధతను చాటుకుందని పేర్కొన్నారు. అదనంగా, కేంద్ర ప్రాయోజిత పథకాల అమలుకు రూ. 433.51 కోట్లు కేటాయించడం గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి వేగాన్ని పెంచుతుందని తెలిపారు.

అలాగే, గిరిజన ప్రాంతాల్లో కాఫీ తోటల విస్తరణకు రూ. 16.88 కోట్లు కేటాయించడం ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. గిరిజన విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా వసతి గృహాలు, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రూ. 100 కోట్లు కేటాయించడం మంచి నిర్ణయమని కొనియాడారు. రాష్ట్రంలోని 9 ఐటీడీఏల నిర్వహణకు రూ. 28.63 కోట్లు కేటాయించడం కూడా గిరిజన పరిపాలనను బలోపేతం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ చర్యల వల్ల గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపడటమే కాకుండా, వారికి విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో మరింత అవకాశాలు లభిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. గిరిజన యువత ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా, సామాజికంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఇక గత ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పాలనలో గిరిజన సంక్షేమం దెబ్బతిందని ఆరోపించారు. గిరిజనులకు కేటాయించిన నిధులు పూర్తిగా వినియోగం కాలేదని, అనేక సంక్షేమ పథకాలు నిర్ధాక్షిణ్యం గా రద్దు చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కంటే నిర్లక్ష్యం ఎక్కువగా కనిపించిందని విమర్శించారు.

అలాగే జగన్ తండ్రి రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్న కాలంలో కూడా గిరిజన నిధులు ఇతర అవసరాలకు మళ్లించబడ్డాయని ఆరోపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన నిధులను హుస్సేన్ సాగర్ ను శుభ్రం చేయడానికి వినియోగించారని ఆరోపించారు. గిరిజనుల అభివృద్ధికి వినియోగించాల్సిన వనరులు సరైన విధంగా వినియోగించకపోవడం వల్ల వారి జీవన స్థితి మెరుగుపడలేదని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు గిరిజన సమాజానికి శుభ సంకేతమని నరహరి పేర్కొన్నారు. గిరిజనులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్య, ఉపాధి రంగాల్లో ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వం, ప్రజలు కలిసి పనిచేస్తే గిరిజన ప్రాంతాలు అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గిరిజన అభివృద్ధికి కొత్త దిశ మొత్తానికి, కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు గిరిజన సమాజంలో కొత్త నమ్మకాన్ని నింపుతున్నాయని ఆయన అన్నారు. సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా తీసుకున్న ఈ చర్యలు గిరిజనుల జీవితాల్లో స్థిరమైన మార్పులకు దారితీస్తాయని చెప్పారు. భవిష్యత్తులో కూడా ప్రభుత్వం ఇదే దిశగా ముందుకు సాగి గిరిజన సంక్షేమానికి మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ నేపథ్యంలో గిరిజన సమాజం కూడా చైతన్యంతో ముందుకు వచ్చి, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకుని, వాటిని సద్వినియోగం చేసుకుంటే వారి అభివృద్ధి మరింత వేగవంతమవు తుందన్నారు.

## బాలికలపై జరిగే లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2012 పై

# అవగాహన కల్పించిన సిస్టర్ విద్యా




**తాడేపల్లి, మార్చి 31, (మనసులో మాట):** బాలికలపై జరిగే లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2012 , శారీరక మానసిక దాడులు పై అవగాహన కార్యక్రమం సిస్టర్ విద్యా నిర్వహించారు. మంగళవారం గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ స్వచ్ఛంద సంస్థ వారి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్టు లో భాగంగా తాడేపల్లి మండలం పెనుమాక గ్రామంలో ఉన్న మదర్ థెరిసా కిశోర బాలికల గ్రూప్ సభ్యులకు బాలికలపై జరుగుతున్న లైంగిక దాడుల నిరోధక చట్టం 2012 గురించి, బాల్య వివాహాలు వల్ల నష్టాల గురించి, కౌమార దశలో గర్భధారణ వల్ల కలిగే నష్టాల గురించి,ప్రభుత్వ ఉచిత హెల్ప్‌లైన్ నంబర్లపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సిస్టర్ విద్యా మాట్లాడుతూ, బాలికలపై జరిగే అఘాయిత్యాలు లైంగిక హింస, లైంగిక వేధింపులు, గృహ హింస, మానవ అక్రమ రవాణా, నిర్బంధ బాల్య వివాహాలు, డిజిటల్ వేధింపులు,ఆన్‌లైన్ వేధింపులు, సైబర్ బుల్లీయింగ్ వంటి అనేక రూపాల్లో దాడులు జరుగుతూనే ఉన్నాయని ఇవి బాలికల శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపి, సామాజిక భద్రతకు ముప్పుగా మారుతున్నాయని, ఈ సమస్యల నివారణకు కుటుంబం, సమాజం, ప్రభుత్వం సమిష్టిగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని లైంగిక వేధింపుల నుండి రక్షణ చట్టం 2012 అనేది వేధింపులకు గురైన బాధితులు తమ హక్కులను కాపాడుకోవడానికి ఒక మార్గాన్ని అందించే చట్టం . ఇది వేధింపులకు గురైన బాధితుల హక్కులను పరిరక్షించడంలో న్యాయస్థానాలకు, పోలీసులకు సహాయపడే విధానాలను ప్రవేశపెడుతుంది అని వేధింపులు స్పష్టంగా కంటికి కనిపించే వాటికి మించి అనేక రూపాల్లో ఉంటాయని అవి కేవలం లైంగిక వేధింపులు మాత్రమే, కాకుండా, వివక్షాపూరిత, మానసిక,శారీరక, ఆన్‌లైన్/సైబర్ వేధింపులు, పని ప్రదేశంలో ప్రతికూల ప్రవర్తన వంటివి కూడా జరుగుతున్నాయని ఇటువంటి నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం, 2012 గురించి అందరూ తెలుసుకోవాలి అని అన్నారు. అత్తోట పోతురాజు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఒక చరిత్రాత్మక ఘట్టంగా, 'లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం, 2012' రావటం ,2012 మే 22న లోక్‌సభలో ఈ చట్టం ఆమోదించబడిందని, మన దేశ జనాభాలో 40 శాతం మంది 18 ఏళ్లలోపు వయస్సు పిల్లలు ఉన్నారని బాలలపై శరీర వేధింపులకు వ్యతిరేకంగా కఠినమైన చట్టాలు లేకపోవడంతో, 2007లో సర్వే చేసిన పిల్లలలో 53 శాతం మందికి పైగా తాము ఒకటి లేదా అంతకంటే ఎక్కువ రకాల వైద్యం వేధింపులకు గురౌతున్నారని ఈ చట్టంలో నిర్దేశించిన శిక్షలు కూడా కఠినంగా ఉండి,నేరం యొక్క తీవ్రతకు అనుగుణంగా ఉంటాయ నీ ప్రభుత్వ ఉద్యోగి వంటి అధికార స్థానంలో ఉన్న వ్యక్తి ఈ నేరానికి పాల్పడితే, ఆ నేరాన్ని 'తీవ్రమైనది'గా పరిగణిస్తారని తాడేపల్లి మండలం లోని 10 గ్రామాల్లో బాలల హక్కుల పరిరక్షణ కోసం, బాల్య వివాహాల నివారణ కోసం,బడిఈడు పిల్లలు ఎవ్వరూ బడి బయట ఉండకూడదనే లక్ష్యంతో తమ సంస్థ పని చేస్తోందని తెలిపారు. అనంతరం నెలటూరి నాగమణి మాట్లాడుతూ, సెల్‌ఫోన్ల వల్ల కొన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ, వాటి అతివినియోగం బాలికల ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని, కాబట్టి సమతుల్యత పాటించడం చాలా ముఖ్యమని అన్నారు. అలాగే పిల్లల అక్రమ రవాణా అనేది ప్రపంచవ్యాప్తంగా ఉన్న తీవ్రమైన నేరమని, ఇటువంటి ఘటనలు ఎక్కడైనా తెలిసిన వెంటనే 1098 ఉచిత హెల్ప్‌లైన్ నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైతన్య బాలల పార్లమెంట్ అబ్దుల్ కలాం బాలల పార్లమెంట్‌కు చెందిన పిల్లలు, గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది పి. అనిల్, బి.విజయ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ లో శ్రీ విజేత విద్యార్థుల ప్రతిభ

- ఇంటర్నేషనల్ మ్యాథ్స్ , సైన్స్ ఒలంపియాడ్ కు 22 మంది "శ్రీ విజేత" విద్యార్థుల ఎంపిక
- రాష్ట్రస్థాయి ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన




**పల్నాడు, మార్చి 31, (మనసులో మాట):** వినుకొండ పట్టణంలోని సీతయ్య నగర్ శ్రీ విజేత హై స్కూల్ విద్యార్థులు ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి సత్తా చాటారు. గత నెలలో గుంటూరు నగరంలో ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలంపియాడ్, ఇంటర్నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ సెకండ్ లెవెల్ పోటీ పరీక్షలు జరిగాయి. ఈ పోటీ పరీక్షలకు హాజరైన శ్రీ విజేత హై స్కూల్ విద్యార్థులు 22 మంది రాష్ట్ర స్థాయికి అర్హత సాధించి చరిత్ర సృష్టించారు. అత్యుత్తమ ర్యాంకులతో పాటు మెరిట్ సర్టిఫికెట్ సాధించి 100% ఫలితాలతో అబ్బుర పరిచారు. విజేతలైన విద్యార్థులను పాఠశాలలో మంగళవారం ఘనంగా సత్కరించారు. ఒలంపియాడ్ లో జోనల్ స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులలో సిహెచ్. మనీ శ్రీ చరణ్ 86వ ర్యాంకు, యు. వెంకట తేజ 129 వ ర్యాంకు, ఎ. రేష్మ చౌదరి 175 వ ర్యాంకు, కే ఆశ్రిత్ 179వ ర్యాంకు, ఎ. సౌజన్య 200 వ ర్యాంకు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనపరిచారు. ఈ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ కావూరి సాయికుమార్, మేనేజింగ్ డైరెక్టర్ ఆవులమంద బ్రహ్మయ్య, అధ్యాపక బృందం ఘనంగా సత్కరించి మొమెంటోలు ప్రధానం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కావూరు సాయికుమార్ మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో విద్యార్థులను విజేతలుగా నిలపడమే లక్ష్యంగా పెట్టుకుని శిక్షణ ఇస్తున్నామన్నారు. నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో జాతీయస్థాయి ఫలితాలు సాధించామని, ఒలంపియాడ్ ఫలితాల్లోనూ తమ విద్యార్థులు 22 మంది రాష్ట్రస్థాయి ర్యాంకులు పొందడం గర్వకారణం అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రోత్సహించి శిక్షణ ఇచ్చి వారిని విజేతలుగా మార్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి కారణమైన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం అభినందించింది. కార్యక్రమంలో విజేతలైన విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అమరావతి రాజధానిని ఇక ఎవ్వరూ ఇంచికూడా కదపలేరు

- ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



**నెల్లూరు బ్యూరో , మనసులో మాట మార్చి 31:** రాష్ట్రానికి అమరావతే శాశ్వత రాజధానిగా నిలిచిపోతుందని, ఇకపై దానిని ఎవ్వరూ ఇంచు కూడా కదిలించలేరని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ గారు స్పష్టం చేశారు. సైదాపురం మండలం, లింగనపాళెం గ్రామంలో మంగళవారం సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించి అనంతరం జరిగిన సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అమరావతికి చట్టబద్ధత త్వరలో పూర్తిగా సిద్ధమవుతుందని, ఇప్పటికే అసెంబ్లీలో ఆమోదం లభించిందని తెలిపారు. త్వరలో పార్లమెంట్, అనంతరం రాజ్యసభలోనూ ఆమోదం పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ ప్రక్రియ పూర్తయిన తర్వాత అమరావతి రాజధానిగా శాశ్వతంగా స్థిరపడుతుందని చెప్పారు. గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన ఎమ్మెల్యే, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాజధాని అంశంలో మూడుముక్కలాట ఆడారని ఆరోపించారు. ఆ నిర్ణయాల వల్ల రాష్ట్ర అభివృద్ధి దెబ్బతిన్నదని పేర్కొన్నారు. గత ఐదేళ్ల పాలనలో తీసుకున్న నిర్ణయాల కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నదని, బ్యాంకులు సైతం అప్పు ఇవ్వడానికి ముందుకు రావడం లేదని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వ సహకారం వల్లనే అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. వైసీపీ పాలనలో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి దయనీయంగా మారిందని, కనీస మరమ్మత్తులు కూడా చేయలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన తరువాతే రోడ్ల అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయని తెలిపారు. లింగనపాళ్లెం గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభం కావడం గ్రామ అభివృద్ధికి కీలకమని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, పిఏ సి ఎస్ అధ్యక్షులు మండల కమిటీ నాయకులు, స్థానిక సర్పంచ్, స్థానిక గ్రామ నాయకులు, అధికారులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ కల్లాడులో మానవ హక్కుల దినోత్సవం



పలమనేరు మార్చి 31( మనసులో మాట): అంటరానితనాన్ని నిర్మూలించాలి రెండు గ్లాసుల విధానం పోవాలి దళితుల్లో విద్య అభివృద్ధి కొనసాగించాలి ప్రభుత్వం భూములు సాగు చేస్తున్న ఎస్సీలకు భూ పంపిణీల పట్టాలిస్తామని తాసిల్దార్ ఇన్బనాదం హామీ ఇంటి స్థలాలు లేని వాళ్ళు ససివాలయంలో రిజిస్టర్ చేసుకోవాలని తెలిపినారు తర్వాత ప్రభుత్వ భూమి లేకపోతే భూమి కొనుగోలు చేసి ఇంటి పట్టాలు ఇస్తామని తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు శివా డి గోవింద్ పలమనేరు తాసిల్దార్ ఇన్బానాదం, ఎంపీడీవో భాస్కర్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వీఆర్వో సమీర్ గంగులమ్మ పంచాయతీ సెక్రెటరీ ఉదయ భాస్కర్ సాంఘిక సంక్షేమ శాఖ ఆరోగ్య శాఖ శిశు సంక్షేమ శాఖ పోలీస్ శాఖ సచివాలయం సిబ్బంది వెలుగు ఏపిఎం ఈశ్వరయ్య గ్రామ ప్రజలు కమిటీ సభ్యులు ఏకాంబరం, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## చలివేంద్రాలు ఏర్పాటు చేసి

# ప్రజల దాహార్తి తీర్చాలి

- మున్సిపల్ కమీషనర్ కి నాయకుల వినతి

**పల్నాడు, మార్చి 31, (మనసులో మాట):** చిలకలూరిపేట పట్టణములో ప్రతి సంవత్సరము మాదిరిగానే వేసవి కాలమును దృష్టిలో ఉంచుకొని చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య, అఖిల భారత యువజన సమాఖ్య తరపున మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరి బాబుకు వినతి పత్రం నాయకులు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణానికి ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల నుండి తరచుగా ఏదో ఒక పనిమీద ప్రజలు వస్తూంటారు. వేసవి తీవ్రత 44 డిగ్రీల నుండి 50 డిగ్రీల వరకు ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. కావున కళామందిర్ సెంటర్, అడ్డరోడ్డు సెంటర్, విశ్వనాథ్ సెంటర్, యన్.ఆర్.టి. సెంటర్లలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను కోరారు.

చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల యొక్క దాహార్తిని తీర్చాలని తెలిపారు. ఈ విషయమై కమిషనర్ మాట్లాడుతూ సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి వారం వ్యవధిలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తామని నాయకులకు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్,అఖిల భారత యువజన సమాఖ్య పట్టణ కన్వీనర్ బి.రాంబాబు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనపై

# ఉక్కుపాదం -నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు!

- ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించిన వారికి నోటీసులు



**పల్నాడు, మార్చి 31, (మనసులో మాట):** నరసరావుపేటలో వ్యాపారస్థులు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ట్రాఫిక్ సిఐ లోకనాథం తెలిపారు. మంగళవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వ్యాపారస్థులు తమకు కేటాయించిన మార్జిన్ లోపలే వ్యాపారం నిర్వహించాలని స్పష్టం చేశారు. నియమాలు ఉల్లంఘించిన కొన్ని హోటళ్లకు ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. తోపుడు బండ్ల వారు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని హెచ్చరించారు.

# అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ సమస్యలను పరిష్కరించాలి



**పల్నాడు, మార్చి 31, (మనసులో మాట):** అనేక సంవత్సరాలుగా వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలునిర్వహించినప్పటికి,నేటి వరకు అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కాలేదని అంగన్వాడి వరకర్ల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నాయని సి.ఐ.టి.యు. బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.బాబూరావు అన్నారు.వెంటనే అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం బాపట్లలోని అంగన్వాడి కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.కనీస వేతనం 26 వేలు రూపాయలు ఇవ్వాలని,గ్యాస్ సిలిండర్ ప్రభుత్వమే అందించాలని,ప్రతినెల జీతాలు ఒకటవ తేదీనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు శైలశ్రీ మాట్లాడుతూ మెనూ బిల్లులు పెంచాలని,ఏ నెలకి ఆ నెల క్రమం తప్పకుండా బిల్లులు చెల్లించాలని,తల్లికి వందనం అంగన్వాడీ సెంటర్లో చదువుకుంటున్న పిల్లలకు కూడా వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అంగన్వాడి సెంటర్లకు శాశ్వత భవనాలు ప్రభుత్వమే నిర్మించాలని కోరారు. మెనూలోని సరుకులను ప్రభుత్వమే అంగన్వాడి సెంటర్ల వద్ద వర్కర్స్ అండ్ హెల్పర్స్ కు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.గత ప్రభుత్వంలో 42 రోజులు చేసిన నిరసన దీక్షల సందర్భంగా నేటికూటమి ప్రభుత్వం నాయకులు టెంట్ల వద్దకు వచ్చి,మాప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన వెంటనే,మీ సమస్యలను పరిష్కరిస్తామని,జీతాలు పెంచుతామని హామీ ఇచ్చి,అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినప్పటికీ ఒక్క సమస్య కూడా పరిష్కరించలేదని,ఒక్క రూపాయి కూడా పెంచలేదని,అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నారని అన్నారు.ఈరోజు సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర వ్యాప్తంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయాల వద్ద నిరసన తెలియజేయడం జరుగుతుందని,అందులో భాగంగా బాపట్ల ప్రాజెక్ట్ సిడిపిఓ కార్యాలయం వద్ద నిరసన తెలియ జేస్తున్నామని అన్నారు. అనంతరం బాపట్ల ప్రాజెక్ట్ సిడిపిఓ లక్ష్మీపార్వతికి వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె. శరత్,అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బాపట్ల ప్రాజెక్ట్ కార్యదర్శి.హేమ మాలిని, కోశాధికారి.సీతామహాలక్ష్మి, ప్రాజెక్ట్ నాయకులు శేషు కుమారి,పార్వతి,భారతి తదితరులు పాల్గొన్నారు.

KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
బుధవారం 01 - 04 - 2026


# చదువుకు నైపుణ్యం తోడైతే ఉత్తమ ఫలితాలు



## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

- 30 లక్షల నిధులతో ఎన్టిఆర్ మున్సిపల్ హైస్కూల్, నిమ్మాడ జెడ్పి హైస్కూల్ లలో స్కిల్ ల్యాబ్ ఏర్పాటు
- ఫలించిన కేంద్ర మంత్రి చొరవ.. సి.ఎస్.ఆర్ నిధులతో ల్యాబ్ ల ఏర్పాటు
- భవిష్యత్ లో మరిన్ని పాఠశాలలకు విస్తృతపరుస్తామని హామీ ఇచ్చిన కేంద్ర మంత్రి
- తాను దత్తత తీసుకున్న ఎన్టిఆర్ స్కూల్ అభివృద్ధికి ప్రత్యేక చొరవ

**శ్రీకాకుళం , మార్చి 31 (మనసులో మాట) :** విద్యార్థుల చదువులకు మరిన్ని నైపుణ్యాలు అందివ్వాలనే లక్ష్యంతో కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేసిన ఓ ఆలోచన ఫలితాలను అందిస్తోంది. కేంద్ర మంత్రిగా తనకు అందుబాటులోకి వచ్చిన పరిచయాలను జిల్లా అభివృద్ధికి వినియోగిస్తున్నారు. తాజాగా పియర్సన్ ఇండియా ఎడ్యుకేషన్ సర్వీసెస్ అనే సంస్థ ప్రతినిధులు రామ్మోహన్ నాయుడుతో భేటి అవ్వడం.. వారి కార్పోరేట్ సామాజిక భాద్యత నిధులు జిల్లాకు వినియోగించాల్సిందిగా రామ్మోహన్ నాయుడు కోరడం.. మంగళవారం నాడు ఈ నిధుల వినియోగంకు సంబంధించి శ్రీకాకుళం కలెక్టరేట్ కార్యాలయం నుండి పరిపాలనా ఆమోదం రావడం చకచకా జరిగిపోయాయి. ఈ ఉత్తర్వుల ప్రకారం పియర్సన్ ఇండియా ఎడ్యుకేషన్ సర్వీసెస్ సంస్థ నుండి సి.ఎస్.ఆర్ నిధులు 30 లక్షల రూపాయలు వచ్చాయని.. వీటిని శ్రీకాకుళం నగరంలోని ఎన్.టి.ఆర్ మున్సిపల్ హైస్కూల్ తో పాటు, నిమ్మాడ జిల్లా పరిషత్ హైస్కూల్ లలో స్కిల్ ల్యాబ్ లను ఏర్పాటు చెయ్యాలని, ఒక్కో పాఠశాలలో 15 లక్షల వ్యయంతో మొత్తంగా ముప్పై లక్షలను వీటి నిర్మాణం కోసం వినియోగించాలని స్పష్టమైన ఆదేశాలను సర్వశిక్షా అభియాన్ అధికారులకు జారీ చేశారు. వీటితో పాటుగా కాగ్నో స్పేస్ అనే సంస్థ.. ఈ రెండు ల్యాబ్ ల నిర్వహణ చేస్తూ.. విద్యార్థులకు మరిన్ని నైపుణ్యాలు తోడయ్యేలా చెయ్యాలని పేర్కొన్నారు. ప్రస్తుతానికి ఈ రెండు పాఠశాలలో పైలట్ ప్రాజెక్ట్ గా ఈ స్కిల్ ల్యాబ్ లు సేవలందిచనుండగా.. భవిష్యత్ లో మరిన్ని పాఠశాలలకు ఈ కాన్సెప్ట్ ను విస్తృత పరిచే ఆలోచన చేస్తున్నట్లు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. కాగా గతంలో శ్రీకాకుళం నగరంలోని ఎన్టిఆర్ మున్సిపల్ హైస్కూల్ ను పరిశీలించిన రామ్మోహన్ నాయుడు.. ఈ పాఠశాలను తాను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో అక్కడ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే పూర్తి స్థాయి అదనపు భవనాలు, ఇతర వసతుల కోసం నిధుల మంజూరు జరగగా.. నిర్మాణ దశను అవి పూర్తి చేసుకున్నాయి. తాజాగా వాటితో పాటు స్కిల్ ల్యాబ్ సౌకర్యం కూడా అందుబాటులోకి రావడం పట్ల ఇటు ఎన్టిఆర్ మున్సిపల్ స్కూల్ విద్యార్థులు, నిమ్మాడ జెడ్పి హైస్కూల్ విద్యార్థులు ధన్యవాదాలు తెలుపుతున్నారు. దొరికిన ప్రతీ అవకాశాన్ని జిల్లా అభివృద్ధి వైపు మళ్లిస్తూఉండటంలో కేంద్ర మంత్రి చొరవ పట్ల ప్రసంశలు లభిస్తున్నాయి.

# నర్సీపట్నంలో వైభవంగా ఎగ్జిబిషన్ల ప్రారంభం

## విద్యార్థులందరికీ ఒకరోజు టికెట్ ఖర్చులు చెల్లించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు దంపతులు

**నర్సీపట్నం , మార్చి 31 (మనసులో మాట) :** నర్సీపట్నంలో శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ప్రత్యేక ఎగ్జిబిషన్లను శాసనసభ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు మంగళవారం కుటుంబ సమేతంగా ప్రారంభించారు. పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపం వద్ద ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ప్రాంగణానికి చేరుకున్న స్పీకర్, తన సతీమణి చింతకాయల పద్మావతి , టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ఈ ప్రదర్శనను ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి వచ్చిన పాఠశాల విద్యార్థులందరినీ ఉత్సాహపరిచేలా, వారి ఒకరోజు టికెట్ల ఖర్చును పద్మావతి





చేతుల మీదుగా స్పీకర్ చెల్లించడం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, మరిడమ్మ జాతర సందర్భంగా నర్సీపట్నం చరిత్రలో ముందెన్నడూ లేని విధంగా ఈ ఏడాది మూడు ప్రాంతాల్లో భారీ ఎగ్జిబిషన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టీటీడీ కళ్యాణ మండపంతో పాటు, పెద్ద చెరువు శివాలయం పక్కన మరియు ఎంఆర్ఓ కార్యాలయం వద్ద ప్రజలకు వినోదాన్ని పంచేలా వీటిని అందుబాటులోకి తెచ్చామన్నారు. పట్టణ ప్రజలు, భక్తులు మరియు పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ ఎగ్జిబిషన్లను సందర్శించాలని ఆయన కోరారు. పండుగకు వచ్చే ప్రతి ఒక్కరూ ఈ ప్రదర్శనలను చూసి ఆనందించేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు స్పీకర్ పేర్కొన్నారు.

# టిడ్కో చెల్లింపుల విషయంలో దళారులను నమ్మి మోసపోవద్దు : ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం , మార్చి 31 (మనసులో మాట) :** టిడ్కో గృహాల నగదు చెల్లింపులో దళారులను నమ్మి ఎవరు మోసపోవద్దని ఎమ్మెల్యే విజయ్ చంద్ర హితవు పలికారు. పురపాలక సంఘం కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో టిడ్కో గృహాలు లబ్ధిదారులకు త్వరిత గతిన లబ్ది చేకూరేలా ప్రణాళిక చేసిందన్నారు. 2014-19 సం..మధ్య మూడు రకాల టిట్కో గృహాలు మంజూరు చేయడం జరిగిందన్నారు అందులో కొంతమంది 5వందలు,మరి కొంతమంది 12 వేలు,కొంతమంది 25వేలు , మరి కొంతమంది 50వేలు నగదు చెల్లించారని ఎమ్మెల్యే వివరించారు. కొన్ని అనివార్య కారణాలవల్ల స్థలం విషయంలో జరిగిన జాప్యం కారణంగా ఆ సమయంలో ఇళ్ళ నిర్మాణాలు పూర్తి కాలేదు అన్నారు. తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం ఆ టిట్కో గృహాలను పూర్తి చేయకుండా లబ్ధిదారులు చెల్లించిన నగదు వేరే దానికి మళ్లించి అన్యాయం చేశారన్నారు. ఆ విషయాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో నగదు చెల్లించిన లబ్ధిదారులకు న్యాయం చేయాలని అందుకు సంబంధించిన నగదు?2.25 కోట్లు పురపాలక సంఘ ఖాతాకు జమ చేయడం జరిగిందన్నారు. ఆల్రెడీ నిధులు జమ అయ్యాయని ఆ నగదు లబ్ధిదారులకు చెక్కు రూపంలో ఇవ్వాలా, ఖాతాలో వెయ్యాలన్న నిర్ణయం చేయవలసి ఉందని ఆయన అన్నారు. ఈ విషయాన్ని తెలిసి కొంతమంది హడావిడి చేస్తూ ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తూ లబ్ధి విషయంలో ఆందోళన కలిగించే విధంగా హడావిడి చేస్తు, ప్రజలను రోడ్డుకెక్కిస్తున్నారని అది మంచి పని కాదని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం చేసే పనిని మెచ్చుకోకుండా , తామే చేశామని చెప్పుకోవడం విడ్డూరంగా వింతగా ఉందని అటువంటి వారి మాటలను ప్రజలు నమ్మవద్దని ఎమ్మెల్యే వివరించారు. ప్రభుత్వం చేస్తున్న పనులు అభివృద్ధిపై చర్చించేందుకు వస్తే తాము కూడా అభినందిస్తామని అటువంటి వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తామని విజయ చంద్ర అన్నారు అలా కాకుండా ప్రభుత్వం చేసిన పనిని తాము చేశామన్నట్లుగా చెప్పుకుంటూ లబ్ధిదారుల నుంచి ఎంతో కొంత లబ్ది పొందాలనే ఆలోచనతో హడావిడి చేయడం సరికాదని టిడ్కో లబ్ధిదారులు ఈ విషయంలో ప్రలోభాలకు లోను కావద్దని ఎమ్మెల్యే సూచించారు. అదేవిధంగా ఇదివరకే గృహ నిర్మాణం పనులు పూర్తి చేసుకున్న టిడ్కో ఇండ్ల పంపిణీ కార్యక్రమం కొన్ని మౌలిక సదుపాయాలు పూర్తి కావాల్సి ఉన్నందున జూన్ నెలాఖరిలోగా అవి పూర్తి చేసి లబ్ధిదారులకు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చోడమాంబిక అమ్మ వారిని దర్శించుకున్న మాజీ ఎంపి చలపతి రావు



**అచ్చుతాపురం , మార్చి 31 (మనసులో మాట) :** అచ్యుతాపురం మండలం చోడపల్లి గ్రామంలో శ్రీ చోడమాంబిక అమ్మవారి పండుగ సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు అమ్మ వారి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎలమంచిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూనిశెట్టి రమణ, సీనియర్ నాయకులు కర్రీ వెంకటరమణ,వడిసిల శ్రీనివాస రావు, కూండ్రపు వెంకునాయుడు, లాలం సత్తిబాబు, ధర్మిరెడ్డి నాయుడుబాబు,అల్లు దేముడు, జనసేన నాయకులు వడిసెల నాయుడు, బిజెపి నాయకులు కుండ్రపు నాయుడు, సీరా చిరంజీవి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# లొట్లపల్లి జెడ్పీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 31 :** మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్ఫూర్తిదా యకంగా వ్యవహరించారు. విద్యార్థులతో కలిసి నేలపైనే కూర్చొని భోజనం చేయడం ద్వారా తన నిరాడంబరతను చాటుకున్నారు. వారితో మమేకమై ఉత్సాహాన్ని నింపారు. జామి మండలం లొట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను రాష్ట్ర ఎంఎసఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారత శాఖా మాత్యులు కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ఎంతో ఆప్యాయంగా మమేకమై, వారి చదువుల పురోగతి గురించి ఆరా తీశారు. ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలన్నారు. కష్టపడే వారికి విజయం తప్పక సిద్ధిస్తుందని అన్నారు. బాగా చదువుకోవడం ద్వారానే జీవితంలో గొప్ప అభివృద్ధిని సాధించగలరని ఆయన స్పష్టం చేశారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించిన మంత్రి, స్వయంగా విద్యార్థులకు వడ్డన చేశారు. తన హోదాను



పక్కనపెట్టి, సామాన్యుడిలా విద్యార్థులతో కలిసి నేలపైనే కూర్చుని భోజనం చేయడం అక్కడి వారిని విశేషంగా ఆకట్టుకుంది. భోజనం తర్వాత కాసేపు విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఒక మంత్రి హోదాలో ఉండి కూడా విద్యార్థులతో ఇంత నిరాడంబరంగా గడపడం అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచింది.




# ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేయడమే కమిటీ ప్రధాన లక్ష్యం : జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి

**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 31 :** ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఎక్కడైనా అన్యాయం జరిగినప్పుడు వారికి అండగా నిలవడమే జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ డా ఎన్. ప్రభాకర రెడ్డి స్పష్టం చేశారు. షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలపై జరిగే నేరాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత శాఖల సమన్వయంతో చట్టం అమలు సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ అమలుపై సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ?బాధితులు ఫిర్యాదు చేసిన కేసులలో పురోగతిని, విచారణ తీరును మరియు నిందితులకు శిక్ష పడేలా తీసుకుంటున్న చర్యలను కమిటీ సమీక్షిస్తుందన్నారు. "షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల (అత్యాచారాల నివారణ) చట్టం, 1989 మరియు నియమావళి, 1995" అమలు, గత సమావేశంలో జరిగిన నాలుగవ త్రైమాసిక సమావేశంలో చర్చించిన అంశాల స్థితిపై సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ముందుగా రెవిన్యూ అంశాలు జియమ్మ వలస మండలం బెలగాం గ్రామంలో స్మశాన వాటిక స్థలం, అలాగే తురక నాయుడు వలస గ్రామంలో కుల ధ్రువీకరణ పత్రం మంజూరుపై ఆరాతీసారు. కలెక్టర్ మాట్లాడుతూ స్మశానవాటికలు అవసరాలను గుర్తించి వాటి మంజూరుకు చేర్యలు చేపట్టాలని, స్మశానవాటికలకోసం నివేదికలు సిద్ధం చేసి రానున్న సమావేశంలో అందజేయాలనీ ఆదేశించారు. సమావేశంలో కేసుల పరిశీలన, కేసు నమోదు, దర్యాప్తు పురోగతి, బాధితులకు అందాల్సిన పరిహారాలు, పునరావాస చర్యలు, వేగవంతమైన న్యాయ ప్రక్రియ తదితర అంశాలను అధికారులతో సమగ్రంగా వివరాలు తీసుకున్నారు. కేసులు పెండింగ్లో ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని, బాధితులకు చట్టప్రకారం లభించే అన్ని సహాయక చర్యలు సమయానికి అందించాలని కలెక్టర్ సూచించారు. పోలీసు శాఖ, సామాజిక సంక్షేమ, ఆదివాసి సంక్షేమ విభాగాలు పరస్పరం సమన్వయంతో పని చేయాలని, గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను పెంచాలని సూచించారు. చట్ట ఉల్లంఘన కలిగించే ఏ చర్యనైనా కఠినంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. పార్వతీపురం శాసన సభ్యులు బొనేల విజయచంద్ర మాట్లాడుతూ పార్వతీపురం మండలం పెదబొండపల్లి గ్రామంలో ఎస్సీ కమిషన్ ఛైర్మన్ జవహర్ వచ్చిన సందర్భంగా ఆ గ్రామానికి చెందిన దళిత రైతులు సుక్క శ్రీదేవి అనే వ్యక్తిపై ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు లేవు. ఆమె స్వాధీనంలో ఉన్న భూములు గతంలో ప్రభుత్వం పేద రైతులకు ఇచ్చిన భూములు కాబట్టి అవి స్వాధీనం చేసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పి మాధవ రెడ్డి, ఎఎస్పి మనీషా రెడ్డి పార్వతీపురం, పాలకొండ సబ్ కలెక్టర్లు ఆర్ వైశాలి, పవర్ స్వప్నల్ జగన్నాథ్, జిల్లా రెవెన్యూ అధికారి కె. హేమలత, సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎం. శ్యామల, కమిటీ సభ్యులు, వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను నిజం చేసాం

## సంకల్పంతో ముందుకు సాగాం

- జిల్లా మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి
- విశాఖలో 3200 టిడ్కో గృహాల అందజేత
- భీమిలి, గాజువాక, పెందుర్తిలలో పండగ వాతావరణంలో టిడ్కో గృహాల అందజేత
- ఐదు లేఅవుట్లలో లబ్ధిదారులకు తాళాలు, పత్రాలు అందజేసిన నేతలు
- గాజువాక పరిధి తలారివానిపాలెంలో అట్టహాసంగా కార్యక్రమం
- పాల్గొన్న జిల్లా కలెక్టర్, పల్లా, విష్ణుకుమార్ రాజు



**విశాఖ సిటీ , మార్చి 31 (మనసులో మాట) :** సమష్టి కృషితో ముందుకు సాగామని, పేదల సొంతింటి కలను నిజం చేశామని జిల్లా ఇన్ఛార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. వారి కలను నిజం చేయాలనే దృఢ సంకల్పంతో గృహ నిర్మాణ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లామని గుర్తు చేశారు. గతంలో ప్రారంభమైన గృహ నిర్మాణ పనులు కొంతకాలం నిలిచిపోయినప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన తర్వాత వాటిని పునఃప్రారంభించి వేగవంతం చేసినట్లు గుర్తు చేశారు. జిల్లాలో నిర్మాణాలు పూర్తయిన ఐదు లే అవుట్లలోని 3600 ఇళ్లను ఆయా లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యేలు, ఇతర నేతల చేతుల మీదు గా సోమవారం అందజేశారు. దీనిలో భాగంగా గాజువాక నియోజక వర్గ పరిధి తలారివానిపాలెంలో నిర్వహించిన జిల్లాస్థాయి కార్యక్రమంలో మంత్రి, గాజువాక, ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే లు, జిల్లా కలెక్టర్ పాల్గొని లబ్ధిదారులకు తాళాలు, పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కొన్ని చోట్ల నాణ్యత లోపాలు, అనవసర ఖర్చులు జరిగిన విష యాన్ని గుర్తు చేస్తూ, ప్రస్తుతం నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ బలమైన నిర్మాణాలతో ఇళ్లను పూర్తి చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి కుటుంబం సురక్షితంగా, సౌకర్యవంతంగా నివసిం చేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఉద్ఘాటించారు. ఇప్పటికే లక్షలాది ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తున్నా మని, మిగిలిన ఇళ్లను కూడా త్వరితగతిన పూర్తి చేసి అందరికీ అందిం చేందుకు చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గృహ నిర్మాణంతో పాటు ప్రభుత్వ ం విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగా ల్లో కూడా గణనీయమైన అభివృద్ధి సాధి స్తోందని పేర్కొన్నారు. మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టడం, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడం, రైతులకు ఆర్థిక సహాయం అందించడం వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు. విశాఖ నగరాన్ని శుభ్రమైన, భద్రతతో కూడిన నగరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని, ముఖ్యంగా మహిళల భద్రత కోసం పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి చెప్పారు. పథకాల అమల్లో దివ్యాంగులకు, మహిళలకు భరోసా కల్పిస్తూ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల మద్దతు అత్యంత అవసరమని, వారి ఆశీస్సులతో ఈ అభివృద్ధి పథం మరింత ముందుకు సాగుతుందని మంత్రి ఈ సందర్భంగా ఆకాంక్షించారు. 8వ పేజీలో



మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## అక్రమ కట్టడాల నిలుపుదలలో అధికారుల నిర్లక్ష్యం : గిరిజన యువకుడి ఆవేదన



**కొయ్యూరు , మార్చి 31 (మనసులో మాట) :** అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం రత్నంపేట పంచాయతీ గ్రామంలో గ్రామకంఠం భూమిలో జరుగుతున్న అక్రమ కట్టడాలను అరికట్టడంలో రెవెన్యూ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని బాధిత గిరిజనుడు పాటి చంద్రశేఖర్ ఆరోపించారు.

**ఫిర్యాదు చేసినా స్పందన కరువు:**
గ్రామకంఠం భూమిని ఆక్రమించి గిరిజనేతరులు అక్రమంగా గృహ నిర్మాణాలు చేపడుతున్నారని ఆయన తెలిపారు. ఈ అక్రమ కట్టడాలను నిలుపుదల చేయాలని కోరుతూ ఇప్పటికే జిల్లా యంత్రాంగానికి 'స్పందన' కార్యక్రమంలోనూ, అలాగే స్థానిక కొయ్యూరు తహసీల్దార్ (ఎమ్మార్వో) కార్యాలయంలోనూ లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని, వీఆర్వోకి కూడా తెలియజేసినట్లు ఆయన పేర్కొన్నారు.

**అధికారుల తీరుపై విమర్శలు:**
ఫిర్యాదులు అందినా అధికారులు క్షేత్రస్థాయిలో ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతాల్లోని గ్రామకంఠం భూములను పరిరక్షించాల్సిన బాధ్యత ఉన్న అధికారులు, ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఆ అక్రమ కట్టడాలను నిలిపివేయాలని, గ్రామకంఠం భూమిని కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.

## టిడిపి సీనియర్ నాయకులు, మాల మహానాడు నేత రేబాక మృతి

- వందలాదిగా అంతిమ యాత్రలో పాల్గొన్న ప్రజలు
- భౌతిక దేహంపై పూలమాల వేసి అంజలి ఘటించిన ప్రముఖులు



**అనకాపల్లి రూరల్ , మార్చి 31 (మనసులో మాట) :** తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, మాల మహానాడు జిల్లా మాజీ అధ్యక్షుడు రేబాక రామారావు సోమ వారం మృతి చెందారు. రేబాక రామారావు నీటిపారుదల శాఖలో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందారు. అనకాపల్లి పరిసర ప్రాంతాలలో అందరితోని మంచి పరిచయాలు కలిగి ఉండడం, అందరిని నవ్వుతూ ఆప్యాయంగా పలకరించడం ఈయన ప్రత్యేకత. ఈయన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుగా ఉంటూ మాజీమంత్రి దాడి వీరభద్రరావుకు కుడి భుజంగా చివరివరకు పనిచేశారు. అలాగే అనేక సంఘాలలో పనిచేశారు ముఖ్యంగా మాల మహానా దులో జిల్లా అధ్యక్షుడిగా అనేక పదవులలో పని చేసి సేవలు అందించారు. ఈయన తన చేతి చమురు వదిలించుకుని కార్యక్రమాలు చేపట్టే వారిని పలువురు చెప్పడం విశేషం. తరచూ అనేక సేవ కార్యక్రమాలలో పాల్గొని పేదలు, కులానికి సేవలు అందించేవారు. ఈయన మరణ వార్త జిల్లా వాసులకు ద్విగ్భాందినీ కలిగించాయి. ఆయన ప్రార్థిహ దేహంపై ప్రముఖులు పూలమాలవేసి అంజలి ఘటించారు. రామారావుకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారులు కూడా తండ్రి అడుగుజాడల లోనే నడుస్తున్నారు. ముఖ్యంగా పెద్ద కుమారుడు రేబాక మధుబాబు తన తండ్రి రామారావు అడుగు జాడలలో నడుస్తూ పలు సేవా కార్యక్రమాలలో నిత్యం బిజీగా గడపడం గొప్ప విషయం. రామారావు అంతిమయాత్రలో వందలాదిగా తరలి వచ్చి అశ్రు నయనాలతో వీడ్కోలు పలికారు.

## ఘనంగా బంగారు తల్లి అమ్మ పండుగ



**మల్కాపురం , మార్చి 31 (మనసులో మాట) :** విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం 60వ వార్డు పరిధి హనుమాన్ సంజీవ్ కాలనీ లో కొండపై కొలువై ఉన్న బంగారమ్మ తల్లి పండుగ ఆలయ నిర్మాణ వ్యవస్థాపకులు ఉద్ధ భాస్కర్ రావు, దంపతులు ముందుగా పండితుల వేదమంత్రాల మధ్య స్థానిక భక్తుల నడుమ అమ్మవారికి ప్రత్యేక పూజలు గావించి అమ్మవారికి మొక్కిన మొక్కులను తీర్చుకుని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించిన అనంతరం భక్తులతో పాటు, స్థానికంగా గల అనాథ బాలబాలికలకు అన్న వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు, భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను నిజం చేసాం

**ఇంటిని ఆస్తిగా కాదు.. నివాసయోగ్యంగా భావించాలి : పల్లా**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో ప్రయాసలు పడి ఈ ఇళ్లను నిర్మించిందని, వీటిని లబ్ధిదారులు ఆస్తిగా కాకుండా నివాసయోగ్యంగా భావించాలని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఇళ్లను వేరే వాళ్లకు అద్దెకు ఇవ్వటం.. ఇతర కార్యకలాపాలు నిర్వహించటం చేయకుండా లబ్ధిదారులు తప్పకుండా వచ్చి నివసించాలని హితవు పలికారు. ఆహ్లాదకర వాతావరణం లో కాలుష్య రహిత ప్రాంతంలో గృహ సముదాయం ఉందని, లబ్ధిదారులందరూ ఇక్కడే ఉండాలని సూచించారు. ఎలాంటి సమస్య వచ్చినా తక్షణమే పరిష్కరిస్తామని చెప్పారు. నిర్మాణాలు, డిజైన్ల విషయంలో అనధికారిక చర్యలకు పాల్పడ్డ వారిపై కాస్త కఠినంగానే వ్యవహరిస్తామని ఈ సందర్భంగా పల్లా హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో వీటిపై నిర్లక్ష్యం ప్రదర్శించినా కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని గుర్తు చేశారు.

**ఎన్నో ఏళ్లనాటి కల నెరవేరుతోంది విష్ణుకుమార్ రాజు**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఎన్నో ఏళ్ల నాటి పేదల సొంతింటి కల నెరవేరుతుందని ఉత్తర ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు పేర్కొన్నారు. పీఎంఏవై ద్వారా కేంద్రంకొంత సాయమందించగా.. వసతులు, స్థలం ఇతర రూపాల్లో రాష్ట్ర ప్రభుత్వం సాయమందించిందని గుర్తు చేశారు. అత్యంత నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ షియర్ వాల్ టెక్నాలజీ ద్వారా ఇళ్లను నిర్మించారని, చాలా దృఢంగా ఉంటాయని పేర్కొన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలోనే టిడ్కో ప్రక్రియ మొదలైందని, మరలా ఆయన హయాం లోనే పేదలకు ఇళ్లను అందజేయటం యాదృచ్ఛికమని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో రంగులు మార్చారు గానీ.. పేదలకు ఇళ్లను ఇవ్వలేకపోయారని విమర్శించారు.

**కష్టాలు తొలగిపోతాయి.. ఇక నుంచి ఆనందమే : జిల్లా కలెక్టర్**

వివిధ కారణాల వల్ల టిడ్కో ఇళ్ల అందజేతలో జాప్యం చోటు చేసుకుందని,



అయితే నేటితో లబ్ధిదారుల కష్టాలు తొలగిపోతాయని, ఇక నుంచి అంతా ఆనందకర జీవితమే ఉంటుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ వ్యాఖ్యానించారు. త్వరలోనే ట్రై జంక్షన్ వద్ద జరుగుతున్న ఇళ్లను కూడా పూర్తి చేసి అందజేస్తామని చెప్పారు. అయితే ఇలాంటి గృహ సముదాయాల్లో నిర్వహణ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, అసోషియేన్లు ఏర్పాటు చేసుకొని పక్కాగా నిర్వహించుకోవాలని సూచించారు. ఇళ్లతో పాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని హితవు పలికారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంతమంతా బాగా అభివృద్ధి చెందుతుందని, అన్ని రకాల అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే కాలనీలో ఎలాంటి సమస్య ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా చెప్పారు.కార్యక్రమంలో భాగంగా మంత్రి, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు లబ్ధిదారుల సమక్షంలో గృహాలను ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో వారికి తాళాలు, సంబంధిత పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు. రైల్వే న్యూ కాలనీకి చెందిన కోలా హైమావతి భావోద్వేగానికి గురయ్యారు. పదేళ్ల నుంచి ఇల్లు కోసం ఎదురు చేస్తున్నానని, ఈ రోజు ఆ కల నెరవేరిందని సంతోషంగా వ్యక్తం చేశారు. అలాగే మాధవధార 51వ వార్డుకు చెందిన సంతోషి అనే మహిళ మాట్లాడుతూ మా ప్రాంత రిసోర్స్ పర్సన్ ఫోన్ చేసి చెప్పినప్పటి నుంచి నిద్ర పట్టలేదని, ఎప్పుడెప్పుడు తెల్లవారుతుందా అని ఎదరు చూశానని చెప్పారు. ఇల్లు మా చేతికి రావటం చాలా ఆనందంగా ఉందని ఆమె తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

**జిల్లాలో టిడ్కో స్వరూపం..ఇళ్ల వివరాలు**

జిల్లాలో మొత్తం30 లే అవుట్లలో 20,264 గృహ నిర్మాణాలు చేపట్టారు.వాటిలో 4,424 ఇళ్లను ఇప్పటికే పూర్తి చేసి పలు దఫాల్లో లబ్ధిదారులకు అందజేశారు. తాజాగా సోమవారం మరొక ఐదు లేఅవుట్లలో 3,600 ఇళ్లను లబ్ధిదారులకు అందజేశారు. వీటిలో పెందుర్తి నియోజకవర్గ పరిధి మంత్రిపాలెంలో రూ.33.60 కోట్లతో చేపట్టిన 336 ప్లాట్లు ఉండగా, భీమిలి నియోజకవర్గ పరిధి కొమ్మాదిలో రూ.30.55 కోట్లతో చేపట్టిన 336 ప్లాట్లు ఉన్నాయి. అలాగే గాజువాక నియోజకవర్గ పరిధి తలారివానిపాలెం, దువ్వాడ, పెదగంట్యాడ లేఅవుట్లలో రూ.253.88 కోట్లతో నిర్మించిన 2928 ప్లాట్లు ఉన్నాయి. మిగిలిన ఇళ్లను ఏప్రిల్,జూన్ మాసానికి పూర్తి చేసి లబ్ధిదారులకు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ సత్యవేణి, డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, స్థానిక ప్రజా ప్రతినిధులు కె.ఎన్.ఆర్, ఇప్పలి లక్ష్మి, ముత్యాలు,టిడ్కో ఈఈసుధాకర్,అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పేదలను సంపన్నులు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి

- పి-4 కార్యక్రమ మొదటి వార్షికోత్సవ వేడుకలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్
- పలువురికి అవార్డులతో సత్కారం

**విశాఖ సిటీ ,మార్చి 31 (మనసులో మాట) :** స్వర్ణాంధ్ర 2047 పి- 4 విధానం లో సమాజంలోని పేదలను సంపన్నులు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే సి హెచ్. వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు . విశాఖ జీవీఎంసీ జోన్ -4 నాలుగవ అంతస్తులో సోమవారం జరిగిన పి-ఫోర్ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పి-ఫోర్ విజయానికి సహకరించిన అనేక మందిని సన్మానించారు. ముఖ్యంగా 30 వార్డులో టిడిపి యువజన నేత, విశాఖ దక్షిణ నియోజవర్గం ఫుట్ పాత్ హాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రముఖ సామాజిక సేవా కార్యకర్త ఎర్రబిల్లి ప్రభాకర్ రావు సేవలను గుర్తిస్తూ అవార్డుతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవ, క్రీడలు, సాంస్కృతిక,ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహకరిస్తూ, ఉచిత వైద్య శిబిరాలు, రక్త



దానం, లీగల్ ఎవేర్నెస్, పర్యావరణం, పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తూ పి-ఫోర్ వంటి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలను చైతన్య పరుస్తూ, సంఘటితం చేస్తూ ఎర్రబెల్లి ప్రభాకర్ రావు చేస్తున్న సేవలను కొనియాడారు.స్వర్ణాంధ్ర 2047 పి- 4 విధానంలో సమాజంలోని పేదలను సంపన్నులు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు . పి 4 కార్యక్రమం అమల్లోకి వచ్చి ఏడాది కాలంలో అనేక మార్పులు వచ్చాయని , బంగారు కుటుంబాలకు సహకారం అందించిన మార్గదర్శకులకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, మార్గదర్శకులు బంగారు కుటుంబాలు పి- 4 సభ్యులతో జరిగిన సమావేశములో పలు అంశాలు ప్రస్తావించారు. సమాజంలో అనగారివర్గాలను, సంపన్నుల సహకారంతో పైకి తీసుకురావడానికి చేపట్టిన పి 4 విధానం ఇప్పుడిప్పుడే మంచి ఫలితాలను ఇస్తుందని తెలిపారు. సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్నవారు తమవంతు సహకారం తో సమాజంలో మార్పులు తీసుకురావడానికి ఎంతో మంది అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో పి 4 ద్వారా లబ్ధి కలగడం పై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో కూటమి నేతలు, ప్రముఖులు పాల్గొన్నారు.

## పీఎం జన్ మన్ గృహప్రవేశాలు

**గూడెం/ సీలేరు , మార్చి 31 (మనసులో మాట) :** గూడెం కొత్తవీధి మండలం వంచుల పంచాయతీ పరిధిలోని కొడిసింగి గ్రామంలో గృహప్రవేశాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమం స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ, ఎంపీపీ బోయిన కుమారి అధ్యక్షతన, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పోత్తూరు కొండలరావు సారథ్యంలో జరిగింది.గృహ నిర్మాణ శాఖ ఏఈ పసుపులేటి లక్ష్మీ విమల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్య




క్రమంలో లబ్ధిదారులు తమ కొత్త ఇళ్లలోకి ప్రవేశించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మరియు పార్టీ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పివిటిజీ ఆదిమ గిరిజనుల అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని 'పీఎం జన్ మన్' పథకం ద్వారా గృహాలు, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాయని తెలిపారు. లబ్ధిదారులు ఈ సదుపాయా లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చల్లంగి అచ్యుత్, గాబ్రియల్, వైసీపీ నాయకులు లొంజా గణపతి, అరడ సత్తిబాబు,జోగిరాజు, గంగరాజు, గృహ నిర్మాణ శాఖసిబ్బంది సెగ్గే సూరిబాబు, చిట్టి పడాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు పి4 ఉపయుక్తం

- విశాఖ జిల్లా ఇంచార్జి మంత్రి బాల వీరాంజనేయ స్వామి

**విశాఖ సిటీ , మార్చి 31 (మనసులో మాట) :** పేదరికం లేని సమాజాన్ని నిర్మించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్ర బాబు నాయుడు పి4 కార్యక్రమం ప్రవేశ పెట్టారని, రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు పి4 బలమైన ఆయుధమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం సాయంత్రం మధురవాడ వైజాగ్ కన్వెన్షన్ లో జరిగిన పి4 తొలి వార్షికోత్సవం కార్యక్రమంను మంత్రి బాల వీరాంజనేయ స్వామి ,భీమిలి ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు ,జిల్లా కలెక్టర్ ఎం. ఎన్.హరేందిరా ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మంత్రి బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ జిల్లాలో 1,05,186 మంది బంగారు కుటుంబాలను గుర్తించారని,వారిలో 66,103 కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో 7,539 మంది మార్గదర్శకులు పేదల ఉన్నతికి కృషి చేస్తున్నారని వారిని అభినందించారు. ఇంకా 34 వేల కుటుంబాలను దత్తత తీసుకోవలసి ఉందని వారికోసం 100 శాతం మార్గదర్శులను గుర్తించడానికి చొరవ చూపాలన్నారు. పేదల ఆర్థిక ఉన్నతి కోసం మార్గదర్శులు ముందుకు రావాలన్నారు. భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ మానవ సంబంధాలు పెంచడానికి, పేదరికం తొలగించడానికి పి4 కార్యక్రమం ఒక వేదికని అన్నారు. ప్రతి ఒక్కరూ సమాజానికి కొంత సేవ చేయాలని, సేవ చేయాలనే తపన ఉండాలన్నారు. ప్రభుత్వాలు ఎన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా సంక్షేమం, అభివృద్ధి ఇంకా అవసరం ఉందని కనుక మార్గదర్శులు ముందుకు రావాలన్నారు. సమాజంలో ధనవంతులు అయిన



వారు పేదలకు చేయి అందించి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలన్నారు. భీమిలి నియోజకవర్గం మోడల్ నియోజకవర్గంగా తీసుకు వెళ్లడానికి సహకరించాలన్నారు.జిల్లా కలెక్టర్ ఎం ఎం హరేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ పి4 కార్యక్రమం ద్వారా పేదరికం అరికట్టవచ్చు అన్నారు. పేదరిక నిర్మూలనకు పి4 మంచి ఆయుధమని పేర్కొన్నారు. కమ్యూనిటీ భాగస్వామ్యులైతేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్ గా చేయడానికి పి4 ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలో పరిశ్రమలు స్వచ్ఛంద సంస్థలు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడంలో సహకరిస్తున్నారు. అందుకుగాను 22 సంస్థలను గుర్తించి వారికి సర్టిఫికెట్లు అందజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మార్గదర్శులు, బంగారు కుటుంబాలతో మంత్రి బాల వీరాంజనేయ స్వామి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ముఖి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 22 సంస్థలకు సంబంధించిన ప్రతినిధులకు సర్టిఫికెట్లు అందజేశారు. మార్గదర్శులు పేదల అభివృద్ధికి చేస్తున్న కార్యక్రమాలను వివరించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి 0 నారా చంద్రబాబు నాయుడు నాయుడు పేట నుండి పాల్గొనగా మంత్రి , ఎమ్మెల్యే , జిల్లా కలెక్టర్, తదితరులు లైవ్ లో వీక్షించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ఆర్డీవో సంగీత్ మాధుర్, సిపిఓ శ్రీనివాసరావు పలువురు మార్గదర్శులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ వినతులకు సకాలంలో పరిష్కారం చూపాలి

- అధికారులను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి
- వివిధ సమస్యలపై 294 వినతులు సమర్పించిన ప్రజలు

**విశాఖ సిటీ , మార్చి 31 (మనసులో మాట) :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో ప్రజల నుంచి వచ్చే వినతులకు సకాలంలో నాణ్యమైన పరిష్కారం చూపాలని అధికారులను జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి ఆదేశించారు. ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో నిర్వహించిన పీజీఆర్ఎస్ లో అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజల నుంచి అందే పిర్యాదులకు తగిన విధంగా సరైన రీతిలో ఎండార్స్మెంట్ ఇవ్వాలని, సంతృప్తికర విధంగా పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఫిర్యాదుదారులు వివిధ సమస్యలపై 294 వినతులు సమర్పించగా అందులో రెవెన్యూ



విభాగానికి చెందినవి 50, జీవీఎంసీ 69 ఉన్నాయి. ఇతర అన్ని శాఖల సంబంధించి 145 వినతులు రాగా పోలీస్ శాఖకు 30 వచ్చాయి. జాయింట్ కలెక్టర్ తో పాటు డి.ఆర్.ఓ. ఎం విశ్వేశ్వర నాయుడు నాయుడు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# నేటితో ముగిసిన గ్రామ పంచాయితీ పాలకవర్గాల పదవీకాలం

**ఎస్. రాయవరం , మార్చి 31 (మనసులో మాట) :** ఎస్. రాయవరం మండలంలోని 28 గ్రామపంచాయితీల పాలకవర్గం పదవీకాలం నేటితో ముగియునుంది. దీనితో ఈపంచాయితీలకు ఎన్నికలు జరిగేంత వరుకు ప్రత్యేకధికారులును ప్రభుత్వం నియమించనుంది. ప్రత్యేక అధికారూలును నియమించేందుకు జిల్లా పంచాయితీ అధికారి ప్రత్యేకాధికారుల జాబితాను సీద్ధంచేసారు. 2021 ఏఫ్రిల్ 2వతేదిన ప్రస్తుత పాలకవర్గాలు భాద్యతలు చేపట్టారు. నేటి తో అయిదేళ్ళ పదవికాలం పూర్తికానుంది. పంచాయితీలుకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేకపోవటంతో మండలస్థాయి అధికారులును ప్రత్యేక అధికారులుగా నియమించేందుకు జిల్లాకలెక్టరు అమోదం తెలపవలిసి ఉంది.



తమకు అనువైన అధికారిని ప్రత్యేకాధికారిగా నియమించుకునేందుకు కూటమినేతలు ఇప్పటికే పైరవీలు ప్రారంభించారు.బిసి జనగణన, కుటుంబసర్వే, పంచాయితీల పునర్విభజన, కొత్తపంచాయితీల ఏర్పాటు వంటివి పూర్తిఅయిన తరువాతే పంచాయితీ లకు ఎన్నికల జరగనున్నాయి. ఇప్పటికే సర్పంచ్ అభ్యర్థులు గా ప్రచారంచేసుకున్న అభ్యర్థులు మరికొంత కాలం వేచిఉండక తప్పదు.

# గ్రామాల అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు

**రోలుగుంట , మార్చి 31 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం కొండపాలెం, కంచుగుమ్మల ,శరభవరం, అడ్డసారం,పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులకు నేడు శ్రీకారం చుట్టారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా సిమెంట్ రోడ్లు, వాటర్ ట్యాంకులు మరియు వివిధ ప్రాజెక్ట పనులకు చోడవరం శాసనసభ్యులు కేఎస్ఎ న్ఎస్ రాజు ఘనంగా శంకుస్థాపన చేశా రు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యేతో పాటు రోలుగుంట మండల అధ్యక్షుడు పంచాడ చంద్ర, సర్పంచ్ చిరంజీవి, సీనియర్ నాయకులు మౌళి, ఎంపీటీసీ సుర్ల రామకృష్ణ, కంచు గుమ్మల సర్పంచ్ బండారు శ్రీను, పిఎసిఎస్ అధ్యక్షుడు సుర్ల బాబులు,లగుడు సత్తిబాబు



సబ్బవరపు పెద్ది నాయుడు నాయకులు పార్టీ శ్రేణులు అలాగే ఇతర మండల నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ, "గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజల ప్రాథమిక అవసరాలైన రోడ్లు, రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. కొండపాలెంలో చేపట్టిన ఈ పనులను అత్యంత వేగంగా, నాణ్యతతో పూర్తి చేస్తాం," అని స్పష్టం చేశారు. దీనికి స్పందించిన గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు.చాలా కాలంగా ఎదురుచూస్తున్న సిమెంట్ రోడ్లు,నీటి సౌకర్యాల పనులు ప్రారంభం కావడంతో కొండపాలెం గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నందుకు ఎమ్మెల్యేకు మరియు స్థానిక నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలో గల వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ శ్రేణులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక

## పంచాయతీలకు ప్రత్యేక అధికారులు



**కోటవురట్ల , మార్చి 31 (మనసులో మాట) :** కోటవురట్ల మండలంలో 25 పంచాయతీలకు ఆరుగురు ప్రత్యేక అధికారుల నియామకానికి జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపించినట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. పంచాయతీలు పాలకవర్గం పదవీకాలం ఏప్రిల్ 2వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆరుగురు గెజిటెడ్ అధికారులను ఎంపిక చేశామన్నారు. ప్రభుత్వం నుంచి ఆమోదం లభించిన తరువాత 3వ తేదీ నుంచి ప్రత్యేక అధికారులను నియమిస్తామన్నారు. తనతో పాటు తహసిల్దారు తిరుమలరావు, డిప్యూటీ ఎంపీడీవో కూర్మారావు, మండల విద్యాశాఖ అధికారి రామారావు, మండల వ్యవసాయ అధికారి సరోజినీ, మండల పరిషత్ పరిపాలన అధికారి నాగేశ్వరరావును ప్రత్యేక అధికారులుగా ఎంపిక చేస్తూ ప్రతిపాదనలు పంపించమన్నారు. ఒకటి రెండు రోజుల్లో ప్రతిపాదనలకు ఆమోదం లభిస్తుందన్నారు. మూడవ తేదీ నుంచి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభం అవుతుందన్నారు.

## డెంకాడ పీహెచ్‌సీ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### డ్యూటీ డాక్టర్ గైర్హాజరుపై తీవ్ర ఆగ్రహం



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 31 :** జిల్లా కేంద్రం సమీపాన ఉన్న డెంకాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎస్‌రాంసుందర్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో విధుల్లో ఉండాల్సిన డాక్టర్ గైర్హాజరు కావడం పట్ల కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో ఇద్దరు డాక్టర్ల లో డాక్టర్ ఎం. శివరామకృష్ణ ఎఫ్‌పి క్యాంప్‌కు వెళ్లగా, విధుల్లో ఉండాల్సిన డాక్టర్ ఎన్. అనూష లంచ్‌కు వెళ్లారని సిబ్బంది వివరణ ఇచ్చారు. అయినప్పటికీ విధుల్లో డాక్టర్ అందుబాటు లో లేకపోవడాన్ని కలెక్టర్ తీవ్రంగా పరిగణించారు. వెంటనే జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని ఫోన్ ద్వారా సంప్రదించి, సంబంధిత డాక్టర్‌కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు.అనంతరం కలెక్టర్ ఓపి రిజిస్టర్‌ను పరిశీలించి 39 మంది రోగు లు నమోదు అయినట్లు గుర్తించారు. అలాగే మం దుల స్టాక్ రూమ్, స్టాక్ రిజిస్టర్‌ను కూడా పరిశీలిం చారు.వార్డులో బెడ్స్‌తో పాటు మెడిసిన్ బాక్సులు నిల్వ ఉంచడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేస్తూ, ఆసుపత్రి నిర్వహణలో నిబంధనలు ఖచ్చితం గా పాటించాలని ఆదేశించారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది తమ విధులను కచ్చితంగా నిర్వర్తించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## అరబుపాలెం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత శ్రీనివాస రావు కే దక్కుతుంది



**మునగపాక , మార్చి 31 (మనసులో మాట) :** మండలంలో గల అరభుపాలెం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులను స్వయంగా సర్పంచ్ శ్రీనివాసరావు సత్కరించారు. అలాగే సర్పంచ్, శ్రీనివాసరావును , ఉప సర్పంచ్, దొడ్డి కృష్ణను సచివాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రేపటితో పదవీకాలం ముగిస్తున్నందున గత ఐదు సంవత్సరాలుగా పాలకవర్గ సభ్యులు, సచివాలయ సిబ్బంది ఎంతగానో సహకారం అందించి పంచాయతీ అభివృద్ధిలో భాగస్వామ్యులయ్యారని, వీరందరూ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి గ్రామాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని శ్రీనివాసరావు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులతో పాటు ఎంపీటీసీ సభ్యురాలు బొడ్డేడ హైమావతిని శ్రీనివాసరావు సత్కరించారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు, అంగన్వాడీ టీచర్లకు, ఆశా కార్యకర్తలకు, పాలకవర్గ సభ్యులకు సర్పంచ్ శ్రీనివాసరావు భోజనాలు ఏర్పాటు చేశారు.




## - పివిటిజీలకే అధిక ప్రాధాన్యం
## - పీఎం జన్ మన్ రెండో విడత గృహ ప్రవేశ కార్యక్రమంలో డాక్టర్.సియ్యారి దొన్ను దొర

**పెదబయలు , మార్చి 31 (మనసులో మాట) :** తెలుగుదేశం పార్టీ తమది పని చేసే ప్రభుత్వమని కబుర్లతో కాలం వెళ్ళబుచ్చే ప్రభుత్వం కాదని చెప్పేందుకు పిఎం జెన్ మన్ పథకం కింద రెండో విడతలో 19 వేలకు పైబడి గృహాల ప్రవేశమే సాక్ష్యమని ఏపీఎస్‌ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ లిడాక్టర్ సియ్యారి దొన్ను దొర లి పేర్కొన్నారు.తానెప్పుడూ పివిటిజీలకే అధిక ప్రాధాన్యమిస్తానని ఏ కార్యక్రమం చేపట్టినా తొలి ప్రాధాన్యం వారికేనని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండో విడతగా పీఎం జన్ మన్ గృహాల ప్రారంభోత్సవం చేపట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా పెదబయలు మండలం కిముడుపల్లి పంచాయతీ చేదుపుట్టు, పులిగొంది గ్రామాలలో పిఎం జన్ మన్ గృహ ప్రవేశాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ శోభ రాణి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 19, 963 ఇళ్లను పీఎం జన్మన్ పథకం కింద రెండో విడతలో భాగంగా ఈరోజు కూటమి ప్రభుత్వం గృహప్రవేశాలు చేసిందన్నారు. ఈ పథకంలో భాగంగా పేదల ఇల్ల నిర్మాణం కోసం కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెట్లు ఇళ్ల స్థలం ఉచితంగా ఇస్తుందని చెప్పారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ పివిటిజీలకు 50,000 నుంచి లక్ష వరకు అదనపు ఆర్థిక సహకారం చేస్తుందన్నారు. పేదవారి సొంతింటి కళ నెరవేరబోతున్న రోజు అని చెప్పారు. రాబోయే రోజుల్లో ఇప్పటికీ సొంతింటి కల నెరవేరని వారి కలలను కూడా కూటమి ప్రభుత్వం నెరవేర్చబోతుందని పేర్కొన్నారు. పేదలకు అండగా తోడుగా ఉండే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అన్నారు. ఒకపక్క అభివృద్ధి మరోపక్క సంక్షేమాన్ని సమాంతరంగా చేస్తున్న ప్రభుత్వం అన్నారు.ఈ ఆదరణ చూసి నేను పిపిటిజీగా ఎందుకు పుట్టలేదా? అని అనిపించింది అని ఆయన అన్నారు.చేదుపుట్టు గ్రామం పేరు చెప్పగానే పేర్ల ఉన్న చేదు కాకుండా చాలా తీయగా తనకు కనిపించిందన్నారు. చాలా గ్రామాల్లో పర్యటించాను.. అక్కడ సమస్యలు తెలుసుకున్నాను కానీ ఎంత ఆప్యాయత అనురాగం చూపించిన గ్రామాలు తనకు చాలా తక్కువగా కనిపించాయి. అందులో మీ గ్రామం మొదటిది అని అన్నారు. చేదుపుట్టు గ్రామస్తులు చూపిన ప్రేమ అభిమానాన్ని తాను మరిచిపోబోనని చెప్పారు. తనపై పిపిటిజీలకు ఎంతైతే ప్రేమ అనురాగం ఉందో అంతకుమించి తాను తొలత అభిమానించేది పివిటిజిలనేనని తెలిపారు.కచ్చితంగా బస్సు సౌకర్యం కల్పిస్తాం స్థానిక సర్పంచి శోభారాణి తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారని కచ్చితంగా ఈ గ్రామానికి ఆమె కోరినట్టుగానే ఏపీఎస్‌ఆర్టీసీ బస్సు తిరుగుతుందని దొన్ను దొర చెప్పారు. కానీ దానికంటే ముందు గ్రామానికి రోడ్డు అవసరమని రోడ్డు లేకుండా బస్సు తిరగడం కష్టం కాబట్టి ముందు రోడ్డుకు నిధులు మంజూరు చేయించే బాధ్యతను తీసుకొని రోడ్డ నిర్మాణం జరిగిన తర్వాత బస్ సర్వీస్ ను ఏర్పాటు చేస్తామని ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వెచ్చంగి కొండయ్య , మండల ప్రధాన కార్యదర్శి కొర్ర రాజారావు , తెలుగు యువత నియోజకవర్గ కార్యదర్శి బండా వినోద్ , ఎంపీటీసీ కాసులమ్మ, వైస్ సర్పంచ్ మత్స్యరాజు , గ్రామ కమిటీ కార్యదర్శి కొర్ర భీమేశ్వరరావు , పాంగి హరి బాబు , మండల మహిళా అధ్యక్షులు కిముడు మహేశ్వరి , ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కొర్ర బాబు రావు , కొర్ర మిత్తాయి , పాంగి జగబంధు , పాంగి సింహాచలం , పూజారి భోజన్న , కొర్ర తమన్న , పాంగి రామారావు , కొర్ర విశ్వనాథం , కొర్ర నాగరాజు , కిముడు శివలింగం నాయుడు , వంతాల నాగరాజు , పార్లమెంట్ టిఎన్ టియుసి అధ్యక్షుడు పట్టిబోయిన శంకర్ నాయుడు , అరకు నియోజకవర్గం అధికార ప్రతినిధి తడబారికి చిన్న గేన్ను , అరకు వ్యాలీ క్లస్టర్ ఇంచార్జి కొర్ర శేఖర్ , మాజీ సూపర్ ఎంపిటిసి వంతల వెంకటరావు , సిరిగం పంచాయతీ అధ్యక్షుడు పూజారి మాణిక్యం , టిడిపి సర్పంచులు, ఎంపీటీసీలు, క్లస్టర్ ఇంచార్జిలు, భూత్ ఇంచార్జ్, కార్యకర్తలు పాల్గొన్నారు . అలాగే మండలంలోని అధికారులు హౌసింగ్ అధికారులు ఎస్. గిరీష్, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పదవి విరమణ ఉపాధ్యాయునికి ఘన సన్మానం

**చింతపల్లి , మార్చి 31 (మనసులో మాట) :** రింతాడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో పనిచేస్తున్న సోషల్ స్టడీస్ ఉపాధ్యాయుడు చల్లంగి సన్యాసిరావు మాస్టర్ పదవి విరమణ చేయుచున్నందున మంగళవారం పాఠశాల వద్ద పదవి విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు .రింతాడ గ్రామ సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, ఉప సర్పంచ్ సోమేష్ కుమార్ కార్యక్రమంలో పాల్గొని సన్యాసిరావు మాస్టర్ ని శాలువాతో ఘనంగా సన్మానించి ఆయనకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జీవిత చరిత్ర పుస్తకమును బహుకరించారు. ప్రభుత్వ ఉద్యోగిగా 40 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో రాణించి ,ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారని పలువురు కొనియాడారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవిస్తూ ఆదివాసి సమాజానికి మేధోపరమైన సేవలు అందిం చాలని కోరుతూ శుభాకాంక్షలు పలువురు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు సుమిత్ర, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు,తోటి ఉద్యోగులు ,పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందితో పాటు నాయకులు బొబ్బిలి లక్ష్మణ్,జల్లి సుధాకర్, బొబ్బిలి వెంకటరావు, పాత్రికేయులు,పాఠశాల విద్యా కమిటీ మరియు విద్యార్థులు, బంధువులు,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసన

**పాడేరు (టౌన్) , మార్చి 31 (మనసులో మాట) :** అంగన్వాడి సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ పాడేరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసు వద్ద నిరసన చెప్పటారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అంగన్వాడీ హెల్పర్సన్ ఉ వర్కర్స్ యూనియన్ సిఐటియు కార్యదర్శి వి భాగ్యలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి చిన్నారి, సిఐటియు జిల్లా సహకార దర్శి లింగేరి సుందర రావు మాట్లాడుతూ.... అంగన్వాడి కార్మికులకు కనీస వేతనం( పెరుగుతున్న ధరలు కనుగుణంగా ) 26,000 చెల్లించాలని, మే నెల మొత్తం వేసవి సెలవులు ఇవ్వాలని, గ్రాడ్యుయేటెడ్ గైడెన్స్ ఇవ్వాలని, వేతనంతో కూడిన మెడికల్ సౌకర్యం కల్పించాలని, 1810 మినీ సెంటర్లు మెయిన్ సెంటర్లుగా అప్డేట్ చేయాలని చెప్పి, 50% ప్రమోషన్ ఇవ్వాలనేది రద్దు చేయాలని అన్నారు. గత ప్రభుత్వం 42 రోజులు పాటు సమ్మె చేసినప్పటికీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉండగా మా ప్రభుత్వం వస్తే అంగన్వాడీ కార్మికులకు వేతనాలు పెంచుతామని చెప్పి హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు . అయినప్పటికీ నేటికీ రెండు సంవత్స రాలు దాటినప్పటికీ జీతాలు పెంచకపోగా కాలయాపన చేస్తుందని అన్నారు. కావున పెరుగుతున్న ధరలు కను గుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, లేకపోతే మరొక్కసారి సమ్మె చేపట్టి చలో విజయవాడ కైనా వెనకాడేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో పాడేరు ప్రాజెక్టు అంగన్వాడి కార్యకర్తలు దేవి ఇంద్ర, ఛాయాదేవి, శ్రీదేవి, అధిక సంఖ్యలో ఆయాలో మినీ మేన్ టీచర్లు పాల్గొని అనంతరం ఐ సి డి ఎస్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు.





## వేసవి సెలవులు ఇవ్వాలని అంగన్వాడి టీచర్లు నిరసన

**డుంబ్రిగుడ , మార్చి 31 (మనసులో మాట) :** ప్రస్తుతం వేసవికాలం ప్రారంభం కావడంతో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో వేసవి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో ఉన్న ఐసిడిఎస్ కార్యాలయంలో మండల అంగన్వాడి టీచర్లు, ఆయలు, వెల్పర్లు డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ మే నెలలో ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని, దీంతో ప్రీ స్కూల్ పిల్లలకు సెంటర్కు పంపించ దానికి తల్లిదండ్రులు ఇష్టపడటం లేదని, ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని పిల్లల తల్లితండ్రులు భయాందోళన చెందుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మే నెలలో ఎండల తీవ్రత వల్ల గర్భిణీలు, బాలింతలు కూడా సెంటర్ కు రాలేరని చెప్పారు. మే నెలలో ఎండల తీవ్రత వల్ల వడదెబ్బకు గురయ్యాయే అవకాశం ఉండటంవల్ల బయటకు రాలేకపోతున్నారని, మే నెలలో అంతా ప్రీస్కూల్ పిల్లలకు, గర్భిణీ బాలింతలకు టేక్ హోమ్ రెస్ట్ ఇచ్చి అంగన్వాడీలకు మే నెల అంతా వేసవి సెలవులు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కొండమ్మ, సంజన, పవిత్ర, సన్యాసమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## కళాజాత కార్యక్రమంతో ప్రజలకు అవగాహన

**కొయ్యూరు , మార్చి 31 (మనసులో మాట) :** మండలంలోని రావణాపల్లి పంచాయితీలో జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయితీ అధికారి ఆదేశాల మేరకు కళాజాత కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛాంధ్ర -స్వర్ణాంధ్ర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత, తడి చెత్త--పొడి చెత్త వేరు చేయడం, ఐవిఆర్ఎస్ కాల్స్ ప్రాముఖ్యతపై వివరించారు. అలాగే పంచాయితీ పన్నులను సకాలంలో చెల్లించడం ద్వారా కలిగే లాభాలను తెలియజేశారు.ఎండాకాలంలో వడదెబ్బ నివారణకు తీసు కోవాల్సిన జాగ్రత్తలు, గిరిజనుల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, సరైన ఆహారం, ఆరోగ్య పరిరక్షణపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థులు చైతన్యం పొందారు.



## అంగన్వాడీ కార్యకర్త, ఆయ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల

### - ఏప్రిల్ 1 నుంచి 15 వరకు దరఖాస్తుల స్వీకరణ



**హుకుంపేట , మార్చి 31 (మనసులో మాట) :** మండలంలోని 22 పంచాయతీల పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్త, ఆయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు సీడీపీఓ గున్నుపూడి సువర్ణమ్మ మంగళవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. మొత్తం 42 పోస్టులను భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. అభ్యర్థులు తప్పనిసరిగా పదో తరగతి ఉత్తీర్ణులు అయి ఉండాలని తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి 15వ తేదీ వరకు సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తులు సమర్పించాలన్నారు. నిర్దేశిత అర్హతలు, ప్రాధాన్యాలకు సంబంధించిన ధృవీకరణ పత్రాలు జతపరచని దరఖాస్తులను పరిశీలించబోమన్నారు. అర్హత సాధించిన అభ్యర్థులకు మౌఖిక పరీక్ష తేదీ, స్థలాన్ని తరువాత తెలియజేస్తామని పేర్కొన్నారు. జిల్లా స్థాయి ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ నిర్వహించి, నిబంధనల ప్రకారం అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

**ఖాళీల వివరాలు:**

బి.బొడ్డపుట్టు పంచాయతీ - బుర్రమామిడి, అందిభ - బంగారుబుడ్డి, ఒల్డ్ - నక్కగోయి, పెద్దపాడు, పూసలగరువు, కొట్నాపల్లి - డి.బాకూరు, చక్రిపుట్టు, కొత్తవలస, పందిమోట, గత్తుం - కిమిడిపుట్టు, గన్నేరు పుట్టు - కోటగరవు, గంగూడి, గూడ - లకేపుట్టు, చికుమద్దుల - గుమ్మడిగుంట, పెద్దనందిపుట్టు, రంగరాజుపల్లి, జర్రకొండ - గనిక, బురదగుమ్మి, తడిగిరి - పోదేలి, ఒంటిపుట్టు, తాడేపుట్టు - బొడ్డపుట్టు, నిమ్మలపాడు, తాడేపుట్టు, తీగలవలస - ముల్లుమెట్ట, పాములాయి, పనసబంధ, రాతులపుట్టు, దుర్గం - సంపంగిపుట్టు, ధారగెడ్డ, పట్టం - బూరువలస, పాతకోట - పి.బొడ్డపుట్టు, చింతలవీధి, మర్రిపాలెం, పాలెం, భరమసి - భరమసి, బారవల్లి, భీమవరం - భీమవరం, మత్స్యపురం - కొత్తవలస, రంగశీల - సిమిలిగూడ, రాప - ఈదులగరువు, ఇరుకురాయి, గొందిరాప, సంతారి - లోచలపుట్టు, పత్రిమెట్ట, పెద్దబూరు గుపుట్టు, సూకూరు - మేభ అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సీడీపీఓ సువర్ణమ్మ సూచించారు.

## ప్రతిభావంతుల విద్యార్థులు కు నగదు ప్రోత్సాహకాల పంపిణీ



**గాజువాక , మార్చి 31 (మనసులో మాట) :** మలబార్ చారిటబుల్ ట్రస్ట్ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా గాజువాక షోరూం పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివిన ప్రతిభావంతులైన బాలికలకు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. గాజువాక బీసీ రోడ్డులోని స్వామి కన్వెన్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో సుమారు 112 మంది విద్యార్థులకు 8.96 లక్షల రూపాయల నగదును, ప్రశంసా పత్రాలను అందజేశారు .మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తరపున,అసిస్టెంట్ స్టోర్ హెడ్ మొహమ్మద్ షాహీన్ ఇషాక్, అసిస్టెంట్ షోరూమ్ మేనేజర్ ఎన్ ఎల్ అనూష,గాజువాక తహసీల్దార్ శ్రీనివాస్,మాజీ డిప్యూటీ మేయర్ దల్లి గోవింద రెడ్డి,కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు,పులి లక్ష్మీబాయి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వ్యాపార రంగాన్ని అభివృద్ధి చేస్తూనే సామాజిక సేవ ద్వారా ఏటా కోట్లాది రూపాయలు ఖర్చు చేయడం అభినందనీయం అన్నారు.విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని నగదు ప్రోత్సాహకాలు అందజేయడం వలన వారిలో మరింత చైతన్యం పెరుగుతుంది అని,తద్వారా ఉన్నత విద్యకు ఆర్థిక తోడ్పాటు లభించినట్లు అవుతుంది అన్నారు.కార్యక్రమంలో అనకాపల్లి జడీఐఈఓ వినోద్ బాబు,ఎంఈఓ త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.



KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

## కలెక్టర్ దృష్టికి పలు మండలాల దళితుల సమస్యలు



**జియ్యమ్మవలస , మార్చి 31 (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్.సి కమిషన్ సభ్యులు రావాడ సీతారాం ఆదేశాలు మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించడం జరిగిందని సోషల్ వర్కర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. జియమ్మవలస,కొమరాడ, సీతంపేట, మక్కువ మండలాలలో సమస్యలు వివరించడం జరిగిందన్నారు. జియ్యమ్మవలస మండలం చింతల బెలగాం గ్రామ దళితుల స్మశాన వాటిక మరియు అసెండ్ ల్యాండ్ సమస్యలుతో పాటు తురకనాయుడు వలస గ్రామ దళితుల స్మశానవాటిక స్థలం ,రహదారి , బొమ్మిక గ్రామ దళిత నివాసి అరసాడా చిన్నయ్య సర్వే నంబర్ . 6/9 య1-00 సెంట్లు అసెండ్ భూమి ఆక్రమణ తొలగించాలని , రాజయ్యపేట గ్రామ రెవిన్యూ పడాల అప్పలస్వామి సర్వే నంబర్ .30/5 సెంట్లు89 దళితుల అసెండ్ ల్యాండ్ పై ఆక్రమణ తొలగించాలని, కోరడం జరిగిందన్నారు. కొమరాడ మండలం, తులసివలసగ్రామశీ మీనక సోములు, దప్పుకోట సోమయ్య, నరసిపురం నరసయ్య ,కెమిసిలా రెవిన్యూ సర్వే నంబర్.128/2 య6-00 సెంట్లు దళితుల అసెండ్ ల్యాండ్ ఆక్రమణలు తొలగించాలని, మక్కువ మండలం.సిబిల్లిపెద్దవలస గ్రామంలో దళితులు వాడుతున్న స్మశాన వాటిక సర్వే నంబర్.464 య1-50 సెంట్లు ఆక్రమణలు తొలగించాలని,. సీతంపేట మండలం సీతంపేట గ్రామంలో నివాస్తున్న 23మంది దళితుల ఇల్లుకి కరెంట్ మీటర్లు ఇప్పించి శాశ్వత పరిష్కారం చెయ్యాలని. మన్యమ్ జిల్లాలో దళితులు వాడుతున్న స్మశాన వాటికలు/రహదారులు పై మౌలిక వసతులు కల్పించాలని. జిల్లా కలక్టర్ వారికి, సోషల్ వర్కర్స్ బి.దయానందం, పసుపురెడ్డి శంకర్ రావు , సొండి గౌరీ శంకర్, తామరకండి ప్రవీణ్ కుమార్, ఆధ్వర్యం లో పిర్యాదుదార్లు, అర్జీలు ఇవ్వడం జరిగందన్నారు.

## ఏప్రిల్ నెలకు జిల్లాలో ఏప్రిల్ నెలలో 44.47 లక్షల పని దినాలు : డ్వామా పిడి శారద దేవి



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 31 :** రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏప్రిల్ నెలలో జిల్లాలో 49.42 లక్షల పని దినాలను సృష్టించేందుకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్ శారదా దేవి తెలిపారు.ప్రతి మండలానికి సుమారు 2 లక్షల పని దినాలు కేటాయించబడినట్లు పేర్కొంటూ, ఆయా పంచాయతీలలో డిమాండ్‌కు అనుగుణంగా పనుల షెల్ఫ్‌ను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 1 నుండి జిల్లాలోని అన్ని పంచాయతీలలో పని అడిగిన ప్రతి వేతనదారునికి పూర్తి స్థాయిలో ఉపాధి కల్పించేందుకు ఉపాధి సిబ్బంది మరియు కార్యక్రమ అధికారులు తగిన ప్రణాళికలు రూపొందించాల్సింది గా ఆదేశించడం జరిగిందని తెలిపారు.పని దినాల లక్ష్యాలను సాధించేందుకు కమ్యూనిటీ వర్క్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని, అన్ని పనులకు ఎన్.ఎం.ఎం.ఎస్ ద్వారా హాజరు నమోదు చేయాలని, మేట్‌ల రిజిస్ట్రేషన్‌ను పూర్తిగా మ్యాపింగ్ చేయాలని సూచించారు.

ప్రస్తుత ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కార్మికులు ఉదయం 5.30 గంటలకు హాజరై 10.00 గంటలకు పనులు ముగించాలి, అలాగే సాయంత్రం 4.00 నుండి 6.30 గంటల వరకు వాతావరణం అనుకూలంగా ఉన్నపుడు పనులు కొనసాగించాలని తెలిపారు.

పని ప్రదేశాలలో అవసరమైన పనిముట్లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని, 10 మందికి కనీసం 3 గునపాలు, 3 పారలు, 4 మట్టి తట్టలు ఉండేలా చూడాలని చెప్పారు. త్రాగునీరు మట్టి కుండలలో ఉంచడం ద్వారా ప్లాస్టిక్ రహిత వాతావరణాన్ని పాటించాలని సూచిం చారు. అదేవిధంగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సహకారం తో ఓఆరఎస్, అయోడిన్, కాటన్ బ్యాండేజ్ వంటి మెడికల్ కిట్‌ను పని ప్రదేశంలో ఉంచాలని, సహజ నీడ ఏర్పాటుకు చలువ పందిరులు ఏర్పాటు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్‌లకు సూచించారు .పని నిర్వహణలో సమయపాలన, పారదర్శకత పాటిస్తూ అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు శారదా దేవి కోరారు.

### పదవిలో లేకున్నా..ప్రజా సేవలో ముందుకు సాగండి..

## సర్పంచ్ లకు ఘనంగా ఆత్మీయ సత్కారం



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 31 :** సర్పంచ్ పదవిలో లేకున్నా, ప్రజా సేవలో ముందుకు సాగాలని.., సర్పంచ్ పదవీకాలం పూర్తయినా ఆ హోదాను మాత్రం విడిచిపెట్టకుండా ప్రజలకు చేరువగా ఉండాలని భీమిలి వైసీపీ సమన్వయకర్త, ఉమ్మడి విజయనగరం జిల్లా జెడ్పీ ఛైర్పర్సన్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనువాసరావు ( చిన్నశ్రీను) ,చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పిలుపునిచ్చారు. భీమిలి నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో మంగళవారం ఆనందపురంలో ఐదేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకోనున్న ఆనందపురం, భీమిలి, పద్మనాభం మండలాల గ్రామ సర్పంచ్‌లకు ఆత్మీయ సత్కారం ఘనంగా జరిగింది. చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి భీమిలి వైసీపీ సమన్వయకర్త, ఉమ్మడి విజయనగరం జిల్లా జెడ్పీ ఛైర్పర్సన్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనువాసరావు ( చిన్నశ్రీను) ముఖ్య అతిథిగా విచ్చేసి సర్పంచ్‌లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చిన్నశ్రీను మాట్లాడుతూ.., వైసీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సూచనలు మేరకు ఐదేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్న సర్పంచ్‌ల సేవలను గుర్తిస్తూ వారిని సత్కరించుకోవడం సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక కోర్టు వివాదాలను క్లియర్ చేసి, సకాలంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వం సిద్ధం చేశారని గుర్తు చేశారు. అయితే కరోనా మహమ్మారితో లాక్ డౌన్ వల్ల రెండేళ్లు ఎన్నికలు వాయిదా పడడంతో ఐదేళ్ల పదవీ కాలంలో మూడేళ్లు వైసీపీ ప్రభుత్వంలో సర్పంచ్‌లు మంచి సుపరిపాలన అందించారని అభినందించారు. ఐతే గడచిన రెండేళ్లుగా కూటమి ప్రభుత్వ సహాయ నిరాకరణ వల్ల సర్పంచ్‌లు అనేక ఒడుదుడుకులు ఎదుర్కొన్నారని చిన్నశ్రీను ప్రస్తావించారు. దీంతో గ్రామాల్లో అనేక సమస్యలు తాండవించిన ఘటనలు చూసామన్నారు. అది కూటమి ప్రభుత్వం తీరుకు అద్దం పడుతుందన్నారు. ఇక విశాఖ జీవిఎంసీకి భీమిలి నుంచి నలుగురు కార్పొరేటర్లును గెలుచుకున్నా, వారిలో ఇద్దరు పార్టీని వీడి వెళ్ళినా, వైసీపీ కార్పొరేటర్లుగా రామానాయుడు, కొండబాబు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా జగన్మోహన్ రెడ్డిపై విశ్వాసంను కనబరుస్తూ అందరికీ స్ఫూర్తిగా నిలిచారని అభినందించారు. 90 వేల మెజారిటీతో వైసీపీ దెబ్బతిన్నా, పార్టీ కష్టకాలంలో కూడా వారిరువురు పార్టీను నమ్ముకుని నిలబడడం అభినందనీయమన్నారు. అధికారం కోల్పోయినా, నైరాశ్యంలోకి పోకుండా, ప్రజల మధ్యన ఉంటూ అనేక మంది వైసీపీ ప్రజాప్రతినిధులు సేవలు అందించారని ప్రశంసించారు. ఇదే స్ఫూర్తిని వైసీపీలోని ప్రతీ కార్యకర్త, నాయకుడు కొనసాగిస్తే రాబోయే రోజుల్లో జగన్మోహన్ రెడ్డిను తిరిగి సీఎంగా గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం అధికారులు సహకరించకపోయినా రెండేళ్లుగా వైసీపీ స్థానిక ప్రజాప్రతినిధులుగా తామంతా ప్రజల పక్షాన నిలబడ్డామన్నారు. కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా, పక్షపాత ధోరణి చూపించదని దుయ్యబట్టారు. అధికారులు, అధికార పార్టీ నేతలు మీకు సహకరించకపోయినా, గ్రామాల్లోకి వచ్చే అధికారులకు గ్రామ సర్పంచ్ లే వారికి ఆతిథ్యం ఇస్తారని గుర్తు చేశారు. రాష్ట్రపతి కి చెక్ పవర్ ఉంటుంది, అటువంటి చెక్ పవర్ ఈ దేశంలో ఒక్క గ్రామ సర్పంచ్ కే ఉంటుందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కూడా ఈ కూటమి ఈ ప్రభుత్వం హరించిందని విమర్శించారు. ఐతే ఈ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలుఇప్పట్లో పెట్టే యోచనలో లేదని, మళ్ళీ ఎన్నికలు జరిగే వరకు సర్పంచ్ పదవుల్లో ఉన్నామ న్న భావనతోనే సేవలు అందించాలని పిలుపునిచ్చారు. అదే హోదాను కొనసా గిస్తూ నిరంతరం ప్రజలు మధ్యన ఉండాలని చిన్నశ్రీను పిలుపు నిచ్చారు. రేపటి రోజున గ్రామాల్లో ప్రత్యేకాధికారులు పాలన ఎలా ఉంటుందో మనకి తెలిసిందేనని, గ్రామాల్లో ఏ సమస్య వచ్చినా రాబోయే రోజుల్లో పట్టించుకునే నాథుడే ఉండడని ఎద్దేవా చేశారు. అందుకే సర్పంచ్ లుగా ఐదేళ్లు పూర్తి చేసుకున్నాక కూడా మళ్ళీ ప్రజా క్షేత్రంలోకి వెళ్ళి ప్రజా సేవకు అంకితం కావాలని చిన్నశ్రీను పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిరమ్మ మాట్లాడుతూ, వైసీపీ పాలనలో జగనన్న ముఖ్యమంత్రిగా సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామ స్వరాజ్యానికి పెద్ద పీట వేస్తూ, సర్పంచ్ లకు గౌరవం తీసుకు వచ్చారని గుర్తు చేశారు. అందుకే సర్పంచ్ లుగా ఐదేళ్లు పదవీ కాలం ముగించనున్న వారంతా గ్రామాల్లో అదే ప్రాబల్యంను కొనసాగించాలని కోరారు. అందరం కలిసికట్టుగా శ్రమించి జగనన్న ప్రభుత్వాన్ని మళ్ళీ తెచ్చుకుందామని అన్నారు. అందరికీ అనునిత్యం అందు బాటులో ఉండే చిన్న శ్రీనును ఎమ్మెల్యేగా గెలిపించుకుని, మంత్రిగా మన మధ్యన నిలబెట్టుకుందామని సిరమ్మ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భీమిలి నియోజకవర్గం వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు తైనాలవిజయ్ కుమార్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీ ప్రతినిధులు, జీవీఎంసీ వార్డ్ అధ్యక్షులు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, మహిళా విభాగం అధ్యక్షులు, ముఖ్య నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, పలువురు నాయకులు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు మరియు సర్పంచులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మత్స్యకారుల సమస్యల పరిష్కారానికై కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి : సిపిఎం




**అచ్యుతాపురం, మార్చి 31 (మనసులో మాట) :** ప్రజా సమస్యల పరిష్కారాని కై ఏప్రిల్ 2 అనకాపల్లి కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో పూడిమడక గ్రామ మత్స్యకారులు పాల్గొని జయప్రదం చేయాలని పూడి మడక గ్రామంలో సిపిఎం పర్యటించడం జరిగింది .ఈ సందర్భంగా సిపిఎం పూడి మడక శాఖ కార్యదర్శి చేపల తాతయ్య మాట్లాడుతూ గ్రామంలో కొత్త పడవలకు రిజిస్ట్రేషన్ చేయాలని అధికారులు చుట్టూ తిరుగుతున్న బోటు రిజిస్ట్రేషన్ చేయడం లేదని దీనివలన వేట నిషేధ కాలంలో ఈ ఏడాది మత్స్యకారులకు మత్స్యకార భరోసా నష్టపోతారని వెంటనే బోట్లు రిజిస్ట్రేషన్ చేయాలని, జెట్టి నిర్మాణం చేపట్టాలని, ఏపీఐఐసీ పెండింగ్ ప్యాకేజీ లు లక్ష ఇరవై ఐదు వేలు ఇవ్వాలని, కాలుష్యం వలన సముద్రంలోకి పరిశ్రమ వ్యర్థాలు కలవడం వలన మత్స్య సంపద తగ్గిపోయి చేపలు చనిపోతున్నాయని దీంతో ఉపాధి లేక మత్స్యకారులు నానా ఇబ్బందులు పడుతున్నారని స్థానిక పరిశ్రమలలో పూడిమడక యువత, ప్రజలకు ఉపాధి కల్పనకు చర్యలు తీసుకోవాలని అర్హులైన మత్స్యకారులకు పింఛన్లు ,రేషన్ కార్డులు ఇవ్వాలని ,గ్రామంలో వీధిలైట్లు వెలగక రాత్రులు వృద్ధులు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వీధిలైట్లు వేయాలని, మత్స్యకారులకు సబ్సిడీపై ఇంజన్లు ,వలలు, గంపలు, ఐస్ బాక్సులు పంపిణీ చేయాలని, ఇంటింటా కొళాయిలను వేసిన నీరు సక్రమంగా సరఫరా సక్రమంగా రాక మంచినీటికి ఇబ్బందులు పడుతున్నారని పై సమస్యలు పరిష్కారానికి వచ్చే నెల రెండో తారీఖున జరిగే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో మత్స్యకారులు అందరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కన్వీనర్ ఆర్ రాము, మండల కమిటీ సభ్యులు కే సోమనాయుడు, మత్స్యకారులు గంగేరి అప్పలరాజు, గనగల అమ్మోరయ్య, కనగాల అప్పన్న ,నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## మునగపాక శ్రీ సీతారామస్వామి దేవస్థానం భూములు బహిరంగ వేలం పాట



**మునగపాక , మార్చి 31 (మనసులో మాట) :** మునగపాక సీతారామ ఆలయంలో దేవాలయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో సీతారాముల దేవస్థానం భూములను బహిరంగ వేలం పాట నిర్వహించారు. మునగపాక 420 బై మూడుపల్లం మూడెకరాల 80 సెంట్లు 37వేల 750 రూపాయలు పెంటకోట ఉమేష్ దక్కించుకున్నారు. అలాగే మునగపాక 50 రెండు బై ఒకటి మెట్టు 1.44 ఎకరాలు 10,500, అలాగే మునగపాక 98/3 లో 1.72 భూమిని ఎనిమిది వేల రూపాయలకు, నాగవరం 326 మెట్టు 9.98 భూమిని 32 వేల రూపాయలకు వేలంపాటలో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి దిమ్మల అప్పారావు, జడ్పిటిసి సభ్యుడు పెంటకోట స్వామి సత్యనారాయణ, గ్రామ పెద్దలు దాడి ముసలి నాయుడు, కే జగ్గారావు, ఆడారి లక్ష్మణరావు, బద్దం సూర్య నారాయణ, దాడి శ్రీరామ్మూర్తి, పాల్గొనగా దేవాదాయ శాఖ ఈవో చెరుకూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ వేలంపాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్త గోగుల సువర్ణ కుమార్ పాల్గొన్నారు.

## ఆదర్శ ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణకు ఘన సన్మానం



**జియ్యమ్మవలస , మార్చి 31 (మనసులో మాట) :** ఇల్లు, బడి తప్పా వేరేది తెలియని ఆదర్శ ఉపాధ్యాయుడు పాలక రామకృష్ణ పదవీ విరమణ సందర్భంగా మంగళవారం ఘనంగా సన్మానం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమం లో ఏ.పి.టి.ఎఫ్ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, మండల విద్యాశాఖాధికారులు, ఎం.పి.పి బొంగు సురేష్ తో పాటు వివిధ హోదాల్లో ఉన్న రాజకీయ నాయకులు , పలు గ్రామాల నుండి వచ్చిన ఆయన అభిమానులు పూల మాలలు, దుస్సాలు వాలు, బహుమతులు అందజేసి ఘన సత్కారం చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ "రామ కృష్ణ" అనే పేరులోనే "రామ" యొక్క నిజాయితీ, "కృష్ణ" యొక్క జ్ఞానం కలిసి ఈ ప్రధానా పోధ్యాయుని లో ఉన్నాయని కొని యాడారు .రామకృష్ణ అనేది కేవలం పేరు కాదని... ఆయన వ్యక్తిత్వానికి అచ్చం ప్రతిబింబం అని అన్నారు. ఆయనతో పని చేసిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆయన లో గమనించిన వాటిలో ముఖ్యమైనవి రెండే విషయాలని మెదటిది ఆయన నిజాయితీ అన్నారు. ఎంత చిన్న పని అయినా... ఎంతొ పెద్ద బాధ్యతగా నిర్వహించే వారన్నారు. ఆయన దానిని ఎంతో నిబద్ధతతో, ఎంతో పవిత్రంగా చేస్తారని రెండో విషయం - ఆయన అమాయకత్వం. ఈ రోజుల్లో అలాంటి స్వచ్ఛమైన మనసు చాలా అరుదని ఎవరినీ బాధపెట్టకుండా, తన పని తనదైన శైలిలో చేసుకుంటూ వెళ్లడం ఆయన ప్రత్యేకతని ప్రశంచించారు. ఈరోజు ఆయన రిటైర్మెంట్ అనేది ఒక ముగింపు కాదని ఒక కొత్త ఆరంభం.మాత్రమే అన్నారు.ఎమ్.ఇ.ఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ రామకృష్ణ మాష్టారు మీరు ఉద్యోగం నుంచి రిటైర్ అవుతున్నా... మీ ఆలోచనలు, మీ విలువలు, మీ ప్రభావం మాత్రం ఎప్పటికీ రిటైర్ కాలేదని మీరు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండి మరింత మందికి మార్గదర్శకత్వం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా రామకృష్ణ దంపతులకు మంగళ హారతులు ఇచ్చి ..పూల మాలలతో. దుస్సలుతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. చివరిగా సన్మాన గ్రహీత రామకృష్ణ మాట్లాడుతూ తన పదవీ విరమణ మహోత్సవం వైభవంగా జరిపారని ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ అభినందనలు తెలిపారు.

## సత్తిబాబూ! ఇది తగదు : భీశెట్టి బాబ్జి

### - రాష్ట్ర శాసనమండలి ప్రతిపక్ష నేతగా ఉంటూ బొత్స సత్యనారాయణ(పత్తిబాబు)



**, మార్చి 31 (మనసులో మాట) :** రాజ్యాంగ వ్యవస్థలను కించపరిచే విధంగా మాట్లాడటం సరికాదని ఏపీ లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు మంగళవారం లోక్ సత్తా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతి చట్టబద్ధత కోసం రాష్ట్ర శాసనసభ లో ఇటీవల చేసిన తీర్మానం పనికిరాదని బొత్స సత్యనారాయణ ప్రకటించడాన్ని భీశెట్టి బాబ్జి తప్పు పట్టారు సుదీర్ఘ కాలం రాజకీయాల్లో ఉండి, మంత్రిగా పనిచేసి, గతంలో ఒక జాతీయ పార్టీకి అధ్యక్షుడు గా పనిచేసి ప్రస్తుతం మండలి ప్రతిపక్షనేతగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే బొత్స సత్యనారాయణ బాధ్యతారహిత్యం తో కూడిన ప్రకటనలు చేస్తే ప్రజలు హర్షించరని, ఇటు వంటి ప్రకటనలతో యువత, రాజకీయాలను విశ్వసించేవారు ఆందోళన చెందుతారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి పేరుతో అప్పులు, తప్పులు చేస్తుంటే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వారి బృందం రాష్ట్ర శాసనసభలో ప్రభుత్వం తీరుని నిలదీయాలని,మాజీమంత్రి ధర్మాన కూడా బొత్స సత్యనారాయణ లాగే శాసన సభ తీర్మానం పై ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేస్తున్నారని ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభ, మండలి,రాజ్యసభ, పార్లమెంటు లాంటి వ్యవస్థల పవిత్రతను దెబ్బతీయ్యవద్దని రాజకీయాలు వేరు రాజ్యాంగ వ్యవస్థ లు వేరని అమరావతి చట్టబద్దత తీర్మానాన్ని కేంద్ర క్యాబినెట్ ఆమోదించి , పార్లమెంటు లోబిల్లు చేసి గెజిట్ విడుదల చేస్తే జగన్మోహన్ రెడ్డి, బొత్స, ధర్మాన మోడీ ప్రభుత్వంపై విమర్శలు చెయ్యగలరా అని ప్రశ్నించారు, రాజ్యాంగ వ్యవస్థలపై నమ్మకం లేకపోతే జగన్మోహన్ రెడ్డి, బొత్సా తమ పదవులకు రాజీనామాలు చేస్తే బాగుంటుందని భీశెట్టి ఎద్దేవా చేశారు.ఈ సమావేశంలో మాతృభూమి సేవా సంఘం కార్యదర్శి ఇప్పలవలస గోపాలరావు పాల్గొన్నారు.

## 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాల్సిందే

### - నిర్వహితుల సంఘం అధ్యక్షులు ఎస్. బ్రహ్మజీ డిమాండ్



**మునగపాక , మార్చి 31 (మనసులో మాట) :** అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు విస్తరణ నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం చెల్లించాల్సిందేనని నిర్వాసిత సంఘ నాయకులు ఎస్ బ్రహ్మజీ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని నాగులపల్లి గ్రామ నిర్వాసితులతో జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ అనకాపల్లి- అచ్చుతాపురం రోడ్డు విస్తరణలో భాగంగా నిర్వాసితులతో పలు మార్లు చర్చలు జరిపిన అనంతరం 2023 సంవత్సర కాలంలో ఆర్డీవో, తదితర ప్రభుత్వ అధికారులు 2013 చట్ట ప్రకారం పరిహారం చెల్లించేందుకు ముందుకు రావడం జరిగిందన్నారు. రోడ్డు అభివృద్ధి చెందుతుందన్న భావనతో నిర్వాసితులు పరిహారం తక్కువ అయినా నాడు అంగీకారం తెలిపారని గుర్తు చేశారు. ఆ పరిస్థితులలో రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి ఉండగా ఆ చట్టాన్ని దాచిపెట్టి వీఎమ్మార్డీఏ రైతులకు నోటీసులు ఇప్పించి నిర్వాసితులకు నష్టపరిహారంగా టి డి ఆర్ లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటన చేయడం, అధికారులు దానికి వంత పాడటం నిర్వాసితులు దానిని వ్యతిరేకించడం కూడా జరిగిందన్నారు.

వి ఎమ్ ఆర్ డి ఏ నోటీసులను హైకోర్టు సస్పెండ్ చేసి నిర్వాసితులకు న్యాయపరం గా పరిహారం చెల్లించాలని తీర్పు కూడా ఇచ్చిందన్నారు. ఇలా ఉండగా వి.ఎం.ఆర్.డి.ఏ అధికారులు 30 సోమవారం హైకోర్టు తీర్పును దిక్కరించి నిర్వాసితులతో బహిరంగ సమావేశం జరపకుండా రహస్య సమావేశం జరపడం కోర్టు తీర్పును దిక్కరించడమే అన్నారు. డిడిఆర్ కు చట్టబద్ధం లేదని తణుకు, తిరుపతి, తాడేపల్లిగూడెం, కాకినాడ వంటి నగరాలలో వెల్లడైందని ఇంటెలిజెన్స్ నివేదికలు చెబుతున్నాయి అన్నారు. ఇకనైనా ప్రభుత్వం , అధికారులు నిర్వాసితులను మోసగించే ప్రయత్నాలు విరమించుకొని 2013 చట్ట ప్రకారం నిర్వాసితులకు నష్టపరిహారం అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నిర్వాసితులు కర్రి కృష్ణ, కాండ్రేగుల నాయుడు, కాండ్రేగుల దేవా, తనకాల జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏటికొప్పాక షుగర్స్ కార్మికులు సమస్యలు పై జనవాణిలో ఫిర్యాదు



**ఎస్. రాయవరం , మార్చి 31 (మనసులో మాట) :** ఎస్.రాయవరం మండలంలోని ఏటి కొప్పాక సహకార చక్కెర ఫ్యాక్టరీ కార్మికులు సమస్యల పై మంగళగిరిలోని జనసేనపార్టీ కేంద్ర కార్య యలంలో నిర్వహించే జనవాణి కార్యక్రమంలో విజ్ఞాప న పత్రం అందచేసినట్లు ఆఏటికొప్పాక చక్కెర ఫ్యా క్టరీయూనియన్ అధ్యక్షుడు నగిరెడ్డిఅప్పారావు తెలిపారు. ఫ్యాక్టరీ మూతపడేనాటికి కార్మికులుకు చెల్లించవలిసిన వేతనం బకాయిలు,పి. ఎఫ్, గ్రాట్యూ టీ, సర్వీసుఉన్నకార్మికులుకు ఇవ్వవలిసిన ప్యాకేజి పై ఇప్పించవలిసిందిగా వినతి పత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. దీనిపై స్పందించిన జనసేన కార్యదర్శి వెంటనే సుగర్స్ కమిషనరుతో ఫోన్ లో సంప్రదిం చినట్లు తెలిపారు దీనికి సంబంధించిన నివేదికను ఇప్పటికే ప్రభుత్వంకు పంపినట్లు సుగర్ కమిషనర్ పేర్కోన్నట్లు అప్పారావు తెలిపారు. ఇదే సమస్య పై టిడిపి ప్రధాన కార్యాలయం లో వినతి పత్రం అందచేసామని అప్పారావు తెలిపారు. ఆయన వెంటయూనియన్ నాయుకులు డి. పోలిశెట్టి, కాండ్రకోట సత్యనారాయణ తదితరులుపాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 31 :** జిల్లా లో వివిధ ప్రాజెక్టులకు సంబందించిన భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూసేకరణకు సంబంధించి కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం సాయంత్రం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్ట్, బాబూ జగ్జీవన్ రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్, జాతీయ రహదారి 516(బి) మరియు 130 సి డి, కుర్ధారోడ్-విజయనగరం మూడో రైల్వే లైన్, విజయనగరం-సంబల్‌పూర్ 3వ రైల్వేలైన్, కొత్తవలస-విజయనగరం నాలుగో రైల్వేలైన్ తదితర ప్రాజెక్టుల భూసేకరణపై సమీక్షించారు. మేఫైర్ హోటల్స్ అండ్ రిసార్ట్స్, మామా ఇండస్ట్రీస్ తదితర ప్రాజెక్ట్ లో పురోగతిని సమీక్షించి, వీటన్నిటినీ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ, అటవీ, రోడ్లు భవ నాలు, ఉద్యాన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి వివిధ దశలలో గల భూ సేకరణ ప్రక్రియల ను నిర్ణీత గడువులోగా పూర్తిచేసి, ప్రాజెక్టులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములను సంబంధిత సంస్థ లకు వారం రోజుల లోగా అప్పగించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అవార్డ్ కు సిద్ధంగా ఉన్నవాటికి అవార్డ్స్ పాస్ చేయాలన్నారు. ప్రాధాన్యత క్రమంలో భూసేకరణ పనులన్నింటికి సకాలంలో పూర్తి చేయాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్, డిఆరఓ సిహెచ్. సత్తిబాబు, ఆర్‌డిఓలు, ఆర్ అండ్ బి ఈ ఈ, ఇరిగేషన్, జాతీయ రహదారులు, రైల్వే అధికారులు, తహసీల్దార్లు, ఎలఏ యూనిట్ల డిటిలు పాల్గొన్నారు.

## హంతకురాలకు స్పెషల్ కోర్టు బెయిలు ఇవ్వడం శోచనీయం

### విదసం నేత డాక్టర్ బూసి ఆక్షేపణ



**కంచరపాలెం , మార్చి 31 (మనసులో మాట) :** హంతకురాలు అనంత బాబు భార్య లక్ష్మీ దుర్గకు స్పెషల్ కోర్టు బెయిలు ఇవ్వడాన్ని విదసం అభ్యంతరం వ్యక్తం చేస్తుందని ఆ సంఘ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ అనంత బాబు మాజీ డ్రైవరు వీధి సుబ్రమణ్యంను హత్య చేసి పరారైన నిందితుని ఎమ్మెల్సీ భార్య లక్ష్మీ దుర్గకి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ప్రత్యేక కోర్టు బెయిల్ మంజూరు చేయడం సమాజానికి తప్పుడు సంకేతం వెళుందని అభిప్రాయపడ్డారు. దళితుడిని మర్డర్ చేసి కూడా బెయిల్ తెచ్చుకోవచ్చుని భావించి నేరస్తులు ఈ తీర్పు ను ఆసరాగా బావించి హత్యలకు తెగబడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం, నేర శిక్ష స్మృతిస్పూర్తికి ఈ తీర్పు విరుద్దం అని ఆక్షేపిం చారు. పారిపోయిన నేరస్తులకు ఇంత సునాయాసంగా బెయిలు వచ్చింది అంటే ఎస్సీ ఎస్టీలను హత్య చేసిన పోలీసులు, కోర్టులు, అట్రాసిటీ చట్టాలు మమ్మల్ని ఏమీ చేయలేరుఅనే సంకేతం నేరస్తులకు చేరుతుందని తెలిపారు. ఎస్సీ ఎస్టీల రక్షణ కోసం ఉన్న ప్రత్యేక కోర్టు లోనే దళితులకు రక్షణ పరమైన కనీస న్యాయం అందకపోతే అట్రాసిటీ చట్టానికి విలు వ ఏముందని, హంతకులకు భయము ఏముంటుందని వెంకటరావు ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.

## పంచాయితీ పాలకవర్గాన్ని సత్కరించిన సచివాలయ సిబ్బంది



**ఎస్.రాయవరం , మార్చి 31 (మనసులో మాట) :** ఎస్. రాయవరం మండలం పెనుగొల్లు గ్రామపంచాయితీ పాలకవర్గం పదవీ కాలంనేటితో ముగియటంతో సోమవారం గ్రామసర్పంచ్ తో పాటు పాలకవర్గ సభ్యులును సచివాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. గ్రామసర్పంచ్ ఉద్దండం నాగశ్రీదేవి, ఉపసర్పంచ్ భీమరాజుఅప్పలకొండ, వార్డు సభ్యులు ఉద్దండం సూర్యనారాయణ,ఇంద్రకంటి వెంకట రత్నం తదతరులును శాలువాలుతో సత్కరించారు. ఈ సందర్భంగా అయిదు సంవత్సరాల పదవీకాలంలో గ్రామ అభివృద్ధికి సహకరించిన సచివాలయ సిబ్బంది తో పాటు ,మండలస్థాయి అదికారులుకు సర్పంచ్ శ్రీదేవి కృతజ్ఞతలు తెలియచేసారు. ఈకార్యక్రమంలో సచివాలయకార్యధర్శి నాగప్రభు తోపాటుసిబ్బంది, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## వాడి వేడిగా అనకాపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

- గ్రామాలలో తాగునీరు ఇక్కట్లపై అధికారులను నిలదీసిన సభ్యులు
- మా ప్రభుత్వం గొప్ప అంటే మా ప్రభుత్వం గొప్ప అని ఇరువర్గాలు గొప్పలు



**అనకాపల్లి రూరల్ , మార్చి 31 (మనసులో మాట) :** గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి కోసం ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారని సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు అధికారులను నిలదీశారు. మంగళవారం అనకాపల్లి మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో మండల పరిషత్ సమావేశం వాడి వేడిగా జరిగింది. ఈ సందర్భంగా వైసీపీ పార్టీ సభ్యులు గ్రామాలలో నెలకొన్న తాగునీటి, విద్యుత్తు వంటి సమస్యలు ప్రజలను వేధిస్తున్నాయని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్లయిన తీరని ఇంటింటి కులాయి సమస్యలు వేసవి వస్తే చాలు దాహం దాహం అనే పరిస్థితులు ఉన్నాయి అన్నారు. వ్యవసాయ విద్యుత్తు రైతులకు లక్షలలో బిల్లులు వస్తున్నాయని, ఉచిత విద్యుత్ ఏమైంది అంటున్న ప్రజా ప్రతినిధులు అధికారులను గట్టిగానే నిలదీశారు. దేశంలో త్రాగునీటి కొరత అనేది ఏ ప్రాంతాల్లోనూ ఉండకూడదనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు జలజీవన్ మిషన్ కింద ఖర్చు చేస్తున్న సంగతి తెలిసిందే. అనకాపల్లి మండలంలో అందుకు భిన్నంగా పూర్తిగా గ్రామీణ త్రాగు నీరు అభివృద్ధి సంస్థకు చెందిన అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం కనబడుస్తున్నారని వారు ఆరోపించారు. ప్రభుత్వంలో అభివృద్ధి జరగలేదంటూ ఎప్పుడు గ్రామాల్లో దాహంకేకలేనా అంటూ వెంకుపాలెం రాపేటి వెంకటేశ్వర రావు ప్రశ్నించాడు. అధికార ప్రతిపక్ష పార్టీల సభ్యులు కొంతసేపు అరుపులు కేకలతో సమావేశం దద్దరిల్లింది. వెంటనే పోలీసు స్పందించి స్థానిక నాయకులను అన్ని గ్రామాల్లోనూ జరగవలసిన అభివృద్ధి పనులపై అన్ని శాఖల అధికారుల్ని ప్రశ్నించే విధంగా ఉండాలి తప్ప ఇలా ఒకరు పై ఒకరు దూసుకోవడమేంటని అని జోక్యం చేసుకొని ఇరువర్గాలను సర్దుబాటు చేశారు. తుమ్మపాల, కొత్తూరు, బౌలువాడ, సిహెచ్ ఎన్ అగ్రహారం, పిసినిగాడ, కుంచంగి గ్రామాలలోసమస్యలు ఉన్నచోట పనులు అధికారులు చెయ్యట్లేదని నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని ప్రజా ప్రతినిధులు ప్రశ్నించారు. అవసరం ఉన్నచోట తాగునీరు దొరకట్లేదని అనవసరంగా తాగునీరు వృధాగా పోతున్న అధికారుల దృష్టికి తీసుకు వస్తున్న ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. ముఖ్యంగా ఎంపీపీ గొర్లి సూరిబాబు, ఎంపీటీసీ చదర నాగేశ్వరరావు మాట్లాడుతూ ఫిర్యాదులు వచ్చిన ప్రతి చోటా ఇచ్చిన నిధులను వినియోగించి పనులు వేగవంతం చెయ్యమని కోరినప్పటికీ అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని అధికారపక్ష ప్రతిపక్ష సభ్యులు అధికారులపై విరుచుకుపడడం విశేషం. పనిచేయనిఅధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అక్కిరెడ్డిపాలెం రమణబాబు అనే రైతుకు 1,11168/-రూపాయలు బిల్లు రావడం సభ సాక్షిగా విద్యుత్ అధికారులను నిలదీశారు. ఈ సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు పదవీకాలం పూర్తి అయిన తరువాత ఆఖరి సమావేశం కావడంతో పూర్తి స్థాయిలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డి ఈ వేణుగోపాల్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ పి ఎల్ ఎన్ ప్రసాద్, ఎంపీడీవో ఆశాజ్యోతి, జడ్పీ వైస్ చైర్మన్ బిశెట్టి వరాహ సత్యవతి, వైస్ ఎంపీపీలు వి. సూర్యకుమారి, ఐతి ఆనందరావు, పిఎసిఎస్ చైర్మన్ బంటు రవి, సర్పంచులు, ఎంపీటీసీ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు

## ఆధునిక సమాజంలో విద్యార్థులకు ఆంగ్ల భాషపై పట్టు ఉండాలి : గిడ్డి అప్పారావు నాయుడు

### ఆంగ్ల సాహిత్య పుస్తకావిష్కరణ



**అనకాపల్లి రూరల్ , మార్చి 31 (మనసులో మాట) :** నేటి ఆధునిక యుగంలో ఆంగ్ల బాసపై ప్రతి ఒక్కరికి పట్టు ఉండాలని అనకాపల్లి జిల్లా విద్యా శాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు పేర్కొన్నారు. మంగళవారం ఆంగ్లభాష, దాని యొక్క ప్రాముఖ్యత నేటి ఆధనిక ప్రపంచంలో ప్రచండ వేగంతో దూసుకు పోతుందని అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధికారి (ఐజూా) గిడ్డి. అప్పారావు నాయుడు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎ.పి. యం. ఎస్ గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకులుగా పనిచేస్తన్న డాక్టర్. విల్లూరి ఉమా మహేశ్వరరావు రచించిన "ట్రాన్స్ మ్యుటేషన్ ఆఫ్ హిస్టరీ ఇన్టు లిటరేచర్" పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్లభాష, దాని యొక్క ప్రాముఖ్యత నేటి ఆధనిక ప్రపంచంలో ప్రచండ వేగంతో దూసుకుపోతుందని అప్పారావు నాయుడు పేర్కొన్నారు. ఈ పుస్తకం సాహిత్యం ద్వారా ఆంగ్ల భాషాభివృద్ధి చేసుకోవాలనుకునే వారికీ, ఆంగ్లభాష వ్యక్తీకరణని అభివృద్ధి చేసుకోదలచుకునే వారికీ, క్లుప్తంగా ఆంగ్లభాషపై మంచి పట్టు సంపాదించుకుని తనదైన శైలిలో ఆంగ్లంలో భావప్రకటన చేయదలచుకునే వారందరికీ ఉపయోగంగా ఉంటాదన్నారు. పాఠశాల, కళాశాల విద్యార్థులకు అలాగే అన్ని రకాల వ్యక్తులకూ తమ ఆంగ్లభాషాభివృద్ధికి తోడ్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఈ పుస్తక రచనలో రచయిత డాక్టర్. విల్లూరి ఉమా మహేశ్వరరావు బ్రిటీషు వారి పరిపాలనా కాలంలో భారతీయుల స్థితిగతులు, వారి జీవణ ప్రమాణాలు, వారు ఎదుర్కొన్న సవాళ్ళు తదితర విషయాలను, వివిధరకాల రచయితల రచనా పటిమను పరిగణలోనికి తీసుకుంటూ, తనదైన రచనాశైలి ఎలాంటి వారికైనా కట్టిపడేసేవిధంగా ఉందని అభినందించారు. ఈ పుస్తకం చదువుతూ ఉంటే ఆద్యంతం ఉత్కంఠభరితంగా ఉంటూ నాటి భారతీయులపట్ల బ్రిటీషు వారి క్రూరత్వం, తమ విభజించు పాలించు అన్న విధానం, ఆంగ్లభాషను ఏనాటికైనా ప్రపంచ భాషను చేయాలనే తమ తపన, భారతదేశంలో ఆంగ్ల విద్యా విధానాన్ని ప్రవేశపెట్టిన తీరు, భారతదేశంలో తమ మత వ్యాప్తికై తాము తీసుకున్న విధాన పరమైన చర్యలు ఉన్నది ఉన్నట్టు రాశారన్నారు. అలాగే భారతదేశ సంస్కృతీ, సాంప్రదాయాలనూ,కుటుంబ వ్యవస్థనూ మరియు విద్యావ్యవస్థను విచ్ఛిన్నంచేసి తమ ఆంగ్ల భాషనూ, వారి ఆచారవ్యవహారాలనూ, తమవివాహ సాంప్రదాయాలనూ ఈ దేశంలో నాటిభారతీయులకు ఉగ్గుపాలతో నేర్పాలని వారు పడ్డ తపననూ పూసగొచ్చినట్టు వివరించడం అద్భుతం అన్నారు. ముఖ్యంగా బ్రిటిష్ వారు భారతీయులను ఏవిధంగానైనా ప్రశ్నించకుండా ఉండేలా తమ ఉక్కుపాదంతో అణచి వేసిన విధానాన్నీ రచయిత కళ్ళకు కట్టినట్లుగా ఈ పుస్తకంలో వర్ణించిన విధానం ఎటువంటి వారికైనా ఆకట్టుకునే విధంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటువంటి ఒక మంచిపుస్తకాన్ని రచించిన డాక్టర్. విల్లూరి ఉమా మహేశ్వరరావును ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో వి. అప్పారావు, వి. కిషోర్, ఎమ్. సాయిరామ్. వై.బి.పలాసరావు(పోస్టల్ డెవలప్మెంట్), డి. కాళిదాస్ (డీఎస్ ఓ), టి.లక్ష్మీ నాయుడు, వెంకటేశ్వరరావు (ఎలమంచిలి) తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ రంగంలో విశేష సేవలందించిన న్యాయవాది సుంకర శిల్పకు ఏయూ డాక్టరేట్




**కంచరపాలెం , మార్చి 31 (మనసులో మాట) :** న్యాయరంగంలో విశిష్ట సేవలు అందించిన ప్రముఖ న్యాయ నిపుణురాలు సుంకర శిల్పకు ఏయూలో జరిగిన కాన్వకేషన్ కార్యక్రమంలో డాక్టరేట్, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా పేదరికం, న్యాయ సౌలభ్య లోపం, వివాద పరిష్కార వ్యవస్థల లోపాల నేపథ్యంలో దేశంలోని ప్రత్యామ్నాయ వివాద పరిష్కార వ్యవస్థకు ప్రాధాన్యతనిస్తూ సుంకర శిల్ప ఏడీఆర్ రంగంలో అరుదైన పరిశోధన చేసి న్యాయవ్యవస్థకు దోహద పడినందుకు ఏయూ ఈ గౌరవాన్ని ప్రకటించింది. ఈ నెల 25న జరిగిన స్నాతకోత్సవంలో ఏయూ వైస్ చాన్సలర్ చేతుల మీదుగా శిల్ప అవార్డు అందుకున్నారు. సుంకర శిల్ప న్యాయవాదిగా 2010లో హైకోర్టులో ఎన్రోల్ అయిన అనంతరం విశాఖ జిల్లా కోర్టులో న్యాయవాదిగా ఎన్రోల్ అయ్యారు. తర్వాత 2019 నుండి జిల్లా కోర్టుతో పాటు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ సేవలందిస్తున్నారు. ప్రాక్టీస్ చేస్తూ ఏయూలో మాస్ట్ ఆఫ్ లా లో రెండవ ర్యాంకు సాధించారు. ఎమ్ హెచ్ ఆర్ కూడా పూర్తిచేసి కార్మికుల సమస్యల పట్ల మరింత అవగాహన పెంచుకున్నారు . అలాగే ఆమె ఏయు నుంచి మానవ వనరుల నిర్వహణలో పరిశోధక పట్టా సాధించి డాక్టరేట్ ను చేజిక్కించుకున్నారు. ప్రస్తుతం ఆమె సివిల్, డీ ఆర్ టీ,ఫ్యామిలీ, కార్మిక న్యాయ స్థానాల్లో న్యాయ ప్రతినిధిగా సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం శిల్ప మాట్లాడుతూ లేబర్ లాకు కార్మికులకు చట్టపరంగా కాంపెన్సేషన్ ఆలస్యంగా అందుకోవడం , ప్రమాదాలు జరిగినపుడు యాజమాన్యం నిర్లక్ష్యం వంటి సమస్యలను ఎదుర్కోవడం గమనించి ప్రత్యామ్నాయ వివాద పరిష్కారం ద్వారా ప్రజలకు వేగవంతమైన, సమర్థవంతమైన న్యాయం అందించడానికి కృషి చేస్తున్నా నన్నారు. డాక్టరేట్ పొందిన శిల్పను న్యాయవాదులు, స్నేహితులు, బంధువులు ఈ మేరకు అభినందించారు.

## జిమ్ కోసం ఆక్రమించిన ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలి



**కంచరపాలెం , మార్చి 31 (మనసులో మాట) :** స్థానిక 33వ వార్డులోని ఎంజీఎం హైస్కూల్ వెనుక సర్వే నంబర్ 1452 లో జిమ్ పేరుతో ఆక్రమించిన 500 గజాల ప్రభుత్వ స్థలాన్ని తక్షణమే స్వాధీనం చేసుకోవాలని ఆ వార్డు వైసిపీ అధ్యక్షుడు ముత్తాబత్తుల రమేష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ప్రత్యేక అధికారి హరేందర్ ప్రసాద్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ గత ఏడాది నవంబర్ 15న ఆర్టీఐ ద్వారా జోన్ -4 జోనల్ కమిషనర్ ను వివరణ కోరగా జోన్- 4 అసిస్టెంట్ సిటీ ప్లానర్ కె.ఝాన్సీ లక్ష్మీ వివరణ ఇస్తూ ఆ స్థలంలో ఎటువంటి జిమ్ నిర్మాణానికి అనుమతి ఇవ్వలేదని తెలిపారన్నారు. ఆ 500 గజాల స్థలం జీవీఎంసీది అని ఆర్టీఐలో ప్రభుత్వ అధికారులు తెలియజేశారని తెలిపారు. కాబట్టి తక్షణమే జిమ్ము పేరుతో ఆక్రమించిన ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకుని వార్డు ప్రజల ప్రయోజనాలకు ఉపయోగించాలని రమేష్ కోరారు. కార్యక్రమంలో ఆయనతో పాటు స్థానికులు కూడా పాల్గొన్నారు.

## బూసిపుట్టు గ్రామంలో 'ఆపరేషన్ వజ్ర ప్రహార్'



**పాడేరు (టౌన్) , మార్చి 31 (మనసులో మాట) :** అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్...బూసిపుట్టు గ్రామంలో ప్రజలతో ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ కార్యక్రమం మరియు సైబర్ నేరాలపై అవగాహన, రోడ్ సేఫ్టీ గురించి కార్యక్రమం నిర్వహించారు. గంజాయి నివారణే లక్ష్యంగా పోలీసుల సోదాలు మరియు అవగాహన సదస్సులు జరిపారు. గంజాయి సహా ఇతర మత్తు పదార్థాల సరఫరాకు చెక్ పెట్టే దిశగా కార్యాచరణ చేపట్టారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆధ్వర్యంలో, డి ఎస్ పి ఆర్ ఆర్ వి ఎస్ అభిషేక్ పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా... మంగళవారం బూసిపుట్టు గ్రామంలో కార్డన్ & సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వహించబడిందని అన్నారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా సీఐ శ్రీనివాసరావు, ఎస్ ఐ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి ప్రజల వివరాలు, వాహనాల వివరాలు మరియు అనుమానాస్పద వ్యక్తులపై పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక మరియు చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజలతో కలిసి "ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ" నిర్వహించి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.



## పర్యావరణ ఒడిలో ఔషధ మొక్కల పెంపకం

### ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రత్యేక కార్యక్రమం



కుంకుమపువ్వు



యాలకు చెట్లు



గార్డెన్ మొక్కలు

**హుకుంపేట , మార్చి 31 (మనసులో మాట) :** మండలంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వెనకాల ఉన్న ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఆర్గానిక్ విధానంలో ఔషధ మొక్కల పెంపకం చేపట్టడం విశేషం. పర్యావరణాన్ని రక్షిస్తూనే మరోవైపు విద్య బోధన చేస్తూ ఆదర్శంగా నిలిచింది. పాడైపోయిన ఆకు కూరగాయల వ్యర్థాలను సేకరించి ఒకేచోట మగ్గించి సహజ ఎరువుగా తయారు చేసి, దాని ద్వారా పూలు, కూరగాయలు, ఔషధ మొక్కలను పెంచుతున్నారు. కళాశాల ప్రాంగణంలో పారిజాతం, తులసి, వేప, నేరేడు, ఉసిరి వంటి ఔషధ మొక్కలతో పాటు పలు రకాల పండ్ల మొక్కలు పెంచుతున్నారు. అలాగే ఆల్ స్పైస్, మసాలా మొక్కలు, యాళికతోట, వాక్ చెట్లు, సోంపు, జింజర్ లిల్లీ, అమల వంటి వివిధ రకాల ఔషధ మొక్కలను కూడా ఏర్పాటు చేశారు. ఈ మొక్కలు విద్యార్థులకు ప్రకృతి, ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా తులసి జలుబు, దగ్గు నివారణకు, వేప చర్మ వ్యాధుల నివారణకు, ఉసిరి రోగనిరోధక శక్తి పెంపుకు, నేరేడు మధుమేహ నియంత్రణకు ఉపయోగపడుతున్నాయని అధ్యాపకులు తెలిపారు. పర్యావరణంలో విద్యాబోధనతో పాటు చక్కని వాతావరణంలో పూల మొక్కల నడుమ కళాశాల నిర్వహణ జరుగుతుండటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ కళాశాల యాజమాన్యాన్ని ప్రశంసిస్తున్నారు. ఈ విధమైన కార్యక్రమాలు విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.

## సంఘ సభ్యులుకు సకాలంలో పంట రుణాలు



**ఎస్.రాయవరం , మార్చి 31 (మనసులో మాట) :** రానున్న ఖరీఫ్ సీజన్లో రైతులకు పంట రుణాలు సకాలం అందచేయాలని నిర్ణయించామని ఎస్. రాయవరం మండలం పెనుగొల్లు పిఎసి ఎస్ చైర్మన్ రెడ్డి పవన్ కుమార్ అన్నారు. పెనుగొల్లు వ్యవసాయ పరపతి సంఘం సర్వసభ్య సమావేశం సోమవారం చైర్మన్ పవన్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సంఘ వార్షిక లావదేవీలను చర్చించారు. సంఘ ఆదాయ వ్యయాలుతో పాటు వార్షిక అంచనా బడ్జెట్ ను సి ఇఓ నారాయణమూర్తి చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరక్టర్లు చల్లపల్లి తాత బ్బాయి, దోశపాత్రుని నాగేశ్వరావుతో పాటు సంఘ సిబ్బంది తోపాటురైతులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఏప్రిల్ 2తో సర్పంచుల పదవి కాలం ముగింపు

- సర్పంచ్, వార్డ్ సభ్యులకు సన్మాన కార్యక్రమం
- అందరూ పాల్గొని విజయవంతం చేయాలి



**హుకుంపేట , మార్చి 31 (మనసులో మాట) :** మండలం లోని హుకుంపేట పంచాయతీ సర్పంచ్, వార్డ్ సభ్యుల పదవీకాలం ఏప్రిల్ 2తో ముగియనున్న నేపథ్యంలో వారికి సన్మాన కార్య క్రమం నిర్వహించనున్నట్లు సర్పంచ్ సమిడ పూర్ణిమ తెలిపారు. ఈ మేరకు ఏప్రిల్ 1, బుధవారం ఉదయం 11 గంటలకు స్థానిక సచివాలయంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హుకుంపేట పంచాయతీ ఎంపీటీసీ, వైస్ సర్పంచ్, వార్డ్ సభ్యులు, పేసా కమిటీ సభ్యులు, అంగన్వాడీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, గ్రామ ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## 66వ వార్డులోబోర్ లు ఏర్పాటు



**గాజువాక , మార్చి 31 (మనసులో మాట) :** అభివృద్ధికి నోచుకోలేని ప్రాంతాలు కూడా ఈరోజు శరవేగంగా జరుగుతున్న పనుల్లో భాగంగా, ఓల్డ్ మున్సిపల్ ఆఫీస్ కనితి రోడ్డు 66వ వార్డులో మంచి నీళ్ల ఇబ్బందులు ఉండటంతో, ఎండాకాలం తీవ్రతను గుర్తించి బోర్ వెల్ అడగడం జరిగింది, ఈ పాత్ మున్సిపల్ ఆఫీసులో అంగన్వాడి స్కూలు, ఆరోగ్య కేంద్రం, మున్సిపల్ ఆఫీస్ కు సంబంధించి కొన్ని ఆఫీసులు ఉండటంతో వాళ్ళు ఇబ్బందులు గుర్తించి ఇమ్మీడియేట్లుగా ( బోర్వెల్ శాంక్షన్) చేసినందుకు మన గాజువాక శాసనసభ్యులు రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షులుపల్లా శ్రీనివాసరావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాం, 20 నెలల్లోనే 80% వార్డులో పనులు పూర్తి చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుంది, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా,మన ప్రాంతం బాగోవాలన్నా,మనం సంతోషంగా ఉండాలన్న సంక్షేమం అభివృద్ధి, సమపాలుగా, అందించే మననాయకుడునారా చంద్ర బాబు నాయుడు అయితే, గాజువాక నియోజవర్గం నలు మూలలు ఏ వార్డుకి వెళ్లిన రోడ్లు పనులు డ్రైన్లు పనులు పూర్తి చేయగలుగుతున్నాం అంటే మన అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు దక్కుతుందని అన్నారు. దగ్గరుండి పనులను పరిశీలించుటకు నిరంతరం శ్రమిస్తున్న వార్డు కమిటీ సభ్యులందరికీ టీడీపీ వార్డు ఇంచార్జ్ గోమాడ వాసు కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడి కార్యకర్తలు, ఆయా పోస్టులకు దరఖాస్తులు స్వీకరణ

**డుంబ్రిగుడ , మార్చి 31 (మనసులో మాట) :** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాలలో ఖాళీగా ఉన్న అంగన్వాడి కార్యకర్తలు, ఆయ పోస్టులు నియామకాల భర్తీకి ఈనెల ఏప్రిల్ ఒకటి నుంచి 15 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు స్థానిక మండల ఐసిడిఎస్ సిడిపిఓ ఎస్తేరు రాణి మంగళవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. మండల వ్యాప్తంగా 16 ఆయా పోస్టులు ఖాళీగా ఉండగా రెండు అంగన్వాడీ కార్యకర్తల పోస్టులను భర్తీ చేయనున్నట్లు చెప్పారు.

కొల్లపుట్టు పంచాయితీ కొల్లపుట్టు, సాగర పంచాయితీ మొగిరిగూడ,కొర్రా పంచాయితీ బలియాగుడ, కోర్రాయి పంచాయతీ భల్లా గుడ, కొల్లపుట్టు పంచాయితీ చంపగుడ, కితలంగి పంచాయతీ గాంధ,గుంటసీమ పంచాయతీ గంగవ లస, కోర్రాయి పంచాయతీ జామిగుడ, అరమ పంచాయతీ జుర్రుపాడు, కితలంగి పంచాయతీ కొంతు గుడ,రంగిలిసింగి పంచాయితీ ముసర్లంక, అరమ పంచాయతీ పూలుగూడ గ్రామాల్లోని అంగ న్వాడీ కేంద్రంలో ఆయ పోస్టులను భర్తీ చేయనున్నట్లు చెప్పా రు. ఈ పోస్టులకు స్థానికంగా ఆ గ్రామస్తులు అయి ఉండటంతో పాటు పదోతరగతి ఉత్తీర్ణత అయి ఉండి 25 ఏళ్ల నుంచి 30 ఏళ్లు మధ్యలో వయస్సు ఉండాలని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో తమ ఒరిజినల్ అర్హత ధ్రోపత్రాలతో దరఖాస్తులు అందజేయవచ్చని ఆమె తెలిపారు.

# పేదవాడి సొంతింటి కలను నెరవేర్చిన కూటమి ప్రభుత్వం

- వేడుకగా పీఎం జన్ మన్ గృహప్రవేశాలు..పివిటిజీలకు అధిక ప్రాధాన్యం

**హుకుంపేట , మార్చి 31 (మనసులో మాట) :** మండలంలోని ములియపుట్టు పంచాయతీ మొట్టుమామిడి గ్రామంలో పీఎం జన్ మన్ రెండో విడత గృహ ప్రవేశ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు శతక బొంజుబాబు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొంజుబాబు మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం ముందంజలో ఉందన్నారు. మాటలకే పరిమితం కాకుండా పని చేసి చూపించే ప్రభుత్వమిదని పేర్కొన్నారు. పీఎం జన్ మన్ పథకం కింద రెండో విడతలో 19 వేలకుపైగా గృహాల గృహప్రవేశాలు జరగడం ఇందుకు నిదర్శనమని తెలిపారు. పివిటిజీలకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తుందని, ప్రతి కార్యక్రమంలో వారికి తొలి అవకాశమే కల్పిస్తామని అన్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఉచితంగా ఇళ్ల స్థలాలు అందిస్తున్నట్లు తెలిపారు. అదనంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, పివిటిజీలకు రూ.50,000 నుంచి రూ.1 లక్ష వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. పేదల సొంతింటి కలలు నెరవేరుతున్న ఈ సందర్భం ఎంతో ఆనందదాయకమని, ఇంకా ఇల్లు లేని వారికి కూడా భవిష్యత్తులో ఇళ్లు కల్పిస్తామని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా



తీసుకెళ్తు న్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నారు. ఈ సందర్భంగా గృహాలు నిర్మించుకున్న గిరిజనులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొడ్డ శ్యామ్, టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు పట్టేబోయిన శంకర్ నాయుడు, క్లస్టర్ ఇన్చార్జీలు కుడేలి నూకరాజు, జన్ని మత్స్యరాజు, అసెంబ్లీ ఎస్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చప్పాలి శంకర్ రావు, మండల రైతు అధ్యక్షుడు మాతే అప్పాలకొండ, ఎస్టీ సెల్ అధ్యక్షుడు తామర్ల సుబ్బారావు, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వంతల కోటేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ను సత్కరించిన ఏపీయూడబ్ల్యూజే

**కంచరపాలెం , మార్చి 31 (మనసులో మాట) :** జిల్లా కలెక్టర్గా సేవలందించి కాకినాడ కలెక్టర్ గా బదిలీపై వెళ్తున్న ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ ను మంగళవారం తన చాంబర్లో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ( ఏపీయూడబ్ల్యూజే) గాజువాక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ విశాఖ జిల్లా కలెక్టర్ గా హరేంధిర ప్రసాద్ పేద, సామాన్య జనం సమస్యల పట్ల తక్షణమే స్పందించివారి సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేశారన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి కూడా తన వంతుగా సహకారం అందించారని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భం గా గజమాలతో సత్కరించి ఆయన సేవలను తెలియజేసే ఫోటో ఫ్రేమ్ ను జర్నలిస్టులు అందజేశారు.



కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జర్నలిస్ట్స్ ఫ్రంట్ అధ్యక్షులు డా. ఎం.ఆర్. ఎన్. వర్మ, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు కే. రాము, ప్రధాన కార్యదర్శి ఆర్.రామచంద్రరావు, గాజువాక శాఖ అధ్యక్షులు కొయిలాడ పరుశురాం, స్థానిక పత్రికల సంఘం అధ్యక్షులు పి. సత్య నారాయణ, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే, చంద్ర మోహన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుడి.హరనాథ్, ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధి, బి.నారాయణ రావు, అసోసియేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొల్లి కమల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే నెల మొదటి, మూడవ బుధవారాల్లో ఎంప్లాయిస్ గ్రీవెన్స్ ప్రోగ్రాం

**కంచరపాలెం , మార్చి 31 (మనసులో మాట) :** జిల్లా పరిషత్తులోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజిఇఏ) జిల్లా శాఖ ఆధ్వర్యం లో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఓ వినూత్న కార్యక్రమా నికి శ్రీకారం చుట్టింది. ఉద్యోగుల సమస్యలను ప్రత్యక్షంగా స్వీకరించి, త్వరగా పరిష్కరించేందుకు ప్రతి నెల మొదటి బుధవారం, మూడవ బుధవా రాల్లో ఎంప్లాయిస్ గ్రీవెన్స్ ప్రోగ్రాంను 2026 ఏప్రిల్ నెల నుండి ప్రారంభించనున్నారు. ప్రస్తుతం వివిధ శాఖలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు అనేక సేవా సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా సర్వీస్ రిజిస్టర్ (ఎస్ ఆర్) ఎంట్రీలు పూర్తి కాకపోవడం, సీనియారిటీ లిస్ట్ లో



లోపాలు, రోస్టర్ పాయింట్ వివరాలలో స్పష్టత లేకపోవడం, వేతన నిర్ధారణలో తప్పులు, ఇన్క్రిమెంట్లు నమోదు కాకపోవడం, సెలవుల ఖాతాలలో వ్యత్యాసాలు, ఏపీ జి ఎల్ ఐ టైమ్బౌండ్ ప్రమోషన్లలో ఆలస్యం వంటి సమస్యలు అధికంగా కనిపిస్తున్నాయి. అదనంగా సర్వీస్ వెరిఫికేషన్, జిపిఎఫ్/సిపిఎస్ నామినీ వివరాలు, హెచ్ ఆర్ ఎం ఎస్, మాన్యువల్ ఎస్సార్ మధ్య వ్యత్యాసాలు కూడా ఉద్యోగులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉద్యోగుల సమస్యలను నేరుగా సంఘ నాయకత్వానికి తెలియజేసే వేదికగా ఈ కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు డి. రాజశేఖర్ రెడ్డి మంగళవారం తెలిపారు. తద్వారా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈ విధానం రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. జిల్లా కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తమ సమస్యలను నిరభ్యంతరంగా తెలియజేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిటీ అధ్యక్షులు రవీంద్రనాథ్, జిల్లా మహిళా విభాగ అధ్యక్షురాలు జి. సునీత, రాష్ట్ర మహిళా విభాగ ఉపాధ్యక్షురాలు కె. శాంతి ఇతర జిల్లా, నగర నాయకులు హాజరై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# శత శాతం పన్నులు వసూలు లక్ష్యం కావాలి

- కార్యదర్శులకు దిశా నిర్దేశం చేసిన జోనల్ కమిషనర్ చక్రవర్తి

**అనకావల్లి రూరల్ , మార్చి 31 (మనసులో మాట) :** అనకాపల్లి జోన్ పరిధిలో సతశాతం పన్నులు వసూళ్లు చేయాలని కార్యదర్శులకు పిలుపునిచ్చారు. మంగళవారం అనకాపల్లి జోన్ కార్యాలయంలో కొంతమంది సచివాలయ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జోన్ పరిధిలో బకా యిలు ఉన్న యజమానులకు జోనల్ కమిషనర్ సమక్షంలో నేరుగా కార్యదర్శులతో సెల్ ఫోన్ ద్వారా మాట్లాడించారు. మొత్తం డిమాండ్ 16 కోట్ల 80 లక్షలు పన్నుబకాయిలు వసూలు కావలసి ఉండగా 13 కోట్లు వసూలు అయ్యాయి. మార్చి 31 తో వడ్డీ రాయితీ ముగుస్తుందని యజమానులందరూ వినియో గించుకునేలా గట్టిగా కృషి చేయాలని సచివాల య కార్యదర్శిలకు హిత బోధ చేశారు. 4 వేలు మంది పన్ను బకాయి దారులతో (ఆస్తి యజమానులు) నేరుగా మాట్లాడించి, వసూలు జరిగేలా జోనల్ కమిషనర్ కె చక్రవర్తి కృషి చేయడంతో మంచి ఫలితాలు రావడం విశేషం. జోనల్ కమిషనర్ వినూత్న ఆలోచన



చేయడంతో ఒక్క రోజులోనే సుమారు కోటి రూపాయలు ఎ పన్ను బకాయిదారులు చెల్లింపులు చేయడం ము దుపెన్నడు జరగలేదు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి కే రమణ, లంక సత్యనారాయణ, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ కార్యదర్శిలు పాల్గొన్నారు.

## నాలుగు రాష్ట్రాల ఎన్నికల్లో కూటమి విజయం ఖాయం

**చీడికాడ , మార్చి 31 (మనసులో మాట) :** దేశంలో జరుగుతున్న నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం ఖాయమని బిజెపి మాజీ కౌన్సిల్ మెంబర్ పుట్టా రాంబాబు అన్నారు ఆయన మంగళవారం మాటలాడుతూ దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధిని చూసి దేశంలో ఏ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగిన ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తుందన్నారు ఇప్పుడు దేశంలో కేరళ తమిళనాడు పశ్చిమ బెంగాల్ పుదుచ్చేరి రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి అన్నారు ఈ రాష్ట్రాల్లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం ఖాయమని రాంబాబు అన్నారు

# కుటుంబాలతో వీధిన పడ్డ మమ్మల్ని ఆదుకోండి

- ఫుడ్ కోర్ట్ చిరు వ్యాపారుల ఆక్రందన

**కంచరపాలెం ,మార్చి 31 (మనసులో మాట) :** కుటుంబాలతో వీధిన పడ్డ తమను ఆదుకొని ఫుడ్ కోర్ట్ ను తిరిగి తెరిపించాలని చిరు చిరు వ్యాపారులు కోరుతున్నారు. జీవీఎంసీ గాంధీ విగ్రహ వద్ద సెంట్రల్ పార్క్ ఫుడ్ ట్రక్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఫుడ్ కోర్ట్ చిరు వ్యాపారుల రిలే నిరాహార దీక్ష మంగళ వారానికి ఏడో రోజు చేరుకుంది.

ఫుడ్ కోర్ట్ వ్యాపా రులు తమ కుటుంబ సభ్యులతో నిరాహార దీక్షలో పాల్గొనడం విశేషం. అసోసియేషన్ అధ్యక్షులు కె శ్రీకాంత్ మాట్లాడుతూ సెప్టెంబరు 19, 2025న మహిళా కళాశాల ఎదురుగా ఉన్న ఫుడ్ కోర్ట్ ను జీవీఎంసీ అధికారులు తొలగించడంతో తమతో పాటు అనేకమంది స్ట్రీట్ వెండర్స్ కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు. ఉపాధి లేకపోవడంతో బ్యాం కు వడ్డీలు, ఫైనాన్సు, ఇళ్ళ అద్దెలు కట్టుకోలేక ఫుడ్ కోర్ట్ చిరు వ్యాపారులు నరకయాతన అనుభవిస్తున్నారని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఇప్పటికే ముగ్గురు వుడ్ కోర్టు వ్యాపారులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవీఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు, జోనల్ కమిషనర్



తొలగించిన, ఫుడ్ కోర్ట్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నాయి అన్నారు. రోడ్డున పడ్డ ఫుడ్ కోర్ట్ కార్మికులను ఆదుకొని, నష్టపరిహారం చెల్లించి, 2014 స్ట్రీట్ వెండర్స్ చట్టం పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. తొలగించిన షాపులను తిరిగి యధా స్థానంలో కొనసాగించి తమకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు కేకే రాజు, మాజీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీను దీక్షలో పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు. అసోసియేషన్ మరో అధ్యక్షులు ఎం ప్రసాద్, కార్యదర్శి ఎం.లలిత కుమారి, సభ్యులు దుంగ శ్రీను, బొగ్గు శ్యామ్ ,లక్ష్మీ, అధిక సంఖ్యలో చిరు వ్యాపారులు, వారి వారి కుటుంబ సభ్యులు దీక్షలో పాల్గొన్నారు.



# పీ4 కార్యక్రమంలో భాగంగా పేదలను ఆదుకోవాలి

**కంచరపాలెం , మార్చి 31 (మనసులో మాట) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన పీ-4 కార్యక్రమంలో భాగంగా ఉన్నత వర్గాలు ముందుకు వచ్చి పేద కుటుంబాలను ఆదుకోవాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ, తూర్పు నియోజకవర్గ స్పెషలాఫీసర్ సత్య పద్మ మేడం, ఈస్ట్ జోనల్ కమిషనర్ శివప్రసాద్ పిలుపునిచ్చారు. పీ-4 ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా ఆశీల్ మెట్ట, ఈస్ట్ జోన్ ఆఫీస్ ఫస్ట్ ఫ్లోర్ మీటింగ్ హాల్లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీ-4 కార్యక్రమం విజయవంతం చేసి రానున్న రోజుల్లో రాష్ట్రంలో టాప్-5లో తూర్పు నియోజకవర్గం ఉండేలా చూడాలన్నారు. తూర్పు నియోజకవర్గంలో 13 వేల బంగారు కుటుంబాలను గుర్తించి అందులో దత్తత పొందిన కుటుంబాలలోని 6835 మందిలో 1060 మందిని



మార్గదర్శకుల ద్వారా ఆదుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా వారికి చేయూతనిచ్చిన మార్గదర్శకులు దివిస్ లేబరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ శ్రీనివాస్, క్లియర్ ఐ వ్యూ క్లినిక్ కీర్తి, మిగతా మార్గదర్శులను ఘనంగా సత్కరించారు. సూపర్డెంట్ సుమతి, ఏపిడి ఎల్ రాము, యంగ్ ప్రొఫెషనల్ మారుతి కుమార్, తూర్పు నియోజకవర్గం విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ - 2047 టీం , నాయకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సహకార చట్టాలపై అవగాహనతోనే పారదర్శక సేవలు : డీసీఓ ఎం.వి. రామకృష్ణం రాజు

**పాడేరు రూరల్ , మార్చి 31 (మనసులో మాట) :** సహకార సంఘాల బలోపేతానికి, పారదర్శక పాలనకు సహకార చట్టాలపై పూర్తి అవగాహన అవసరమని జిల్లా సహకార అధికారి (డీసీఓ) ఎం.వి. రామకృష్ణం రాజు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ యూనియన్ సారథ్యంలో, రామదాసు సహకార శిక్షణా కేంద్రం ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా సహకార శాఖ సిబ్బంది, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ( పిఎసిఎస్ ) సీఈఓలు, గిరిజన సహకార సంస్థల సిబ్బందికి మంగళవారం ఐటీడీఏ పరిధిలోని కోఆపరేటివ్ కార్యాలయంలో ఒకరోజు స్వల్పకాలిక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రామదాసు కోఆపరేటివ్ శిక్షణా కేంద్రం ప్రిన్సిపల్ డి. శ్రీనివాసరావు నిర్వహించారు. ఈ శిక్షణలో ( డిడిపిఎస్ ) సహకార సంఘాల ఆడిట్, నిర్వహణ అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ప్యాక్స్ (పిఎసిఎస్) సీఈఓలు, విభాగాధిపతులు తమ విధులు, బాధ్యతలను చట్టపరమైన



నిబంధనలకు అనుగుణంగా నిర్వహిస్తూ రైతులకు, సంఘ సభ్యులకు మెరుగైన సేవలు అందించాల్సిన విధానాన్ని వివరించారు. అలాగే సహకార సంఘాల నిర్వహణలో ఎదురయ్యే సాంకేతిక, చట్టపరమైన సమస్యలను ఎలా పరిష్కరించు కోవాలో కూడా శిక్షణ ద్వారా తెలియజేశారు. ఈ కార్య క్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్లు పి. కృష్ణ, పి. సుబ్బారావు, లావణ్య తదితరులు, అలాగే జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన సహకార శాఖ సిబ్బంది, ప్యాక్స్ సీఈఓలు, జీపీసీఎంఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏప్రిల్ 1 లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా "బ్లాక్ డే" గా పాటించండి : సీఐటీయూ

**కంచరపాలెం , మార్చి 31 (మనసులో మాట) :** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా 4 లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందని, వీటికి వ్యతిరేకంగా ఏప్రిల్ 1న లేబర్ కోడ్స్ వ్యతిరేక "బ్లాక్ డే" గా పాటించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కే ఎస్ వి కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం జగదాంబ జంక్షన్ లోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశంలో ఉన్న కార్మిక సంఘాలన్నీ ఈ లేబర్ కోడ్స్ ను వ్యతిరేకిస్తున్నాయని ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా 30 కోట్ల మంది కార్మికులు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని అఖిల భారత సమ్మె చేశారని గుర్తు చేశారు. అయిన మోడీ ప్రభుత్వం మొండిగా బలవంతంగా ఏప్రిల్ ఒకటో తేదీ నుండి ఈ లేబర్ కోడ్స్ ను అమలకు పూనుకుందన్నారు.

ఈ లేబర్ కోడ్స్ అమలు అయితే కార్మికుల హక్కులన్నీ కాలరాయపడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, సెలవులు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. లేబర్ కోడ్స్ అమలు అవుతున్న ఏప్రిల్ ఒకటో తేదీ కార్మికులకు చీకటి రోజు అని కాబట్టి ఆరోజున కార్మికులందరూ బ్లాక్ డే గా పాటించి నిరసనలు తెలపాలని కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చినట్టు తెలిపారు. అన్ని



పరిశ్రమలలోను, కార్మికుల పని ప్రదేశాల వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి కార్మికులు నిరసనలు తెలపాలని, భోజన విరామ సమయంలో ధర్నాలు నిర్వహించాలని అఖిలపక్ష కార్మిక సంఘాల సమావేశం నిర్ణయించిందని, అందులో భాగంగా ఏప్రిల్ 1న ఉదయం 10 గంటలకు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన కార్యక్రమంలో కార్మికులు పాల్గొని తమ నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

## చూడమాంబిక అమ్మవారిని దర్శించుకున్న కరణం ధర్మశ్రీ, బొడ్డేడ ప్రసాద్



**అచ్యుతాపురం , మార్చి 31 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం చోడపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ చోడంబిక అమ్మవారిని యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ మరియు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డెడ ప్రసాద్ ఈరోజు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం వారు స్థానిక ప్రజలతో ముచ్చటించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో, మండల పార్టీ అధ్యక్షుడు శంకరరావు ,నాగేశ్వరావు , గంజి రామకృష్ణ ,రవి శోభన బాబు, రవీంద్ర రాజు, జ్వాలా నాయుడు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## బైకులు ఢీ ఇద్దరు మృతి



**డుంబ్రిగుడ , మార్చి 31 (మనసులో మాట) :** పండుగను ఆనందంగా చూసోద్దామని ఒకరు, మరోకరు బందువుల ఇంటి నుంచి స్వగ్రామానికి బయలుదేరి వస్తున్న క్రమంలో ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో గాయాలుపాలై తనువు చాలించిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని గోరాపూర్ రైల్వే స్టేషన్ సమీపంలోని ఆంధ్ర, ఒడిశా సరిహద్దు ఆంధ్ర రోడ్డులో సోమవారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. దీనికి సంబంధించి స్థానిక ఎస్సై సురేష్ తెలిపిన వివరాలు అరకులోయ మండలం మాదల పంచాయతీ తోటవలస గ్రామానికి చెందిన కిల్లో జోషఫ్ (23) అనే గిరిజన యువకుడు బందువుల ఇంటి నుంచి స్వగ్రామానికి బయలుదేరగా, హుకుంపేట మండలం గడుగుపల్లి గ్రామానికి చెందిన మువ్వల శ్రీను (28) అనే యువకుడు తోటి స్నేహితుడుతో చటువాలో జరుగుతున్న పండుగను చూసేందుకు బయలుదేరారన్నారు. గోరాపూర్ రైల్వే స్టేషన్ సమీపంలోని కిలోమీటరు దూరంలో రాత్రివేల రెండు బైకులు బలంగా ఢీ కొన్నాయని చెప్పారు. సంఘటన స్థలంలో శ్రీను అక్కడిక్కడే మృతి చెందగా, కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న జోషపు అంబులెన్స్లో తరలిస్తుండగా మార్గ మధ్యలోని యండపల్లివలసలో ఆయన మృతి చెందారని అన్నారు. మరొకరు గాయాలతో ఉండగా ఆసుపత్రిలో చేర్పించడం జరిగిందన్నారు. మృతదేహాలను అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి పంచనామ నిర్వహించి మృతుల కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

## చిత్రాలేఖనం లో ప్రతిబ కనపరుస్తున్న ఎస్ఎఫ్ఎస్ స్కూలు విద్యార్థి మోహిత్





**గాజువాక , మార్చి 31 (మనసులో మాట) :** గాజువాక ప్రాంతానికి చెందిన మోహిత్ అనే బాలుడు గాజువాక ఎస్.ఎఫ్.ఎస్ స్కూల్లో మూడవ తరగతి చదువుతున్నాడు. చిన్నప్పటినుండి చిత్రాలేఖనం పై ఆసక్తి ఉన్న మోహిత్ చిన్న చిన్న బొమ్మలు లు వేస్తూ అది అలా అలవాటుగా మార్చుకున్నాడు. మూడో తరగతి వచ్చేసరికి ఆ బాలుడు ఎటువంటి చిత్రానైనా చూసి తన చేతిలో బంధించేస్తాడు. స్కూల్లో చదువుతూనే మంచి మార్కులు సంపాదించుకుంటున్న మోహిత్, ఖాళీ సమయంలో, సెలవు దినాలలో చిత్రాలేఖనం పై దృష్టి పెట్టి చిన్న, చిన్న బొమ్మలు వేస్తున్న స్థాయి నుండి ఇప్పుడు ఎంత కష్ట మైన బొమ్మలునైనా నైనా సింపుల్ గా తన కుంచెతో అందంగా తీర్చి దిద్దేస్తాడు ఆ బాలుడు. స్వతంత్ర సమర యోధులు, దేవుడు చిత్రాలతో పాటు హీరో రామ్ చరణ్, ప్రభాస్ వంటి చిత్రాలు లను కూడా తన కుంచెతో అందంగా తీర్చిదిద్దాడు. చిన్న వయస్సులో కనపరుస్తున్న ప్రతిభకు అందరూ పిధా అవుతున్నారు.

## ఏ.కొత్తపల్లి పంచాయతీ పాలకవర్గం వీడ్కోలు సభ

**దేవరాపల్లి , మార్చి 31 (మనసులో మాట) :** మండలంలోని ఏ. కొత్తపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం వీడ్కోలు సభ గ్రామ పంచాయతీ సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలు గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం, పారిశుద్యం, త్రాగునీరు, విద్యుత్ దీపములు, డ్రైనేజీ వ్యవస్థలు మొదలగు పనులు గూర్చి ఆయన తెలియజేశారు. ఈ అభివృద్ధికి సహకరించిన పంచాయతీ పాలక వర్గం, గ్రామ పెద్దలు ప్రజలు, సచివాలయం సిబ్బందికి, గతంలో పనిచేసిన వాలంటీర్లు, పంచాయతీ కార్యదర్శి సిబ్బంది సహకరించిన తీరును ఆయన కొనియాడారు. అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. అంతకుముందు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి కృషి చేసిన సర్పంచ్ తో పాటు పంచాయతీ పాలకవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారందరినీ శాలువ తో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పండూరు సర్వ నాయుడు, పంచాయతీ కార్యదర్శి ఉదయ భాస్కర్ తదితరులు ఉన్నారు.



## చాపరాయి జలవిహారిలో ఉపాధి కల్పనపై పట్టించుకోని అధికారులు

**డుంబ్రిగుడ , మార్చి 31 (మనసులో మాట) :** ప్రముఖ పర్యటక కేంద్రమైన చాపరాయి జలవిహారిలో స్థానికులకు ఉపాధి కల్పించాలని అనేకమార్లు మండల స్థాయి నుంచి ఉన్నత అధికారులకు దరఖాస్తులు ఇచ్చిన, విన్నవించిన అధికారులు పట్టించుకోవడంలేదని చాపరాయి జలవిహారి అభివృద్ధి సొసైటీ కోశాధికారి ఎం. అరుణ్ రాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో పోతంగి పంచాయితీ ద్వారా చాపరాయి జలవిహారి స్థానికుల ద్వారానే నిర్వహణ కొనసాగేదన్నారు. 2023లో ఏకో టూరిజం ద్వారా ఐటిడిఏ చొరవ తీసుకొని అభివృద్ధి చేసిందన్నారు. పదిమంది నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి కల్పించేందుకు సర్పంచ్ నేతృత్వాన పంచాయతీ పాలకవర్గం తీర్మానించింది అన్నారు. పదిమందితో రిజిస్ట్రేషన్ చేయించడం కూడా జరిగిందన్నారు. వీరిలో అప్పట్లో ఐదుగురికి ఉపాధి కల్పించి మిగిలిన వారికి మొండిచేయి చూపించడంతో నిరుద్యోగ యువత అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై అనేక మార్లు అధికారులకు విన్నవించిన వినతి పత్రాలు అందించిన పట్టించుకోకపోవడం సరికాదని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చాపరాయి జలవిహారిలో స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



## ప్రభుత్వ భూముల పరిరక్షణపై స్పష్టత, ఎస్ఫఏ రికార్డులే ఆధారం : జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి

**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 31 :** వేగంగా పనిచేయడానికి పక్కా ప్రణాళిక, ప్రాధాన్యతల గుర్తింపు అత్యవసరం అని జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి అన్నారు. ప్రభుత్వ చేయాలిసిన పనుల పట్ల కొందరు రెవెన్యూ అధికారుల ఉదాసీనతపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అధికారులకు బాధ్యతపై అవగాహన ఉండాలని, ప్రతి చిన్న పనికి ఉన్నతాధికారుల నుండి పర్యవేక్షణ అవసరమని భావించడం సరికాదని జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి హితవు పలికారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారుల సమీక్షలోఅయన మాట్లాడుతూ రెవెన్యూ యంత్రాంగం మరింత సమర్థవంతంగా, వేగంగా పనిచేయడానికి పక్కా ప్రణాళిక, ప్రాధాన్యతల గుర్తింపు అత్యవసరమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో విఆర్ఓల పనితీరును మెరుగుపరిచేందుకు అధికారులే స్వయంగా రంగంలోకి దిగి పర్యవేక్షించాలని ఆదేశించారు. తాజాగా నిర్వహించిన కార్యాలయ సమీక్షా సమావేశంలో అధికారులకు పలు కీలక మార్గదర్శకాలను జారీ చేశారు. ప్రతి విఆర్ఓకు సోమవారం నుంచి శనివారం వరకు స్పష్టమైన షెడ్యూల్ ఉండాలి. ఏ రోజు ఏ ఫైల్ నంబర్పై ఎంక్వయిరీ చేయాలి, ఏ మ్యూటేషన్ కేసులు పరిష్కరించాలి అనే అంశాలపై స్పష్టమైన 'వర్క్ ఆర్డర్' ఇవ్వాలని సూచించారు. ఒక విఆర్ఓపై పని ఒత్తిడి ఎక్కువగా ఉంటే, ఖాళీగా ఉన్న మరో విఆర్ఓకు ఆ బాధ్యతలు అప్పగించాలి. పని పూర్తి కావడమే ముఖ్యం తప్ప, వ్యక్తులపై ఆధారపడకూడదని పేర్కొన్నారు. పేపర్ సిస్టమ్ను క్రమంగా తగ్గిస్తూ, గూగుల్ ఫామ్స్ ద్వారా నివేదికలు సేకరించాలని ఆదేశించారు.




ల్యాప్టాప్లు, ట్యాబ్లు లేదా మొబైల్ ఫోన్ల ద్వారా అప్పటికప్పుడే సమాచారాన్ని నమోదు చేయడం వల్ల డేటా ఎంట్రీ భారం తగ్గుతుందని వివరించారు. తహశీల్దార్ స్థాయి పోస్టులో ఉన్నప్పుడు ఆ బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వహించాలని స్పష్టం చేశారు. సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను నేరుగా గూగుల్ ఫామ్స్లోనే నమోదు చేయాలని, దీనివల్ల ఏటీజీ నివేదికలు ఆన్లైన్లోనే రెడీమేడ్గా తయారవుతాయని తెలిపారు.

సర్వేయర్లను కూడా ఇందులో భాగస్వామ్యం చేసి, టెక్నాలజీని అలవాటు చేయాలని సూచించారు. అధికారులు తమ పరిధిలోని పనులపై పూర్తి నియంత్రణ సాధించినప్పుడే, సాధారణ పనులతో పాటు నాన్-స్టాట్యూటరీ పనులు కూడా నిర్ణీత సమయంలో పూర్తవుతాయన్నారు. పూర్తి స్థాయిలో ఈ ఆఫీస్ (ఈ ఫైల్), నిర్వహించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి. యస్వంత్ కుమార్ రెడ్డి, పార్వతీపురం, పాలకొండ సబ్ కలెక్టర్లు ఆర్ వైశాలి, పవర్ స్వప్నల్ జగన్నాథ్, జిల్లా రెవెన్యూ అధికారి కె. హేమలత, ప్రత్యేక ఉప కలెక్టర్ దిలీప్ చక్రవర్తి, జిల్లాలో వివిధ మండలాల తహసీల్దార్లు, మండల రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# విశాఖలో దారుణం...ఫ్రిజ్ లో ప్రియురాలి శవం

**- విశాఖ నేవీ ఉద్యోగి ఘాతుకం**
**- ముక్కలుగా నరికి ఫ్రిజ్లో పెట్టిన నేవీ ఉద్యోగి**
**- హత్య అనంతరం పోలీసులకు లొంగిపోయిన నేవీ ఉద్యోగి**

**కంచరపాలెం , మార్చి 31 (మనసులో మాట) :** విశాఖలో దారుణం చోటుచేసుకుంది. డబ్బుల కోసం వేధిస్తుందని ప్రియురాలిని ఓ వ్యక్తి కిరాతకంగా చంపేశాడు. భార్య పుట్టింటికి వెళ్లిన సమయంలో ఆమెను ఇంటికి పిలిచి హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని రెండు ముక్కలు చేసి ఫ్రిజ్లో పెట్టాడు. ఆదివారం రాత్రి జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. దీనికి సంబంధించి తెలిసిన వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లా, ఆముదాలవలసకు చెందిన చింతాడ రవీంద్ర ఐఎన్ఎస్ డేగలో ఎయిర్ క్రాఫ్ట్ టెక్నీషియన్ గా పనిచేస్తున్నాడు. ఉద్యోగరీత్యా విశాఖ సిటీలో తన తమ్ముడు స్నేహితులతో కలిసి ఉండేవాడు. అప్పటివరకు ఇండియన్ నేవీలో ఉద్యోగం చేస్తున్న రవీంద్రకు లైఫ్ ని ఎంజాయ్ చేయాలని అనిపించింది. ఓ అందమైన అమ్మాయిని స్నేహం చేసుకొని ప్రేమించి పెళ్లి చేసుకోవాలనుకున్నాడు. బయట ఎన్నో విధాలుగా ట్రై చేసినప్పటికీ ఎవరు సెట్ కాలేదు.. దీంతో 2021లో కోవిడ్ సమయంలో మింగిల్ అనే డేటింగ్ యాప్ ద్వారా విశాఖ కైలాసపురానికి చెందిన మౌనిక అనే యువతితో పరిచయం పెంచుకున్నాడు. మొదట స్నేహం చాటింగ్ తర్వాత బయట కలుసుకోవడం చేసేవారు.. ఆ పరిచయం ప్రేమగా మారింది.. కైలాసపురానికి చెందిన మౌనిక వేణుగోపాలరావుకు చెందిన పంజాబ్ నేషనల్ బ్యాంకులో ఉద్యోగం చేస్తుంది. పార్ట్ టైం గా ఈవెంట్ ఆర్గనైజింగ్ చేస్తూ ఉండేది. చిన్నప్పటినుంచి చదువులోనూ అన్నిటిలోనూ చలాకీగా ఉండడంతో ఈ రెండిటిని మేనేజ్ చేసేది.. నేవీలో ఉద్యోగం చేస్తున్న రవీంద్రతో ప్రేమ మైకంలో చట్టా పెట్టాలేసుకుని పార్కులుజ్ బీచ్ లలో తిరిగేది. అయితే రవీంద్రతో డీప్ లవ్ లో మునిగితేలిన మౌనిక కొద్దిరోజుల తర్వాత రవీంద్ర పెళ్లి ప్రపోజల్ పెట్టాడు.. మరి ఇంతగా ప్రేమించుకున్న వారిద్దరి మధ్య ఏమైందో మౌనిక పెళ్లికి తిరస్కరించింది. తనకు కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నాయని, తనను పెళ్లి చేసుకుంటే పిల్లలు పుట్టరని రవీంద్రకు తెలిపింది. ఈ విషయం తెలుసుకున్న రవీంద్ర కూడా చాలా బాధపడ్డాడు.. తాను ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేసుకోలేకపోతున్నానని స్నేహితుల వద్దజ్ తమ్ముళ్ల వద్ద చెప్పి వాపోయాడు. పెళ్లి తర్వాత జరిగే విషయాలను తలుచుకుని బాధపడ్డాడు. ఇది ఇలా ఉండగా 2023లో రవీంద్రకు పెళ్లి చేయాలని ఇంట్లో సంబంధాలు చూడడం మొదలుపెట్టారు. విషయాన్ని రవీంద్ర తన ప్రియురాలు అయినా మౌనికకు తెలియజేశాడు.. దానికి ఆమె కూడా చాలా బాధపడింది. కానీ తప్పదు అన్నట్టుగా వేరే మహిళను పెళ్లి చేసుకోమని సూచించింది.. పెళ్లి అయిన తర్వాత కూడా తనతో సన్నిహితంగా ఉండమని కోరింది. ఇవన్నీ కుదిరేవి కావని 2023లో విజయనగరం జిల్లా, రాజాంకు చెందిన శ్రీలక్ష్మి అనే యువతిని రవీంద్ర వివాహం చేసుకున్నాడు. వివాహం జరిగిన కొద్ది రోజుల తర్వాత ప్రియురాలు మౌనిక రవీంద్రకు మళ్లీ ఫోన్లు, మెసేజ్ చేసేది.. తనకు డబ్బులు కావాలని పలుమార్లు అడిగేది. ఎంతైనా మాజీ ప్రియురాలే కదా అని చెప్పి దఫా దఫాలుగా సుమారు రెండు లక్షల వరకు డబ్బులు ఇచ్చాడు.. ఇలా చీటికిమాటికి డబ్బులు అడుగుతుందని స్నేహితుల వద్ద చెప్పి వాపోయాడు. కొద్ది రోజుల తర్వాత రవీంద్ర గాజువాకలోని ఎల్వి నగర్లో ఓ అపార్ట్మెంట్లో భార్యతో అద్దెకు దిగాడు. నెల రోజుల తర్వాత భార్యను శ్రీమంతం డెలివరీ కోసం పుట్టింటికి పంపించి వేశాడు.. తర్వాత తన ఫ్లాట్కు తమ్ముడిని స్నేహితుడిని తీసుకువచ్చి ఉండేవాడు. కొద్దిరోజుల తర్వాత రవీంద్ర భార్య ఆడబిడ్డకు జన్మనిచ్చింది.. బిడ్డకు ప్రస్తుతం ఆరు నెలల వయస్సు. రవీంద్ర తన భార్యను పుట్టింటికి పంపించి వేశాడని తెలుసుకున్న ప్రియురాలు మౌనిక మళ్లీ రవీంద్ర కు దగ్గరయ్యే ప్రయత్నం చేసింది.. గతంలో రవీంద్రతో చనువుగా మెలిగిన ఫోటోలు, వీడియోలను చూపెట్టి బ్లాక్ మెయిల్ కు పాల్పడేదని రవీంద్ర ఆరోపించాడు.. ఎప్పుడు పడితే అప్పుడు డబ్బులు కావాలని వేధింపులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశాడు. డబ్బులు ఇవ్వకపోతే తనకు మోసం చేశాడని అందరి ముందు పరువు తీస్తానని బెదిరించేదని, పనిచేస్తున్న నేవీ ఆఫీసుకు వచ్చి అల్లరి చేస్తానని భయపెట్టేదని, దీంతో రవీంద్ర భయపడి దఫ దఫాలుగా అడిగినంత డబ్బులు మౌనికకు చెల్లించేవాడిని చెప్పుకొచ్చాడు రవీంద్ర. ఓసారి ముడసర్లోవ పార్కు సమీపంలో కలుద్దామని తీసుకెళ్లి అక్కడ కూడా డబ్బులు ఇవ్వమని వేధింపులకు గురి చేయడంతో కోపంతో ఆమెను రవీంద్ర కొట్టాడు. అది మనసులో పెట్టుకున్న మౌనిక నీ సంగతి తేలుస్తానంటూ బెదిరించి అక్కడి నుంచి వెళ్ళిపోయింది.. నీకు ఉద్యోగం లేకుండా చేస్తానని నువ్వు నన్ను మోసం చేసిన విషయం నేవీ అధికారులకు ఫిర్యాదు చేస్తానని భయపెట్టింది.. ఆమె బెదిరింపులకు భయపడి మొత్తంగా సుమారు మూడున్నర లక్షల వరకు ఆమెకు డబ్బులు చెల్లించాడు రవీంద్ర.. అక్కడితో ఆగకుండా మరింత డబ్బు కావాలని అప్పుడప్పుడు తన ఫ్లాట్ కూడా వచ్చేదని పోలీసుల ముందు తెలిపాడు రవీంద్ర. ఫ్లాట్ కు వచ్చి గొడవ చేస్తానని భయపెట్టేదని తెలిపాడు.. రోజురోజుకు మౌనిక ఆగడాలు మితి మీరి పోవడంతో ఇక భరించలేకపోయాడు రవీంద్ర. ఎంతగానో ప్రేమించిన ప్రియురాలు ఈ విధంగా డబ్బులు కోసం బ్లాక్ మెయిల్ చేస్తుందని కుమిలిపోయాడు. ఎలా అయినా తన అడ్డు తొలగించుకోవాలని భావించాడు రవీంద్ర.. తన తమ్ముడికి స్నేహితుడికి కూడా తెలియకుండా ప్రియురాలని మట్టు బెట్టాలని భావించాడు.. దీనికోసం ఓ మర్డర్ స్కెచ్చు వేశాడు.. మౌనికతో మాట్లాడాలని ఎన్ఎడి వద్ద ఆదివారం మౌనికను బైక్ పై ఎక్కించుకొని ఫ్లాట్కు మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో తీసుకొని వెళ్ళాడు.. ఆ సమయంలో ఇంట్లో స్నేహితుడు, తమ్ముడు ఎవరూ లేరు. ఇంటికి తీసుకొచ్చాక మౌనిక పెద్దగా అరుస్తూ తనకు డబ్బులు ఇవ్వకపోతే నీ బండారం బట్టబయలు పెడతానని బెదిరించింది.. ఇరుగు పొరుగు వారికి తన వ్యవహారం తెలిస్తే పరువు పోతుందని భావించి ఆమెను అక్కడ అల్లరి చేయవద్దని బ్రతిమలాడాడు. కానీ ఎంతకీ వినకపోయేసరికి ఆమెతో గట్టిగా గొడవపడ్డాడు. బెడ్ రూమ్ లో మంచంపై తోసి దిండుతో ముఖంపై అదిమి పట్టుకున్నాడు.. కాసేపటికి ఊపిరి ఆడక అపస్మారక స్థితిలోకి చేరుకుంది మౌనిక.. కానీ గుండె కొట్టుకోవడం గమనించి రెండు చేతులతో గట్టిగా నులిమి ప్రాణం తీశాడు.. ఎలా అయినా సరే బాడీని ఇంట్లో ఉంచకుండా ఎక్కడికో బయటికి తీసుకెళ్లి గుట్టుచప్పుడు కాకుండా హత్య కేసు నుండి తప్పించుకుందామనుకున్నాడు. హత్య చేసిన అనంతరం స్నానం చేసి రెండు గంటల సమయంలో గాజువాకకు బయలుదేరాడు. అక్కడ ఒక కత్తిని కొందామని అనుకున్నాడు కానీ చిన్న సైజు కత్తులు ఉండడంతో తిరిగి ఇంటికి వచ్చేసాడు.. ఇన్స్టా మార్ట్ లో ఓ పెద్ద కత్తిని ఆర్డర్ పెట్టుకున్నాడు. కత్తితో అతి దారుణంగా తల, మొండెం, కాళ్లు, చేతులు వేరు చేశాడు.. రక్తపు మరకలు ఎక్కడ కూడా ఫ్లోర్ మీద ఉండకుండా మొత్తం క్లీన్ చేశాడు.. డెడ్ బాడీ వాసన రాకుండా రూమ్ మొత్తం సెంట్ బాటిల్ తో స్ప్రే కొట్టాడు.. ఇంట్లో ఓ సూట్ కేస్ లో బాడీ మొత్తాన్ని పెట్టి నగర శివారులో తీసుకువెళ్లి పెట్రోల్ పోసి కాల్చి వేద్దాం అనుకున్నాడు.. కానీ మౌనిక మృతదేహం బరువుగా ఉండడంతో, అది వీలు కాదని భావించాడు.. బ్యాగు జిప్స్ కూడా అంత స్ట్రాంగ్ గా లేకపోవడంతో ఎక్కడైనా బాడీ బయటపడుతుందని భయపడ్డాడు.. దీంతో బ్యాగు లో తల, చేతులను ప్లాస్టిక్ కవర్లో చుట్టి ప్యాక్ చేశాడు. రాత్రి 7 గంటల సమయంలో ఇంటి నుండి బయలుదేరిన రవీంద్ర సూట్ కేసులో తల చేతులను పెట్టి గాజువాక సీఎంఆర్ సెంట్రల్ ఎదురుగా ఉన్న పెట్రోల్ బంక్ లో రెండు లీటర్ల పెట్రోల్ కొట్టించాడు. అక్కడ నుంచి అడవివరం వైపు అక్కడ ఓ రెండు లీటర్ల పెట్రోలను బాటిల్లో కొట్టించుకొని నిర్మానుష్య ప్రాంతమైన దారపాలెం ప్రాంతం వైపు జీడి తోటల వైపు తీసుకెళ్లాడు. చుట్టుపక్కల ఎవరూ లేకపోవడం గమనించి బ్యాగ్ నుండి తల, చేతులు తీసి తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ ను పోసి నిప్పంటించాడు.. కొద్దిసేపటి తర్వాత మంటలను ఆర్పేసి అక్కడ నుంచి బయటకు వచ్చేసాడు.. హత్య చేసిన అనంతరం జరిగిన తంతుని తన స్నేహితుడు సోదరుడికి తెలియజేశాడు.. వారి సలహా మేరకు వెంటనే పోలీసులు వద్ద లొంగిపోవాలని సూచించారు.. దీంతో రవీంద్ర నేరుగా గాజువాక పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడు. విషయం తెలుసుకున్న గాజువాక పోలీసులు రవీంద్ర ఫ్లాట్ కు వెళ్లి చూడగా అక్కడ ఫ్రిజ్లో మిగతా శరీర భాగాలు మొండెం, కాళ్లు లభించాయి. కొన్ని భాగాలను గోల్డ్ సంచిలో మూటగట్టి ఉంచడం గమనించారు.. ఈ విషయం





తెలుసుకున్న స్థానికులు, అపార్ట్మెంట్ వాసులు ఒక్కసారిగా భయాందోళనలకు గురయ్యారు. నగర నడిబొడ్డున జనవాసాల మధ్య ఇలాంటి హత్య ఘటన తీవ్ర కలకలం రేపింది. సంఘటన స్థలానికి క్లూస్ టీం చేరుకొని ఆధారాలను సేకరించారు.. ఇరుగుపొరుగు స్థానికులు వీళ్లంతా కూడా రవీంద్ర చాలా సైలెంట్ గా ఉండేవాడని ఎవరితో ఎక్కువగా మాట్లాడేవాడు కాదని చెప్పారు. అలాంటి వ్యక్తి ఇంత దారుణానికి ఒడిగెట్టాడు అంటే నమ్మలేకపోతున్నామని షాక్ కు గురయ్యామని తెలిపారు స్థానికులు. తన కుమార్తె దారుణంగా హత్యకు గురైందని తెలుసుకున్న మౌనిక తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు భారీ ఎత్తున గాజువాక పోలీస్ స్టేషన్కు చేరుకున్నారు. మరోవైపు నేవీ ఉద్యోగులు, అధికారులు కూడా పోలీస్ స్టేషన్కు చేరుకున్నారు.. తన కుమార్తె బ్లాక్ మెయిల్ కు పాల్పడే వ్యక్తి కాదని రవీంద్ర పెళ్లి ప్రేమ పేరుతో మోసం చేసి ట్రాప్ చేశాడని మండిపడ్డారు మౌనిక తల్లిదండ్రులు. హత్యా నేరం నుండి తప్పించుకునేందుకే తన కూతురు మీద లేనిపోని అబండాలు వేస్తున్నాడని మండిపడ్డారు మౌనిక బంధువులు, స్నేహితులు. పెళ్లయిన తర్వాత కూడా తన కూతురు వెంటపడేవాడని, ప్రేమ పేరుతో ట్రాప్ చేసి మానసికంగా, శారీరకంగా హింసించేవాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఈ విధంగా ఇంత క్రూరంగా దారుణంగా హత్య చేసిన రవీంద్రకు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.. తన కూతురు పంజాబ్ నేషనల్ బ్యాంకులో ఉద్యోగం చేసస్తూ తమను బాగా చూసుకుండేదని, ఒకరి దగ్గర డబ్బులు డిమాండ్ చేసే అంత అవసరం ఏమీ లేదని అన్నారు

మౌనిక బంధువులు.. కావాలనే హత్య చేసి ఎస్కేప్ అవడానికి ఈ విధంగా డ్రామాలాడుతున్నారని మౌనిక తండ్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.. తన కూతురుని ఏ విధంగా ఎంత దారుణంగా హత్య చేశాడో, అతనికి కూడా అదే విధంగా కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు. సీన్ రీ కన్స్ట్రక్షన్ చేసేందుకే పోలీసులు నిందితున్ని అపార్ట్మెంట్ వద్దకు తీసుకువెళ్లగా అక్కడ మృతురాలి బంధువులు రవీంద్ర పై దాడికి పాల్పడ్డారు..పోలీసులకు,బంధువులకు స్వల్ప వాగ్వాదం చోటు చేసుకుంది. సీన్ రీ కన్స్ట్రక్షన్ లో భాగంగా ఏ విధంగా హత్య చేశాడు అనే వివరాలు సేకరించారు పోలీసులు.. తర్వాత అక్కడ నుంచి తల చేతులు తగలబెట్టిన దారపాలెం ఘటన స్థలానికి రవీంద్రను తీసుకు వెళ్లారు.. మౌనిక మృతదేహాన్ని శరీర భాగాలను పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ కు తరలించారు పోలీసులు. మౌనిక హత్యకు గురైన సంఘటన స్థలంలో కత్తి, ప్లాస్టిక్ కవర్లు, పెర్ఫ్యూమ్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు.. నిందితుడు రవీంద్ర మృతురాలు మౌనిక ఇరువురి మొబైల్స్ ను పోలీసులు స్వాధీనం చేసుకుని కాల్ డేటా, వాట్సప్ చాట్, నగదు ట్రాన్సా క్షన్స్ వంటి టెక్నికల్ ఎవిడెన్స్ ను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు పోలీసులు. ఈ హత్యకు సంబంధించి మరన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## సత్తమ్మ తల్లి ఆలయం నిర్మాణ పనులకు ఆర్థిక సాయం



**కంచరపాలెం , మార్చి 31 (మనసులో మాట)** : మునగపాక లో వెలగా వారి కల్లాల వద్ద చెరువు కాలువ సంఘం ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న సత్తమ్మ తల్లి ఆలయం నిర్మాణ పనులకు గాను మాజీ ఉపసర్పంచ్ బొడ్డేడ అప్పలనాయుడు మరియు సంఘం సభ్యుల సమక్షంలో బెంగుళూరు చెందిన బుద్ధ అప్పారావు5,116 రూపాయలు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో బొడ్డేడ అప్పలనాయుడు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం కొరకు అడిగిన వెంటనే దాతలు ముందుకు వచ్చి ప్రోత్సహించడం ఎంతో ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులతో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు

## 'పి 4' విధానం ద్వారా 40 కుటుంబాలకు అండగా నిలిచిన జానా ప్రసాద్

- విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జనా ప్రసాద్ కి ఎమ్మెల్యే మాధవి ప్రశంస



**నెల్లిమర్ల , మార్చి 31 (మనసులో మాట) :** నెల్లిమర్ల నగరపంచాయతీకి చెందిన జనసేన పార్టీ నాయకులు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జనప్రసాద్ ని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ప్రశంసించారు. భోగాపురం మండలం ముంజేరు మిరాకిల్ ఇంజినీరింగ్ కళాశాలలో పి 4 ప్రథమ వార్షికోత్సవంలో బంగారు కుటుంబాల మార్గదర్శి జనా ప్రసాద్ ని ఎమ్మెల్యే లోకం నాగమాధవి జ్ఞాపిక, ప్రశంస పత్రం అందించి అభినందించారు. నెల్లిమర్ల గాంధీనగర్ కాలనీలో జనా ప్రసాద్ 40 బంగారు కుటుంబాలకు భరోసాగా నిలుస్తున్నారని ఆయన అందరకీ ఆదర్శమని చెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు కంది చంద్రశేఖరరావు, జనసేన నాయకులు బంటుపల్లి వాసుదేవరావు, బాసి దుర్గ, నాలుగు మండలాల అధికారులు పాల్గొన్నారు.

## యువతి ఆత్మహత్యపై పోలీసులు విచారణ



**దేవరాపల్లి , మార్చి 31 (మనసులో మాట) :** మండల కేంద్రంలోని సోమవారం రాత్రి జరిగిన గిరిజన యువతి దూసరి లక్ష్మి ఆత్మహత్యకు దారి తీసిన కారణాలపై పోలీసులు మంగళవారం విచారణ చేపట్టారు. మృతురాలి తండ్రి పెంటయ్య ఫిర్యాదు మేరకు అనకాపల్లి ఇంచార్జ్ డి.ఎస్.పి ఈ. శ్రీనివాసులు, కె. కోటపాడు సిఐ కె. కృష్ణ, స్థానిక ఎస్ఐ వి. సత్యన్నారాయణ సంఘటనా స్థలానికి చేరుకుని ఆమె ఆత్మహత్యకు పాల్పడిన గదిని క్లూస్ టీంతో క్షుణ్ణంగా పరిశీలించి, ఆత్మహత్యకు పాల్పడిన గదిలో కొన్ని వస్తువులను గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించి ఆ నివాసానికి చుట్టుపక్కల ఉన్న వారిని విచారించి, వివరాలు సేకరించారు. ఆత్మహత్యకు పాల్పడిన లక్ష్మి కుటుంబ సభ్యులు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని మృతురాలు లక్ష్మి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



## పాఠశాలలో పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి

మండల విద్యాశాఖ అధికారి సిద్ధాంతం త్రినాథరావు

**నెల్లిమర్ల , మార్చి 31 (మనసులో మాట) :** పాఠశాలల రూపురేఖలను మార్చే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన 'మన బడి – మన భవిష్యత్తు' ఫేజ్–2 పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మండల విద్యాశాఖాధికారి సిద్ధాంతం త్రినాథ్ రావు ఆదేశించారు. మంగళవారం మం డల వనరుల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంఇఓమాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం దృష్ట్యా విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నిధులు అందు బాటులో ఉన్న పాఠశాలల్లో తరగతి గదుల మరమ్మతులు,టాయిలెట్ల నిర్మాణంవంటి అత్యవసరపనులకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు.

# దొడ్డవరంలో ఉద్రిక్తం.. అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసిన ఆదివాసీ మహిళలు

**కొయ్యూరు , మార్చి 31 (మనసులో మాట)** : అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ, సామాజిక అవసరాలకు ఆటంకంగా నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని గ్రామ మహిళలే స్వయంగా కూల్చివేసిన ఘటన కొయ్యూరు మండలం దొడ్డవరంలో చోటుచేసుకుంది. ప్రభుత్వ యంత్రాంగం స్పందించకపోవడంతో తామే రంగంలోకి దిగుతామని హెచ్చరించిన ఆదివాసీ మహిళలు, అన్నంత పని చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. మర్రివాడ పంచాయతీ పరిధిలోని దొడ్డవరం గ్రామంలో ఉన్న కమ్యూనిటీ హాలుకు వెళ్లే దారికి అడ్డంగా గిరిజనేతరుడైన తంటెపురెడ్డి వీర్రాజు, ఆయన భార్య సాగేని సంధ్యారాణి కలిసి శాశ్వత గృహ నిర్మాణాన్ని ప్రారంభించారు. దీనిపై గ్రామస్తులు మొదటి నుంచీ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. గతంలో గ్రామస్తుల ఫిర్యాదు మేరకు తహసీల్దార్, ఎంపీడీఓ, ఆదివాసీ జేఏసీ నాయకుల సమక్షంలో రాజీ కుదిరింది. సంధ్యారాణికి ఒక సెంట్ స్థలం కేటాయిస్తూ, అక్కడ కేవలం రేకుల షెడ్డు మాత్రమే వేసుకోవాలని, అదీ పంచాయతీ ఆమోదంతోనే జరగాలని అధికారులు సూచించారు. అయితే, ఈ నిబంధనలను తుంగలో తొక్కి, సదరు దంపతులు మళ్లీ కమ్యూనిటీ హాల్ దారిలోనే శాశ్వత భవన నిర్మాణం చేపట్టారు.

**మహిళల ఆగ్రహం – హెచ్చరిక అమలు:**

సోమవారం కొయ్యూరు మండల గ్రీవెన్స్‌లో ఆదివాసీ మహిళలు అధికారులను కలిసి



విన్నవించారు. "అక్రమ నిర్మాణాన్ని మీరైనా కూల్చండి, లేదంటే మేమే కూల్చేస్తాం" అని తహసీల్దార్, ఎస్ఐలకు అల్టిమేటం ఇచ్చారు. అధికారుల నుంచి స్పష్టమైన చర్యలు లేకపోవడంతో, మంగళవారం సాయంత్రం గ్రామ మహిళలంతా ఏకమై సదరు అక్రమ నిర్మాణాన్ని నేలమట్టం చేశారు.

**పోలీసుల జోక్యం – గ్రామస్తుల నిలదీత:**

నిర్మాణ కూల్చివేతపై వీర్రాజు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, ఎస్ఐ గ్రామానికి చేరుకుని కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. దీనిపై గ్రామస్తులు తీవ్రంగా ప్రతిస్పందించారు. "చట్టాలను అతిక్రమించి నిర్మాణం చేపడుతుంటే అధికారులు ఎందుకు అడ్డుకోలేదు? ఇప్పుడు ఆదివాసీలపై కేసులు పెడతారా?" అని నిలదీశారు. ఆదివాసీ చట్టాల ఉల్లంఘన జరుగుతుంటే అధికారులు మౌనం వహించడం సరికాదు. గిరిజన ప్రాంతాల్లో చట్టాలను రక్షించుకోవడానికి ఆదివాసీలే సిద్ధంగా ఉన్నారు. ఈ ఘటనపై కేసులు పెడితే రాష్ట్రస్థాయిలో పోరాటం చేస్తామని ఆదివాసీ జేఏసీ నాయకులు తెలిపారు. ప్రస్తుతం గ్రామంలో ఉద్రిక్తత నెలకొన్నప్పటికీ, ఆదివాసీ మహిళల తెగువ స్థానికంగా చర్చనీయాంశమైంది.

# రెవెన్యూ అంశాలపై సత్వర పరిష్కారం..అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

- నమోదు అయినా అప్లికేషన్స్ వీఆర్వో తాసిల్దార్ లాగిన్ లో పెండింగ్ పెట్టుకోవద్దు
- పిజిఆర్ఎస్, ఐవిఆర్ఎస్ కాల్స్ పై గ్రామస్థాయిలో రెవెన్యూ సదస్సుల ద్వారా అవగాహన కల్పించాలి సమస్యను పరిష్కరించండి
- జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమని శ్రీ పూజ

**పాడేరు రూరల్ , మార్చి 31 (మనసులో మాట) :** జిల్లా లో రెవెన్యూ సంబంధించిన అంశాలపై సత్వరమే చర్యలు తీసుకోవాలని,గ్రామ స్థాయిలో రెవెన్యూ సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్ తిరుమని శ్రీపూజ రెవెన్యూ అధికారులకు, సిబ్బందికి హెచ్చరించారు. మంగళవారం కలెక్టర్ట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అల్లూరి జిల్లాలోని రెవెన్యూ అధికారులతో ఆమే రెవెన్యూ సమస్యలు, పిజిఆర్ఎస్, ఐవిఆర్ఎస్ కాల్స్, కెవైసి, కే సర్టిఫికెట్స్, రేషన్ పంపిణీ, పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ, స్మార్ట్ కార్డ్స్ పంపిణీ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సామీక్ష సమావేశం లో జాయింట్ కలెక్టర్(ఇంచార్జి) మాట్లాడుతూ అవగాహన సదస్సులు గ్రామ స్థాయిలో రెవెన్యూ సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకసదస్సులు నిర్వహించాలన్నారు. ఇచ్చిన ఫిర్యాదును క్షున్నగా పరిశీలించి, ఫిర్యాదును దారునితో చర్చించి వారి సమస్యకు పరిష్కార మార్గం చూపాలన్నారు. పరిష్కారం అనంతరం ఐ విరస్ కాల్స్ పై రెవిన్యూ సదస్సులు ద్వారా గ్రామస్తులకు అవగాహన కల్పించాలన్నారు. పీజీర్ ఎస్ ద్వారా వచ్చే ఫిర్యాదులపై పూర్తి అవగాహనతో అధికారులు ఉండాలని, ఫిర్యాదును అత్యంత శ్రద్ధ వహించి సమస్యల పరిష్కారం జరిగే విదంగా వేగవంతం చేయాలన్నారు. రీ సర్వే, న్యూటేషన్స్



ఫైల్స్ వివిధ స్థాయిల్లో పెండింగ్ లో ఉన్న పిటిషన్ వెంటనే క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని,అలాగే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని పేర్కొన్నారు. పూర్తిగా పరిశీలించి వచ్చిన రాజముద్ర పట్టాదార్ పాస్ పుస్తకాలను ఎటువంటి సవరణలు,లోపాలు లేకుండా చూసుకొని కార్యాలయంలో నిల్వ ఉంచుకోకుండా ఎప్పటికప్పుడు పట్టాదారులకు పంపిణీ ప్రక్రియను చేపట్టాలని ఆదేశించారు. సివిల్ సప్లైస్ మరియు రేషన్ షాపుల తనిఖీలను నిరంతరం చేపట్టాలని, అలా తన్నిఖీలు నిర్వహించని తాసిల్దార్లపై చర్యలు ఉంటాయని, మండలాల్లో ఇంకను ఆఫ్ లైన్ లో రేషన్ పంపిణీ జరుగుతుందని, అన్ని ఆన్ లైన్ లో మాత్రమే రేషన్ పంపిణీలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అలా లేని వారిపై చర్యలు ఉంటాయని సంబంధిత అధికారులకు జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. 'కులధృవ ప్రత్రాలనమోదు, సుమోటో డ్రైవ్' ద్వారా అర్హులైన వారికి కుల ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం జరగకుండా చూడాలని, వాటినమోదుపై టెక్నికల్ సమస్యలు ఉన్నప్పుడు జిల్లా రెవిన్యూ అధికారి ద్వారా పై అధికారులకు పిర్యాదు చేసి అప్లికేషన్ తిరిగి పంపించాలని తెలియజేశారు. ఏపీ సేవా పోర్టల్ సేవలు, ఈపిటిఎస్ (ప్రొసీడింగ్స్), జిఓల అప్‌లోడింగ్ ప్రక్రియలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, కార్యాలయాల్లో 'ఈ–ఆఫీస్' ద్వారా మాత్రమే ఉత్తర, ప్రత్యుత్తరాల, పంపిణి వినియోగాన్ని విధిగా పాటించాలని పేర్కొన్నారు. పన్నుల వసూలు,వాటర్ టాక్స్ (నీటి పన్ను) వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, త్వరగా వసూలు జరిగే విధంగా చూడాలని సూచించారు. ఎన్నికలు, ఎన్ హెచ్ 516ఈ సివిల్ పనుల పురోగతిని సమీక్షించారు. తాసిల్దార్, విఆర్ఓ లాగిన్ లో ఉన్న పెండింగ్లో అప్లికేషన్లు వెంటనే ఎప్పటికప్పుడు పరిశీలించి, తదుపరి స్థాయాధికారులకు పంపించాలని సూచించారు. అలాగా లేనియెడల అప్లికేషన్లు పెండింగ్లో పెట్టుకుని ఉన్న వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమీక్షా సమావేశంలో ఇన్చార్జి డిఆర్ఓ, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.నీలకంఠేశ్వరరావు,జిల్లా,ఇంచార్జి ఆర్డీవో ఎంవీఎస్ లోకేశ్వరరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రసాదరావు,జిల్లా పౌరసరి పరాల అధికారి , వివిధ మండలాల తహశీల్దార్లు, డిప్యూటీ తాసిల్దార్, వీఆర్వోలు,రెవెన్యూ సిబ్బంది, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పెద్దపులి విషయంలో వారి సేవలు అద్భుతం

- ప్రాణాలకు తెగించి ఏం చేస్తున్నారో తెలుసా

**రంపచోడవరం , మార్చి 31 (మనసులో మాట)** : పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలంలో ఉన్న పెద్దపులి విషయంలో ప్రజలకన్నా అటవీశాఖ అధికారులే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్పష్టంగా అర్థమవుతుంది. ప్రతినిత్యం సిగ్నల్ ద్వారా ఎక్కడుందో పెద్దపులిని తెలుసుకునేందుకు ప్రత్యేక టీం పనిచేస్తుంది. ముఖ్యంగా కింద స్థాయి ఫారెస్ట్ అధికారులైతే దాదాపు అనేక రోజులుగా ఈ పెద్దపులి వెనకే తిరుగుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో పెద్దపులి ఎక్కడ ఉంది అని సిగ్నల్ అన్వేషిస్తుండగా గండి పోచమ్మ, ఆలయ సమీప రహదారిలో వెళ్తున్నప్పుడు ఒక్కసారిగా సిగ్నల్ రెడ్ అలర్ట్ చూపించింది. అంతే అది కదులుతూ ముందుకు వస్తున్న విధానం ఫారెస్ట్ అధికారులు గుర్తించారు. బహుశా పులి వారు ఉన్న ఒక వంద అడుగుల ముందే వస్తున్నట్లు అంచనా వేశారు. అసలే అటవీప్రాంతం రహదారిపై ఎవరూ లేరు భయంతో ఒక్కసారిగా కింద స్థాయి ఫారెస్ట్ అధికారులు ముఖ్యంగా మహిళ ఫారెస్ట్ ఉద్యోగుల సైతం వెనక్కి పరుగులు తీస్తూ వారి వాహనాలపై వెనక్కి వచ్చేసిన పరిస్థితి నెలకొంది. దాదాపు ఒకటికాదు, రెండుకాదు, 45 రోజులుగా ఈ పెద్ద పులి విషయంలో ప్రజలు ఎంత ఇబ్బందులు పడుతున్నారో ఫారెస్ట్ అధికారులు కూడా అంతే ఇబ్బందులు పడుతున్నారన్న విషయం ప్రతి ఒక్కరు గ్రహించాల్సిందే.! పెద్దపులి దేవిపట్నం గండి పోశమ్మ





ఆలయ సమీప ప్రాంతంలోనే ఉన్నట్లుగా అధికారులు గుర్తించారు. అయితే ప్రస్తుతం సిగ్నల్ సైతం క్యాచ్ కాని పరిస్థితి నెలకొంది. దీంతో ఏ ప్రాంతంలో ఉంది అని మండుటెండలను సైతం లెక్కచేయకుండా చెవులకు కాచీఫ్ కట్టుకుని రహదారులు గుండా ఈ సిగ్నల్ పట్టుకుని అటవీ శాఖ అధికారులు ముందుకు వెళ్తున్నారు. ఇలాంటి తరుణంలో ప్రజలకు పూర్తిగా గండి పోశమ్మ ఆలయ సమీపంలోనే ఉందన్న ప్రచారం తెలియడంతో పర్యాటకానికి ఆ దేవాలయానికి సైతం ప్రజలు భక్తులు బ్రేక్ చెప్పారు. నిత్యం కళకళలాడే పర్యాటక ప్రాంతం అమ్మవారి ఆలయం పూర్తిగా వెలవెలబోతూ కనిపిస్తుంది. ఒకటి కాదు రెండు కాదు దాదాపు 45 రోజులుగా ఈ పెద్దపులి ప్రయాణం కొనసాగుతుందని చెప్పుకోవచ్చు.!

పెద్దపులి విషయంలో కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి..? జాతీయ జంతువు అయిన పెద్దపులిని పట్టుకోవాలంటే కచ్చితంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి, పైనుంచి వారికి ప్రత్యేకమైన ఆర్డర్స్ రావాలి, ఇష్టారాజ్యంగా ముందుకు వెళ్లడానికి ఉండదు, కానీ ఇవేమీ తెలియని కొందరు ఫారెస్ట్ అధికారులు పట్టుకోవడం లేదు అంటూ మాట్లాడటం కూడా వారిని బాధిస్తున్నట్లుగా కొంతమంది పారస్టు అధికారుల ద్వారా తెలుస్తుంది. ఏది ఏమైనా ఆనందం పడాల్సిన విషయం ఇక్కడ ఒకఆవులు గేదెలు దూడలు తప్ప ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేని పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ పెద్దపులిని పట్టుకుని తీరతామంటూ చెబుతున్న ఫారెస్ట్ అధికారులకు మనమంతా సలాం కొట్టాల్సిందే...!

# ఉపాధి పనులు కల్పించడంలో అలసత్వం వహిస్తే చర్యలు

- పబ్లిక్ హియరింగ్ లో డ్వామా పీడీ విద్యాసాగర్

**డుంబ్రిగుడ , మార్చి 31 (మనసులో మాట)** : గ్రామంలో వలసలు నివారించడానికి గాను ఉపాధి హామీ పథకం ద్వారా అమలు చేస్తున్న ఉపాధి పనులు కల్పించడంలో అలసత్వం వహిస్తే ఎంతటి వారైన చర్యలు తీసుకోవడానికి సహించబోమని డ్వామా పీడీ విద్యాసాగర్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో మంగళవారం16వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికను నిర్వహించారు ఎంపీపీ ఈశ్వరి సమక్షంలో సామాజిక తనిఖీ సిబ్బంది అధికారులకు వివరాలను వివరించారు. ఉపాధిహామీ, పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమశాఖ, సామాజిక పింఛన్లపై సామాజిక తనిఖీల చివరాలతో ప్రజా వేదికను నిర్వహించారు. 2024–25ఆర్థిక సంవత్సరంలో వేతన రూపంలో రూ 29.46 కోట్లు,




మెటిరియల్ రూపంలో రూ 74 .21లక్షలతో కలిపి రూ.30.20కోట్లు జరగగా, పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.2.98కోట్లు, గిరిజన సంక్షేమశాఖ ద్వారా రూ.14.68కోట్లతో జరిగిన పనులపై సమగ్రంగా తనిఖీ బృందంతో ప్రజా వేదికను నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ఎంపీపీ అనందరావు, ఏపీడీ పవనకుమార్, ఎంపీడీఓ విశ్వనాథ్, ఏపీవోలు సంగంనాయుడు, దొరబాబు, గిరిజన, పంచాయతీరాజ్ శాఖల అధికారులు అజయ్కుమార్, అభిషేక్, ఎన్ఆరజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అధ్యాత్మిక శిక్షణా తరగతులు ప్రారంభం

**గాజువాక , మార్చి 31 (మనసులో మాట) :** చిన్న వయసు నుండే పిల్లల లో ఆధ్యాత్మికతను పెంపొందించాలానే లక్షంతో శ్రీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వేసవి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఆలయ చైర్మన్ దొడ్డి రమణ, ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల తెలిపారు. ఆలయం లో దీనికి సంబంది ంచి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లా డుతూ సనాతన ధర్మం పరిరక్షణ లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని



అన్నారు. ఈ వేసవి సెలవులలో 6సంవత్సరాలనుండి 18సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు సనాతన ధర్మం పై అవగాహనా కలిపించాలానే లక్షంతో విష్ణుసహస్ర నామం, భగవతగీత, రామాయణం, పెద్దలు, గురువులపై భక్తి బావాలతో ఎలా మెలగాలి, మంత్ర ధ్యానం, విలువులతో కూడిన విద్య వంటి అంశాలపై ఏప్రిల్ 5 నుండి 45రోజులు పాటు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12గంటల వరకు నేర్పడం జరుగుతుందని తెలిపారు. ఈ తరగతులు ఉచితంగా అందించడమే కాకుండా పిల్లలకు రుచికరమైన అల్పాహారం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పేరు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఉష శ్రీనివాస్చార్యులు, మాధవాచార్యులు, విజయ నాయక్, పెంటకోట రాజు,బి. వెంకటేష్, లాభాల దుర్గాప్రసాద్, రుక్మధరావు,కృష్ణ,సావిత్రమ్మ, పప్పల ఆదిలక్ష్మి, పద్మ, నాగమణి, లక్ష్మమ్మ, చిట్టెమ్మ మరియు ఆలయ సేవకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేకాధికారుల చేతికి 'పంచాయితీ' పగ్గాలు

- రేపటితో ముగియనున్న పాలకవర్గాల పదవీకాలం
- ఇన్చార్జీలు నియామకానికి అధికార యంత్రాంగం కసరత్తు
- ఒక్కొక్కరికి మూడు, నాలుగు పంచాయతీలు అప్పగించే అవకాశం

**దేవరాపల్లి , మార్చి 31 (మనసులో మాట) :** 'ప్రత్యేక' పాలనకు పల్లెలు సిద్ధమవుతున్నాయి. ఏప్రిల్ రెండో తేదీతో సర్పంచుల పదవీకాలం ముగి యనుండడంతో మూడో తేదీ నుంచి గెజిటెడ్ స్థాయి అధికారులు పాలన పగ్గాలు చేపట్టనున్నారు. వీరి నియామకాలపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. తహశీల్దార్లు, ఎంపీడీవో లతోపాటు మండల స్థాయి అధికారులకు పాలనా బాధ్యతలు అప్పగించనున్నారు. కొత్త పాలకవర్గాలు ఏర్పడే వరకు ఇన్చార్జిల పాలన కొనసాగుతుంది. అనకాపల్లి జిల్లాలో 25 రెవెన్యూ మండలాల పరిధిలో గల 661 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అందులో రెండు రెవెన్యూ డివిజన్లు, రెండు మున్సిపాలిటీలు, ఒకటి మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నాయి. జిల్లావ్యాప్తంగా 2021 ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ప్రస్తుతం పంచాయతీల పదవీకాలం ఏప్రిల్ రెండో తేదీతో ముగియనుండడంతో మరుసటిరోజు నుంచి ప్రత్యేక అధికారులు ఆయా పంచాయతీల్లో బాధ్యతలు తీసుకోనున్నారు. మళ్లీ పంచాయతీ ఎన్నికలు నిర్వహించి, కొత్త పాలక వర్గాలు ఏర్పడే వరకు వీరి ఆధ్వర్యంలోనే పంచాయతీల పాలన నడవనుంది. తాజాగా అన్ని పంచాయతీలకు సరిపడా గెజిటెడ్ అధికారుల కోసం అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఒక్కొక్కరికి రెండు నుంచి నాలుగు పంచాయతీల వరకు బాధ్యతలు అప్పగి స్తారని అంటున్నారు. ఈ మేరకు జాబితాను సిద్ధంచేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం కసరత్తు చేస్తున్నారు. గ్రేడ్–1 పంచాయతీలకు ఒక్కొక్క పంచాయతీకి ఒక్కొక్క ప్రత్యేకాధికారిని నియమిస్తారని, గ్రేడ్–2, 3 పంచాయతీలకు సంబంధించి కొన్ని పంచాయతీలకు కలిపి ఒక ప్రత్యేకాధికారిని నియమించే అవకాశం ఉందని తెలుస్తుంది. ఇన్చార్జిల ఎంపిక జిల్లా యంత్రాంగానికి పెద్ద సవాలుగా మారింది. గెజిటెడ్ అధికారులు ఉన్నా.. వారిలో ఈ పరిపాలనా వ్యవహారాలను చక్కబెట్టే సామర్థ్యం ఉంటుందా? అనే ప్రశ్న లేవనెత్తుతోంది. ప్రస్తుతం ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో, పశువైద్య, వ్యవసాయ, ఉద్యాన, మత్స్యశాఖ తదితర శాఖల అధికారులున్నారు. ఒక మండలంలో ఉన్న పంచాయతీల పాలనా బాధ్యతలను ఈ శాఖల్లోని మండల అధికారులకు అప్పగించే అవకాశం ఉంది. ఇప్పటివరకు పాలక వర్గాలు ఉండడం వల్లే కొన్ని సమస్యలకు మోక్షం




కలిగిందని, ప్రత్యేకాధికారుల పాలన వస్తే పనులేవీ జర గవని కొందరు అభిప్రాయపడుతున్నారు.

**ఆరు నెలల్లో ఎన్నికలు..?**

పంచాయతీ ఓటర్ల జాబితాలను ప్రచురించాలని ఇప్పటికే ఎన్నికల సంఘం ఆదేశించింది. మరోవైపు సీఎం చంద్రబాబు, అలాగే మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కూడా మరో ఆరునెలల వ్యవధిలో స్థానిక ఎన్నికలు జరుగుతాయని ప్రకటించడంతో పంచాయతీ లకు ఎన్నికల కళ వచ్చేసింది. ఇక ప్రస్తుత పాలకవర్గానికి కేవలం ఒక్క రోజు మాత్రమే పదవీ కాలం ఉంది. పాలకవర్గాల గడువు ముగుస్తుండడంతో బిల్లుల చెల్లింపును నిలిపివేశారు. వేతనాలు, మౌలిక వసతులకే నిధులు విడుదల చేస్తున్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
బుధవారం 1 ఏప్రిల్ 2026


# రబీ ధాన్యం సేకరణకు సమగ్ర సన్నద్ధత

- రైతులకు కనీస మద్దతు ధర అందించడమే లక్ష్యం - జిల్లాలో 256 పీపీసీ కేంద్రాల ఏర్పాటు
- సమన్వయంతో సమర్థవంతమైన కొనుగోళ్లు చేపట్టాలి - కలెక్టర్ కీర్తి చేకూరి, జేసీ మేఘా స్వరూప్






**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 31:** స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో రబీ 2025-26 సీజన్‌కు సంబంధించి డిస్ట్రిక్ట్ ప్రొక్యూర్‌మెంట్ కమిటీ సమావేశం మంగళవారం జిల్లా కలెక్టర్ కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ సమక్షంలో జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుత 2025-26 రబీ సీజన్ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం సన్నద్ధతపై అంశాల వారీగా సమీక్ష నిర్వహిస్తూ, రైతులు పండించిన పంటలకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)ను సమయానికి అందేలా అన్ని చర్యలు చేపట్టాలని కలెక్టర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. గత సీజన్ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అవకతవకలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమన్నారు. గతంలో అవకతవకలకు పాల్పడిన, రైతులను ఇబ్బందులకు గురి చేసిన వ్యక్తులు, మిల్లర్లను గుర్తించి ప్రస్తుత సేకరణ ప్రక్రియకు దూరంగా ఉంచాలని కీర్తి చేకూరి ఆదేశించారు. గన్ని బ్యాగుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆయా సీఎస్డీటీ లు దీనికి బాధ్యత వహించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో కోతలు జరిపిన ధాన్యాన్ని తక్షణమే సేకరించి రవాణా చేయడానికి తగిన వాహనాలను సిద్ధంగా ఉంచాలని, అవసరమైతే ఒకే రోజు 30 వేల మెట్రిక్ టన్నుల వరి తరలించేందుకు ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలో గత ఖరీఫ్ సీజన్‌లో 2557 వాహనాలు రిజిస్టర్ కాగా, అందులో 2190 వాహనాలు వినియోగంలోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. రైతుల వద్ద సుమారు 1100 ట్రాక్టర్లు అందుబాటులో ఉన్నాయని, మిగిలిన వాహనాలను ప్రైవేట్ ఆపరేటర్ల నుంచి సమీకరించనున్నట్లు పేర్కొన్నారు. జీపీఎస్ పరికరాలు అమర్చిన 2190 వాహనాలు అవసరమని, ప్రతి వాహనానికి రూ.1,400లు చొప్పున జీపీఎస్ రీన్యువల్ చార్జీలను వసూలు చేసి విక్రేతకు చెల్లించాలని వ్యవసాయ, పీఏసీఎస్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు.

మిల్లర్ల బ్యాంక్ గ్యారంటీల విషయంలో వారి సామర్థ్యానికి అనుగుణంగా వసూళ్లు చేయాలని, ఆ మేరకు త్వరితగతిన సమీకరించాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం సేకరణ, రవాణా ప్రక్రియల పర్యవేక్షణ కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 8309487151 నెంబర్‌ను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో రైతులను ఇబ్బందులకు గురి చేసిన వారి వివరాలను ముందుగానే సేకరించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏపీఎస్సీఎస్సీఎల్ ద్వారా ఫార్మ్‌గేట్ ప్రొక్యూర్‌మెంట్ విధానంలో వరి సేకరణ చేపడుతున్నట్లు తెలిపారు. కామన్ గ్రేడ్ వరికి రూ.2,369లు, ఇతర గ్రేడ్‌కు రూ.2,389 లు మద్దతు ధర నిర్ణయించబడింది. జిల్లాలో ఈ-క్రాప్ నమోదైన విస్తీర్ణం 2,14,831 ఎకరాలు కాగా, మొత్తం సాగు విస్తీర్ణం 2,19,831 ఎకరాలు. అంచనా వరి ఉత్పత్తి 9,73,747 మెట్రిక్ టన్నులుగా అధికారులు వెల్లడించారు. జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ జిల్లాలో రబీ సీజన్‌లో 256 పీపీసీ (ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ సెంటర్లు) ఏర్పాటు చేయడం జరుగుతోందని, అదనంగా డీఆర్డీఏ ద్వారా కొనుగోలు కేంద్రాలను కూడా ప్రారంభించే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి కేంద్రంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తక్షణమే ధాన్యం తూకం, రసీదు, చెల్లింపులు జరిగేలా సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు.

అదే విధంగా, వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకుని ఏ ప్రాంతంలో ఎప్పుడు కోతలు జరుగుతాయో ముందుగానే గుర్తించి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, రవాణా, నిల్వ, మిల్లింగ్ ప్రక్రియలు సమర్థవంతంగా జరిగేలా ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలని జేసీ ఆదేశించారు. కంట్రోల్ రూమ్ ద్వారా రోజువారీ పర్యవేక్షణ చేపట్టి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మేఘా స్వరూప్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి, జిల్లా మేనేజర్ (సీఎస్) బీ గణేష్ కుమార్, ఆర్డీవోలు కే ఆనందరావు, ఆర్ శివరాముడు, జిల్లా పౌర సరఫరాల అధికారి వి. పార్వతి, జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్, జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్, మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులు, ఇతర అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# అన్నా క్యాంటీన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్

- అన్నా క్యాంటీన్లను సమర్థవంతంగా నిర్వహించాలి
- కమిషనర్ రాహుల్ మీనా

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 31:** అన్నా క్యాంటీన్లను సమర్థవంతంగా నిర్వహించాలని కమిషనర్ రాహుల్ మీనా సిబ్బందికి సూచించారు. మంగళవారం స్థానిక శేషయ్యమెట్టలోని అన్నా క్యాంటీన్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆహార పట్టిక, టోకెన్ కౌంటర్, ఆహార పదార్థాలు వడ్డిస్తున్న స్థలం, డైనింగ్ ఏరియాతో పాటు తాగునీరు అందించే ఏర్పాట్లను పరిశీలించారు. అల్పాహారం తీసుకుంటున్న ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి.. క్యాంటీన్ సమయానికి తెరుస్తున్నారా..? ఆహార పదార్థాల నాణ్యత ఎలా ఉంది..? ఏమైనా ఫిర్యాదులున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమ అభిప్రాయాలు క్యూర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా తెలియజేయవచ్చన్నారు. అనంతరం నిర్వాహకులతో మాట్లాడుతూ.. రోజుకు ఎంతమంది క్యాంటీన్ కు వస్తారో ఆరా తీశారు. ప్రజలకు సకాలంలో నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనాన్ని అందించాలని.. క్యాంటీన్ పరిసరాల్లో స్వచ్ఛతా నియమాలు పాటించాలన్నారు. శుద్ధి చేసిన నీటిని అందించాలని.. ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకూడదని స్పష్టం చేశారు. అలాగే క్యాంటీన్ల నిర్వహణకు సంబంధించి నోడల్ అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని కమిషనర్ ఆదేశించారు.

## వార్షిక రుణ ప్రణాళికలో నిర్దేశించిన

# లక్ష్యాలను బ్యాంకర్లు సాధించాలి

- కౌలు రైతులకు నిర్దేశించిన మేర రుణాలు అందించాలి
- పిఎం సూర్యఘర్ ముప్తి బిజిలి యోజన పథకంలో 10 వేల యూనిట్లకు రుణాలు అందించాలి
- బ్యాంకర్ల సమావేశంలో వార్షిక రుణా ప్రణాళిక లక్ష్యాల సాధనపై అధికారులు, బ్యాంకర్లతో కలెక్టర్ కె. వెట్రిసెల్వి సమీక్ష

**ఏలూరు, మార్చి ,31 (మనసులో మాట)..** జిల్లాలో వార్షిక రుణ ప్రణాళికను ననుసరించి ప్రాధాన్యత రంగాలకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి బ్యాంకర్లను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో మంగళవారం బ్యాంకర్ల సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో 2025- 26 వార్షిక రుణ ప్రణాళిక అమలులో నిర్దేశించిన లక్ష్యాల సాధనపై అధికారులు, బ్యాంకర్లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ప్రాధాన్యతా రంగాలలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు పంట రుణాలుగా 13 వేల 965 కోట్ల రూపాయలు రుణ లక్ష్యాలను సాధించారని, అదేసమయంలో ప్రాధాన్యతా రంగాలలో 48. 17 శాతం మాత్రమే లక్ష్యసాధనపై కలెక్టర్ స్పందిస్తూ ప్రాధాన్యతా రంగాలలో నూరుశాతం లక్ష్యసాధన జరిగేలా బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలన్నారు.కౌలు రైతులకు 2025 2025 ఖరీఫ్, రబీ కాలానికి 375 కోట్ల రూపాయలు రుణాలు అందించాల్సి ఉండగా 124 కోట్ల రూపాయలు మాత్రమే అందించారన్నారు. ఎంఎస్ఎంఈ లక్ష్యాలలో 65. 84 శాతం మాత్రమే లక్ష్య సాధన చేశారన్నారు. కౌలు రైతులకు, ఎంఎస్ఎంఈ యూనిట్ల ఏర్పాటుకు కూడా నిర్దేశించిన లక్ష్యాల మేర రుణాలు అందించాలన్నారు. ప్రభుత్వ పథకాలకు నిర్దేశించిన లక్ష్యాలను బ్యాంకర్లు సాధించేలా బ్యాంకర్లతో సమన్వయము చేసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో 13 వేల 659 స్వయం సహాయక సంఘాలకు 1364. 34 కోట్ల రూపాయలు రుణాలుగా అందించారన్నారు. పట్టణ ప్రాంతాలలోని 2050 స్వయం సహాయక సంఘాలకు 242. 34 కోట్ల రూపాయలు రుణాలుగా అందించారన్నారు. ప్రధానమంత్రి సూర్యఘర్ ముప్తి బిజిలి యోజన పథకంలో 5620 దరఖాస్తులు మాత్రమే మంజూరు చేయడంపై కలెక్టర్ స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 10 వేల యూనిట్లు ఏర్పాటుచేయాలని లక్ష్యాలను నిర్దేశించిందని, లక్ష్యాలు సాధించే దిశగా బ్యాంకర్ల వద్ద పెండింగ్ ఉన్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే రుణాలు మంజూరు చేయాలన్నారు. జిలాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు 219 దరఖాస్తులు అందగా, 31 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, 22 దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందన్నారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరిం చాలని, తిరస్కరించిన దరఖాస్తుల కు సంబంధించి కారణాలు తెలుసుకుని, పరిష్కరించదగిన అంశాలు ఉంటె పరిశీలించాలని బ్యాంకర్లకు కలెక్టర్ సూచించారు. చిన్న వ్యాపారుల ఆర్థికాభివృద్ధికి ఉద్దేశించిన పిఎం స్వనిది పథకంలో 1325 దరఖాస్తులు బ్యాంకర్ల వద్ద పెండింగ్ ఉండడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ వాటిని వెంటనే పరిశీలించి నిబంధనల మేరకు ఉన్న దరఖాస్తులకు రుణాలు అందించాలన్నారు. పిఎంఈజిపి పెండింగ్ లో ఉన్న 44 దరఖాస్తులు, పిఎం విశ్వకర్మ పథకంలో పెండింగ్ లో ఉన్న 166 దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలన్నారు. జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు ఎంతో అనువైన పరిస్థితులు ఉన్నాయని, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపించే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే విధంగా బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలన్నారు. పాడి పశువులకు రుణాలు అందించే సమయంలో పశువుల భీమా పథకాలపై రైతులకు అవగాహన కలిగించాలన్నారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా 2026-27 పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ బుక్లెట్ ను కలెక్టర్ విడుదల చేశారు.




# జిల్లా కలెక్టర్ కు తమ్మవరం గ్రామస్థులు అభినందనలు



**కాకినాడ (మనసులో మాట) మార్చి 31..** కాకినాడ జిల్లా కలెక్టర్ బదిలీపై వెడుతున్న కలెక్టర్ షన్మోహన్ సగిలి కి తమ్మవరం గ్రామ రైతుల పక్షాన మంగళవారం కృతజ్ఞతలతో వీడ్కోలు తెలిపారు. జిల్లా నుండి బదిలీ అవుతున్నారనే వార్త తమ్మవరం గ్రామ రైతులకు ఎంతో బాధను కలిగి స్తోందన్నారు. పనిచేసిన ప్రతిచోటా కూడా ఇలాగే ప్రజాపక్షపాతిగా ఉంటూ, మరెన్నో మంచి కార్యక్రమాలు చేపట్టగలరని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తు న్నామన్నారు. మా సమస్యల పట్ల స్పందించి, రైతులకు అండగా నిలిచిన తీరు అమోఘమని, క్లిష్ట సమయంలో మీరు చూపిన చొరవ వల్ల ఎంతో మంది రైతులకు మేలు చే కూరిందన్నారు. మీ సహాయానికి సహకారానికి తమ్మవరం రైతులమంతా మీకు ఎప్పుడూ రుణపడి ఉంటామని అన్నారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ, తమ్మవరం రైతుల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు. వెంకటరమణ గొల్లపల్లి, తమ్మవరం గ్రామ రైతులు పాల్గొన్నారు.



## రాష్ట్రవ్యాప్తంగా చేనేతలకు

# ఉచిత విద్యుత్ అమలు

- ఏడాదికి రూ.150 కోట్లు ఖర్చు చేయనున్న ప్రభుత్వం.. 1,04,488 చేనేత కుటుంబాలకు లబ్ధి.
- హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం.
- కొత్తపేట ఎమ్మెల్యే బండారు

**కొత్తపేట మనసులో మాట మార్చి 31..** ఉచిత విద్యుత్ తో నేతన్నల జీవితాల్లో రాష్ట్ర ప్రభుత్వం వెలుగులు నింపిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. నేటి నుండీ రాష్ట్రవ్యాప్తంగా చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం అమల్లోకి వస్తుందని, ఈ పథకం కింద మగ్గాలకు నెలకు 200 యూనిట్ల వరకు, మరమగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్రంలోని సుమారు 1,04,488 చేనేత కుటుంబాలు లబ్ధి పొందనున్నాయని వెల్లడించారు.చేనేత రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం సంవత్సరానికి సుమారు రూ.150 కోట్లు ఖర్చు చేయనున్నదని పేర్కొన్నారు. ఇది చేనేత కార్మికులపై ఆర్థిక భారం తగ్గించడమే కాకుండా, వారి జీవనోపాధిని మెరుగుపరచడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం క్రమంగా అమలు చేస్తోందని, ఈ ఉచిత విద్యుత్ పథకం కూడా అందులో భాగమని,చేనేత కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం వారి అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని అన్నారు.

## క్షేత్ర స్థాయి పరిశీలనతోనే

# రెవెన్యూ సమస్యలకు స్థిర పరిష్కారం

పెండింగ్ అర్జీలపై సమగ్ర సమీక్ష -నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలి - జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి




**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 31:** రీ సర్వే, రెవెన్యూ సమస్యల పరిష్కార విధానంలో క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి, వాటిపై హేతుబద్ధమైన ఉత్తర్వులు జారీ చేయబడుతున్నాయా లేదా అన్న అంశాన్ని ఖచ్చితంగా ధృవీకరించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. మంగళవారం అమరావతి నుండి సీసీఎల్ఏ కమిషనర్ జీ జయలక్ష్మి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీవోలు పాల్గొన్నారు. స్థానిక కలెక్టరేట్ నుండి కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, డీఆర్వో టీ సీతారామ మూర్తి, ఆర్డీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 22ఏ, రీ సర్వే, పీపీబీ పంపిణీ, మ్యూటేషన్స్, జీరో ఖాతాలు, రెవెన్యూ క్లినిక్, పీజీఆర్ఎస్, కుల సంబంధిత సువో మోటో, పాత పత్రాల స్కానింగ్ తదితర అంశాలపై పెండింగ్ అర్జీల స్థితిని కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ లు సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారుల పనితీరును విశ్లేషిస్తూ, రెవెన్యూ డివిజనల్ అధికారులు వారానికి కనీసం రెండు నుండి మూడు రోజులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని సూచించారు. గ్రామ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న రీ సర్వే, అనుబంధ రికార్డులను ప్రత్యక్షంగా పరిశీలించి, వాటి నిజ నిర్ధారణ చేయడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. క్షేత్ర స్థాయి సందర్శనలు కేవలం మొక్కుబడి తనిఖీలకు పరిమితం కాకుండా, ఫలితాలపై దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సీసీఎల్ఏ కమిషనర్ స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు అధికారుల పనితీరును సమగ్రంగా విశ్లేషించడం జరుగుతుందని తెలిపారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులను గుర్తించి, వారికి చార్జ్ మెమోలు జారీ చేయాలని ఆర్డీవోలుకు బాధ్యత అప్పగించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయి తనిఖీలు ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఆకస్మికంగా కూడా నిర్వహించవచ్చని కలెక్టర్ తెలిపారు. మంగళవారం, గురువారం, శనివారం క్షేత్ర స్థాయి పర్యటనలు తప్పని సరిగా నిర్వహించాలని సూచించారు. పట్టాదారు పాస్ పుస్తకాల జారీ, రీ సర్వే ప్రక్రియలో ఆధార్ అప్‌డేషన్, మొబైల్ నెంబర్ నమోదు, ఈ-కేవైసీ వంటి అంశాలను కూడా పూర్తి చేయాలని కలెక్టర్ కీర్తి స్పష్టం చేశారు. పనుల పరిమాణం కంటే పనుల నాణ్యత ముఖ్యమని, ప్రజల సంతృప్తిని పెంచే విధంగా "పబ్లిక్ పర్సెప్షన్" లక్ష్యంగా తీసుకుని పనిచేయాలని ఆమె సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా పెండింగ్ ఫైల్స్ సంబంధించిన మండల అధికారులనీ సిబ్బందినీ పూర్తి రికార్డులతో జిల్లా కేంద్రానికి పిలిపించి, జాయింట్ కలెక్టర్ సమక్షంలో సమస్యలకు పరిష్కారం చూపించాలన్నారు.

# లోకేష్ దృష్టికి ఆర్ట్స్ కళాశాల సమస్యలు



**రాజమహేంద్రవరం (మనసులో మాట) మార్చి 31:** రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘంలో జరుగుతున్న అన్యాయాలను, అలాగే కళాశాలలో ప్రభుత్వ అనుమతులు లేకుండా జిరాక్స్ మిషన్ ఏర్పాటు చేయడం, విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి ప్రస్తుత, పూర్వ విద్యార్థులు తీసుకు వెళ్లారు. అమరావతిలో లోకేష్ ను కలసి వినతిపత్రం సమర్పించారు. దీనిపై లోకేష్ స్పందిస్తూ చారిత్రక కళాశాలలో జరుగుతున్న విషయాలను అన్నిటిపై దృష్టి సారించి సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల విద్యార్థి నాయకులు గుదేవంశీ బాబు, వినయ్, ఏసుబాబు, డీ పవన్ కళ్యాణ్ తదిరులు ఉన్నారు.

# 'రాజానగరం'లో కీలక సమస్యలు పరిష్కరించండి

## - సీఎం చంద్రబాబు ను కలిసి విన్నవించిన ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ





**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 31:** రాజానగరం నియోజకవర్గంలో ప్రధానమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కోరారు. మంగళవారం అమరావతి ముఖ్యమంత్రి కార్యాలయంలో నారా చంద్రబాబు నాయుడిని కలిసిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆ నియోజకవర్గం పరిధిలోని పలు కీలక సమస్యలను విన్నవించారు. అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి వినతులను అందజేశారు. నియోజకవర్గ ప్రజలు, రైతులు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పలు ప్రధాన అంశాలపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఎమ్మెల్యే బత్తుల కోరారు. వాటిలో ప్రధానంగా భూసేకరణ, రెవెన్యూ సమస్యల పరిష్కారం. కోరుకొండ రైతుల భూములు దేవాదాయ శాఖ ఖాతాలో సెక్షన్ 22-ఏ (1)(సీ) కింద చేర్చబడ్డాయి. దీని వల్ల భూముల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున కాబట్టి ఇంకా మిగిలి ఉన్నా భూములను నిషేధిత జాబితా నుండి తొలగించాలని ఎమ్మెల్యే బత్తుల కోరారు. సీతానగరం మండలంలో పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం కోసం భూములిచ్చిన 94 మంది చిన్న, సన్నకారు రైతులకు గత 8 ఏళ్లుగా నష్టపరిహారం అందలేదని, ముఖ్యమంత్రి గతంలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు 6 శాతం వడ్డీతో పరిహారం చెల్లించాలని, మిగిలిన భూములను 22-ఏ నుండి తొలగించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే సాస్కి రోడ్లకు భూసేకరణ.. కోరుకొండ మండలం మధురపూడి గ్రామంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంజూరు చేసిన రెండు గ్రామీణ రోడ్ల నిర్మాణం కోసం 72 సెంట్ల భూమిని త్వరగా సేకరించి పనులు ప్రారంభించేలా చూడాలని కోరారు. తాగునీటి ఎద్దడి నివారణ, మౌలిక వసతులు..కోరుకొండ, రాజానగరం, సీతానగరం మండలాల్లో వేసవి కాలంలో తాగునీటి సమస్యలు రాకుండా కొత్త బోరు బావులు, ఆర్ఓ ప్లాంట్లు, పైప్‌లైన్ల మరమ్మతుల కోసం రూ. 209.50 లక్షలు (రూ. 2.09 కోట్లు) మంజూరు చేయాలని కోరారు. సీతానగరం మండలం పురుషోత్తపట్నంలో ఉంటూ సుమారు 3.5 లక్షల జనాభాకు దాహార్తి తీరుస్తున్న శ్రీ సత్యసాయి తాగునీటి పథకానికి తక్షణ మరమ్మతులు చేపట్టేందుకు రూ. 14 కోట్లు కేటాయించి శాశ్వత ప్రాతిపదికన పనిచేసేలా చూడాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రహదారుల విస్తరణ -భవనాల మరమ్మతులు గూర్చి..చారిత్రాత్మక కోరుకొండ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి వెళ్లే భక్తుల రద్దీ దృష్ట్యా కోరుకొండ - నాగంపల్లి రోడ్డును విస్తరించేందుకు రూ. 3.60 కోట్లు (రూ. 360 లక్షలు) నిధులు మంజూరు చేయాలని కోరారు. శ్రీరాంపురం - పోలీస్ క్వార్టర్స్ రోడ్డును డబుల్ లేన్‌గా మార్చడానికి రూ. 6.50 కోట్లు (రూ. 650 లక్షలు) నిధులతో పాటు, దివాన్ చెరువు రిజర్వ్ ఫారెస్ట్ మీదుగా వెళ్తున్నందున 0.67 హెక్టార్ల అటవీ భూమిని కేటాయించేలా ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మెల్యే బత్తుల కోరారు. శిథిలావస్థకు చేరిన సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన బలోపేతం మరియు మరమ్మతుల నిమిత్తం రూ. 27.50 లక్షల నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కోరుకొండ ఆలయాన్ని టీటీడీ దత్తత తీసుకోవడం..ఎంతో పురాతనమైన, పవిత్రమైన కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ప్రాముఖ్యతను గుర్తించి, రాబోయే 2027 గోదావరి పుష్కరాల దృష్ట్యా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చేత దత్తత తీసుకునేలా చర్యలు వేగవంతం చేయాలని కోరారు.

**ఎన్డీబీ రోడ్డు పనులకు నిధులు మంజూరు చేయండి..**

రాజానగరం నియోజకవర్గంలో ఎన్డీబీ నిధులతో చేపట్టిన మూడు ముఖ్యమైన రహదారి పనులు 1.కాపవరం-ముగల్లా రోడ్ .చినకొండేపూడి నుండి చీపురుపల్లి రోడ్ 3.రాజానగరం నుండి గాదరాడ రోడ్ పనులు చేపట్టాలని కోరారు. రాజానగరం నియోజకవర్గ సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కి హామీ ఇచ్చారు.





# పీ4 అద్భుత ఆలోచన

## - ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి...

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 31:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనల నుంచి పుట్టిన పీ4 కార్యక్రమం ఒక అద్భుత ఆలోచన అని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి కొనియాడారు. సోమవారం సాయంత్రం స్థానిక రుడా కార్యాలయంలో నిర్వహించిన పీ4 తొలి వార్షికోత్సవంలో భాగంగా మార్గదర్శకులను సత్కరించే కార్యక్రమానికి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయాలనే సంకల్పంతో ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం రూపుదిద్దుకుందని తెలిపారు. సమాజానికి మేలు చేయాలనే ఉద్దేశంతో వ్యక్తులను కలుపుకుని ముందుకు తీసుకెళ్లడం పీ4 కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యమని చెప్పారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా వారికి సరైన మార్గదర్శనం అందించి, వారి అభివృద్ధికి దిశా నిర్దేశం చేసే కార్యక్రమంగా ఇది నిలుస్తుందని ఎమ్మెల్యే గోరంట్ల వివరించారు. ఇంతకు ముందు ప్రభుత్వం చేపట్టిన పీ3 కార్యక్రమం ద్వారా ప్రభుత్వప్రైవేటు భాగస్వామ్యంతో రాష్ట్ర అభివృద్ధికి పునాది వేసినట్లు తెలిపారు. అదే దిశగా ఇప్పుడు పీ4 కార్యక్రమం ద్వారా ప్రభుత్వంప్రైవేటుప్రజల భాగస్వామ్యంతో సమగ్ర అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు.

పీ4 కార్యక్రమం ప్రారంభమై నేటికి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఇందులో భాగస్వామ్యం అయిన మార్గదర్శకులను సత్కరించడం ద్వారా వారికి మరింత ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

మార్గదర్శకులుగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన కడియం గ్రామానికి చెందిన చిలుకూరి ప్రభాకర్, రమా డెంటల్ క్లినిక్ బాబీని ఘనంగా సత్కరించారు. అనంతరం ఓఎన్జీసీ సీఎస్ఆర్ నిధులతో నూతనంగా కొనుగోలు చేసిన 30 లక్షల రూపాయలు విలువ గల మూడు మహీంద్రా గార్బేజ్ లిఫ్టింగ్ వాహనాలను శాటిలైట్ సిటీ, హుకుంపేట, బొమ్మూరు గ్రామాల పంచాయితీలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రామ్ కిరణ్, ఎంపీపీ వెలుగుబంటి సత్య ప్రసాద్, ఓఎన్జీసీ ప్రతినిధులు ఆర్ అనిత, ఏ యశ్వంత్, రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు మత్స్యేటి ప్రసాద్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి, కడియం మండల టీడీపీ అధ్యక్షుడు వెలుగుబంటి రఘురాం, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ వేమన నారాయణ గౌడ్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు యేసు, కుమ్మరి పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్లు పండూరి అప్పారావు, దాలిపర్తి వేమన, నియోజకవర్గ ప్రత్యేక అధికారి సాయిబాబు, ఎంపీడీవోలు సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్, కే రమేష్ పిన్నమరెడ్డి ఈశ్వరుడు, గంగిన నాని, అద్దాల శ్రీను, నిమ్మలపూడి రామకృష్ణ, బొప్పన నానాజీ, దుద్దుపూడి రమేష్, దండమూడి ప్రమీల, గంగిన జాహ్నవి, బైరెత్తి సరోజినీ దేవి, పత్తి మంగా, వాసుపల్లి అనంతలక్ష్మి, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లాలాచెరువు రైతు బజారుకు వాటర్ కూలర్ బహుకరించిన స్వర్ణాంధ్ర



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 31:** ప్రజల అవసరాలను గుర్తించి సేవలందించడంలో స్వర్ణాంధ్ర సేవా సంస్థ ప్రత్యేకతను చాటుకుంటుందని నగర ప్రముఖులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గంగరాజు పాల డైరీ అధినేత నిమ్మలపూడి గోవిందు అన్నారు. లాలా చెరువు రైతు బజారులో వినియోగదారుల, రైతుల సౌకర్యార్థం స్వర్ణాంధ్ర సేవా సంస్థ సౌజన్యంతో ఏర్పాటుచేసిన కూలింగ్ వాటర్ కూలర్ మంగళవారం ఉదయం నిమ్మలపూడి గోవిందు చేతుల మీదుగా ప్రారంభించారు. తొలుత సీపీ రెడ్డి హీరో షోరూం అధినేత ప్రసాద్ రెడ్డి లాంఛనంగా జ్యోతి ప్రజ్వలన చేసి రక్షిత చల్లని నీటిని రైతులకు అందించారు. ఈ సందర్భంగా రైతు బజారు వ్యాపారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పీ సోమేశ్వరరావు మాట్లాడుతూ రోజుకు 1200 రూపాయల నీటి కోసం ఖర్చు చేస్తున్నామని, ఖర్చు భారంగా ఉండడంతో స్వర్ణాంధ్ర రాంబాబుని అడిగిన వెంటనే వాటర్ కూలర్ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రూ.36 వేలు విలువైన వాటర్ కూలర్ మంచినీటి వాటర్ టిన్స్ రైతుల సౌకర్యార్థం రాంబాబు అందించారు. రాంబాబు మాట్లాడుతూ నగరంలో ప్రజల, అవసరార్థుల సౌకర్యార్థం స్వర్ణాంధ్ర సేవా సంస్థ తరఫున ఉచిత రక్షిత మంచినీటి చలివేంద్రాలతో పాటు వాటర్ కూలర్లు కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. లాలా చెరువు గ్రామ పంచాయతీ పూర్వపు సర్పంచ్ మెట్ల ఏసుపాదం, పూర్వపు ఎంపీటీసీ రాయుడు శ్రీనివాస్, రాజమండ్రి నగర పాలక సంస్థ మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు, అనూప్ కుమార్ జైన్, కాలనీ పెద్దలు, అచ్యుత మెడికల్స్ శ్రీనివాస్, కృష్ణ కిషోర్, సతీష్ ,త్రిమూర్తులు, గారపాటి అమ్మిరాజు శంకర్, రామకృష్ణ, సీతారాం, బాలాజీ, వీర్రాజు, నాగు, నారాయణ, సూరిబాబు, భారతి, జానకి, శేఖర్, పద్మరాజు, నాగేశ్వరరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు

## ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ...



**ఏలేశ్వరం (మనసులో మాట) మార్చి 31..** ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో మంగళవారం గ్రామ పంచాయతీ నిధులు రు.10 లక్షల రూపాయలతో మండల పరిషత్ నిధులు రు.3 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ కాంపౌండ్ వాల్‌ను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు .రాష్ట్రము లో గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అందుకోసం వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తూ గ్రామీణ ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నామని ఆమె చెప్పారు. తనకు ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలకు, అలాగే కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులకు హృదయ పూర్వక ధన్యవాదాలు ఎమ్మెల్యే సత్య ప్రభ తెలిపారు .




# మైక్రోబయాలజీ విద్యార్థులకు కోసం రూ.2 లక్షల విరాళం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 31:** విద్యా రంగానికి ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో మైక్రోబయాలజీ విభాగం ఆధ్వర్యంలో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు ప్రతి సంవత్సరం గోల్డ్ మెడల్ అందించేందుకు రూ.2 లక్షల విరాళాన్ని అందించారు మజ్జి భారతి. విభాగాధిపతి (హెచ్ఓడీ) మజ్జి భారతి తమ తల్లి లోలాక్షి స్మారకార్థం ఈ విరాళాన్ని చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైక్రోబయాలజీ విభాగంలో మెరిట్ సాధించే విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం గోల్డ్ మెడల్ అందించాలనే ఉద్దేశంతో ఈ నిధిని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ మొత్తాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో ఉంచి, వచ్చే వడ్డీతో ప్రతి సంవత్సరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి గోల్డ్ మెడల్ అందజేస్తారని తెలిపారు.

విద్యార్థులు మరింత ప్రతిభ కనబరచి ఉన్నత స్థాయికి చేరాలని, ఇలాంటి ప్రోత్సాహకాలు వారికి మరింత ఉత్సాహాన్ని ఇస్తాయని కళాశాల అధ్యాపకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కెనడీ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శారదా, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గాయకుడు జిత్ మోహన్ మిత్ర 84 వ జన్మదినోత్సవం





**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 31:** ప్రముఖ నటుడు, గాయకుడు, ఆర్కెస్ట్రా పితామహుడు శ్రీపాద జిత్ మోహన్ మిత్ర 84 వ జన్మదినోత్సవాన్ని స్థానిక ఆనం రోటరీ హాలులో సోమవారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుందా మాస్టర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా నిమ్మలపూడి గోవిందు, పీవీఎస్ కృష్ణారావు, రవీంద్ర నాథ్ గిరి, డీఎల్వీ ప్రసాద్, జల్లి శివ ప్రసాద్, వీ జగపతి, ముద్రగడ ఏసుబాబు, తురగా సూర్యారావు, బీ సీతారామారావు, యేరుకొండ వెంకటేష్, సుక్కిరెడ్డి శ్రీనివాస్, బలరాం నాయుడు, జీవీఎస్ లక్ష్మి తులసి పాల్గొన్నారు . ముద్రగడ ఏసుబాబు జ్యోతి ప్రజ్వలన చేయగా, నూజెళ్ళ సూరిబాబు వ్యాఖ్యాతగా వ్యవహరించి కార్యక్రమాన్ని రక్తికట్టించారు. డాక్టర్ గిరజాల సోమరాజు నాయుడు వందన సమర్పణ చేశారు. శ్రీపాద జిత్ మోహన్ మిత్ర సినీ, రాజకీయ, సామాజిక, ఆర్కెస్ట్రా రంగాల్లో సేవలను అందించి రాజమహేంద్రవరానికి పేరు తీసుకువచ్చారని, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవితాన్ని గడపాలని ఆకాంక్షిస్తూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. గాయనీ గాయకులు గుంటూరి శ్రీనివాస్, ఎం కృష్ణ, డాక్టర్ వంక బాలకృష్ణ, డాక్టర్ హరి, హర్ష, మోక్షిత్, కే దుర్గ, ఏ వెంకట రమణ, పోస్టల్ ప్రసాద్, మంగళంపల్లి సూర్య కుమారి లు విజయవంతమైన పాటలు పాడి ఆహుతులను అలరించారు. ఈ కార్యక్రమంలో గోదావరి మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డీఎస్ శ్రీనివాస్, మహేష్ తేజ్ పిచ్చుక మహేష్, సీహెచ్ విశ్వనాథ్, ఆదిత్య పరబ్రహ్మ మూర్తి, మంగళంపల్లి సోమయాజులు, సూర్య సిద్ధాంతి, తదితర జిత్ మోహన్ మిత్ర బృందం సభ్యులు పాల్గొని శ్రీపాద జిత్ మోహన్ మిత్ర ను ఘనంగా సత్కరించారు.

# పౌల్ట్రీ రంగ సమస్యల పరిష్కార దిశగా ఆశావహ సమావేశం

## నమక్కల్ మోడల్‌ను అధ్యయనం కోసం జిల్లా నుంచి ప్రత్యేక బృందం ఏర్పాటు - జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 31:** తూర్పు గోదావరి జిల్లాలో పౌల్ట్రీ రంగం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలకు సమగ్ర పరిష్కార మార్గం చూపించడం, రైతులకు స్థిరమైన ఆదాయం కల్పించడం, అలాగే ఎగుమతుల అవకాశాలను విస్తరించడం ప్రధాన ఉద్దేశ్యంగా ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం రాజమహేంద్రవరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పౌల్ట్రీ రైతులతో సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పౌల్ట్రీ పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రభుత్వం, అధికారులు, రైతులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పౌల్ట్రీ పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లు, మార్కెట్ పరిస్థితులు, ఉత్పత్తి వ్యయాలు, ధరల మార్పులు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించినట్లు తెలిపారు. గుడ్ల ఎగుమతుల అవకాశాలు, విలువ ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధి పై లోతుగా చర్చించి, కొత్త మార్కెట్లను అన్వేషించే అవకాశాలను పరిశీలించినట్లు చెప్పారు.

పౌల్ట్రీ రంగం అభివృద్ధి కోసం ఆధునిక సదుపాయాలు కలిగిన వ్యాధి నిర్ధారణ, టాక్సికాలజీ ప్రయోగశాల ఏర్పాటు అవసరాన్ని ఆమె ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ అంశంపై ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అలాగే తమిళనాడులోని నమక్కల్ మోడల్‌ను అధ్యయనం చేసి జిల్లాలో అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనికి అనుగుణంగా జిల్లా స్థాయిలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తూ, పౌల్ట్రీ అభివృద్ధి, ఎగుమతుల విస్తరణపై సమగ్ర అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పౌల్ట్రీ రైతులు, అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ గుడ్ల ధరల్లో స్థిరత్వం లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఉత్పత్తి వ్యయాలు పెరుగుతున్న నేపథ్యంలో సరైన మద్దతు ధరలు అవసరమని, మార్కెట్ స్థిరీకరణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ టీ శ్రీనివాసరావు, డిప్యూటీ డైరెక్టర్ (కొవ్వూరు) డాక్టర్ బీ జయప్రకాశ్, డీడీ (ఏహెచ్) రాజమహేంద్రవరం డాక్టర్ ఎంపీలు, పీడీ ఏపీఎంఐపీ దుర్గేష్, ఐపీవో రాజమహేంద్రవరం సూర్యప్రకాశ్, ఏపీపీఎఫ్ అధ్యక్షుడు సుబ్బారావు, కార్యదర్శి పీ సుబ్బారెడ్డి, ఎన్ఈసీసీ చైర్మన్ కె.వి. ముకుందరెడ్డి, ఎన్ఈసీసీ గోదావరి జోన్ ఎం శ్రీనివాసరావు, ఏపీపీఎఫ్ కార్యదర్శి ఎంఆర్కే రెడ్డి పాల్గొన్నారు.



## అభివృద్ధి, సంక్షేమాలు చంద్రబాబుతోనే సాధ్యం - ఎమ్మెల్యే

**సామర్లకోట మనసులో మాట మార్చి 31..** అభివృద్ధి సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్య పడతాయని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. సామర్లకోట మండలం అచ్చంపేటలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాలను సర్పంచ్ వి.ఆర్. చిన్న బాబు అధ్యక్షతన నిర్వహించిన ప్రారంభోత్సవ వేడుకలు సభలో పాల్గొని ప్రసంగించారు. గత వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో రాష్ట్ర పూర్తిగా ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందని ఎమ్మెల్యే చినరాజప్ప తెలిపారు. డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సమస్యల్లో ఉన్నప్పటికీ అభివృద్ధి సంక్షేమాలకు లోటు లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు, నేతలు కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయ రంగనాగు కోరారు. ఈ కార్యక్రమంలో పబ్బినిడి ఈశ్వరరావు అడ్డాల వెంకన్న బాబు భావిశెట్టి గంగబాబు మండే నాగేశ్వరరావు, మలిరెడ్డి బుచ్చిరాజు, ఏఎంసీ చైర్మన్ అందుకుల మణికుమారి జార్జి చక్రవర్తి, బాబి శెట్టి ఏసుబాబు తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల వారికి శ్రీపుష్ప యాగం



**అనపర్తి, ( మనసులో మాట) మార్చి 30 :** స్థానిక మార్కెట్ అనపర్తి రామిరెడ్డి మంగయ్యమ్మ ఆరిటోరియం వద్ద (రామ స్తూపం)ఎదురుగా ఉన్న రామాలయంలో శ్రీరామనవమి సందర్భంగా ఆలయ అర్చకులు భోగేశ్వర శర్మ ఆధ్వర్యంలో పున్నం దుర్గాప్రసాద్ సతీమణి రేణుక దంపతులచే, సీతారాములు వారికి శ్రీ పుష్ప యాగం ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. స్వీట్స్ మరియు పండ్లు స్వామి వారికి సమర్పించారు. ఈ కార్యక్రమానికి వర్తక సంఘం వ్యాపారస్తులు మల్లిడి గోవింద రెడ్డి (స్టీల్ షాప్), చిర్ల దొరారెడ్డి (దొరా రెడ్డి బట్టల షాప్), సత్తి సత్తి రెడ్డి (ధనలక్ష్మి బట్టల షాప్), వెలగల రామకృష్ణారెడ్డి (విజయసాయి ఎంపోరియం), ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

### 22 ఏ, రీ-సర్వే, రెవెన్యూ, పిజిఆర్ఎస్ క్యాస్ట్ వెరిఫికేషన్ లపై

## ప్రత్యేక దృష్టి పెట్టి త్వరితగతిన పరిష్కారించాలి - కలెక్టర్



**అమలాపురం( మనసులోమాట) మార్చి 31:** రెవెన్యూ అంశాలైన మ్యుటేషన్, 22 ఏ, రీ-సర్వే, రెవెన్యూ, పిజిఆర్ఎస్ క్యాస్ట్ వెరిఫికేషన్ లపై ప్రత్యేక దృష్టి పెట్టి త్వరిత గతిన పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి జయలక్ష్మి అమరావతి నుండి వివిధ జిల్లాల కలెక్టర్లు జా యింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించి రెవెన్యూ క్లినిక్లు, రీ సర్వే, పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ, కుల విచారణ అంశాల పురోగతిపై జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనం తరం జిల్లా కలెక్టర్ అధి కారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని దిశా నిర్దేశం చేసారు. జిల్లాలో లబ్ధిదా రులకు సంబంధించిన మ్యుటేషన్ 22 ఏ. రీ సర్వే రెవెనూ ఇతర రెవెన్యూ సేవలు, కుల విచారణ తదితర అంశాలపై ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని ఆశించిన పురోగతి సాధించాలని స్పష్టం చేశారు. ఆర్డీఓలు, తహసీల్దార్లు పూర్తిస్థాయిలో బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవలు క్షేత్ర స్థాయిలో సక్రమంగా అమలవ్వాలంటే రెవెన్యూ అధికారుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరిగితే అది ప్రభుత్వ పనితీరుపై ప్రభానం చూపు తుందన్నారు. మ్యుటేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని భూముల మ్యు టేషన్, పట్టాదారు పంపిణీ, రికార్డుల నవీకరణ అంశాల్లో నిర్లక్ష్యం వహించకుండా నిర్ణీత గడుపు లోపల పరిష్కారం చూపాలన్నా రు. పెండింగ్ మ్యుటేషన్ దరఖాస్తులను మండల స్థాయిలో ప్రత్యేక సమీక్షల ద్వారా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రీ సర్వే కారణంగా ఏర్పడుతున్న భూ సరిహద్దు సమస్యలు, రికార్డుల వృత్యాసాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలన్నారు.సర్వే రెవెన్యూ కేసుల్లో ఫిర్యాదులు రాకుండా ముందస్తుగా పరిశీలన చేసి, రైతులు, భూస్వాములకు న్యాయం చేయాలని ఆదేశించారు. పట్టాదారు పాస్ పుస్తకాలను సొంత పట్టా దారులకే మాత్రమే అందించాలని స్పష్టంగా ఆదేశించారు. పట్టాదారుల కుటుంబ సభ్యులకు బంధువులకు లేదా ఇతర వ్యక్తులకు గానీ ఎట్టి పరిస్థితు ల్లోనూ పాసుపు స్తకాలు ఇవ్వరాదని తెలిపారు. పాస్ పుస్తకాల పంపిణీ సమయంలో సంబంధిత వ్యక్తి స్వయం గా హాజరుకావడం, గుర్తింపు పత్రాలు పరిశీలించడం అర్హుల సరిపోలిక నిర్ధారించుకోవడం తప్పనిసరని పేర్కొన్నారు. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘన జరిగిన సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాసుపుస్తకాల దుర్వినియోగం, అవకతవకలకు తావు లేకుండా పారదర్శకతతో పంపిణీ జరగాలని స్పష్టం చేశారు. పి జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలను నాణ్య తతో గడువులోగా పరిష్కారం చూపాలని ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. పరిష్కారశీ చూపలేని ఆ ర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ దేసి తెలపాలని, తప్పుడు ఎండార్మెంట్ ఇవ్వరాదని ఆదేశించారు. రీ ఓపెన్ కు ఆస్కారం లేకుండా పరిష్కారం చూపాలన్నారు. ప్రతి ఫిర్యా దును గడు వులో తప్పనిసరిగా పరి ష్కరించాలని ఆదేశిం చారు. పెండింగ్ ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. కుల విచారణ ప్రక్రియలో నిబంధనలు తప్పనిసరన్నారు కుల ధృవీకరణ ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నిర్వహించాలని ఆదేశించారు. అర్హత కలిగిన వ్యక్తులకు మాత్రమే ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని, అసంపూర్ణ పత్రాలు, తప్పుడు సమాచారం ఆధారంగా సర్టిఫికెట్లు జారీ చేయరాదన్నారు. కుల విచా రణ సమయంలో దరఖాస్తుదా రుడి వారసత్వ మూల ధృవ పత్రాలు క్షుణ్ణంగా పరిశీలిం చాలన్నారు, రెవెన్యూ కార్డులు, పూర్వ సర్టిఫికెట్లుతో సరిపోల్చా లన్నారు అవసరమైతే క్షేత్ర స్థాయి విచారణ నిర్వహించాల న్నారు. ఈ ప్రక్రియలో నిర్లక్ష్యం, అక్రమాలు చోటు చేసుకుంటే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామనీ తెలిపారు.ఐ వి ఆర్ ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు పట్ల సత్వర స్పందనతో పాటు సమస్య పరిష్కారంకనిపించాలన్నారు. కేవలం కాల్ నమోదు చేయడ మే కాకుండా, సమస్య పరి ష్కార దిశగా చర్యలు తీసు కోవాలని సంబంధిత ఆర్డీఓలు, తహసీల్దార్లకు సూచించారు. ప్రతి ఆర్డీఓ, తహసీల్దార్ తమ పరిధిలోని రెవెన్యూ కార్యా లయాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలకు మర్యాదపూర్వక సేవలు అందించాలని, పారదర్శకతతో పని చేయాలని ప్రభుత్వ ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. ఆర్జీదారులు సమర్పించే ప్రతి దరఖాస్తు, ప్రతి ఫిర్యాదును మన సమస్యగా భావించి పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు . ప్రస్తుతం పంపిణీ అవుతున్న పాస్ పుస్తకాలు రాజము ద్రతో అధికారిక చిహ్నాలతో మాత్రమే ఉండాలన్నారు, ప్రతినెల రెండో తేదీ నుండి 9 వరకు పంపిణీ చేయాల న్నారు.పట్టాదారు పాస్ పుస్తకాలు జీరో ఖాతాలు గుర్తించి, వాటిని విముక్తి చేసి కొత్త పట్టాలు జారీ చేయాల న్నారు 22 ఏ భూముల జాబితా నుండి తొలగింపు ప్రక్రియలో ఎ లాంటి తప్పులు రాకుండా చూడాలన్నారు.పాత డాక్యుమెంట్ల స్కానింగ్ పనులు వేగవంతం చేసి, డిజిటలైజేషన్ పూర్తి చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో ఆర్డీవోలు జి మమ్మీ, భాగ్యవతి సర్వే ఏడి కే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ వాకర్స్ అసోసియేషన్ సభ్యుల ప్రమాణస్వీకారం

- అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రీరామమూర్తి, పూర్ణ చంద్ర రావు, ట్రెజరర్ వరప్రసాద్
- ప్రతిఒక్కరు 45 నిమిషాల పాటు తప్పనిసరిగా నడవాలి .. డిస్టిక్ గవర్నర్ గోపి




**భీమవరం, మనసులో మాట మార్చి 31 :** ఆల్ వాకర్స్ అసోసియేషన్ సభ్యుల ప్రమాణస్వీకారం మహోత్సవాన్ని భీమవరం ఎల్ హెచ్ టౌన్ హాల్లో నిర్వహించారు. 201 డిస్టిక్ గవర్నర్ వడుపు గోపి నూతన కార్యవర్గ సభ్యులుచే పదవీ ప్రమాణస్వీకారం చేయించారు. ఆల్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు భీమాల శ్రీరామమూర్తి, కార్యదర్శి మెంటే పూర్ణ చంద్ర రావు, ట్రెజరర్ బివిఎన్ వి వరప్రసాద్, జాలివాకర్ గుడివాడ వీరస్వామి, గౌరవ సలహాదారులు కోళ్ల నాగేశ్వరరావు, తోట భోగయ్య, లీగల్ అడ్వైజర్స్ అరేటి ప్రకాష్, పెరికల అర్జున్ రావు, వైస్ ప్రెసిడెంట్ జీకేవి ప్రసాద్, అడపా బాబ్జి, వర్కింగ్ కమిటీ సభ్యులు డి శ్రీధర్ రాజు, మోపిదేవి సత్యనారాయణ, పి రామ్మోహన్రావు, బొండా వెంకన్న గుప్తా, కే రాము కన్వీనర్ బొండా రాంబాబు, కో కన్వీనర్ నల్లం రఘుబాబు, కుక్కల బాల ప్రమాణ స్వీకారం చేశారు. డిస్టిక్ గవర్నర్ గోపి మాట్లాడుతూ ప్రతిఒక్కరు 45 నిమిషాల పాటు తప్పనిసరిగా నడవాలని, ఈ వాకర్స్ క్లబ్ లు అన్ని కూడా నడకతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. ప్రతి ఒక్కరు మహాత్మా గాంధీ ఫెలోషిప్ (ఎంజిఎఫ్) గా చేరాలని, దానివల్ల సంఘంలో అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి పేదలకు సహాయ పడటానికి ఉపయోగపడుతుందన్నారు. ఫాస్ట్ గవర్నర్ డా యిర్రింకి సూర్యారావు మాట్లాడుతూ పట్టణంలో 16 క్లబ్బులు ఏకతాటిపై వచ్చి పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయ మన్నారు. నూతన అధ్యక్షులు శ్రీరామ మూర్తి మాట్లాడుతూ పట్టణంలోని అన్ని క్లబులను కలుపుకుని మంచి సేవా కార్యక్రమాలు చేస్తానని, ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ కు తన సహకారం అందిస్తానన్నారు. 201 డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ కొప్పినీడి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ నడువు నడిపించు అనే నినాదంతో ప్రతిఒక్కరూ కూడా నడవాలని, 10 మంది చేత నడిపించాలని, సామాజిక కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని కోరారు. పాస్ట్ ఆల్ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నడింపల్లి మహేష్, 201 డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ కొప్పినీడి సూర్యప్రకాష్, గన్నాబత్తుల శ్రీనివాస్, సరిపిడకల రామారావు, బోస్ రాజు, సాయిజీ రావు, యిల్ల మధు, కురిశేటి గోపాలకృష్ణ, జూలూరి మూర్తి, బొండా హనుమంతరావు, చీమకుర్తి నరసింహారావు, పడాల వాసు ఉలవల నరసింహారావు, పిడి నరసింహారాజు పాల్గొన్నారు.

## అమరావతి పేరిట ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబు

- వైఎస్ఆర్సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు సూర్యప్రకాశ్



**రామచంద్రపురం (మనసులోమాట) మార్చి 31..** అమరావతి రాజధాని అని చెప్పి అసెంబ్లీలో తీర్మాణం పేరిట రాష్ట్ర ప్రజలను మరోసారి మోసానికి గురిచేస్తున్నారని వైఎస్ఆర్ సీపీ జిల్లా యువజన విభాగం అద్యక్షుడు, రామచంద్రపురం నియోజకవర్గ పార్టీ కో ఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్ విమర్శించారు. పట్టణంలోని గాంధీపేటలో గల పార్టీ కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అమరావతి రాజధానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు వ్యతిరేకం కాదనే విషయాన్ని కూటమి ప్రభుత్వం తెలుసుకోవాలన్నారు. గతంలో అమరావతి రాజధానికి వ్యతిరేకంగా వైఎస్ఆర్ సీపీ మాట్లాడలేదని, అదే విధంగా పరిపాలన వికేంద్రీకరణతో అన్ని ప్రాంతల అభివృద్ధి కోసం మాట్లాడటం జరిగిందన్నారు. ప్రస్తుతం చంద్రబాబు ముఖ్యమంత్రిగా కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నారని, వారిని ఎవరు అడ్డుకుంటారని ప్రశ్నించారు. 2028 నాటికి అమరావతిని నిర్మిస్తామని చెబుతున్న చంద్రబాబునాయుడు అప్పుడు కూడా కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటుండగా ప్రస్తుతం ఈ తీర్మాణం అవసరం ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ పేరుతో హామీలను గుప్పించిన చంద్రబాబు వాటిని అమలు చేయకుండా అమరావతి రాజధాని తీర్మాణం పేరుతో డైవర్షన్ పాలిటిక్స్కు తెరతీస్తున్నారని విమర్శించారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు అధికారంలో ఉంటూ 2028లోపు రాజధాని పూర్తి చేస్తామని చెబుతూనే అదే సమయంలో ఎవరైనా మార్చేస్తారు అంటూ ప్రచారం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. అమరావతి పేరిట ప్రజలను మభ్యపెట్టడం జరగుతోందని, భూములు ఇచ్చిన రైతులు పరిస్థితి దారుణంగా ఉందన్నారు. అమరావతి రాజధాని కోసం అంత అత్యవరసంగా తీర్మాణం చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో చెప్పాలన్నారు. ఎవరు అడ్డుపడ్డారు, ఎవరు వ్యతిరేకించారు., ఈ ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని సూర్యప్రకాశ్ ప్రశ్నించారు. అమరావతి రాజదాని తీర్మాణం పేరుతో ప్రభుత్వం డ్రామాలాడుతుందని విమర్శించారు. మొదటి దశలో 50వేల ఎకరాలు తీసుకున్నారని, ఒక్కో ఎకరా అభివృద్ధికి రూ. 2 కోట్లు, అంటే మొత్తంగా లక్ష కోట్లు అవసరం రోడో దశలో మరో 20500 ఎకరాలకు గారు రూ. 50వేల కోట్లు మొత్తం ఖర్చు భారీగా పెరుగుతుందని, ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న పరిస్థితిల్లో ఎలా ఖర్చు చేస్తుందో వివరించకుండా 2028 నాటికి అమరావతిని నిర్మాణం పూర్తి చేస్తామమని చంద్రబాబునాయుడు ప్రజలను మోసం చేస్తున్నార న్నారు. అమరావతి నిర్మాణానికి దాదాపుగా రూ. 2లక్షల కోట్లు అవసరం కాగా దానిని భరించే శక్తి రాష్ట్రానికి ఉందా, రాష్ట్ర అర్థిక పరిస్థితి చూస్తే ఇది సాధ్యమా అనే ప్రశ్నలు సహజంగా వస్తున్నాయన్నారు. వైఎస్ఆర్ సీపీ అభివృద్ధి వికేంద్రీకరణలో అమరావతిని వ్యతిరేకించలేదని, కానీ అభ్యంతర ం అమరావతి నిర్మాణంలో జరుగుతుందన్న అవినీతిని మాత్రమే వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అమరావతిలోనే ఇంటి నిర్మాణం చేసుకున్నారని, అమరావతి ప్రాంతంపై వ్యతిరేకత లేదని ఆయన స్పష్టం చేశారు.

**క్రాప్ ఇన్సూరెన్సు ఏమైంది బాబూ...?**

గతంలో వైఎస్ఆర్ సీపీ అదికారంలో ఉండగా రైతుల వద్ద నుంచి ఒక్క రూపాయి కూడా వసూలు చేయకుండా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి క్రాప్ ఇన్సూరెన్సును ప్రభుత్వమే భరించే విధంగా చేశారని, ఎప్పటికప్పుడు ఇన్సూరెన్సును రైతుల ఖాతల్లో జమ చేసేవారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఇన్సూరెన్సు డబ్బులు రైతులతోనే కట్టించారని గతంలో జరిగిన తుఫానుల మూలంగా నష్టం వాటిల్లినా ఇప్పటివరకు రైతులకు క్రాప్ ఇన్సూరెన్సు డబ్బులు జమ చేయకుండా ఈ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందన్నారు. గతంలో తుఫానుల మూలంగా నష్టపోయిన రైతులకు వెంటనే క్రాస్ ఇన్సూరెన్సు రైతుల ఖాతాల్లోకి జమ చేయాలని సూర్యప్రకాశ్ డిమాండ్ చేశారు. పట్టణ పార్టీ కన్వీనర్ గాధంశెట్టి శ్రీధర్, మండల కన్వీనర్ పోలినాటి వరప్రసాద్, పట్టణ మహిళా విభాగం అద్యక్షురాలు మల్లిడి సాయిలక్ష్మి, రైతు విభాగం నాయకులు గుణ్ణం సూరిబాబు, నాయకులు రావూరి రాజా, బంగారు బాబు, బండి త్రిమూర్తులు, శీలం గంగరాజు, వెన్నేబాబు, చిట్టూరి శ్రీనివాసరావు,గుమ్మడి బెనర్జీ పాల్గొన్నారు.




## ప్రజా కళలు-సాహిత్యం వర్ధిల్లాలి

**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 31..** భూమి-భుక్తి-విముక్తి పోరాటాలలో తన ఆట-పాట సాహిత్యంతో ప్రజలను చైతన్యం చేయడంలో కీలక కృషి చేస్తున్న అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య 50 వసంతాలు పూర్తిచేసుకుని సావనీరు విడుదల చేసుకున్న సందర్భంగా కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రామవరం గ్రామపంచాయతీ రంగవల్లి నగర్ లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అరుణోదయ కి జేజేలు పలకడం జరిగింది.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు అరుణోదయ సాంస్కృతిక సామాఖ్య సావనీరు పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ రైతు-కూలీల కోసం, మహిళల కోసం, విద్యార్థుల కోసం,కార్మికుల కోసం, వారి హక్కుల కోసం జరుగుతున్న పోరాటంలో అరుణోదయ కీలక పాత్ర పోషించిందని, పోషిస్తుందని ఆయన తెలిపారు. పీడిత ప్రజల అభ్యున్నతికై,ఈదేశ విముక్తి కోసం అరుణోదయ పాటలతో ఎందరినో విప్లవకారులను తయారు చేసిందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అలాంటి అరుణోదయ పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో నిర్బంధాలు, ఎన్నో కేసులు,ఎన్నో దాడులు జరిగించుచున్నవి.అయినా గాని ఎక్కడ కూడా వెనకడుగు వేయకుండా అరుణోదయ తన ఆట-పాటలతో ప్రజలను చైతన్యవంతం చేసే దిశగా ప్రయాణం కొనసాగిస్తుందని ఆయన అన్నారు. వంద ప్రసంగాల కన్నా ఒక పాట ప్రజల్ని చైతన్యం చేస్తుందని అన్నారు. అలాంటి అరుణోదయను అనేక ఆటుపోట్లను, జైలు, నిర్బంధాలను ఎదుర్కొని నాయకత్వం వహించి, నడిపిస్తున్న అరుణోదయ విమలక్క కు మరియు ప్రజా కళాకారులకు అభినందనలు తెలియజేశారు.తాడిత- పీడిత వర్గ ప్రజలు ఇలాంటి ప్రజా కళలను,సాహిత్యాలను పరిరక్షించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.అరుణోదయ సావనీరు పుస్తకాలు అందుబాటులో ఉన్నవని కావలసినవారు 9666433613 అనే నెంబర్ ను సంప్రదించవలెనని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఏపీ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు వల్లూరి రాజుబాబు, ఏ ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి కుంచె అంజిబాబు, పిఓడబ్ల్యూ స్త్రీ విముక్తి జిల్లా నాయకురాలు రెడ్డి దుర్గాదేవి, పి డి యస్ యు విజృంభణ రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, రంగవల్లి నగర్ నాయకులు డాన్ శ్రీను, సత్తిబాబు, నూకరాజు, రంగవల్లి నగర్ ప్రజలు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం



**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 31..** జగ్గంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ క్యాంటీన్ విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి రమేష్ జనసేన నాయకులతో కలిసి పాల్గొని పేదలకు స్వయంగా అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను ఆదర్శంగా తీసుకుని డొక్కా సీతమ్మ క్యాంటీన్ పేరుతో గత రెండు సంవత్సరాలుగా నిరుపేదలకు భోజనం అందిస్తున్నానని తెలిపారు. పేదవారి ఆకలి తీర్చడంలో లభించే ఆనందం ఏ ఇతర పనిలో లేదని పేర్కొన్నారు. జనసేన నాయకులు మాట్లాడుతూ,పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో తుమ్మలపల్లి రమేష్ తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిరంతరం ఈ క్యాంటీన్ నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని కొనియాడారు.డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గానికి చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుపతి క్షేత్రంలో వైభవంగా మంగళ గౌరీ వ్రత పూజలు





**పెద్దాపురం, (మనసులో మాట) మార్చి 31;** పెద్దాపురం మండలం తొలి తిరుపతి క్షేత్రంలో మంగళవారం సామూహిక ఉచిత మంగళ గౌరీ కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రీ భూ సమేత శ్రీ శృంగార వల్లభ స్వామి దివ్య కళ్యాణ వేడుకల్లో భాగంగా ఈవో వడ్డీ శ్రీనివాసరావు, చైర్మన్ మొయిళ్ల సంధ్య ఆధ్వర్యంలో సహస్ర కుంకుమ పూజలు మంగళ గౌరీ వ్రత పూజలను అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణ ఆచార్యులు, రవి ఆచార్యులు ఘనంగా నిర్వహించారు. లోక కళ్యాణార్థం సౌభాగ్య వ్రత పూజలను, కుంకుమ పూజలను మహిళలతో నిర్వహించినట్లు అర్చక స్వాములు వివరించారు. సామూహిక కుంకుమ పూజల వల్ల అష్ట ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలు లభిస్తాయని వివరించారు. వందలాదిగా తరలివచ్చిన మహిళలకు ఆలయంలో ఉచితంగా పూజా సామాగ్రిని అందించినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. పూజల అనంతరం మహిళలకు భక్తులకు అన్న ప్రసాద సమర్పణ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కృష్ణమూర్తి, దేవాదాయ ప్రతినిధులు కృష్ణ, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



# బడుగువానిలంకలో అయ్యప్ప స్వామి ఆరాట్టు వేడుకలకు సర్వసిద్ధం

## -కేరళ తరహాలో భారీ ఏర్పాట్లు

**అమలాపురం (మనసులో మాట), మార్చి 31:** అయ్యప్ప స్వామికి కేరళలో నిర్వహించే ఆరాట్టు కార్యక్రమం మాదిరిగానే గోదావరి జిల్లాల్లో తొలి సారిగా అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం బడుగువానిలంక గోదావరి చెంతన నిర్వహించనున్నారు. ఆరాట్టు అంటే స్వామి వారి విగ్రహాన్ని నదిలో శుద్ధి చేసే మహిమానిత్వ కార్యక్రమం. అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్ళి పంబలో ఈ ఆరాట్టు కార్యక్రమం ఎంతో వైభవంగా నిర్వహిస్తారు. అదే తరహాలో బడుగువానిలంక చెంత నున్న గౌతమి నదిలో ఈ ఆరాట్టు నిర్వహించడానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. బుధవారం ఉదయం 6 గంటల నుంచి కడియంకు చెందిన తాడాల వీర వెంకటరావు గురుస్వామి ఆధ్వర్యంలో విస్సు మాల ధరించిన అయ్యప్ప స్వామి భక్త బృందం ఈ ఆరాట్టు నిర్వహిస్తారు. 108 కళాశాలతో గ్రామం నుండి ఊరేగింపుగా గోదావరి చెంతకు చేరుకుని ఈ కార్యక్రమాన్ని చేపడతారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో అయ్యప్ప స్వామి మండల దీక్షలు, జ్యోతి దర్శన దీక్షలు వంటివి మాత్రమే ఎక్కువగా అయ్యప్ప స్వాములు చేపడతారు. కానీ ఈ ఆరాట్టు నిర్వహించడానికి విస్సు మాలాధారణ 30 మంది భక్తులు చేపట్టారు. బడుగువానిలంక గ్రామానికి చెందిన పడాల వెంకటేశ్వరరావు గురుస్వామి పర్యవేక్షణలో లంక గ్రామాల చెందిన భక్తులు ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నారు. భక్తులు విరాళంగా ఇచ్చిన లక్షలాది రూపాయల వ్యయంతో భారీ ఏర్పాట్లు చేశారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం వేలాది మందికి అన్న సమారాధన నిర్వహిస్తారు. అలాగే బుధవారం రాత్రి అయ్యప్ప స్వామి ఉత్తరా నక్షత్ర జన్మదిన వేడుకలను కూడా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. ఇప్పటికే అయిదు సంవత్సరం నుంచి ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు. పాతూరు రామాలయం వద్ద అయ్యప్ప స్వామి వారికి పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలు, అనేక రకాల పండ్ల రసాలతో అభిషేకాలు జరుపుతారు. ఎంతో కన్నుల పండువగా జరిగే ఈ వేడుకలు తిలకించడానికి అధిక సంఖ్యలో భక్తులు తరలి రానున్నారు.

### ఏలేశ్వరం మండలంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

# పలు అభివృద్ధి పనులను ప్రారంభం



**ఏలేశ్వరం (మనసులో మాట) మార్చి 31..** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం లో పలు అభివృద్ధి కార్యక్రమాలను నియోజకవర్గ జనసేన సమన్వయకర్త మేడిశెట్టి బాబీతో కలిసి ప్రారంభించారు. ఏలేశ్వరం మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహ మూర్తి (బుజ్జి) ఆధ్వర్యంలో మండల పరిషత్ నిధులతో పెద్దనాపల్లి గ్రామంలో రూ.13 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ ప్రహరీ గోడను,అలాగే రూ.12 లక్షల వ్యయంతో నిర్మించిన స్మశాన వాటిక వద్ద భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. అలాగే యర్రవరం గ్రామంలోని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన టైల్స్ రోడ్డును ఆమె ప్రారంభించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఏలేశ్వరం మండలానికి వచ్చిన స్వచ్ఛ రథం,నాలుగు గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్ల ట్రక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రామరాజు వర్మ, సర్పంచ్ బుద్ధ సూర్య ప్రకాశ్, సుంకర సత్యనారాయణ, మండల టీ డి పి పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు,జనసేన నాయకులు పెంటకోట మోహన్, టీ డి పి సీనియర్ నాయకుడు అలమండ చలమయ్య, టీ డి పి యువ నాయకులు బొదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి, మాజీ ఏలేశ్వరం కోపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు పసల సూరిబాబు టీ డి పి నాయకులు ,బ్యాంక్ రాజు,బస్సా ప్రసాద్,మైరాల కనకారావు,అరక రాజు,అవసరాల సూర్య ప్రకాశ్,గంగిరెడ్ల మణికంఠ,జిగటాపు సూరిబాబు, పలివెల శ్రీనివాస్, సిరిపురం శివ,నూకతాటి ఈశ్వరుడు, పెంటకోట శ్రీధర్ పాల్గొన్నారు.

### అమృత్ 2.0 పథకం క్రింద

# రక్షిత మంచినీటి పథకం అమలుకి 391.2 కోట్లు

- ఏ. ఎల్. ఎల్. పథకం ద్వారా మరో 141.74 కోట్లు మంజూరు - స్థల పరిశీలన చేసిన అధికారులు
- ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ వెల్లడి



**కాకినాడ (మనసులో మాట) మార్చి 31..** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం నగర పంచాయతీ లోప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా సూచన మేరకు అమృత్ 2.0 నిధుల ద్వారా కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్, 3 మున్సిపాలిటీలు (పెద్దాపురం, సామర్లకోట, పిఠాపురం)లో పనులు చేపట్టబడనున్నారు. ఈ మేరకు పనులకు సంబంధించి, ప్రధాన నీటి వనరుగా ఉన్నా ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్ట్ ని ఎంపిక చేసి, కాకినాడ జిల్లాలోని సంబంధిత అర్బన్ లోకల్ బాడీస్ (యు.ఎల్. బి.ఎస్ ) అన్నింటికీ రక్షిత మంచినీటి సరఫరా కల్పించుటకు ప్రభుత్వం నుండి ప్రతిపాదనలు ఆమోదించబడినవని ఎమ్మెల్యే సత్య ప్రభ చెప్పరు. ఈ పనులు ప్రారంభించుటకు సిద్ధంగా ఉన్నాయని అదే విధంగా, ఏ ఎల్ ఎల్ బి నిధుల ద్వారా గొల్లప్రోలు, ఏలేశ్వరం నగర పంచాయతీలలో కూడా ఏలేరు రిజర్వాయర్‌ను ప్రధాన నీటి వనరుగా తీసుకొని, నీటిని శుద్ధి చేసి, రెండు నగర పంచాయతీల పరిధిలోని ప్రతి ఇంటికి కులాయి ద్వారా మంచినీటి సరఫరా చేయబడుతుందని ఆమె తెలిపారు. ఈ నేపథ్యంలో అమృత్ 2.0 పథకం, ఏ ఎల్ ఎల్ బి నిధుల ద్వారా కాకినాడ జిల్లాలోని కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కి 3 మున్సిపాలిటీలు అలాగే గొల్లప్రోలు, ఏలేశ్వరం నగర పంచాయతీలకు మంచినీటి సరఫరా ప్రాజెక్ట్ అమలు చేయుటకు స్థల పరిశీలన మంగళవారం నిర్వహించామని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్ట్ కి ఆనుకుని ఉన్న ప్రాంతాలను 13.00 మి. దయ ఇంటేక్ వెల్ , 32 ఎం. ఎల్. డి. వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణం చేపట్టుటకు ముందుగా స్థలం పరిశీలించుటకు సూపరింటెండింగ్ ఇంజనీర్ ఏ. రత్నాకర్ రెడ్డి (పబ్లిక్ హెల్త్), రాజమహేంద్రవరం, ఆర్.వి.ఎస్ శేషగిరి రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పబ్లిక్ హెల్త్), రాజమహేంద్రవరం, టీ.బ్రహ్మతేజ, జిల్లా పబ్లిక్ హెల్త్ ఇంజనీర్, కాకినాడ వారు మంగళవారం ఏలేశ్వరం విచ్చేశారు. అమృత్ 2.0 కాకినాడ జిల్లాలో ప్రాజెక్టు చేపట్టుటకు అంచనా విలువ 391.2 కోట్ల రూపాయలతో ఏ. ఎల్.ఎల్. పథకం క్రింద గొల్లప్రోలు, ఏలేశ్వరం నగర పంచాయతీలో ప్రాజెక్టు చేపట్టుటకు అంచనా విలువ 141.74 కోట్ల రూపాయలతో చప్పట్టనున్నాట్టు అధికారులు ఈ సందర్భంగా చెప్పారు.

# ఆర్ఎంసి సెక్యూరిటీ గార్డ్స్ కు జీతాలు తక్షణమే మంజూరు చేయాలి

- జి.జి.హెచ్. సెక్యూరిటీగార్డ్స్ దాడి పై విచారణ పూర్తిచేసి... తక్షణమే నిందితులను అరెస్టు చేయాలి
- ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ డిమాండ్



**కాకినాడ (మనసులో మాట( మార్చి,31..** ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్, సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం అధ్యక్షుడు కె.వి రామయ్య, ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో రంగరాయ వైద్య కళాశాలలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ కు జీతాలు మంజూరు చేయించాలని మంగళవారం ఉదయం ఆర్.ఎం.సి ప్రిన్సిపల్ కి వినతిపత్రం అందజేసారు. దీనికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో జి జి హెచ్ లో సెక్యూరిటీ గార్డ్స్ కు మార్చి 26వ తేది న జీతాలు మంజూరు చేశారని, రంగరాయ వైద్య కళాశాలలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ కి ఇప్పటివరకు జీతాలు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేసారు. సకాలంలో సెక్యూరిటీ గార్డ్స్ కి జీతాలు చెల్లించలేని కారణంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని, రోజురోజుకి పెరుగుతున్న నిత్యవసర రేట్లు , గ్యాస్ అధిక ధరలు, అద్దె ఇల్లు చెల్లింపులు, అప్పులు బాధలతో జీవితాలు భారమవు తున్నాయని ఆయన అన్నారు. ఒకేసారి జి.జి హెచ్, ఆర్.ఎం.సి లలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ కి జీతం ఒకేసారి పడేదని కానీ రంగరాయ వైద్య కళాశాల సెక్యూరిటీ గార్డ్స్ జీతాలు మంజూరు కాలేదని ఆర్.ఎం.సి ప్రిన్సిపాల్ చొరవ తీసుకుని కార్మికులకు జీతాలు మంజూరు చేసేలా సహకరించాలని ఆయన కోరారు. 138 జీవో ప్రకారం జీతాలు మంజూరు చేయించాలని, పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ సక్రమంగా అమలు చేయించాలని, క్యాజువల్ లీవ్స్, అమలు చేయించాలని ఆయన డిమాండ్ చేసారు.

ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో మార్చి 6 తేది న విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ లపై రౌడీలు భౌతిక దాడి చేశారని, సెక్యూరిటీ గార్డ్స్ స్పృహ కోల్పోతే తోటి గార్డ్స్ చికిత్స నిమిత్తం ప్రభుత్వ సామాన్య ఆస్పత్రిలో జాయినింగ్ చేశారని, రెండు రోజులు పాటు సెక్యూరిటీ గార్డ్స్ చికిత్స పొందారని, ఇప్పటికీ తీవ్రత ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఇలాంటి దాడులు పునవృత్తం కాకుండా ఆసుపత్రి సూపరిడెంట్ , జిల్లా కలెక్టర్ , ప్రజా ప్రతినిధులు స్పందించాలని, సెక్యూరిటీ గార్డ్స్ దాడిపై త్వరితన విచారణ పూర్తిచేసి తక్షణమే నిందితులను అరెస్టు చేయాలని తోకల ప్రసాద్ డిమాండ్ చేసారు. నిందితులను విధులకు నిలుపుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎన్.అనిల్ కుమార్, రంగరాయ మెడికల్ కాలేజ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వనమాడి కాట వేణి, కాటూరి రాజు, జానుబాబు, అబ్బులు తరంగరాయ వైద్య కళాశాల సెక్యూరిటీ గార్డ్స్ పి.ఆనందరావు, మల్లాడి లక్ష్మి, సిహెచ్ దేవి, ఏ కనక, వై గంగావతి తదితరులు పాల్గొన్నారు.

### గొల్లపల్లి చెల్లయ్య మెమోరియల్ నాటక కళాపరిషత్ తరపున ఉభయ రాష్ట్రాల నుంచి నాటిక పోటీలలో

# ప్రధమ బహుమతి అమ్మ చెక్కిన బొమ్మ

### ద్వితీయ స్థానంలో ఇంద్రప్రస్థ - తృతీయ స్థానంలో తరమిల్లి పోతుందోయి



**ఏలేశ్వరం (మనసులో మాట) మార్చి 31..** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లిలో శ్రీరామనవమి సందర్భంగా గొల్లపల్లి చెల్లయ్య మెమోరియల్ నాటక కళాపరిషత్ ఉభయ రాష్ట్రాల ఆహ్వానం మేరకు నాటికల పోటీలు మంగళవారం ఘనంగా ముగిసాయి.

సీతారాముల 103 వ కళ్యాణ మహోత్సవాలు సందర్భముగా ఏలేశ్వరం మండల పరిషత్, గొల్లపల్లి చెల్లయ్య మెమోరియల్ నాటక కళాపరిషత్తు అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహ మూర్తి (బుజ్జి) ఆధ్వర్యంలో చేపట్టిన ఉభయ రాష్ట్రాల ఆహ్వాన నాటికల పోటీలు నాలుగు రోజులపాటు కొనసాగాయి. మొత్తం నాలుగు రోజులలలో తొమ్మిది నాటికల ప్రదర్శన చేపట్టారు. ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానంలో విజేతలను ఎంపిక చేశారు. ఇంద్రప్రస్థం, అ సత్యం, ఆచమనం, అమ్మచెక్కిన బొమ్మ, తరమెల్లిపోతునదో, అందరూ మంచివారేగానీ, మాతృత్వం, ఉరి, కన్నీటికి విలువెంత, నాటికలు ప్రదర్శన చేపట్టారు. ప్రథమ స్థానంలో. గోవాడ క్రియేషన్స్ హైదారాబాద్ వారి అమ్మ చెక్కిన బొమ్మ, ద్వితీయ స్థానంలో అభినయ ఆర్ట్స్ గుంటూరు వారి ఇంద్రప్రస్థ, తృతీయ స్థానంలో. కరణం సురేష్ మెమోరియల్ గుంటూరు వారి తరమెల్లి పోతునదో, లు నిలిచాయి. విజేతలకు మెమోటోలు తో పాటు నగదు బహుమతులుగా అందజేసారు. న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన బుర్రా పద్మభనాభం, రామ సత్యనారాయణ, శ్రీనివాస్ లను అద్యక్షులు గొల్లపల్లి బుజ్జి శాలువాతో సత్కరించి మెమొంటోలు అందజేసారు. నాటక పోటీలలో పాల్గొన్న ప్రతి కళాకారుడిని శాలువాతో సత్కరించారు. మహిళలకు చీరలు బహుమతులుగా అందజేశారు, నాటికలు పోటీలను నాలుగు రోజులపాటు వీక్షించిన వీక్షకులుకు లక్కీ డ్రా నిర్వహించారు, మహిళలలో ఇద్దరికీ పురుషుల్లో ఇద్దరికీ లక్కీ డ్రా ద్వారా బహుమతులు అందజేశారు. ఈ సందర్భముగా గొల్లపల్లి నరసింహ మూర్తి (బుజ్జి) మాట్లాడుతూ, గొల్లపల్లి చెల్లయ్య మెమోరియల్ నాటక కళాపరిషత్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు,కళ పరిషత్ సభ్యులను ఈ సందర్భంగా అయన అభినందించారు. బుల్లి తెర, వెండి తెరకు పరిమితమవుతున్న ఈ రోజుల్లో ఇలాంటి కళాపరిషత్తు నాటికలను విజయవంతం చేసిన ప్రజాని కాన్ని ఆయన అభినందనలు తెలిపారు. పల్లెటూరు లాల్లో ఇంకా ఆ సంస్కృతి సంప్రదాయాలు, కళలను కళాకారులను ప్రోత్సహించాలానే ఉద్దేశ్యంతో ఈ కళా పరిషత్ ని ఏర్పాటు చేశామని గొల్లపల్లి చెప్పారు. కళాకారులను ప్రోత్సహించే దశగా ఈ కళాపరిషత్తు ని ప్రారంభించామని ఆయన తెలిపారు. దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రౌతులపూడి ఎంపీపీ గంటిమల్ల రాజలక్ష్మి, టిడిపి సీనియర్ నాయకులు పర్వత సురేష్, గొంతున సురేష్, ఈగల దేవుడు, ఇదన ఏసుబాబు, బాబ్జి, రాపేటి రాజుబాబు,శెట్టి చిన్న కోరుకొండ నూకరాజు తదితరులు పాల్గొన్నారు.



### కాకినాడ జిల్లా పోలీసు విభాగంలో ఇద్దరు ఏ ఎస్సైలు, ఒక హెడ్ కానిస్టేబుల్

# పదవీ విరమణ

### ఘనంగా సత్కరించి వారి సేవలు కొనియాడిన జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్

**కాకినాడ (మనసులో మాట) మార్చి 31..** మంగళవారం నాడు పదవీ విరమణ పొందిన అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ జి. సహదేవుడు (ఏ ఎస్ ఐ 2623) (ప్రస్తుతం స్పెషల్ బ్రాంచ్ కాకినాడ నందు పని చేస్తున్నారు) అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఎమ్. సత్తిబాబు (అసిస్టెంట్ ఎస్ యి గా 2426) ప్రస్తుతం ( పెద్దాపురం నందు ఏఎస్సై గా పని చేస్తున్నారు)పనిచేస్తూ న్నా హెడ్ కానిస్టేబుల్ బి. సాయి (హెడ్ కానిస్టేబుల్ - 771) ప్రస్తుతం ట్రాఫిక్- 2 కాకినాడ నందు హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తున్నారు. దంపతులను కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, తమ కార్యాలయంలో పూలమాలలు వేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కాకినాడ జిల్లా ఎస్. పి బిందు మాధవ్ మాట్లాడుతూ మార్చి 31 తేది మంగళవారం ఉద్యోగ విరమణ పొందిన వీరంతా, వారి సర్వీస్ లో పోలీస్ శాఖకు ఎనలేని సేవలను అందించి, ఆరోగ్యంగా పదవీ విరమణ పొందడం ఆనందదాయకమని ఎస్పీ కొనియాడారు. పదవీ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎం.వి.వి. సత్యనారాయణ, వెల్ఫేర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ కె. వెంకటరావు, కాకినాడ జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి. సత్యమూర్తి, పోలీస్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కోమలి దుర్గాదేవి పదవీ విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కే.జీ.ఆర్.ఎల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ఎఫ్ఎస్ఎస్ఏఐ అవగాహన



**భీమవరం, (మనసులో మాట) మార్చి 31:** కే.జీ.ఆర్.ఎల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో విద్యార్థుల కోసం ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ అఫ్ ఇండియా (ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ) పై అవగాహన మరియు మోటివేషన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థుల్లో ఆహార భద్రతపై అవగాహన పెంపొందించడం మరియు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించడం. ఈ కార్యక్రమంలో జిల్లా ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ అధికారి విద్యార్థులకు ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ యొక్క విధులు, ఆహార నాణ్యత ప్రమాణాలు, లైసెన్సింగ్ విధానం మరియు ఫుడ్ సేఫ్టీ నియమాల గురించి వివరించారు. ఆహార పదార్థాల లేబుల్స్‌ను ఎలా చదవాలి, నకిలీ మరియు నాణ్యతలేని ఆహారాన్ని ఎలా గుర్తించాలి అనే అంశాలపై కూడా అవగాహన కల్పించారు. విద్యార్థులు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అలవరచుకోవాలని, శుభ్రమైన మరియు సురక్షితమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అలాగే ఫుడ్ సేఫ్టీ రంగంలో ఉన్న ఉద్యోగావకాశాల గురించి కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డా. కవల నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డా.డి.రాఘవ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, నిపుణులతో పరస్పర చర్చలు జరిపి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.

# విద్యార్థులలోని నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి

### యర్రవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ల్యాబ్ ప్రారంభించిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా...



**ఏలేశ్వరం, (మనసులో మాట) మార్చి 31:** ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామం లో ఉన్నా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ( జడ్పీహెచ్ఎస్ ) లో సమగ్ర శిక్షా అభియాన్ నిధులైన 4 లక్షల 50 వేల రూపాయల వ్యయం తో నిర్మించిన సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మాథమాటిక్స్ (ఎస్ టీ ఈ ఎం) ల్యాబ్ ను ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ ల్యాబ్ అంతా తిరిగి వారు ప్రదర్శించిన వాటి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థను, విద్యార్థులలోని నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేస్తుందని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమం లో స్థానిక ఎన్ డి ఏ కూటమి శ్రేణులు, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## రైల్వే రిక్రూట్ మెంట్ గ్రూప్ డి 2026 పరీక్షలకు ఉచిత శిక్షణ ధరఖాస్తు గడువు ఏప్రిల్ నెల 8వ తేదీ వరకు పొడిగింపు

**ఏలూరు,మార్చి,31(మనసులో మాట)..** రైల్వే రిక్రూట్మెంట్ గ్రూప్-డి 2026 పరీక్షలకు అర్హులైన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన బి.సి., ఎస్.సి., మరియు ఎస్.టి . కులమునకు చెందిన అభ్యర్థుల నుండి ధరఖాస్తులు స్వీకరణ గడువు తేదీని ఏప్రిల్ 8వ తేదీ వరకు పొడిగించినట్లు బి.సి. స్టడీ సర్కిల్, ఏలూరు సంచాలకులు ఆర్. నాగరాణి మంగళవారం తెలిపారు. 100 మంది అభ్యర్థులకు 2 నెలల పాటు ఉచిత శిక్షణతో పాటు స్టయిపెండ్ మరియు స్టడీ మెటీరియల్ ఏర్పాటు చేయునున్నట్లు తెలిపారు. రైల్వే రిక్రూట్మెంట్ గ్రూప్-డి 2026 కి అప్లై చేసిన అభ్యర్థులు మాత్రమే ఈ ఉచిత శిక్షణకు అర్హులని, 10వ తరగతిలో వచ్చిన మార్కుల మెరిట్ ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఎంపిక కాబడిన అభ్యర్థులకు ఏప్రిల్ నెలలో ఈ ఉచిత శిక్షణ తరగతులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు 10వ తరగతి మార్కులిస్టులు, కుల ధృవీకరణపత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము (రీసెంట్ గా జారీ చేయబడిన) ( తల్లి దండ్రుల వార్షిక ఆదాయము రూ. 1,00,000/-లోపు మాత్రమే) ఆధార్ మరియు బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ , రైల్వే రిక్రూట్మెంట్ గ్రూప్-డి కి అప్లై చేసిన ఆన్లైన్ జిరాక్స్, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, జతపరచి అభ్యర్థులు వెన్నవల్లివారి పేట లోని బి.సి. స్టడీ సర్కిల్, ఏలూరు కార్యాలయానికి ధరఖాస్తు చేసుకోవలసి ఉంటుందని, ఇతర వివరములకు బి.సి. స్టడీ సర్కిల్, ఎ/శీ డా.బి.ఆర్.అంబేద్కర్ మున్సిపల్ కార్పొరేషన్ ఇంగ్లిష్ మీడియం యుపి స్కూల్, వెన్నవల్లివారి పేట, ఏలూరు నందు గాని లేదా ఫోన్: 8686180018, 9030211920 ద్వారా సంప్రదించవచ్చు అన్నారు.

## గొడ్డటిపాలెంలో రోడ్డు పనులు ప్రారంభం



**కాకినాడ (మనసులో మాట) మార్చి 31..** కాకినాడ రూరల్ మండల కేంద్రం అయిన కరప లో రాష్ట్ర ప్రభుత్వ నిధులతో గొడ్డటి పాలెం నుండి అరట్లకట్ట వరకు 87 లక్షలరూపాయల వ్యయం తో నిర్మించే ఆర్ అండ్ బి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ అనూష ఆంజనేయులు మంగళవారం ప్రారంభించారు.అలానే గొడ్డటిపాలెం నందు 41 లక్షల విలువ గల సి. సి రోడ్లకి తీర్మానాలు చేసి అవి అన్నియు మంజూరు చేయించి పనులు పూర్తి చేసినకాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ కి సర్పంచ్ గోన అనూష ఆంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రముఖ చిత్రకారుడు ఆకొండి అంజికి ఘన సత్కారం



**అమలాపురం(మనసులో మాట) మార్చి 31:** కాట్రేనికోన గ్రామ నివాసి, ప్రముఖ చిత్రకారుడు ఆకొండి కృష్ణమూర్తి కుమారులైన ఆకొండి అంజి కి ఉగాది పర్వదినం సందర్భంగా, ఆయన అద్భుతమైన చిత్రకళా నైపుణ్యానికి గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ప్రతిష్టాత్మక "ఉగాది పురస్కారం" ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకున్న నేపథ్యంలో మంగళవారం అంజిని అమలాపురం వాసులు ఘనంగా సత్కరించారు. ఈ శుభ సందర్భంలో అంజి ని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియచేస్తూ ఆయన ప్రతిభను శ్లాఘిస్తూ మరిన్ని అద్భుత కళాఖండాలు జాలువారాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆకెళ్ళ వెంకటనారాయణమూర్తి (డైరెక్టర్, రాష్ట్రబ్రాహ్మణ కార్పొరేషన్) రాణి శ్రీనివాస్ (తెలుగుదేశం పార్లమెంటరీ అధికార ప్రతినిధి) గొర్తి పవన్ (చైర్మన్, మంత్రి ప్రగడ సత్రం)ఈవని విశ్వేశ్వర శర్మ (సెక్రటరీ, అమలాపురం అజాద్ ఫౌండేషన్) రేమళ్ళ శ్రీనివాస్, బులుసు శ్రీనివాస్, జిల్లెల్ల గోపాల్, విటాల కన్నబాబు, ఈవని రవికుమార్ బ్రాహ్మణ పెద్దలు పురప్రముఖులు పాల్గొన్నారు.

## కాకినాడ సన్ రైజ్ ఆసుపత్రి లో అనస్థీషియా టెక్నాలజిస్ట్స్ దినోత్సవం



**కాకినాడ (మనసులో మాట) మార్చి 31..** స్థానిక సన్ రైజ్ ఆసుపత్రి లో అనస్థీషియా టెక్నాలజిస్ట్స్ దినోత్సవం సందర్భంగా ఆర్థోపెడిక్ సర్జన్ డా. బొండా సూర్యరావు దంత వైద్య శస్త్రచికిత్స వైద్య నిపుణులు డా. అడ్డాల సత్యనారాయణ అత్యవసర చికిత్స వైద్య నిపుణులు డా. గోకవరపుస్వామి ఆధ్వర్యంలో అనస్థీషియా టెక్నిషియన్స్ సురేష్ లావణ్య లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డా. బొండ సూర్య రావు మాట్లాడుతూ ఆపరేషన్ థియేటర్లలో రోగుల భద్రత మరియు శస్త్రచికిత్సల విజయవంతంలో అనస్థీషియా టెక్నాలజిస్టులు కీలక పాత్ర పోషిస్తారని, వారి సేవలను గుర్తించి, గౌరవించడానికి ఈ రోజును జరుపు కుంటున్నామని అన్నారు, అనస్థీషియా టెక్నాలజిస్టులు అనస్థీషియాలజిస్టులకు (వైద్యులకు) సహాయకులుగా ఉంటూ అనస్థీషియా పరికరాల నిర్వహణ రోగుల,పర్యవేక్షణలో తోడ్పడటం, శస్త్రచికిత్సకు ముందు అనస్థీషియా యంత్రాలను సిద్ధం చేయడం. రోగి యొక్క ప్రాణవాయువు , రక్తపోటు, గుండె పనితీరును నిరంతరం పర్యవేక్షించడం వంటి సహాయం అందిస్తారని తెలిపారు. డా. అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ శస్త్రచికిత్స సమయంలో రోగికి నొప్పి తెలియకుండా చూస్తూ, ప్రాణాలను కాపాడటంలో నిరంతరం శ్రమించే అనస్థీషియా టెక్నాలజిస్టులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలని, మేము చేసే శస్త్రచికిత్సలలో అనస్థీషియా టెక్నాలజిస్టులు, శస్త్రచికిత్సల విజయం వెనుక ఉన్న అదృశ్య శక్తులు అని కొనియాడారు. అనంతరం అత్యవసర చికిత్సా వైద్య నిపుణులు డా గోకవరపుస్వామి ఆధ్వర్యంలో రోగుల భద్రతపై అవగాహన మరియు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సన్ రైజ్ ఆసుపత్రి సిబ్బంది,క్రాంతి ,రేబాక, పవన్ ,భ్రమరాంబ మంజు, మాధవి, రాయుడు కృప, ఝాన్సీ,సురేష్ కొల్లి పాల్గొన్నారు.

## రాజాట్యాంక్ పార్కు సమస్యల పరిష్కారానికి చర్యలు

**- కాకినాడ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ**



**కాకినాడ (మనసులో మాట) మార్చి 31..** కాకినాడ నగరం లోని రాజాట్యాంక్ ఆవరణలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. మంగళవారం ఉదయం రాజాట్యాంక్ పరిసరాల్లోని వివేకానంద పార్కును కమిషనర్ సందర్శించారు. ఈ సందర్భంగా పార్కులోని టాయిలెట్లు, ఓపెన్ జిమ్ పరికరాలను పరిశీలించారు. వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు గ్రంధి బాబ్జితో పాటు స్థానికులు పార్కులో నెలకొని ఉన్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.

ప్రధానంగా పార్కులో సరైన వాకింగ్ ట్రాక్ లేకపోవడం, శానిటేషన్ సక్రమంగా లేకపోవడం వంటి అంశాలను ప్రస్తావించారు. దీనిపై స్పందించిన కమిషనర్ మాట్లాడుతూ, వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి ఇప్పటికే రెండు దఫాలుగా టెండర్లు పిలిచినప్పటికీ ఎవరూ ముందుకు రాకపోవడంతో మళ్లీ టెండర్ రీకాల్ చేసినట్లు తెలిపారు.అలాగే పార్కులో ఉన్న ఇతర సమస్యలను కూడా దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

అనంతరం కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ సమీపం లోని అన్న క్యాంటీన్‌ను సందర్శించి అక్కడ అల్పాహారం తీసుకుంటున్న ప్రజలను పలకరించారు. అక్కడ అందిస్తున్న ఆహారం నాణ్యతపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఐ.ఎఫ్.టీ.యూ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జనరల్ కౌన్సిల్ సభలో...**

## నూతన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని...

**- ఇరాన్‌పై ఇజ్రాయెల్అమెరికా అధర్మ యుద్ధాన్ని తక్షణమే ఆపాలని...**

**- సీపీఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పి. టాన్యా పిలుపు...**




**కాకినాడ (మనసులో మాట) మార్చి 31..** కాకినాడ గాంధీ భవన్‌లో ఐ.ఎఫ్.టీ.యూ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జనరల్ కౌన్సిల్ సభ మంగళవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఐ.ఎఫ్.టీ.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు ఎర్రజెండా ఎగురవేసి ప్రారంభించారు. ఆయనే సభకు అధ్యక్షత వహించారు. ప్రారంభోపన్యాసాన్ని సీపీఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పి. టాన్యా చేశారు.

ఈ సభలో ఐ.ఎఫ్.టీ.యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. రామకృష్ణ, పీ.వై.ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. చిట్టిబాబు, ఐ.ఎఫ్.టీ.యూ జిల్లా ఉపాధ్యక్షుడు కూలీ సూరిబాబు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు వి. భీమశంకరం, పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ, పి.ఓ.డబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు వి. శాంతి, ఐ.ఎఫ్.టీ.యూ జిల్లా నాయకుడు చింతా రాజా రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు. పి. టాన్యా మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా యుద్ధ వాతావరణం తీవ్రమవుతోందని, ఇరాన్‌పై ఇజ్రాయెల్అమెరికా సామ్రాజ్యవాద దాడులు ప్రపంచాన్ని సంక్షోభంలోకి నెట్టుతున్నాయని అన్నారు. ఈ యుద్ధాల కారణంగా గ్యాస్, పెట్రోల్, చమురు ధరలు భారీగా పెరిగి ప్రజల జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. ఇరాన్‌లో విద్యార్థులు, పౌర సమాజంపై బాంబులు, డ్రోన్లు, రాకెట్లతో దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. ఈ సామ్రాజ్యవాద దాడులను ప్రజలు గట్టిగా వ్యతిరేకించాలని, యుద్ధాన్ని తక్షణమే ఆపాలని పిలుపు నిచ్చారు. అలాగే దేశంలో కేంద్ర ప్రభుత్వం నేషనల్ మానిటైజేషన్ పైపులైన్ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పగిస్తోందని, ఇది దేశ ఆర్థిక స్వావలంబనకు ముప్పని అన్నారు. నూతన లేబర్ కోడ్‌ల ద్వారా పని గంటలను 8 గంటల నుండి 10 గంటలకు పెంచడం, కార్మిక హక్కులను దెబ్బతీసే చర్యలని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు వంటి ప్రజా ఆస్తులను కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయత్నాలను ఖండించారు. ఎం. రామకృష్ణ మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో జరుగుతున్న దోపిడీ, ప్రకృతి వనరుల విధ్వంసం పరాకాష్టకు చేరిందన్నారు. జిల్లాలో అనేక పరిశ్రమల్లో కార్మికులు, ముఖ్యంగా మహిళలు తక్కువ వేతనాలతో ఎక్కువ గంటలు పనిచేస్తున్నారని తెలిపారు. మహిళా సాధికారత పేరుతో ప్రభుత్వాలు ప్రచారం చేస్తున్నప్పటికీ, వాస్తవంలో మహిళా కార్మికుల పరిస్థితి దారుణంగా ఉందని విమర్శించారు. కార్మిక వర్గ సమస్యలపై ఐక్యంగా పోరాడాలని, నూతన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, సామ్రాజ్యవాద యుద్ధాలకు వ్యతిరేకంగా ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఐ. ఎఫ్. టీ. యూ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్యదర్శి నివేదిక ప్రవేశ పెట్టారు. అనేక విజయాలు సాధించిన విషయాలు పై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉండ్రు కార్తీక్, ఎస్. కె. భాషా, చిన్న బాబు, వినయ్, ధన లక్ష్మి, చల్లా శ్రీను, నల్లా శ్రీను , నందూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



**బట్టు పండు కుటుంబానికి జనసేన పార్టీ**

## 5 లక్షల ప్రమాద బీమా చెక్కు అందచేత

**అమలాపురం( మనసులోమాట) మార్చి 31 :** జనసేన పార్టీ అమలాపురం నియోజకవర్గ నిస్వార్థ జనసైనికుడు, రాష్ట్ర చేనేత వికాస విభాగం దివంగత ప్రధాన కార్యదర్శి బట్టు నాగ పుల్లేశ్వర రావు (పండు) కుటుంబానికి జనసేన పార్టీ భరోసాగా నిలిచింది. పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మక నిర్ణయంతో ఏర్పాటు చేసిన ప్రమాద బీమా 5 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును ప్రభుత్వ విప్ మరియు శాసన మండలి సభ్యులు పిడుగు హరిప్రసాద్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కే కే చేతుల మీదుగా వారి కుటుంబానికి అందచేయడం జరిగింది. గత ఏడాది బట్టు పండు రోడ్డు ప్రమాదంలో మరణించిన సంగతి తెలిసిందే. "బట్టు పండు" పార్టీకి అందించిన సేవలను గుర్తు చేసుకుని, వారి కుటుంబాన్ని ఆప్యాయంగా పలకరించి, వారికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హ్యాండీ క్రాఫ్ట్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆర్డీఎస్ ప్రసాద్, సీనియర్ నాయకులు, సాధక్ లింగోలు పండు పాల్గొన్నారు.

## ఎయిమ్ కిడ్జ్ స్కూల్ వార్షికోత్సవ, సైన్స్ పెయిర్ వేడుకలు




**కాకినాడ (మనసులో మాట) మార్చి 31..** కాకినాడ రూరల్ కరప మండలం వేళంగి గ్రామంలో ఉన్న ప్రముఖ సామాజిక వేత్త, స్కూల్ కరెస్పాండెంట్ డా.గాడ్విన్ స్థాపించిన ఎయిమ్ కిడ్జ్ స్కూల్ వార్షికోత్సవ సైన్స్ పెయిర్ వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఎ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం ముఖ్య అతిధిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా రాజశేఖరం మాట్లాడుతూ రూరల్ ప్రాంతంలో విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నటువంటి డాక్టర్ గాడ్విన్ యొక్క అంకితభావాన్ని ప్రశంసించారు, ఈ సంవత్సరం ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ లో విజయం సాధించన పిల్లి ఆదిత్య, ముడుగు కుశాల్ అనే ఇద్దరు ఎయిమ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభను అభినందించి వారికి షీల్డ్స్ అందజేశారు, విద్యార్థుల సైన్స్ పెయిర్ లో చేసిన ప్రయోగాలు, ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు చుండ్రు వెంకన్న రాయ చౌదరి, బొండా ట్రస్ట్ అధినేత డాక్టర్ బోండా వెంకన్న రావు, వేళంగి పి.హెచ్.సి సూపర్వైజర్ డాక్టర్ అనూష, డాక్టర్ రమణ, కరప మండల పాస్టర్స్ యునైటెడ్ ఫెలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ మేడపాటి రాజకుమార్, వేళంగి గ్రామ టిడిపి సీనియర్ నాయకులు వెలుగుల లచ్చ రావు, మేడిశెట్టి పట్టాభి, ప్రధానోపాధ్యాయురాలు పి. నాగమణి, ఎమ్మార్పియస్ రూరల్ ఇంచార్జి పలివెల రమేష్ బాబు ఎయిమ్ కిడ్జ్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సత్తెమ్మ జాతరకు ముమ్మర ఏర్పాట్లు



**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 31..** జగ్గంపేట మండలం వెంగాయమ్మపురం గ్రామంలో సత్తెమ్మ జాతరకు ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి.3వ వార్షికోత్సవ సందర్భంగా జరగనున్న జాతరను ఘనంగా నిర్వహిస్తామని గ్రామ పెద్దలు తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా కోనా బాబ్జి సహాయంతో ఈ సత్తెమ్మగుడి వెంగయమ్మాపురం గ్రామంలో నిర్మించడం జరిగిందని, అప్పటినుంచి ఇప్పటివరకు కూడా అమ్మవారి జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని,అదేవిధంగా ఈ సంవత్సరం కూడా గ్రామ పెద్దల సహకారంతో కోనా బాబ్జి ఆధ్వర్యంలో ఏప్రిల్ 4వ తేదీన అమ్మవారి జాతర మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని,ఈ జాతర మహోత్సవంలో గరగల ప్రదర్శన, కోలాటం, అమ్మవారి పూజా, కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మరసటి రోజు ఆదివారం 5వ తారీకున భారీ ఎత్తున అమ్మవారి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులందరూ విచ్చేసి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా వారు తెలియజేశారు. కోరికలు తీర్చే అమ్మగా గ్రామాన్ని కాపాడుతూ గ్రామ ప్రజలకు ఎటువంటి హాని కలగకుండా, గ్రామాన్ని సంరక్షిస్తూ మహిమ గల తల్లిగా సత్తెమ్మ ప్రసిద్ధి చెందారని,భక్తులు సత్తెమ్మ ను దర్శించుకుని కోర్కెలు నెరవేరాలని ముడుపులు కట్టడం జరుగుతుందని మా గ్రామ దేవత మహోత్సవాలు మా గ్రామ ప్రజలందరం జరపడం ఆనందకరమని తెలియజేశారు.కార్యక్రమంలో కోనా బాబ్జి, దశరథ బాబ్జి, అప్పని వీరబాబు, కోన శ్రీను, కోన చిన్న బాబు, చిరకని సుబ్బారావు, అప్పాని ఎనిమియా, గిసాల సత్తిబాబు, గసాల వీరబాబు, మరిచే శీను, తదితరులు పాల్గొన్నారు.



## రాజోలు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ యేపుగంటిని సన్మానించిన జనసేన నాయకులు



**రాజోలు మార్చి 31 మనసులోమాట:** రాజోలు నియోజకవర్గం జనసేన పార్టీ లీగల్ సెల్ కన్వీనర్, న్యాయవాది యేపుగంటి ఏడుకొండలను జనసేన కూటమి నాయకులు మంగళవారం ఘనంగా సత్కరించారు. రాజోలు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా రాజోలు జనసేన, కూటమి నాయకులు ఆయనకు అభినందనలు తెలిపి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఎంపీటీసీ సభ్యురాలు దార్ల కుమారలక్ష్మి , షేక్ ఇస్మాయిల్, బొమ్మిడి ఉమామహేశ్వర రావు, విప్పర్తి సాయి బాబు , జనసేన వీర మహిళ బలబద్రపు నీరజ, బారం రాజా, మొల్ల సర్దార్, గన్నెపూడి సత్యనారాయణ, న్యాయవాదులు వడ్డి ప్రభాకర్ రావు, చింతా ప్రసాదరావు, కూటమి నాయకులు, జన సేన వీర మహిళలు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## ఓటర్ జాబితా కార్యక్రమాన్ని చూరగ్గా చేయాలి...

**- జిల్లా రెవెన్యూ అధికారి తిప్పే నాయక్**

**కాకినాడ (మనసులో మాట) మార్చి 31..** జిల్లాలో నేటి వరకు 16,49,181 మంది ఓటర్లుగా నమోదు అయ్యారని డీఆర్వో తిప్పే నాయక్ తెలిపారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం జిల్లా రెవెన్యూ అధికారి డా.టి.తిప్పేనాయక్ అధ్యక్షతన జరిగింది. ఎన్నికల కమీషన్ సూచనల మేరకు జిల్లాలో చేపడుతున్న ఓటరు జాబితా కార్యక్రమాలు, పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్, కొత్త పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదన, ఫారం-6, 7, 8 పరిష్కారం, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-సర్) వంటి అంశాలను వివరించారు. ఈ కార్యక్రమాలు జిల్లాల్లో సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారాన్ని అందించాలని ఈ సందర్భంగా డీఆర్వో తిప్పే నాయక్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 07 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 1640 పోలింగ్ కేంద్రాల్లో నేటి వరకు 16,49,181 మంది ఓటర్లుగా నమోదైయ్యారన్నారు. ఓటర్ల జాబితాలోని పేర్ల చేర్పులు, మార్పులు, తొలగింపు, కొత్తగా ఓటు నమోదు వంటి అంశాలపై 2026 జనవరి 01 నుంచి మార్చి 30వ తేదీ వరకు ఫారం -6, 7, 8 లకు సంబంధించి 1219 క్లైములు వచ్చాయన్నారు. వీటన్నింటినీ నిర్దిష్ట గడువులోపు పరిష్కారించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఓటర్ల సౌలభ్యాన్ని పరిగణలోకి తీసుకుని పునర్వ్యవస్థీకరణ, కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదించడం జరుగుతుందన్నారు. పోలింగ్ నిర్వహణకు అనువుగాలేని కేంద్రాలను అనువైన మరో భవనంలోకి మార్పుకు ప్రతిపాదిస్తామన్నారు. జిల్లాలో ప్రస్తుతం 1640 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని హేతుబద్ధీకరణ ప్రకారం జిల్లాలో అదనంగా మరో 185 కొత్త పోలింగ్ కేంద్రాలు రానున్నాయని డీఆర్వో తెలిపారు.ప్రతి పోలింగ్ బూత్ లోను ఓటర్ల సంఖ్య గరిష్టంగా 1150గా తీసుకుని కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదించినట్లు ఆయన వివరించారు. జిల్లాల్లో త్వరలో స్పెషల్ ఇంటెన్సీ రివిజన్, సర్ ప్రక్రియ ప్రారంభం కానున్నదని ఈ ప్రక్రియ జిల్లాలో పారదర్శకంగా జరిగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలని ఆయన కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పార్టీలకు సంబంధించిన బూత్ లెవెల్ ఏజెంట్లను తప్పనిసరిగా నియమించు కోవాలన్నారు. ఇందుకు బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకానికి ఎన్నికల కమీషన్ నిర్ధేశించిన బిఎల్ఏ-2 ఫారమ్ లో వివరాల తెలియజేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు గదుల సాయిబాబా (టిడిపి), రావూరి వెంకటేశ్వరరావు (వైఎస్ఆర్ సీపీ), అడబాల సత్యన్నారాయణ (జనసేన); చోడిశెట్టి రమేష్ బాబు(భాజపా), సబ్బారపు అప్పారావు (బిఎస్పి); పోలిశెట్టి శ్రీనివాసు (ఐ.ఎన్.సీ); కరణం ప్రసాద రావు (సీపీఎం); కె.కృష్ణమోహన్(ఆప్), కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్ రావు, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం.జగన్నాధం, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులను కట్టు బానిసలను చేసే లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు**




**తణుకు (మనసులో మాట)మార్చి 31..** కార్మికులు దశాబ్దాల పోరాటంతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలు రద్దు చేసి.. కార్మికులను కట్టుబానిసలను చేస్తూ నరేంద్రమోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు డిమాండ్ చేశారు.ఏప్రిల్ 1 నుంచి లేబర్ కోడ్స్ అమలు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆఫ్ శ్రీ అక్కమాంబ టెక్స్ టైల్స్,ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో తణుకు అక్కమాంబ టెక్స్ టైల్స్ ఫ్యాక్టరీ వద్ద కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన,ధర్నా నిర్వహించారు. ఈ కొత్త కోడ్‌లు కార్మికుల ప్రయోజనాల కంటే పారిశ్రామికవేత్తల లాభాలకే ప్రాధాన్యతనిస్తున్నాయని, దీనివల్ల పని గంటల పెంపు, ఉద్యోగ భద్రత లేకపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయని భీమారావు పేర్కొన్నారు. కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేసే హక్కును కూడా ఈ చట్టాలు నిర్వీర్యం చేస్తున్నాయని మండిపడ్డారు.కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత మరియు కనీస వేతనం అమలు చేయాలని, పారిశ్రామిక రంగంలో కార్మికుల శ్రమ దోపిడీని అరికట్టాలని "కార్మికుల హక్కులను తాకట్టు పెట్టే ఏ చట్టాన్ని అయినా మేము ప్రాణాలకు తెగించి అడ్డుకుంటాం. కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడకుంటే మరిన్ని పోరాటాలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఏఐటీయూసీ జిల్లా కమిటీ సభ్యుడు బొద్దాని నాగరాజు,స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆఫ్ శ్రీఅక్కమాంబ టెక్స్ టైల్స్ కార్యదర్శి చిక్కాల దుర్గాప్రసాద్, ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి ఫణీంద్ర, అయిశెట్టి కిషోర్, పితాని దుర్గారావు, వి. బాలకృష్ణ, గంగాధర్, పి. సత్యనారాయణ, నూనె రాధాకృష్ణ,తదితరులు నిరసన ప్రదర్శనకు నాయకత్వం వహించారు.

# రాష్ట్ర గవర్నర్ కాకినాడ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలి

**- కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్**





**కాకినాడ (మనసులో మాట) మార్చి 31..** రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఏప్రియల్ 2వ తేదీన కాకినాడలో జరిపే పర్యటనకు అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మద్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హాలులో ఆయన వివిధ శాఖల జిల్లా అధికారులతో సమన్వ సమావేశం నిర్వహించి రాష్ట్ర గవర్నర్ కాకినాడ జిల్లా పర్యటన సందర్భంగా చేపట్ట వలసిన ఏర్పాట్లపై ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ జెఎన్టీయూ కాకినాడ 12వ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఏప్రియల్ 2వ తేదీన కాకినాడ రానున్నారని తెలియజేశారు. గవర్నర్ 2వ తేదీ ఉదయం 10-45 గంటలకు హెలికాప్టరులో విజయవాడ నుండి కాకినాడ పోలీస్ పెరేడ్ గ్రౌండ్సు కు చేరుకుని, అచటి నుండి 11 గంటలకు జెఎన్టీయూ అలుమినీ హాలు చేరుకుంటారని, తదుపరి 11 గంటల నుండి మద్యాహ్నం 12-20 గంటల వరకూ జెఎన్టీయూ-కాకినాడ 12వ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం 12-30 గంటలకు హెలికాప్టరులో బయలు దేరి పోలవరం ప్రోజెక్ట్ సందర్శనకు వెళతారన్నారు. రాష్ట్ర గవర్నర్ పర్యటన నిమిత్తం పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో హెలిపాడ్ ను సిద్ధం చేసి, రూట్ బారికేడింగ్ చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులకు జేసి సూచించారు. అలాగే కాన్వాయ్, రూట్ క్లియరెన్స్, గార్డ్ ఆఫ్ ఆనర్ అంశాలను పోలీస్ శాఖ చేపట్టాలని తెలిపారు. స్నాతకోత్స వేడకల సందర్భంగ్ అంతరాయం లేని విద్యుత్ సరఫరాను విద్యుత్ శాఖ, అత్యవసర వైద్య సేవలను డిఎంహెచ్ఏ, వాహనాలను రవాణా శాఖ, ఆహర ఏర్పాట్లను ఫుడ్ ఇన్స్పెక్టర్, మీడియా, పబ్లిక్ అడ్రస్ ఏర్పాట్లను డిఐపిఆర్ఓ లు, పారిశుద్యం, త్రాగునీటి ఏర్పాట్లను కాకినాడ మున్సిపల్ కమీషనర్ చేపట్టాలని ఆదేశించారు. ఆయా శాఖలు సమన్వయంతో గౌరవ రాష్ట్ర గవర్నర్ పర్యటన ఏర్పాట్లను ప్రొటోకాల్ ప్రకారంపటిష్టంగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ కోరారు.

ఈ సమావేశంలో డి.ఆర్.ఓ డి.తిప్పేనాయక్, ఎఎస్పి మనీష్ పాటిల్ దేవరాజ్, ఎస్బి డిఎస్బి కె.సత్యన్నారాయణ, కాకినాడ మున్సిపల్ కమీషనర్ ఎన్.వివి సత్యన్నారాయణ, డిఎంహెచ్ఓ డా.జె.నరశింహనాయక్ ఆర్ అండ్ బి ఎస్ఈ జి.కాంతు, ట్రాన్స్ కో ఎస్ఈ జి. ప్రసాద్, సమాచార శాఖ డిడి పి.తిమ్మప్ప, జెఎన్టీయుకే లైజాన్ అధికారులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే మల్లాడి విమర్శలు...

**- రాజ్యాంగ బద్ధంగా గెలవలేక మాపై దాడులా - సంక్షేమ పథకాలు ఆపేస్తారంటూ మల్లాడి విషప్రచారం**

**- ఏప్రిల్ 9న ప్రజలే గట్టిగా బుద్ధి చెపుతారు - యానాంకు పూర్వ వైభవం తీసుకువస్తా...**

**- సిట్టింగ్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గొల్లపల్లి శ్రీనివాస్ ఆశోక్**



**యానాం (మనసులో మాట) మార్చి 31:** ఎన్నికలలో ఓటమి భయంతోనే మల్లాడి లేనిపోని విమర్శలు చేస్తూ, సవాళ్లు విసురుతున్నారని, వాటిని తాము ఏ మాత్రం పట్టించుకోబోమని, ఏప్రియల్ 9న ప్రజలే గట్టిగా బుద్ధి చెపుతారని సిట్టింగ్ ఎమ్మెల్యే. యానాం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గొల్లపల్లి శ్రీనివాస అశోక్ అన్నారు. మంగళవారం స్థానిక బెజవాడ గార్డెన్స్ని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మల్లాడిపై ఘాటు విమర్శలు చేసారు. సావిత్రనగర్ లో తనపై అల్లరిమూకలతో దాడి చేయించడాన్ని గొల్లపల్లి తీవ్రంగా ఖండించారు. సావిత్రినగర్లో తమపై రాళ్ల రువ్వడం, గాజు సీసాలు వేయడం ఇదేనా సుపరిపాలనా, ఇదేనా ప్రజాస్వామ్యం, ఇదేనా 30 ఏళ్ల అనుభవం అని ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలిస్తే యానాం ప్రజలకు తాను ఏం చేస్తానో చెప్పకుండా, గెలవకపోతే గుండు కొట్టించుకుంటానని, పేరు మార్చుకుంటానంటూ చవకబారు ప్రకటనలు చేయడం ఆయనలోఉన్న అభద్రతాభావాన్ని బయటపెడుతుందన్నారు. తొడలు కొట్టేసినంత మాత్రన గెలుపు ప్రజలు ఇవ్వరని. యానాం శాసనసభ్యులపట్ల, ప్రజల పట్ల ఆయనకు ఏ మాత్రం గౌరవం లేకుండా ప్రవర్తిస్తున్నారన్నారు. కేవలం ఓటమి భయంతోనే ఇటువంటి ప్రేలాపనలు పేలుతున్నారన్నారు.

**గుండు గీయించుకోవడానికి సిద్ధం కావాలి..**

పదవులకు తాను దూరంగా ఉంటానని. వైఎస్ కుటుంబానికి సేవచేసుకుంటానని చెప్పిన వ్యక్తి, ఇప్పుడు ఈ ఎన్నికలలో గెలిచి మంత్రి అయ్యిపోతానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో అనేక శాఖల మంత్రిగా పనిచేయడంతోపాటు, గత ఐదేళ్లలో కూడా తాను ఒక మంత్రిగా చెప్పుకుని తిరిగిన వ్యక్తి యానాంకు ఏమి చేయకపోగా, ఇప్పుడు మళ్లీ గెలిస్తే మంత్రిని అయ్యి ఏదో చేసేస్తానని చెప్పడం ఆయన అజ్ఞానాన్ని బయటపెడుతుందన్నారు. ఎన్నికలలో గెలవకపోతే గుండు గీయించుకుంటానని సవాల్ విసరడం, తొడలు కొట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమని, మల్లాడి గుండు గీయించుకునేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఆ కార్యక్రమాన్ని సావిత్రినగర్లో పెడతారా, చిన్నా సెంటర్ లో పెడతారా, జెండా స్తంభం వద్ద పెడతారా తేల్చుకోవాలన్నారు. గుండు చేయించుకుంటేనో, సున్నం బొట్లు పెట్టుకుంటేనో యానాం ప్రజలకు మంచి జరగదని, గెలిస్తే ఏం అభివృద్ధి చేస్తారో, ఎన్ని ఉద్యోగాలు ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేసారు. వయస్సు మీద పడ్డ ఆయనే తొడలు కొడితే వయస్సులో ఉన్న నేను, దినేష్ ఇంకేం కొట్టాలి అని ప్రశ్నించారు. చిన్న వయస్సులో ఉన్నా యానాంను ఏ విధంగా అభివృద్ధి చేయాలి. యానాం ప్రజలకు ఏమి కావాలి అని ఆలోచిస్తుంటే ఆయన తొడలు గొట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తొడలు కొడితేనో, బుసలు కొడితేనో భయపడేవారు ఇక్కడ ఎవరూ లేరన్నారు.

**వేలాది రూపాయలతో ఏఐ వీడియోలు, ప్రలోభాలు**

నీతిగా నిజాయితీగా ఉన్న తమపై వేలాది రూపాయలు వెచ్చించి లేనిపోని ఏఐ వీడియోలు తయారు చేయించి ప్రజల్లోకి వదులుతున్నారని ఆరోపించారు. గతంలో డబ్బులు పంచితే, బిర్యాని, వీరుసీసాలు పంచితే పీక కోసుకుంటానన్న వ్యక్తి, ప్రస్తుతం యదేచ్ఛగా అన్నీ పంచుతూ, భారీగా నిధులు వెచ్చించి ఏఐ వీడియోలు తయారు చేసి బయటకు వదులుతున్నారన్నారు. ఇంతటితో ఆగకుండా గ్రామాల్లో తన నిలదీయాలంటూ పలువురికి తాయిలాలు ఇస్తున్నట్టుగా తెలిసిందన్నారు. వాస్తవాలు ఏంటో ప్రజలకు తెలుసునన్నారు.

**బట్టలు కుట్టుకునే వ్యక్తి వేల కోట్లకు అధిపతి ఎలా అయ్యారు...**

30 ఏళ్ల క్రితం యానాంలో కొబ్బరి కాయలు వలుచుకుంటూ, బట్టలు కుట్టుకునే వ్యక్తి ప్రస్తుతం వేల కోట్లకు అధిపతి ఎలా అయ్యారని ప్రశ్నించారు. ఎటువంటి వ్యాపారం లేకుండా ఇంత ఆదాయం ఎలా వచ్చిందని. ఎన్నికలలో లక్షలాది రూపాయలు ఎలా ఖర్చు చేస్తున్నారని గొల్లపల్లి ప్రశ్నించారు. అక్రమ రీతిలో పైకి వచ్చిన వ్యక్తి నిజాయితీగా ఉన్న తమపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు.

**రాష్ట్రంలో ఏర్పడేది కాంగ్రెస్ ప్రభుత్వమే..**

**తాను మంత్రినై పాలన అంటే ఏంటో చూపిస్తా...**

ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి పుదుచ్చేరిలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేజిక్కించుకుంటుందని, వైదిలింగం ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. భారీ మెజారిటీతో గెలిచి కాంగ్రెస్ ప్రభుత్వంలో తాను మంత్రిని కాబోతున్నానని పాలన అంటే ఏమిటో చేసి చూపిస్తానని, రియల్ గవర్నర్స్ అంటే చేసి చూపిస్తానన్నారు. విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు, పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉపాధి. ఉద్యోగావకాశాలు కల్పిస్తామని, నిరుపేదలకు రేషన్కార్డులు ఇళ్లపట్టాలు తదితర సౌకర్యాలు అన్నీ కల్పిస్తామన్నారు. అన్నిటికంటే ముఖ్యంగా యానాం ప్రజలు స్వేచ్ఛగా స్వాతంత్ర్యంగా జీవించే వాతావరణాన్ని కల్పిస్తానని, యానాంకు పూర్వ వైభవం తీసుకువస్తానని గొల్లపల్లి భరోసా ఇచ్చారు.

**యానాం భవిష్యత్తు కోసం గొల్లపల్లిని గెలిపించాలి**

యానాం ప్రజలకు మంచి జరగాలంటే ఈ ఎన్నికలలో గొల్లపల్లి శ్రీనివాస అశోక్ ను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని పార్టీ యానాం శాఖ అధ్యక్షుడు అర్దాని దినేష్ కోరారు. యానాం నుంచి వివిధ పన్నుల రూపంలో ఏడాదికి సుమారు రూ.350 కోట్లకు పైగా రాష్ట్రానికి వెళుతుందని, అయితే అక్కడనుంచి యానాం అభివృద్ధికి కేవలం రూ.150 కోట్ల లోపే వస్తుందని, దానిని మాత్రం మాజీమంత్రి మల్లాడి ప్రశ్నించరన్నారు. యానాంకు పూర్తిస్థాయిలో నిధులు వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. యానాం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ హయాంలోనే జరిగిందని, మరలా కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోనే యానాంకు పూర్వ వైభవం వస్తుందన్నారు. తన సామాజిక వర్గానికి చెందిన కొందరు తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఆంధ్రా ఎన్నికలలో తమ సామాజిక వర్గానికి చెందిన పొన్నాడ వెంకట సతీష్ కుమార్ పోటీ చేస్తే ఆయనకు మద్దతు ఇవ్వకుండా వేరొకరికి మల్లాడి మద్దతు ఇచ్చారని, అప్పుడెందుకు ఆయనను ప్రశ్నించలేదన్నారు. యానాం భవిష్యత్ కోసమే పార్టీకి కట్టుబడి తాను పనిచేస్తున్నానని దినేష్ ఉద్ఘాటించారు. 'ఈ సమావేశంలో పండు సిద్ధార్థ కుమార్ చింతకాయల జ్ఞానేశ్వర్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

# అక్షర దీక్ష ఆచార్యులు సంస్మరణ సభ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 31:** జన విజ్ఞాన వేదిక, ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో అక్షర దీక్ష ఆచార్యులు సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా "వర్తమాన సమాజంలో శాస్త్రీయ అవగాహన" అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ప్రధాన వక్తగా హాజరైన జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపక సభ్యుడు, పార్లమెంట్ మాజీ సభ్యుడు మిడియం బాబురావు హాజరై ప్రస్తుత సమాజంలో శాస్త్రీయ అవగాహన యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రస్తుత సమాజంలో కుల మత ప్రాంతాలకు అతీతంగా మానవ సమానత్వాన్ని బోధించేది సైన్స్ మాత్రమేనని ఆయన తెలియజేశారు. సైన్స్ విషయాలను పరిశీలన, ప్రయోగాలు చేయడం, ఫలితాలను విశ్లేషించడం, సిద్ధాంత ప్రతిపాదన చేయడం ద్వారా నిరూపిస్తుందని, ఊహాజనిత పరికల్పనలు చేయదని తెలియజేశారు. కనుక ప్రజలందరూ శాస్త్రీయ ఆలోచనలు కలిగి ఉండి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకుంటూ ప్రజా సైన్స్ ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాయకులు అక్షర దీక్ష ఆచార్యులు గోదావరి జిల్లాలలో అక్షరాస్యత కోసం చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జేవీవీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే భీమయ్య, ఎన్ రవిబాబు, యూటీఎఫ్ సహ అధ్యక్షురాలు ఎం విజయ గౌరీ, రూపస్ రావు, శ్రీమణి, అనిత, రాజేశ్వరి, జీ తాతారావు, రంగవల్లి, శ్రీరాములు, శ్రీదేవి గోపాల్ వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## కుతుకులూరులో అనారోగ్యంతో మరణించిన బాబి కుటుంబానికి అండగా వైయస్ఆర్‌సీపీ శ్రేణులు

**అనపర్తి (మనసులో మాట) మార్చి 31:** అనపర్తి మండలం కుతుకులూరు కూటేశ్వరకాలనీకి చెందిన బ్రాహ్మలు మేడవరపు బాబీ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, సోమవారం మధ్యాహ్నం అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి బాబీ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. బాబీ భార్య, ముగ్గురు చిన్న పిల్లలు ఉండటంతో, వారి నిరుపేద ఆర్థిక పరిస్థితిని గమనించిన కుతుకులూరు గ్రామ వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు పలువురు దాతలు మానవత్వంతో స్పందించారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో రూ. 1,90,000 విరాళాన్ని ఈ సందర్భంగా అందజేశారు. పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తూ, ఆ మొత్తంలో రూ. 1,80,000లను ముగ్గురు పిల్లల పేరు మీద ఒక్కొక్కరికి రూ. 60,000 చొప్పున స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించారు. మిగిలిన రూ. 10,000 నగదును తక్షణ ఖర్చుల నిమిత్తం సూర్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఒక పేద కుటుంబాన్ని ఆదుకోవడానికి గొప్ప మనసుతో ముందుకు వచ్చిన దాతలను, పార్టీ శ్రేణులను ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.

## అనపర్తి మండలం మండల మహిళా సమాఖ్య ప్రత్యేక సమావేశం విజయవంతం



**అనపర్తి (మనసులో మాట) మార్చి 31:** అనపర్తి మండలంలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశం ప్రధానంగా ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహం మరియు విస్తరణ లక్ష్యంగా జరిగింది ఈ కార్యక్రమానికి తూర్పు గోదావరి జిల్లా ప్రకృతి వ్యవసాయ అడిషనల్ డిపిఎం మహమ్మద్ వల్లి, హెచ్ ఆర్ హరీష్, డివిజన్ ఇన్‌చార్జ్ సుధాకర్, ఎ పి ఎమ్ గ, సి సి లు, మండల సమాఖ్య పాలకవర్గ సభ్యులు మరియు కార్యనిర్వాహక సభ్యులు హాజరయ్యారు. సమావేశంలో ముఖ్యంగా సప్త సూత్రాలు, మార్కెటింగ్ విధానాలు, మరియు ప్రకృతి వ్యవసాయం విస్తరణపై చర్చించబడింది. ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయం 100%గా అమలు చేస్తున్న రైతుల నుండి ధాన్యం సేకరించి, సమాఖ్యలోని కుటుంబాలకు సరఫరా చేయాలని నిర్ణయించారు. దీని ద్వారా రైతులకు సరైన లాభం కలగడంతో పాటు వినియోగదారులకు ఆరోగ్యకరమైన ఆహారం అందుతుందని సభ్యులు అభిప్రాయపడ్డారు. అదేవిధంగా మండలంలో పనిచేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బందిని సమావేశంలో పరిచయం చేయడం జరిగింది. ఈ సమావేశం ద్వారా ప్రకృతి వ్యవసాయం విస్తరణకు మరింత బలమైన అడుగులు పడినట్లు నిర్వాహకులు తెలిపారు.

## జగ్గంపేట డివిజన్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ చిహ్నం టవర్ ప్రారంభోత్సవం



**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 31..** కాకినాడ జిల్లా జగ్గంపేటలో జగ్గంపేట డివిజన్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జగ్గంపేటలో కరెంట్ ఆఫీస్ వద్ద నిర్మించిన యూనియన్ టవర్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిస్కం ప్రధాన కార్యదర్శి వి.ఎస్.ఆర్ కె గణపతి డిస్కం అధ్యక్షుడు , ప్రాంతీయ కార్యదర్శి వివిఎస్ నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. టవర్ ప్రారంభోత్సవం అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన గణపతి మాట్లాడుతూ కార్మికుల సమస్యలు కోసం నిరంతరం పోరాడుతూ ఉంటామని ప్రధాన సమస్య అయిన జేఎల్ఎం గ్రేడ్ 2 రెగ్యులర్ విషయంలో వచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన వారందరినీ శాలువాలు, పూలమాలతో సత్కరించారు.ఈ సమావేశంలో యూనియన్ డివిజన్ అధ్యక్షుడు పి.శ్రీనివాసరాజు,డివిజన్ కార్యదర్శి ఎస్. మురళి కృష్ణ ప్రాంతీయ అధ్యక్షుడు ఎం.వి రమణ, ఆర్ రాంబాబు, పిఎస్ నారాయణ, డి రాజశేఖర్, పి సత్యనారాయణ , నాగేంద్ర, వీరేంద్ర, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టల ఆదివారం నిర్వహణ యేసుక్రీస్తు విజయప్రవేశాన్ని స్మరించిన క్రైస్తవులు




**అనపర్తి (మనసులో మాట) మార్చి 31:** క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన పర్వదినాలలో ఒకటైన మట్టల ఆదివారం సందర్భంగా ఆదివారం, అనపర్తి మండలంలోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు ఘనంగా నిర్వహించారు. ఈ రోజును ఏసుక్రీస్తు యెరూషలేము నగరంలోకి విజయవంతంగా ప్రవేశించిన ఘట్టాన్ని స్మరించుకుంటూ జరుపుకుంటారు. యేసు గాడిదపిల్ల పై యెరూషలేముకు వచ్చేటప్పుడు ప్రజలు ఆయనను రాజుగా స్వాగతించారు. వారు తమ బట్టలను మార్గమంతా పరచి, ఖర్జూరపు మట్టలు చేతుల్లో పట్టుకుని "హోసన్నా" అంటూ జయధ్వానాలు చేశారు. ఈ సందర్భంగా చర్చిల్లో భక్తులు ఖర్జూరపు మట్టలు పట్టుకుని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. యేసుక్రీస్తు చూపిన ప్రేమ, శాంతి, వినయాన్ని తమ జీవితాల్లో ఆచరించాలని పాస్టర్లు సందేశం ఇచ్చారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# అన్నదాతల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

## కొత్తపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సభ్యుల ప్రమాణస్వీకారంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**కొత్తపేట మనసులో మాట మార్చి 31..** వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సభ్యులు రైతులకు అందుబాటులో ఉంటూ, అన్ని విధాలా మేలు చేయడానికి కృషి చేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. కొత్తపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర బీసీ కోఆపరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి,అనపర్తి టిడిపి నియోజకవర్గ పరిశీలకులు ఆకుల రామకృష్ణ, గ్రంధాలయ చైర్మన్ సాయిబాబు,రాజోలు ఇంచార్జి గొల్లపల్లి అమూల్య, డీసీఎంఎస్ చైర్మన్ పిచ్చేట్టి చంద్రమౌళి, రామచంద్రపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ రిషి, కె వి సత్యనారాయణ రెడ్డి, పాలూరి సత్యానందం పాల్గొన్నారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారధ్యంలో ఎన్డీఏ ప్రభుత్వం కేంద్రంలో, రాష్ట్రంలో ప్రజా రంజకమైన పాలన అందిస్తుందన్నారు. ప్రజలు ఏ నమ్మకంతో అయితే కూటమి ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టారో ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటుందన్నారు. ప్రజల్లో ఉండే నాయకులకు ఎన్డీఏ కూటమి తరపున కొత్తపేట మార్కెట్ కమిటీ చైర్మన్, పల్లి మంగాదేవి, వైస్ చైర్మన్ కంఠం శెట్టి శ్రీనివాసరావు, సభ్యులుతొ ప్రమాణ స్వీకారం చేయించారు . అనంతరం మాట్లాడుతూ ఒకసఒకనాడు వెనుకబడిన గ్రామంగా ఉన్న వానపల్లిని ముఖ్యమంత్రి సైతం వచ్చి అభినందించేలా అభివృద్ధి చేశారన్నారు., వ్యవసాయం, రైతన్నల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. దేశ వ్యవసాయ ఉత్పత్తుల్లో 10 శాతం ఆంధ్రప్రదేశ్ నుంచే వస్తుందన్నారు. వ్యవసాయ వృద్ధి రేటు 15శాతానికి పెంచాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు కృషిచేస్తున్నారన్నారు. సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి సారించడం, బిందు సేద్యం, గిట్టుబాటు ధరలు,ధాన్యం కొనుగోళ్లు తదితర అంశాల్లో పెనుమార్పులు తీసుకొస్తున్నారన్నారు. తన హయంలోనే రావులపాలెం మార్కెట్ యార్డు నిర్మాణం జరిగిందన్నారు. అరటి, కొబ్బరి పంటల ఉప ఉత్పత్తులపై సైతం దృష్టి సారించాలన్నారు. అరటి వ్యర్ధాలతో ఉత్పత్తులు తయారు చేయడానికి ఎంఎస్ఎమ్ఈ పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. దేవరపల్లి లో బనానా ఇంక్యూబేషన్ సెంటర్ ఏర్పాటుకు రెండు ఎకరాలను కేటాయించడం జరిగిందన్నారు. కలిసికట్టుగా పనిచేసి రైతన్నల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. తొలితుగా కళా వెంకటరావు సెంటర్లు కళా వెంకటరావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వివిధ వాహనాలపై ర్యాలీగా మార్కెట్ యార్డ్ చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





### ఏడిద సీతానగరం లో...

# వైభవంగా అంకాలమ్మ జాతర

### - విశేష పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

**మండపేట (మనసులో మాట ) మార్చి 31..** మండపేట మండలం ఏడిద సీతానగరం లో అంకాలమ్మ వారి జాతర మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక హోమ కార్యక్రమాల్లో రాష్ట్ర సబార్డినేట్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో ఆయన కు స్వాగతం పలికారు. ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు.

ఈ కార్యక్రమం లో జిల్లా వైసిపి ఉపాధ్యక్షులు పిల్లా వీరబాబు, గ్రామ సర్పంచ్ వరదా చక్రవర్తి, గ్రామ వైసీపీ పార్టీ అధ్యక్షులు వేగిరాజు గోపాలకృష్ణ, ఆకుల పుల్లయ్య, చేకూరి వెంకట రాజు, అడ్డాల చిన్న, మేడిద దొరబ్బాయి, ఆకుల రామకృష్ణ, రావూరి చిన్న కాపు,గ్రామ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నాణ్యత లోపం లేకుండా పనులు చేపట్టాలి

### - ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు



**మండపేట (మనసులో మాట ) మార్చి 31..** నాణ్యత లో లోపం లేకుండా పనులు చేపట్టాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. మండపేట మండలం, ఏడిద గ్రామంలో దేవుడు కాలనీ వద్ద చేపట్టిన సి.సి రోడ్లు, డ్రైన్లు పనులను మంగళవారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పరిశీలించారు. నాణ్యత లోపం లేకుండా పనులు త్వరగా పూర్తిచెయ్యాలని అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అదేవిధంగా సంగమేశ్వరం వెళ్లే దారిలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రైస్తవ స్నాన ఘట్టాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఏడిద గ్రామ పంచాయితీ వద్ద ఏర్పాటుచేసిన మహాత్మా గాంధీ, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పర్వతిన వీర్రాజు, వైస్ ఎంపీపీ పసుమర్తి నాగేశ్వరరావు, సర్పంచ్ బూరిగ ఆశీర్వాధం, మేకా జేజిబాబు, సొసైటి అధ్యక్షులు గొడవర్తి సత్యనారాయణ (ఎర్రబ్బు), చిట్టూరి ప్రసాద్, పదం ఆనంద్, కుర్మాన శ్యాంబాబు, పలివెల దానియేలు, పాడిశెట్టి శ్రీనివాస్, రామిశెట్టి రాజు, వాసంశెట్టి వెంకటరమణ, చల్లా మణికంఠ, గొడవర్తి వీర్రాజు, లంక రాణా, అందుకూరి పుల్లాజి, బలుసు శ్రీనివాసు, గుడాల రామనాదం, గుడాల కోటబాబు, జొన్నపల్లి సూర్యారావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు జనసేన బీమా చెక్కుల అందజేత



**మండపేట (మనసులో మాట ) మార్చి 31..** మండపేట మండలం ఏడిద గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తూ మరణించిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు చొక్కా సతీష్ కుటుంబానికి రూ.5 లక్షల భీమా చెక్కు, ద్వారపూడి గ్రామంలో ప్రమాదవశాత్తూ తన ఎడమ చేయిని కోల్పోయిన పేపకాయల వీరబాబు కుటుంబానికి రూ.2.50 లక్షల భీమా చెక్కును శాసనమండలి సభ్యులు పిడుగు హరిప్రసాద్ అందజేశారు. సోమవారం మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా వ్యక్తం చేశారు. కష్టకాలంలో కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే సదుద్దేశంతో పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించిన క్రియాశీలక సభ్యత్వం కార్యక్రమం అనేక కుటుంబాలకు సహాయంగా నిలుస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వం నమోదు చేయించిన సాధక్‌లు రామిశెట్టి రాజశేఖర్, చిక్కాల రాజా ను ఆయన అభినందించారు.

# వాడపల్లి వెంకన్న కళ్యాణోత్సవంలో సదస్యం



**కొత్తపేట మనసులో మాట మార్చి 31..** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న కళ్యాణోత్సవంలో భాగంగా మంగళవారం సదస్యం మహదాశీర్వచనం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, పలు జిల్లా నుండి వచ్చిన భక్తులకు ఏర్పాటు చేశారు. భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు.సాయంత్రం స్వామి అమ్మవాళ్లను పల్లకిపై మంగళ వాయిద్యాలతో గ్రామర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిలకించేందుకు గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గృహహింస, కట్నవేధింపుల నిందితుడు అరెస్టు

### - 14 రోజులు రిమాండ్ విధించిన కోర్టు

### - ఎస్సై టి. రామకృష్ణ

**కోటనందూరు(మనసులో మాట )మార్చి 31..** గృహహింస, కట్నం వేధింపులకు గురిచేస్తున్న నిందితుడను ఈరోజు అరెస్ట్ చేసినట్లు ఎస్సై టి రామకృష్ణ మీడియాకు తెలియజేశారు. ఎస్ఐ చెప్పిన వివరాలు ప్రకారం కే ఈ చిన్నయ్యపాలెం గ్రామంలో గృహహింస, కట్నం వేధింపులు మరియు అక్రమంగా ఇంట్లోనికి ప్రవేశించి బెదిరించిన కేసులో నిందితుడు ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచామని, ఈ ఘటనపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు డౌరీ నిషేధ చట్టం కింద పలు సెక్షన్లలో కేసులు నమోదు చేశామని అన్నారు. గత కొంతకాలంగా సాకా గణేష్ కుమార్ తన భార్యపై మద్యానికి బానిసై శారీరక మానసిక హింసకు గురిచేస్తూ అదనపు కట్నం తీసుకురమ్మని వేధింపులకు గురి చేస్తున్నాడని, కే ఈ చిన్నయ్య పాలెంలో ఉన్న తన భార్య పుట్టింటిలోనికి అక్రమంగా ప్రవేశించి ఆమెను చంపుతామని బెదిరిస్తూ దాడికి ప్రయత్నించాడనీ అన్నారు. నిందితుడను అరెస్ట్ చేసి తుని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా 14 రోజులు జ్యుడీషియల్ రిమాండ్ విధించినట్లు తెలియజేశారు. “భార్యను వేధించే భర్తలపై కఠిన చర్యలు తీసుకుంటామని గృహహింస, కట్న వేధింపులు చేసిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తప్పవుఅని ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ హెచ్చరించారు.

# ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

### - సి ఐ దొరరాజు



**కపిలేశ్వరపురం (మనసులో మాట) మార్చి 31..** ప్రాణాలు నిలుపుకునేందుకు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణాలు సాగించాలని మండపేట రూరల్ సిఐ పీ దొరరాజు విజ్ఞప్తి చేశారు. కపిలేశ్వరపురంలో హెల్మెట్ వినియోగం, రోడ్డు భద్రత, సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీఐ దొరరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అంగర ఇన్‌చార్జ్ ఎస్ఐ ఎం శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాస్, ఏఎస్ఐ సత్యనారాయణతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ దొర రాజు మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం వ్యక్తిగత భద్రతకే కాకుండా సామాజిక బాధ్యత కూడా అని తెలిపారు. రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. రోడ్డు ప్రమాదాలు, సైబర్ మోసాలను నివారించేందుకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. వాహన దారులందరికీ రికార్డులు సక్రమంగా ఉండాలన్నారు. ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ చేయించాలన్నారు.

# మండలం లో సినీ సందడి..

# క్లాప్ కొట్టి ప్రారంభించిన మంత్రి సుభాష్...





**కపిలేశ్వరపురం (మనసులో మాట ) మార్చి 31..** కపిలేశ్వరపురం మండలం వడ్లమూరు తదితర గ్రామంల్లో సినీ సందడి నెలకొంది. జీ.ఎస్. ఎంటర్టైన్మెంట్ ప్రొడక్షన్ ‘నంబర్ వన్ పేరు‘ తో చిత్ర నిర్మాణానికి గుత్తుల గోవిందరాజు నిర్మిస్తున్న నూతన చిత్రానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ క్లాప్ కొట్టి ఘనంగా ప్రారంభించారు. శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ ముహూర్తపు వేడుకలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి చిత్ర యూనిట్ కి శుభాకాంక్షలు తెలిపారు. వడ్లమూరు తదితర గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం మధ్య కొత్త సినిమా షూటింగ్ పనులు మొదలయ్యాయి. ఈ చిత్రానికి మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్య అతిథిగా విచ్చేసి ముహూర్తపు షాట్కు క్లాప్ కొట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతిక నైపుణ్యాలతో చిత్రాన్ని రూపొందించి ప్రేక్షకుల మెప్పు పొందాలని చిత్ర యూనిట్ను అభినందించారు.

## ఎఫ్ఎల్ఎన్ లక్ష్య సాధనలో

# సమాజ భాగస్వామ్యం కీలకం

### - జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 31:** ప్రాథమిక దశలోనే పిల్లలకు చదవటం, అర్థం చేసుకోవటం, సరళ గణిత నైపుణ్యాలు అలవరచడం అత్యంత అవసరమని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు.

మంగళవారం స్థానిక బొమ్మూరు డైట్ కళాశాల ఆవరణలో నిర్వహించిన బ్రెయిన్ స్టార్మింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి హాజరయ్యారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల అభ్యాస సామర్థ్యాల అభివృద్ధి పై విస్తృత చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభ్యాస సామర్థ్యం తక్కువగా ఉన్న విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక దృష్టితో బోధన అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఎఫ్ఎల్ఎన్ ద్వారా 5వ తరగతి లోపు పిల్లలు ప్రాథమిక విద్యలో నైపుణ్యం సాధించేలా కృషి చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అవసరమైతే పాఠశాల సమయం అనంతరం కూడా స్వచ్ఛందంగా అదనపు తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులను పిలుపునిచ్చారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు, సమాజం కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సీవీఏపీ అండ్ డీవీఏపీ ద్వారా విద్యా రంగంలో కీలక పనితీరు సూచికలను పర్యవేక్షిస్తూ “స్వర్ణాంధ్ర ఏ2047” లక్ష్య సాధనకు దిశానిర్దేశం చేస్తున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు, మేధావులు కూడా ఇందులో సామాజిక బాధ్యతగా స్వచ్ఛంద భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 17 మంది కౌన్సిలర్లను జిల్లాకు కేటాయించగా, వారు ఏప్రిల్ నుండి జూన్ వరకు 9, 10 తరగతుల విద్యార్థులకు మార్గదర్శకులుగా వ్యవహరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు మూడు గంటల పాటు పాల్గొన్న జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి కార్యక్రమం ప్రాముఖ్యతను వివరంగా తెలియజేయడం ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో అవగాహన పెంచినట్లు డైట్ విద్యార్థులు అభిప్రాయపడ్డారు. మార్గదర్శకుల చొరవతో సమాజంలో విద్యపై చైతన్యం పెంపొందుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ఎస్ఏ పీడీ ఎస్ సుభాషిణి, జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కే వాసుదేవరావు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఎల్ అప్పలకొండ, ఇంచార్జి ప్రిన్సిపాల్ ఆర్ సాయి రామకృష్ణ, సెక్టోరల్ అధికారులు, డైట్ ఉపాధ్యాయులు, డైట్ విద్యార్థులు పాల్గొన్నారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

# పిఠాపురంలో సచివాలయ ఉద్యోగులు ఆందోళన

**- పరుష పదజాలంతో ఉద్యోగిని దూషించిన మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని పట్టు**

**- రచ్చకెక్కిన మున్సిపల్ కమిషనర్ ఫోన్ సంభాషణ వివాదం**



**పిఠాపురం (మనసులో మాట) మార్చి 31:** పిఠాపురం మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు పరుష పదజాలం మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగి పై మండిపడ్డ ఫోన్ సంభాషణ కలకలం రేపింది. దీంతో సచివాలయ ఉద్యోగుల రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పిఠాపురం మున్సిపల్ కార్యాలయాన్ని సచివాలయ ఉద్యోగులు చుట్టుముట్టారు. కార్యాలయం ముందు బైఠాయించి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. పరుష పదజాలంతో వ్యక్తిగత దూషణ చేసిన మున్సిపల్ కమిషనర్ కనకారావు పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పట్టుబట్టారు. తీవ్ర ఎండలోనూ ఉద్యోగులు కూర్చుండిపోయి ఆందోళన చేశారు. చిన్న స్థాయి ఉద్యోగుల పట్ల కమిషనర్ వ్యవహరించిన తీరు జుగుత్సాపకరంగా ఉందని ఉద్యోగ సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వి. నిఖిల్ కృష్ణ మాట్లాడుతూ ఎంతో కష్టపడుతున్న సచివాలయ ఉద్యోగులను కించపరుస్తూ కమిషనర్ వ్యవహరించిన తీరు దారుణమన్నారు. పిఠాపురం మున్సిపాలిటీలో ఎంతోమంది కమిషనర్ బాధితులు ఉన్నారని, వారందరి పట్ల ప్రభుత్వం చొరవ చూపి కమిషనర్ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ద్వారా అందే పథకాలు, పనులను సక్రమంగా నిర్వహిస్తున్న సచివాలయ ఉద్యోగులను చాలా చులకన భావంతో చూస్తున్నారని ఇది సరికాదన్నారు. ఖచ్చితంగా వ్యక్తిగత దూషణ చేసి ఉద్యోగి మనోభావాలు దెబ్బతీసిన కమిషనర్ కనకారావును విధులు నుండి తప్పించాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగుల సంఘం కాకినాడ జిల్లా అధ్యక్షుడు మహబూబ్ బాషా, సలాది రాంబాబు తదితరులు పాల్గొన్నారు. కమిషనర్ తిట్టిన ఉద్యోగి ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో, ఎస్సీ సంఘాలు ఆందోళనకు దిగాయి. కమిషనర్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశాయి.

**అసలు ఏం జరిగిందంటే..**

పిఠాపురం మున్సిపల్ కమిషనర్ నామ కనకరావు పట్టణంలోని 10వ సచివాలయం సానిటరీ కార్యదర్శిగా పనిచేస్తున్న గుమ్మడి సుధీర్ ను, వార్డులో చెప్పిన పని చేయలేదని ఫోన్లో తీవ్ర అసభ్య పదజాలంతో దూషించారు. అనరాని మాటలతో కమిషనర్ చేసిన నిర్వాకం ఆడియో సోషల్ మీడియాలో కలకలం రేపింది. కింద స్థాయి ఉద్యోగుల పట్ల కమిషనర్ తీరు సరిగా లేదని ఉద్యోగులు నిరసన బాట పట్టారు.

పిఠాపురం మున్సిపల్ కార్యాలయంలో గల అంబేద్కర్ విగ్రహానికి కమిషనర్ తీరును నిరసిస్తూ వినతిపత్రం అందజేశారు. అనంతరం సచివాలయ ఉద్యోగులు పిఠాపురం పాడా ప్రాజెక్టు డైరెక్టర్ శివరాం ప్రసాద్ కి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం పిఠాపురం పట్టణ పోలీస్ స్టేషన్ లో వ్యక్తిగతంగా దూషించిన మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. వ్యక్తిగతంగా దుర్భాషలాడిన కమిషనర్ తీరుపై ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పిఠాపురంలో భారీ ఎత్తున సచివాలయ ఉద్యోగులు సగటు ఉద్యోగికి మద్దతుగా నిలిచారు. ఉన్నతాధికారులు ఏ విధమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి..





## మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలి

**నిడదవోలు (మనసులో మాట)మార్చి 31..** దళిత ఉద్యోగి పిఠాపురం మున్సిపాలిటీలో శానిటేషన్ కార్యదర్శి గా పని చేస్తున్న సుధీర్ పై అసభ్యకర బూతులతో రెచ్చిపోయిన మున్సిపల్ కమిషనర్ నామా కనకరావు పై చర్యలు తీసుకోవాలని నిడదవోలు సచివాలయం ఉద్యోగులసంఘం గౌరవ అధ్యక్షులు కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు జువ్వల రాంబాబు డిమాండ్ చేశారు. పిఠాపురం మున్సిపల్ కమీషనర్ ఉద్యోగి పై అసభ్యకరమైన తీవ్ర వ్యాఖ్యలను నిరసిస్తూ నిడదవోలు మున్సిపల్ కార్యాలయం వద్ద ఉద్యోగులు నిరసన వ్యక్తం చేస్తూ పిఠాపురం కమీషనర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జువ్వల రాంబాబు మాట్లాడుతూ ఎస్సీ ఉద్యోగి అయిన సుధీరు పై అత్యంత దారుణంగా లంజాకొడకా అంటూ ఇంకా దారుణమైన వ్యాఖ్యలు చేసిన వాయిస్ రికార్డ్ వైరల్ గా మారింది. దీనిపై ఎస్సీ కమీషన్ చైర్మన్ జవహర్ జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కమీషనర్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి చర్యలు తీసుకోవాలని రాంబాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీ దుర్గా ప్రసాద్ వి .జీవన్ సాగర్ సి .హెచ్.సూర్యారావు ఎం. తాతా రావు సి .హెచ్.గణపతి ఎ .అమ్మిరాజు కె.పోసి బాబు ఆర్. సత్తిబాబు పి.కిరణ్ టి .ప్రసన్న కుమారి ఎ .తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురంలో అంగన్వాడీల ధర్నా

**- వేతనాలు పెంచాలని డిమాండ్**



**పిఠాపురం, (మనసులో మాట) మార్చి 31:** అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పిఠాపురం ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు డి. తులసి దేవి, జి. విజయశాంతి మాట్లాడుతూ, గత ఏడేళ్లుగా అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదని, పెరిగిన నిత్యావసర ధరలు, కుటుంబ ఖర్చులతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం అంగన్వాడీల పట్ల మొండిగా వ్యవహరించిందని, వేతనాల పెంపు కోసం తాము 42 రోజుల పాటు రాష్ట్రవ్యాప్త సమ్మె చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అప్పట్లో సమ్మె శిబిరాల వద్దకు వచ్చి హామీలిచ్చిన కూటమి నాయకులు, అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా నేటికీ సమస్యలను పరిష్కరించలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, గ్రాట్యూటీ గైడ్‌లైన్స్ రూపొందించి అమలు చేయాలని, మినీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే హెల్పర్ల జీఓను సవరించాలని, మే నెల అంతా వేసవి సెలవులు ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం, కొత్తపల్లి, గొల్లప్రోలు మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు వెంకటలక్ష్మి, ప్రభావతి, రామలక్ష్మి, రాఘవ, పద్మ, దుర్గ భవాని, సత్యవతి, నళిని తదితరులు పాల్గొన్నారు.



## డ్రగ్స్ వద్దు.. జీవితం ముద్దు

**పిఠాపురం పోలీసుల పిలుపు**

**పిఠాపురం, (మనసులోమాట )మార్చి 31:** మాదకద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యంగా పిఠాపురం పట్టణ పోలీసులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. మంగళవారం సాయంత్రం మాధవపురం గ్రామంలో పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాసు టౌన్ ఎస్.ఐ మణి కుమార్ ఆధ్వర్యంలో "నో డ్రగ్స్ బ్రో " పేరుతో భారీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. గంజాయి, డ్రగ్స్ వంటి అలవాట్ల వల్ల యువత తమ బంగారు భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల వినియోగం కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా, కుటుంబ గౌరవానికి, సామాజిక భద్రతకు పెను ముప్పుగా మారిందని హెచ్చరించారు.

డ్రగ్స్ విక్రయించినా, రవాణా చేసినా చట్టపరంగా కఠినమైన శిక్షలు తప్పవు. అటువంటి వారిపై నిరంతరం నిఘా ఉంటుందని పోలీసులు స్పష్టం చేశారు.

క్షణికావేశంలో చేసే తప్పుల వల్ల క్రిమినల్ కేసులు నమోదైతే ప్రభుత్వ ఉద్యోగాలకు, విదేశీ ప్రయాణాలకు ఆటంకం కలుగుతుందని తెలిపారు. గ్రామంలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే లేదా మాదకద్రవ్యాల విక్రయాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో యువతీ యువకులు పాల్గొన్నారు.

## రబీలో ధాన్యం కనుగోలుకు సన్నద్ధంకావాలి - కలెక్టర్



**అమలాపురం (మనసులోమాట) మార్చి 31:** రబీ (దాళ్వా) సీజన్లో ధాన్యం కొనుగోళ్ల సన్నద్ధత చర్యల్లో భాగంగా ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సంబం ధిత అధికారులను ఆదే శించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు రబి (దాళ్వా) సీజన్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వ హించేందుకు చేపట్టాల్సిన సన్న ద్ధత చర్యలు ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత అధికారులు, కమిటీ సభ్యులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ధాన్యం కొనుగోలులో ఉన్న చిన్న చిన్న ఇబ్బం దులను అధిగమించి, రబీ ధాన్యం కొనుగోలులో మంచి లక్ష్యా లు సాధించాలన్నారు. ఆరుగాలం శ్రమించిన రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా కనీస గిట్టుబాటు ధర పొందేలా అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు .వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాలు ద్వారా ధాన్యం కొనుగోళ్లపై గ్రామ స్థాయిలో రైతులందరికీ అవగాహన సదస్సు ద్వారా పూర్తి అవగాహన కల్పించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత రబీ సీజన్లో 5,50,000 మెట్రిక్ టన్నులు ధాన్యం దిగుబడి రానున్నదని దీనిలో స్థానిక అవసరాలకు పోను మిగిలిన 3 లక్షల 50 వేలు మెట్రిక్ టన్నులు సివిల్ సప్లై కార్పొరేషన్ కొనుగోలు చేసేలా అంచనాలు రూ పొందించామన్నారు. జిల్లావ్యాప్తంగా 180 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కేంద్రాలకు జిల్లా సహకార అధికారి సిబ్బందిని నియమించాల ని తదుపరి పౌరసరఫరాల శాఖ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ప్రతి రైతు ధాన్యం కొనుగోలు కేంద్రా లకు వచ్చి అమ్ము కునేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాట్సప్ గవర్నెన్స్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టరేటులో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు కనీస మద్దతు ఏ గ్రేడు ఒక క్వింటాలు రూ. 2,389/-, సాధారణ రకానికి రూ 2,369 మద్దతు ధర కల్పించడం జరిగిందని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు లోబడి ధాన్యం బాగా అరబెట్టి ఎఫ్ ఎ క్యూ ప్రమాణాలకు అనుగు ణంగాశుద్ధి చేసుకుని రైతు సేవా కేంద్రాలకు తీసు కువచ్చే విధంగా సంబం ధిత శాఖలు అధికారులు రైతుబందరికీ అవగాహన కల్పించాలని సూచిచారు. ప్రతి రైతు సేవా కేంద్రంలో తగినంత సిబ్బందిని నియమించి వారికి పూర్తిస్థాయిలో శిక్షణను అందించాలని, ధాన్యం కొనుగోలు లో ఎటువంటి సమస్యలు రైతులకు ఉత్పన్నం కాకుండా మంచి సేవలు అందించాలని ఆదే శించారు.. రైతు సేవా కేంద్రానికి సంబంధించిన నాణ్యమైన గోనె సంచులు రైస్ మిల్లర్స్ సమకూర్చార న్నారు, హమాలీ లు, రవాణాకు సంబంధించిన వాహనాలు, అందుబాటులో ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తూకం యంత్రాలు, తేమ శాతాన్ని కొలిచే పరికరాలు, క్వాలిటీ గన్ని సంచులు తదితర అవసరమైన సామగ్రి సమృద్ధిగా అందుబాటు లో ఉండేలా చూడాలని పేర్కొన్నారు. అలాగే ధాన్యం నిల్వలు, రవాణా వాహనాలకు జీపిఎస్ సిస్టం ఉండేలా చూడాలని ఆదేశించారు. చెల్లింపులు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని, ఎక్కడా ఒక చిన్న ఫిర్యాదు రాకుండా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని సూచించారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో పూర్తి సమాచారాన్ని రైతులకు అర్థమయ్యే విధంగా రైతు సేవా కేంద్రాలలో ప్రదర్శిం చాలన్నారు ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత ఉండేలా పర్యవేక్షణ చేయాలని రైతు సేవా కేంద్రాలకు వచ్చిన రైతులతో మర్యాదపూ ర్వకంగా మెలిగి, నిర్దేశిత లక్ష్యాలను అధిగమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ పి శ్రీనివాస్ జిల్లా పౌరసరఫ రాల అధికారి ఏ ఉదయ భాస్కర్ వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## మన ఊరు మన జెండా కార్యక్రమాలను విజయవంతం చేయండి



**కాజులూరు (మనసులో మాట) మార్చి 31..** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ను పురస్కరించుకునిఏప్రిల్ 6న, అత్యంత వైభవంగా మండలంలోని అన్ని గ్రామాల్లోనూ నిర్వహించడం మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ తెలిపారు, మంగళవారం మండల భాజపా అధ్యక్షుడు పుణ్యమంతుల శివాజీ అధ్యక్షతన మంజేరు గ్రామంలో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా కాజులూరు మండల అధ్యక్షుడు శివాజీ మాట్లాడుతూ జిల్లా భాజపా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ మరియు " మన ఊరు మన జెండా"జిల్లా కన్వీనర్ సలాది వీరబాబు ల పిలుపుమేరకు, మండలంలో 26 పంచాయతీలలో ప్రతి పంచాయతీకి ఒక జెండా దిమ్మ ఏర్పాటుచేసి,, క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు,, గ్రామాలలో వచ్చే నిధులు,, తెలియజేసే ఒక నూతన పద్ధతి ర భారతీయ జనతాపార్టీ ప్రవేశపెట్టిందని, దీని ద్వారా ప్రజల్లోకి బిజెపి బలోపేతం అవుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నిమ్మన రాజేష్ వాసంశెట్టి రామకృష్ణ మండల యువమోర్చా నాయకులు పుణ్యమంతుల నరేంద్ర లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం చేయాలంటూ అంబేద్కర్ విగ్రహం వద్ద వినూత్న నిరసన..

**- న్యాయం చేయాలని ఎస్పీకి విన్నపం**

**- మూతికి నల్ల రిబ్బన్లతో మౌన ప్రదర్శన**



**పిఠాపురం, (మనసులో మాట) మార్చి 31:** తమపై జరిగిన దాడి ఘటనలో నిందితులపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పిఠాపురం మండలం నరసింగపురం గ్రామానికి చెందిన దళిత మహిళలు, గ్రామస్థులు వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని మంగళవారం మౌన ప్రదర్శన నిర్వహించారు. తమకు న్యాయం జరగాలంటూ బాధితురాలు జల్లు లీలావతి ఆధ్వర్యంలో ఈ ఆందోళన చేపట్టారు.

బాధితురాలు లీలావతి తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన రాయుడు సత్తిబాబు కుటుంబ సభ్యులతో జరిగిన ఘర్షణలో తన భర్త రాంబాబు తీవ్రంగా గాయపడ్డారన్నారు. చికిత్స నిమిత్తం ఆయన 4 రోజులు ఐసీయూలో, మొత్తం 13 రోజుల పాటు ఆసుపత్రిలో ఉండాల్సి వచ్చింది. కాకినాడ ఆసుపత్రి నుండి ఎంఎల్‌సి నివేదిక అందినప్పటికీ, కేసు నమోదు ప్రక్రియలో జాప్యం జరుగుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

**ఉన్నతాధికారుల దృష్టికి సమస్య..**

స్థానిక పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగినప్పటికీ ఆశించిన స్పందన లభించలేదని భావించిన బాధితులు, దళిత నాయకులు మరియు గ్రామ పెద్దలతో కలిసి జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని ఆశ్రయించారు. సోమవారం ఎస్పీ గారిని కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఘటన జరిగి 14 రోజులు గడుస్తున్నా నిందితులపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని, తక్షణమే జోక్యం చేసుకుని తమకు రక్షణ కల్పించాలని కోరారు.

**డిప్యూటీ సీఎంకు వినతి..**

దళితులపై దాడులను అరికట్టాలని కోరుతూ పిఠాపురం ఎమ్మెల్యే, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గకి కూడా పోస్టల్ ద్వారా ఫిర్యాదు లేఖను పంపారు. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, తన భర్త రాంబాబుకు తమ కుటుంబానికి న్యాయం చేయాలని లీలావతి కోరుతున్నారు.



## పి.మల్లవరం పాలకవర్గ సభ్యులకు ఘన సత్కారం



**తాళ్లరేవు (మనసులో మాట) మార్చి 31:** మండల పరిధిలోని పి.మల్లవరం పంచాయతీ పాలక వర్గ సభ్యులను మంగళవారం ఘనంగా సత్కరించారు. గ్రామ సర్పంచ్ పంపన రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ వార్డు సభ్యులను సర్పంచ్ రామకృష్ణ దుశ్శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత దున్నా సత్యన్నారాయణ సర్పంచ్గా 2021లో పాలకవర్గం ఏర్పడి సుమారు రూ. 3.5 కోట్లతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఆదేవిధంగా ఆయన మరణానంతరం తాను సర్పంచ్గా అందరి సహకారంతో రూ.కోటిన్నర వ్యయంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. తనకు సహకరించిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, వార్డు సభ్యులు, అధికార్లకు కృతజ్ఞతలు తెలియజేసారు. అనంతరం సర్పంచ్ రామకృష్ణను పాలకవర్గ సభ్యులు ఘనంగా సత్కరించారు. వైఎస్ ఎంపీపీ ధూళిపూడి నాగేంద్రప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సూరంపూడి వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యుడు దున్నా రాంబాబు, వార్డు సభ్యులు కాట్నం పల్లవి, ధూళిపూడి లోవ కుమారి, బల్ల బేబీ, పితాని సత్యవతి, వెంటపల్లి సత్యవతి, బల్ల దుర్గాప్రసాద్, మట్టపర్తి రామ తులసి, పలివెల సత్తిబాబు, తడాల ప్రసాదు, దున్న నాగరత్నం, సబ్బతి రామకృష్ణ, రాయుడు శ్రీను, కావూరి వెంకటేశ్వరరావు లను దుస్సాల వాళ్ళతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడవ
బుధవారం 1 ఏప్రిల్ 2026


# కూటమి పాలనలో అన్ని విధాల నష్టపోతున్నామని వాపోయిన రైతులు

- రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకుని, కొనే నాధుడు లేక, ఇబ్బందులు పడుతున్న, దైన్య స్థితిని చూసి చలించిన కాకాణి
- రీ సర్వే పేరిట కూడా కూటమి ప్రభుత్వం తమను దగా చేస్తుందని, రైతులను వదిలిపెట్టి ,సంబంధంలేని వ్యక్తుల పేర్లు నమోదు చేసి తమను తీవ్ర మానసిక క్షోభకు గురి చేస్తున్నారంటూ భావోద్వేగానికి గురైన రైతులు - జగన్మోహన్ రెడ్డి పాలనే భేష్ అంటున్న రైతులు
- జగన్మోహన్ రెడ్డి పాలనలో అర్హులైన వారందరికి రైతు భరోసాతో పాటు ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించారంటూ గుర్తు చేసుకుంటున్న రైతులు
- రైతులమంతా తిరిగి జగన్ మోహన్ రెడ్డి పాలన రావాలని ఎదురుచూస్తున్నట్లు వెల్లడి



## రైతుల గోడు ప్రభుత్వానికి పట్టదా! -కాకాణి

రాష్ట్ర ప్రభుత్వానికి రైతులు గోడు పట్టదా అని మాజీ మంత్రివర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు "డా" కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో పలు ప్రాంతాలలో సోమవారం పర్యటించి రైతులు ఆరబెట్టుకున్న ధాన్య రాశులను పరిశీలించి, ధాన్యం అమ్మకాలలో రైతులు ఎదుర్కొంటున్న కష్ట, నష్టాల గురించి రైతులతో చర్చించారు.కల్లాల్లో ఆరబెట్టుకుంటున్న ధాన్యాన్ని రైతులు, స్థానికులు, వైఎస్ఆర్ సీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. కల్లాల్లో ఆరబెట్టుకుంటున్న ధాన్యానికి గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నామంటూ కాకాణి ఎదుట రైతులు తీవ్ర మనస్థాపానికి గురయ్యారు.కూటమిపాలనలో మాటలు చెప్పే నేతలు తప్ప, రైతుల బాధలు పట్టించుకునే నాధుడే కరువయ్యారంటూ, రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాలో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటనతో ఒరిగిందేమీ లేదంటూ పెదవి విరిచిన రైతులు



**సర్వేపల్లి మనసులో మాట (మార్చి 31)..** ప్రస్తుతం మార్కెట్‌లోకి ధాన్యం విపరీతంగా వస్తోంది, కానీ రైతులు తమ పంటను ఆరబెట్టుకోవడానికి మరియు నిల్వ చేసుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు.రైతులు ఇప్పటికే యూరియా కొరత మరియు సాగునీరు సరిగ్గా అందక ఎన్నో ఇబ్బందులు పడి పంటలు పండిస్తే, తీరా పంట చేతికి వచ్చాక మద్దతు ధర లేక అష్ట కష్టాలు పడుతున్నారు, కౌలు రైతుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. ప్రభుత్వం ధాన్యానికి ₹20,300 ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించింది కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. నెల్లూరు జిల్లాకు సంబంధించి సాధారణంగా ఒక పుట్టి 850 కేజీలు ఉంటే , తేమ శాతం పేరిట ప్రస్తుతం దానిని 940 కేజీలుగా మార్చి, అదనంగా దోచుకుంటున్నారు.

నిన్న మంత్రి నాదెండ్ల మనోహర్ జిల్లాలో పర్యటించారు,అధికారులు, నాయకులు, కేవలం తమకు అనుకూలమైన రైతుల వద్దకే తీసుకెళ్లి అంతా బాగుందని అనిపించి పంపించేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు రైతుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల్సింది పోయి, వాస్తవాలను దాచిపెట్టి ప్రభుత్వానికి మచ్చ పడకుండా చూసుకోవడానికే నేతలు ప్రాధాన్యత ఇవ్వడం తో రైతులకు ఇది పెద్ద ద్రోహమే అవుతుందన్నారు . సాధారణంగా ఒక పుట్టి (850) కేజీలు ఉండాలి, కానీ ప్రస్తుతం 940 కేజీల వరకు అంటే దాదాపు 90 నుండి 100 కేజీలు అదనంగా తీసుకుంటున్నాన్నారు. దళారులు, వ్యాపారులు కుమ్మక్కై పుట్టి (850)రూ. 17, వేల నుండి 16,500 రూపాయలకు ధాన్యం కొనుగోలు చేస్తున్నారు, దీనివల్ల రైతులు భారీగా నష్టపోతున్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో అవి ఎక్కడా కనిపించడం లేదన్నారు. రైతులకు ధాన్యం నిల్వ చేయడానికి గోనె సంచులు లేవు, రవాణా సౌకర్యాలు కరువయ్యాయి అని తెలిపారు. గతంలో వరి కోత ఖర్చు ₹2,200 ఉంటే, ఇప్పుడు అది ₹2,600 కు చేరింది, యూరియా ధరలు కూడా బాగా పెరిగాయి గిట్టుబాటు ధర లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. సోమిరెడ్డి రైతుల పక్షాన నిలబడకుండా మిల్లర్లతో కుమ్మక్కయ్యాడు సోమిరెడ్డి రెండు రోజుల క్రితం మిల్లర్ల వ్యవహార శైలి బాగాలేదంటూ తీవ్ర విమర్శలు గుప్పించాడు.కలెక్టరేట్ లో ఆదివారం జరిగిన సమావేశంలో తాను మిల్లర్లతో మాట్లాడానని మిల్లర్లు కచ్చితంగా 940 కేజీలు అనగా 90 కేజీలు తరుగు ఇవ్వాల్సిందేనని పట్టుబడుతున్నారని చెప్పడంతో,మిల్లర్లతో మీరెందుకు మాట్లాడారంటూ మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా సోమిరెడ్డిని మందలించినట్లు తెలుస్తుందన్నారు. రైతులు పండించిన పంటను అమ్ముకోలేక, వర్షాలకు తడిసిపోతుందేమోనన్న భయంతో, దళారులకు తక్కువ ధరకే ధాన్యాన్ని తెగ నమ్ముకుంటున్నారు. రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది తక్షణమే ప్రభుత్వం స్పందించి మద్దతు ధరతో ధాన్యం సేకరించాలన్నారు.

అధికారులు ఫోన్ లకు అందుబాటులో ఉండటం లేదు, ధాన్యం కొనుగోలుపై వారికి సరైన అవగాహన లేదన్నారు.. జిల్లా లో ధాన్యానికి మద్దతు ధర రాకపోవడంతో ఆత్మహత్యలే శరణ్యం అనేలా రైతుల పరిస్థితులు ఉన్నాయన్నారు. గతంలో జగన్ మోహన్ రెడ్డి హయాంలో పుట్టి (850) కేజీలు,మద్దతు ధర కంటే 25% అధికంగా (దాదాపు ₹24,000 - ₹25,000) వేల రూపాయలు రైతులకు లభించేదన్నారు.ప్రస్తుతం మద్దతు ధర కంటే 25% నుండి 35% తక్కువ ధరకు రైతులు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడింది, దీనివల్ల రైతులు భారీగా నష్టపోతున్నా రన్నారు. ఆదివారం జిల్లాకు వచ్చిన మంత్రి పర్యటన కేవలం భ్రమ సృష్టించడానికే తప్ప, క్షేత్రస్థాయిలో రైతులకు ఒరిగిందేమీ లేదన్నారు.గతంలో జగన్ మోహన్ రెడ్డి హయాంలో రైతులకు అన్ని విధాలా అండగా నిలిచాం 'రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది' అనే నినాదంతో పని చేశా మని తెలిపారు. కూటమి ప్రభుత్వం 'అన్నదాత సుఖీభవ' కింద ఇస్తామన్న ఆర్థిక సాయం ఒక సంవత్సరం ఎగనామం పెట్టడంతోపాటు సక్రమంగా సకాలంలో అందించడం లేదన్నారు. జిల్లా లో మార్కెట్‌లోకి సుమారు 25 లక్షల టన్నుల పైగా ధాన్యం వస్తుందని అంచనా ఉంటే, ప్రభుత్వం కేవలం 1.5 లక్షల టన్నులు మాత్రమే సేకరిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.మంత్రి మరో 50 వేల టన్నులు పెంచుతామని చెప్పినా, అది మొత్తం దిగుబడిలో చాలా తక్కువ (దాదాపు 6-8%) శాతం మాత్రమే

సొసైటీ ఛైర్మన్ లు రైతులకు అండగా ఉండాల్సింది పోయి, దళారులుగా మారి తక్కువ ధరకు ధాన్యం కొంటూ,పాస్ బుక్కులు తీసుకుని రైతులకు అందాల్సిన కనీస మద్దతు ధర దక్కకుండా తామే దోచుకుంటున్నారని తెలిపారు. రైతులకు అందించాల్సిన గోనె సంచుల కొరత తీవ్రంగా ఉంది,రవాణా సౌకర్యాలు కూడా కల్పించడంలో అధికార యంత్రాంగం విఫలమైందన్నారు.ప్రతి గింజా కొంటామని మాట ఇచ్చిన కూటమి ప్రభుత్వం, ఆచరణలో విఫలమైందన్నారు . తక్షణమే కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో తెరిచి, చివరి గింజ వరకు మద్దతు ధరకు కొనుగోలు చేయాల్సిందే. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రైతుల పక్షాన నిలబడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. రైతుల కష్టాలను గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తాం, రైతులకు గిట్టుబాటు ధర దక్కే వరకు విశ్రమించమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్సీపి ఉపాధ్యక్షుడు మండల వెంకట శేషయ్య కసుమూరు సర్పంచ్ కడివేటి శివకుమార్ మండల స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.



## కృత్రిమ మేధస్సు ఏఐ పై శిక్షణ

**పలమనేరు మార్చి 31( మనసులో మాట):** ఎస్ వి సి ఆర్ ప్రభుత్వ అధికారి కళాశాలలో పి యం ఉష పథకంలో భాగంగా ఎస్ కే పి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల గుంతకల్ వారి సహకారంతో కృత్రిమ మేదస్సు ఏఐపై ప్రత్యేక కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశులు మాట్లాడుతూ.... నేటి ప్రపంచీకరణ వ్యవస్థలో ఏఐ వంటి సాంకేతిక పరిజ్ఞానం అన్ని రంగాలలో కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. విద్యార్థులు ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి పలమనేరు డి.ఎస్.పి దేగల ప్రభాకర్ మాట్లాడుతూ.... సాంకేతిక పరిజ్ఞానం సమాజ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని ఏ ఐ వంటి సాంకేతికతను సక్రమంగా వినియోగించుకోవడం యువత మంచి అవకాశాలను సృష్టించుకోవచ్చునని విద్యార్థులకు సూచించారు. అనంతరం రిసోర్స్ పర్సన్ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ.... ఏఐ అనేది భవిష్యత్తు ప్రపంచాన్ని తీర్చిదిద్దే ప్రధాన శక్తి అని విద్యార్థులు దీని ప్రాథమిక సూత్రాలను అవగాహన చేసుకుని ముందుకు వెళ్లాలని తెలిపారు. అనంతరం డిఎస్పీ చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె నందీశ్వరయ్య, ఐ జి ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ షేక్ బెనజీర్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల రక్షణ బాధ్యత అధికారులదే

### - సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి



**సర్వేపల్లి మనసులో (మార్చి 31)..** ప్రభుత్వ భూముల రక్షణ బాధ్యత అధికారులదే అని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచించారు. తోటపల్లి గూడూరు మండలం పాపిరెడ్డిపాళెంలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం కార్యక్రమాలలో సోమవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి మాట్లాడుతూ బాటలు, కాలువ కట్టలు, శ్మశానాలు ఆక్రమణకు గురవుతుంటే అధికారులుఏం చేస్తున్నట్టు అని మండిపడ్డారు. ఆక్రమణల తొలగింపు విషయంలో కఠినంగా వ్యవహరించాలన్నారు. పాపిరెడ్డిపాళెంలో రూ.43 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లతో పాటు సర్పంచ్ కదురు వెంకట సుబ్బయ్య కట్టించిన రెండు చావిడిలను ఆయన ప్రారంభించారు.. శ్రీ కనకమ్మ దేవస్థానాన్ని, శివాలయాలను సందర్శించి ప్రత్యేక పూజల నిర్వహించారు. మా సొంతూరితో సమానమైన పాపిరెడ్డిపాళెంలో అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ గ్రామ అభివృద్ధికి ఆల్తూరి మహేష్ రెడ్డి, గిరీష్ రెడ్డి అండదండలు ఉంటాయన్నారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలోనూ గ్రామంలో రూ.2.50 కోట్ల నిధులతో చాలా అభివృద్ధి పనులు చేశాం. ఈ రోజు కూడా రూ.43 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ప్రారంభించామన్నారు. శ్మశాన అభివృద్ధి పనులకు శాంతా బయోటెక్ అధినేత రూ.10 లక్షలు అందిస్తానని ప్రకటించారు. శ్మశానానికి వెళ్లే దారి ఆక్రమణకు గురైందని గ్రామస్తులు నా దృష్టికి తెచ్చారు.వెంటనే ఆక్రమణలు తొలగించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. అధికారులు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఏపీ మోడల్ స్కూల్‌లో రేపటి (2వ తేది) నుంచి

## ఐఐటి, జేఈఈ ఈఏపీ సెట్ కోచింగ్

### - వెంకటగిరి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తులసి జ్యోతి




నెల్లూరు /వెంకటగిరి(మనసులో మాట )మార్చి 31: ఎపి జోన్-4 పరిధిలోని ఏ.పీ. మోడల్ స్కూల్స్‌కు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం వెంకటగిరిలోని ఎపి మోడల్ స్కూల్ నందు జోనల్ స్థాయిలో ఐ ఐటి, జేఈఈ ఈఏపీ సెట్ కోచింగ్ నెల రోజుల కార్యక్రమం ప్రారంభమవుతుందని ఎపి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డి. తులసి జ్యోతి మంగళవారం విలేఖరులతో చెప్పారు.

ఈ కోచింగ్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా ఏప్రిల్ 1 నుండి ఏప్రిల్ 30 వరకు నిర్వహించబడుతుందని ఆమె తెలిపారు. ఈ శిక్షణ కొరకు ఆన్‌లైన్ మరియు ఆఫ్ లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా విద్యార్థులను ఎంపిక చేసుకొని ఈ శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, కడప, అనంతపురం, సత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో, జోన్ 4 పరిధిలో ఎంపికయిన మొత్తం 100 మంది బాలురకు ఈ ప్రత్యేక శిక్షణ అందించబడుతుందని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐ ఐ టి/ జేఈఈ ఎం సెట్ శిక్షణలో అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యార్థులకు నాణ్యమైన కోచింగ్ అందించడంతో పాటు, అభ్యాస పాఠ్యపుస్తకాలు (స్టడీ మెటీరియల్), రోజువారీ పరీక్షలు మరియు వారాంత పరీక్షలు నిర్వహించబడతాయన్నారు. అదేవిధంగా ఈ కోచింగ్ కార్యక్రమం రెసిడెన్షియల్ విధానంలో నిర్వహించబడుతూ, విద్యార్థులకు పోషకాహారంతో కూడిన ఆహారంఅందించబడుతుందని ఆమె వివరించారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కావలసిన మార్గదర్శకత్వం, వ్యూహాలు, పాఠ్య సహాయం ఏంటో అందించబడుతుంది తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఈ కోచింగ్ కార్యక్రమాన్ని ఎపి ప్రభుత్వం ప్రయోజనకరంగా నిర్వహిస్తుందని, ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ శ్రీమతి తాహెరా సుల్తానా , ఏ ఎం ఓ కె. కృష్ణవేణి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారని ప్రిన్సిపాల్ తులసి జ్యోతి తెలిపారు.

## జలజీవన్ మిషన్ కింద వాకాడు మండలానికి రూ.11.49 కోట్లు మంజూరు

### ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కృతజ్ఞతలు



**నెల్లూరు /వాకాడు(మనసులో మాట )మార్చి 31:** జలజీవన్ మిషన్ పథకం కింద వాకాడు నియోజకవర్గంలో త్రాగునీటి కొరత తీవ్రంగా ఉన్న పంచాయతీల అభివృద్ధి కోసం సింగిల్ విలేజ్ స్కీమ్ ద్వారా రూ.11 కోట్ల 49 లక్షల 51 వేల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని గూడు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ తెలిపారు .ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లకు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పర్యటించినప్పుడు త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ప్రజలు తెలియజేశారని చెప్పారు. రానున్న వేసవి దృష్ట్యా త్రాగునీటి కొరత నివారణ కోసం పైప్‌లైన్‌లు, బోర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా, ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు.

మంజూరైన నిధులు (వాకాడు మండలంలోని
తిరుమూరు గ్రామంకు రూ.45.27 లక్షలు
వాల్లమేడుకు రూ.15.86 లక్షలు
వాగర్రుకు రూ.19.52 లక్షలు
శ్రీహరిపురంకు రూ.9.76 లక్షలు
నిడిగిర్తికు రూ.9.75 లక్షలు
గొల్లపాలెం కు రూ.29.28 లక్షలు
పూడిరాయి దొరువుకు రూ.12.48 లక్షలు

నియోజకవర్గంలో నీటి కొరత అధికంగా ఉన్న ప్రాంతాల అభివృద్ధి కోసం మొత్తం 32 పనులకు ఈ నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యతో గ్రామాల్లో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఘనంగా రావులచెరువులో కొల్లాపురమ్మ బోనాల వేడుకలు



**ధర్మవరం మార్చి 31 (మనసులో మాట)..** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం రూరల్ మండలంలోని రావులచెరువు గ్రామంలో కొల్లాపురమ్మ జ్యోతి బోనాల వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించబడ్డాయి. మంగళవారం నిర్వహించిన ఈ వేడుకలు గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయి. ఈ సందర్భంగా గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించారు. రంగురంగుల దుస్తులు ధరించి, తలపై అలంకరించిన బోనాలతో మహిళలు ఊరేగింపులో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామ వీధులన్నీ భక్తి గీతాలతో, డప్పుల శబ్దాలతో మార్మోగిపోయాయి. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఎంతో క్రమశిక్షణతో సాగింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసులు కూడా తగిన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఊరేగింపు అనంతరం గ్రామంలోని కొల్లాపురమ్మ ఆలయానికి చేరుకున్న భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రతి సంవత్సరం ఉగాది, శ్రీరామనవమి పర్వదినాల సందర్భంగా ఈ బోనాల వేడుకలను నిర్వహించడం గ్రామంలో ఆనవాయితీగా కొనసాగుతోంది. కొల్లాపురమ్మ తల్లి గ్రామ ప్రజలను కాపాడుతూ, వారికి ఆయురారోగ్యాలను ప్రసాదిస్తుందని స్థానికులు గాఢ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

ఈ వేడుకల్లో గ్రామ మహిళలు, యువత, పెద్దలు సహా భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. కార్యక్రమం మొత్తం భక్తి, సంప్రదాయం, సామూహిక ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.

## కేవలం ఓట్ల కోసం విష ప్రచారం చేయడం దారుణం..

### - మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి




**ధర్మవరం మార్చి 31(మనసులో మాట)..** కేవలం ఓట్ల కోసం విషప్రచారం చేయడం దారుణమని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో వైయస్సార్సీపి ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షుడిగా నియమితులైన బడన్నపల్లి నరసింహులు ఆధ్వర్యంలో కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని గజమాలతో ఘనంగా సన్మానించారు. తదుపరి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన రాజ్యాంగం భారతదేశంలోని ప్రతి పౌరుడికి వర్తిస్తాయని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలు, మైనారిటీలకు సంబంధించిన రిజర్వేషన్లు అయినా ఒక జీవన ప్రమాణాలు పెంచే విధంగా అంబేద్కర్ తీసుకొని రావడం జరిగిందని వారు గుర్తు చేశారు. వీటిని గుర్తు చేసుకోకుండా ఒకటే కులం మీద మతం మీద ఏ విధంగా ఓట్లు తెచ్చుకోవాలో వివక్ష చూపడం బాధాకరమన్నారు. నేడు ఎక్స్పోర్ట్ చేయడంలో మూడో స్థానంలో మనం ఉన్నామని తెలిపారు. కుల మతాలకు తేడా లేకుండా ప్రగతి వైపు ముందుకు వెళ్లేలా పాలకులు ఆలోచించాలన్నారు. అన్ని కులాల వారి అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించే ఏకైక పార్టీ వైఎస్ఆర్సిపి పార్టీ అని తెలిపారు. ప్రస్తుత అధికార పార్టీ ఓట్లు దండుకోవడం, రాజకీయాలు చేయడం, విద్వేషాలు రగిలించేందుకు కుట్రలు పన్నుతున్నారని వారు తీవ్రంగా విమర్శించారు. అన్ని మతాలు కులాలను కలుపుకొని పోయే వారే నిజమైన నాయకుడు అని తెలిపారు. నేడు దేశంలోనూ రాష్ట్రంలో జరుగుతున్న మతపరమైన రాజకీయాలు అధ్వానంగా ఉన్నాయని వారు మండిపడ్డారు. భారతదేశంలోని పౌరులు సిద్ధాంతాలను వ్యతిరేకించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి అది నక్సలిజంగా మారిందన్నారని వారు గుర్తు చేశారు. అదేవిధంగా ప్రతి పౌరుడు దేశము, రాష్ట్రము, తమతమ ఊర్ల కోసం పోరాడాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. వైఎస్ఆర్సిపి పార్టీ సామాజిక న్యాయం అనే అంశం మీద ముందుకు వెళుతోందని తెలిపారు. కులమత విద్వేషాల నుంచి బయటపడి ప్రగతివైపు ముందుకు వెళ్లేలా పాలకులు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సెల్ కార్యదర్శి చౌడప్ప, రూరల్ ఎస్సీ అధ్యక్షుడు రాంగోపాల్, మాజీ కౌన్సిలర్లు గజ్జల శివ, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, కేశగాల రంజిత్ కుమార్, సాకే విజయ్ కుమార్, అజంతా కృష్ణ, గరిడంపల్లి నారాయణస్వామి, కేశగాల కృష్ణమూర్తి, అంజి, రాఘవ, నాగేంద్ర ,గంటాపురం దాము రమేష్ ఎస్సీ ఎస్టీ సెల్ బొమ్మన్న,తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య యత్నం



**ధర్మవరం మార్చి 31 (మనసులో మాట)..** పట్టణంలోని గీతా నగర్ కు చెందిన పావని అనే గృహిణి భార్యాభర్తల గొడవల విషయంలో గొంతు ను చేతిని బ్లేడుతో కోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యుడు వెంటనే ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భర్త ఏడుకొండలు నిత్యం మద్యం సేవిస్తూ తనను దూషిస్తూ కొట్టాడని, కేవలం 500 రూపాయల విషయంలో తనను వేధింపులకు గురి చేశాడని, దీంతో తాను తీవ్ర మనస్థాపనతో బ్లేడుతో గొంతు కోసుకొని చేతులు కోసుకొని ఆత్మహత్యాయత్నం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రాథమిక వైద్య చికిత్సలు అందించిన తర్వాత అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యులు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

# సర్వేపల్లి సమగ్ర అభివృద్ధే మా ఆకాంక్ష

## - వైసీపీ పాలనలో కాకాణి కక్ష కట్టి అడ్డుకున్న పనులన్నీ పూర్తి చేస్తాం

## - స్వచ్ఛ ఆంధ్రలో అందరూ భాగస్వాములు కావాలి - ఎమ్మెల్యే సోమిరెడ్డి





**సర్వేపల్లి మనసులో మాట (మార్చి 31)..** సర్వేపల్లి సమగ్ర అభివృద్ధే మా ఆకాంక్ష అని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు.స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం పొదలకూరులో 37 స్వచ్ఛ రథాలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు.

ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలి..చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా నిర్ణీత ప్రదేశంలోనే వేయాలన్నారు.కూటమి ప్రభుత్వం ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు.తల్లికి వందనం పథకంతో గిరిజనుల్లో బడికి వెళ్లే బిడ్డల సంఖ్య పెరిగిందన్నారు.

గత వైసీపీ పాలనలో ఒక్క బిడ్డకే అమ్మ ఒడి పరిమితం చేశారు..మన ప్రభుత్వంలో తల్లికి వందనం ద్వారా ఎంత మంది బిడ్డలుంటే అందరికీ ప్రయోజనం కలిగిస్తున్నా మన్నారు.

మన జిల్లాలో గిరిజనులు చాలా మంది చాలా దుర్భరమైన పరిస్థితిలో ఉన్నారు. చల్లా యానాదుల పరిస్థితి మరీ దారుణంగా ఉందన్నారు.

ఈ సమస్యను ఇటీవల జిల్లాకు వచ్చిన జాతీయ ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు.ఏజెన్సీ ప్రాంతాల్లో అమలు చేస్తున్న కేంద్ర పథకాలను నెల్లూరు మైదాన ప్రాంతంలోని గిరిజనుల కోసం కూడా అమలు చేయాలని కోరాను.

రానున్ననెలలో జరిగే ఎస్టీ కమిషన్ సమావేశం నిర్ణయం తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

సీఎస్ఆర్ నిధులతో పొదలకూరు మండలంలోనూ అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నాం మని తెలిపారు.పొదలకూరు మండలానికి చేసేందేమీ లేకపోగా 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అనేక పనులను వైసీపీ పాలనలో కాకాణి అర్ధంతరంగా నిలిపేశాడని దుయ్యపట్టారు..

కాకాణి అడ్డుకున్న పనులన్నింటిని పూర్తి చేస్తా మని హామీ ఇచ్చారు. త్వరలోనే అదానీ ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి మెగా వాటర్ ప్లాంటు, తోడేరు స్టేడియంను పరిశీలిస్తామనీ తెలిపారు.

అదానీ ఫౌండేషన్ సహకారంతో మెగా వాటర్ ప్లాంటును పునరుద్ధరించే ప్రయత్నంలో ఉన్నామన్నారు

సోమశిల దక్షిణ కాలువ పెండింగ్ పనులు పూర్తి చేయడానికి కట్టుబడి ఉన్నామన్నారు.

గంటా రమణయ్య సొంత నిధులతో పెండింగ్ పనులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చివున్నారు.18ఆర్ కాలువ పనుల బాధ్యత కూడా మాపైనే ఉంది

మనుబోలు రైతుల చిరకాల స్వప్నం దేగపూడి - బండేపల్లి కాలువ పనులు కూడా పూర్తి చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అధికారులు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జెండా మాత్రమే కాదు భావజాలం ప్రతి గడపకు చేరాలి

## - మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు

ధర్మవరం మార్చి 31(మనసులో మాట) ధర్మవరం రూరల్ మండలానికి సంబంధించి, ఎన్డీఏ కార్యాలయంలో రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన మన ఊరు మన జెండా కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా రూరల్ మండల అధ్యక్షులు గొట్లూరు చంద్ర అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి హరీష్ బాబు మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న మన ఊరు మన జెండా కార్యక్రమం కేవలం ఒక కార్యక్రమం కాదని, ఇది పార్టీ భావజాలాన్ని ప్రజల గుండెల్లో నాటే ఒక సమగ్ర ఉద్యమమని పేర్కొన్నారు. ధర్మవరం రూరల్ మండలంలోని ప్రతి గ్రామం, ప్రతి బూత్ కేంద్రంగా పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యకర్తలు ప్రజల మధ్యకు వెళ్లి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను సులభంగా అర్థమయ్యేలా వివరించడంతో పాటు, ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కట్టుబడి ఉండాలని తెలిపారు. జెండా ఎగరవేయడం ఒక ప్రతీక మాత్రమేడ ఆ జెండా వెనుక ఉన్న సిద్ధాంతాన్ని ప్రతి ఇంటికి చేరవేయడం మన బాధ్యత అని హరీష్ బాబు స్పష్టం చేశారు. గ్రామాల్లో సేవా కార్యక్రమాలు, యువతతో చర్చలు, మహిళలతో అవగాహన సమావేశాలు నిర్వహిస్తూ పార్టీకి ప్రజాదరణ పెంచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీకి మరింత బలమైన స్థానం ఏర్పడుతుందని, ప్రజలతో నేరుగా మమేకం అవడం ద్వారా పార్టీపై విశ్వాసం పెరుగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

జిల్లా ప్రధానకార్యదర్శి సాకే ఓబులేష్, రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు పోతుకుంట రాజు, ఏలుకుంట్ల లక్ష్మీనారాయణ, పోతునాగేపల్లి లక్ష్మీనారాయణ, మండల, గ్రామ స్థాయి నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ లో ప్రనవసాయి స్కూల్ విద్యార్థులు అద్భుత విజయం

**ధర్మవరం మార్చి 31 (మనసులో మాట)..** తమిళనాడు సో-క్యోకుషిన్ (చిన్నూస్ అసోసియేషన్) అనంతపురంలో జరిగిన దక్షిణ భారత స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ - 2026 లో పట్టణంలోని కాగితాల వీధి వద్ద గల ప్రణవ్ సాయి స్కూల్ విద్యార్థులుఅద్భుతమైన విజయాన్ని నమోదు చేసిధర్మవరం పేరును నిలబెట్టారు అని కరెస్పాండెంట్ కృష్ణ కిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగారు పతకాలు: బి. హేమంత్ ప్రథమ స్థానం కైవసం చేసుకోగా,వెండి పతకాశీ: చందన ద్వితీయస్థానం ,కాంస్య పతకాలు: మోక్షత , తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు అని తెలిపారు. క్రమశిక్షణ, ఏకాగ్రత నిరంతర సాధనతోనే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు.మా విద్యార్థులందరికీ వారి తల్లిదండ్రులకు కరస్పాండ్ కృష్ణ కిషోర్ ఉపాధ్యాయ బృందం విజేతల కు హృదయపూర్వక అభినందనలు. తెలిపారు.

# ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ధర్నా..




**పలమనేరు మార్చ్ 31 ( మనసులో మాట) :** ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పలమనేరు మండల ఐసిడిఎస్ కార్యాలయం నందు మంగళవారము ధర్నా నిర్వహించారు.మే నెల మొత్తం వేసవి సెలవులు అమలు చేయాలని వేతనాలు పెంచాలని తెలియజేశారు. మే నెలలో ఎండల తీవ్రత అత్యధికంగా ఉంటుంది. ఇప్పటినుంచి ఎండలో తీవ్రమైనవి. మే నెలలో ప్రీస్కూల్ పిల్లలకు సెంటర్కు పంపడానికి తల్లిదండ్రులు ఇష్టపడడం లేదు. గర్భిణీ స్త్రీలు కూడా సెంటర్ కి వచ్చే పరిస్థితి లేదు.అదేవిధంగా మధ్యాహ్నం నుండి అంగన్వాడి సిబ్బంది కూడా ఇండ్లకు వెళ్లడానికి వడదెబ్బకు గతంలో కూడా లోనయ్యారు. ఇప్పుడు కూడా అదే పరిస్థితి ఉంటుందన్నారు. అందువలన మే నెల మొత్తం ప్రీ స్కూల్ పిల్లలకు సెలవులు ఇవ్వాలని కోరుతున్నాము.దీంతోపాటు గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని ప్రభుత్వానికి ఇప్పటికే పలుమార్లు తెలియజేశాము. ఐసిడిఎస్ వారికి వినతి పత్రాన్ని అందించారు.ఈ విషయాలపై ఈ నెల 31న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాజెక్టు కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేస్తున్నాము. మండల కార్యదర్శిఅధ్యక్ష కార్యదర్శులు పద్మ.భారతి, లత, లోహిత స్వాతి కృష్ణవేణి కళా రజిని వీరమ్మ విజయ రత్న రెడ్డమ్మ మొదలగువారు పాల్గొన్నారు.

# మృతుడి పార్థవదేహానికి నివాళులర్పించిన కొప్పాల రఘు

## - మృతుడు కొప్పాల బాల అంకయ్య అంతిమయాత్రలో పాల్గొన్న ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ బృందం

## - మృతుడి హత్య వెనక అగ్రకులస్తుడు వ్యూహం.. - ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని యాడ్ చేయాలి



**నెల్లూరు బ్యూరో (మనసులో మాట )మార్చి 31:** నెల్లూరు రూరల్ సబ్ డివిజన్ పరిధిలోనే కొడవలూరు పోలీస్ స్టేషన్ లిమిట్స్ నందు గండవరం గ్రామ సమీప పొలాల్లో నిన్న జరిగిన జంట హత్యల ఘటనలో అన్యాయంగా హంతకుల చేతిలో హత్యకు గురి కాబడిన బుచ్చి మండలం, కాగులపాడు గ్రామం కాపురస్తులు కొప్పాల బాల అంకయ్య పార్ధవ దేహానికి ఘనంగా నివాళు లర్పించిన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు, జిల్లా విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు.

ఈ సందర్భంగా మృతుడు కొప్పాల పాలఅంకయ్య అంతిమయాత్రలో వారి బృందంతో పాల్గొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి మృతికి కారణమైన అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు.

ఈ హత్యకు కారణమైన కుందుర్తి వెంకటేష్ వివాహేతర సంబంధం కారణం వల్ల ఏర్పడిన వ్యక్తిగత గొడవలే కారణమని కొప్పాల బాల అంకయ్యకు ఎలాంటి సంబంధం లేనప్పటికీ హంతకులు అత్యంత దారుణంగా హతమార్చడం బాధాకరమైన విషయం అని తెలిపారు.

మృతుల హత్య వెనక ఓ అగ్రకులస్తుడు వ్యూహం అందరూ ఒకే కులానికి చెందినవారైనప్పటికీ వారి వెనకాల ఓ అగ్రకులానికి చెందిన వ్యక్తి వ్యూహమే ఈ హత్యకు కారణాలైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుందుర్తి వెంకటేశ్వర్లుకు ఆ యొక్క అగ్రకులాల వ్యక్తితో పాత కక్షలు ఉన్నట్లు తెలిసింది. కొప్పాల బాల అంకయ్యకు గడ్డి చుట్టే సొంత మిషన్ ఉన్నందువల్ల దగదర్తి, కొడవలూరు, బుచ్చి, విడవలూరు మండలాల ప్రాంతాల్లో వరి కోతలు సమయంలో రైతులతో మాట్లాడుకుని పొట్టకూటికోసం గడ్డి చుట్టే మిషన్ రన్ చేసేవాడు. ఈ క్రమంలో తన మిషన్ కు డీజల్ కావలసి వచ్చి గండవరం దగ్గరలో ఉన్న పెట్రోల్ బంకు వెళ్లే క్రమంలో రాత్రి సమయంలో కుందుర్తి వెంకటేశ్వర్లు వెంటపెట్టుకొని బైక్ తిరిగి పెద్దపుత్తేడు గ్రామానికి వస్తుండగా మార్గం మధ్యలో కుందుర్తి వెంకటేశ్వర్లుతో పాటు కొప్పాల బాలఅంకయ్యను 10మందికి పైగా అడ్డగించి బలమైన మారణ ఆయుధాలతో హంతకులు దాడి చేసి హతమార్చడం జరిగి ఉంటుందని తెలిపారు. వారి వ్యక్తిగత కక్షలకు బాలఅంకయ్యకు ఎలాంటి సంబంధం లేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్త పరిచారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని యాడ్ చేయాలి కొప్పాల బాలఅంకయ్య హత్యకు గల కారణాల గురించి నెల్లూరు రూరల్ డి.ఎస్.పి ఘంటమనేని శ్రీనివాస రావుతో ఫోన్లో సంప్రదించగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకే కుందుర్తి బాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హంతకులపై క్రైమ్ నెం.21/2026గా కేసు నమోదు చేయబడిందని ఇందుకుగాను అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్న జిల్లా ఎస్పీ గారు ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ముద్దాయిల ఆచూకీ కొరకు మెరుపు చర్యలు చేపట్టి హత్యకు కారకులైన ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో అగ్రకులానికి చెందిన ముద్దాయి పేరు ఆధారంగా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ పి ఓ ఏ యాక్ట్ ను కూడా యాడ్ చేసే విధంగా జిల్లా కలెక్టర్ ని, జిల్లా ఎస్పీ ని కలిసి కొప్పాల బాల

అంకయ్య కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తామని బాధితుల తరఫునుంచి కొప్పాల రఘు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు వీ. వెంకటేశ్వర్లు, ఆత్మకూర్ కన్వీనర్ మస్తాన్, వెంకట్రావు, రామయ్య, రవి, అశోక్, కళ్యాణ్ కుటుంబ సభ్యులు మరియు గ్రామ ప్రజలు ఉన్నారు.

# ఆంధ్ర ప్రదేశ్ హాకీ రాష్ట్ర జట్టుకు సత్యసాయి జిల్లా క్రీడాకారులు

## - ఆంధ్రప్రదేశ్ హాకీ ఉపాధ్యక్షులు బి. సూర్యప్రకాష్



**ధర్మవరం మార్చి 31 (మనసులో మాట)..** ఏప్రిల్ 1వ తేదీ నుండి 11వ తేదీ వరకు జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచి పట్టణంలో జరుగనున్న 16వ జాతీయస్థాయి సబ్ జూనియర్ బాలికల హాకీ ఛాంపియన్ షిప్ లో పాల్గొనే హాకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు సత్యసాయి జిల్లా ధర్మవరం కు చెందిన వైష్ణవి,నవ్య, శ్రీలేఖ, భవ్య, ఎంపికైనట్లు హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ బి.సూర్యప్రకాష్ తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర జట్టుకు ఎంపికైన క్రీడాకారులను హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్, హాకీ సత్యసాయి జిల్లా జనరల్ సెక్రటరీ బి. సూర్య ప్రకాష్, హాకీ సత్యసాయి జిల్లా గౌరవ అధ్యక్షులు బండి వేణుగోపాల్, పళ్ళెం వేణుగోపాల్, హాకీ సత్యసాయి జిల్లా ప్రెసిడెంట్ బీ.వీ శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ ఉడుముల రామచంద్ర, గౌరీ ప్రసాద్, మహమ్మద్, అస్లాం, ఊకా రాఘవేంద్ర, ట్రెజరర్ అంజన్న, జాయింట్ సెక్రటరీ అరవింద్ గౌడ్, జెన్నే చంద్రశేఖర్, డైరెక్టర్లు మారుతి ప్రసాద్, ఇర్షాద్, అమునొద్దీన్, కిరణ్, సత్యసాయి జిల్లా హాకీ కోచ్ హస్సేన్ అభినందన శుభాకాంక్షలు తెలియజేసారు.

# సజావుగా జరిగిన చివరి సర్వసభ్య సమావేశం

## - ఎంపీడీవో ఎం.లలిత



ధర్మవరం మార్చి 31(మనసులో మాట) పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో చివరి సర్వ సభ్య సమావేశం సజావుగా జరిగింది. ఈ సమావేశంలో ఎంపీపీ రమాదేవి ఆధ్వర్యంలో 20 గ్రామ పంచాయతీలలో సాధించిన అభివృద్ధి కార్యక్రమాలపై వివరణ తెలియజేశారు. ప్రస్తుతం ఎండాకాలం ఉన్నందున నీటి కొరత లేకుండా చూడాలని, గ్యాస్ కొరత లేకుండా చూడాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ తప్పనిసరి అని తెలిపారు. నీటి కొరత ఉన్నచోట ముందుగానే గుర్తించి అవసరమైన చోట ట్యాంకర్లను పంపాలని తెలిపారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి పాటుపడిన సర్పంచులకు ఎంపీపీలకు ప్రత్యేక కృతజ్ఞతలను నూతన ఎంపీడీవో లలిత తెలియజేశారు. 2026 మార్చి నెల నాటికి పదవీకాలం పూర్తి కావడంతో, అభినందన సభను కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ రమాదేవి వైస్ ఎంపీపీ ప్రతాపరెడ్డి తాము చేసిన అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేశారు. తదుపరి 20 మంది సర్పంచులతో పాటు ఎంపీపీ రమాదేవి, వైస్ ఎంపీపీ ప్రతాప్ రెడ్డిని ఘనంగా అధికారులు సత్కరించారు. తదుపరి ఇక్కడ నుండి బదిలీ అయిన సాయి మనోహర్ని కూడా వారు చేసిన సేవలను కొనియాడుతూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు, డిప్యూటీ ఎంపీడీవో వెంకటేశు, శేషావలి, 20 మంది పంచాయతీ కార్యదర్శులు, ఏవో అబ్దుల్ నబీ, కార్యాలయ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యుద్ధం పేరు చెప్పుకొని నిత్యావసర సరుకుల ధరలు పెంచుతున్న వారిపై చర్యలు చేపట్టండి

## - సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు



**ధర్మవరం మార్చి 31 (మనసులో మాట)..** యుద్ధం పేరు చెప్పుకొని నిత్యావసరాల సరుకుల ధరలు పెంచుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో సూర్యనారాయణ రెడ్డి కు వినతి పత్రాన్ని నియోజకవర్గ ఇన్చార్జ్ ముసుగు మధు ఆధ్వర్యంలో సమర్పించారు. అనంతరం మధు మాట్లాడుతూ పట్టణం నందు నిత్యావసర సరుకుల ధరలు, గ్యాస్ ధరలు యుద్ధం పేరు చెప్పుకొని విపరీతంగా పెంచడంతో ప్రజలు చాలా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని, నిత్యావసర సరుకులు గోడౌన్ లో స్టాక్ ఉంచుకొని మార్కెట్లో కొరత సృష్టించి ఎక్కువ రేట్లకు అమ్ముతున్నారు అని తెలిపారు.. పేద మధ్య తరగతి కుటుంబాల ప్రజలు రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి ఉంది అని తెలిపారు.. ధర్మవరంలో స్థానికంగా ఎక్కువ చేనేత కార్మికులు ఉండడంతో రేషం,వార్పు, ధరలు పెరగడంతో గిట్టుబాటు ధరలు లేక కార్మికులు ఇబ్బంది పడుతున్నారు అని తెలిపారు. ఇలాంటి సమయంలో నిత్యావసర సరుకుల ధరలు, మరియు గ్యాస్ ధరలు పెరగడంతో ప్రజలు చాలా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ధరలు పెంచుతున్న వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, పట్టణ సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, యువజన సంఘం జిల్లా కార్యదర్శి సకల రాజా, చెన్నంపల్లి శ్రీనివాసులు, మహిళా సమైక్య లీడర్స్ లలితమ్మ,లింగమ్మ, ప్లంబర్స్ కార్మిక సంఘం నాయకులు లక్ష్మీనారాయణ,మసూద్ పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
బుధవారం 01 ఏప్రిల్ 2026


# నగరంలో కొత్త స్టడీహాల్ ప్రారంభం!

**అందుబాటులోకి ప్రశాంతమైన చదువుల నిలయం..**

**ఉన్నత శిఖరాలను అధిరోహించాలని యువతకు పిలుపు..**

**రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి**

**హైదరాబాద్, మార్చి 31 (మనసులో మాట):**

మల్కాజ్ గిరి నియోజకవర్గంలోని గ్రీన్ హిల్స్ కాలనీలో రాధా స్టడీహాల్‌ను రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి.. కార్పొరేటర్ బొంతు శ్రీదేవి.. ఇతర ముఖ్య నేతలతో కలిసి మంత్రి రిబ్బన్ కట్ చేసి ఈ కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చారు. నగరంలోని రద్దీ ప్రాంతాల్లో విద్యార్థులకు చదువుకోవడానికి ప్రశాంతమైన వాతావరణం ఎంతో అవసరమని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

చక్కని వసతులతో విద్యార్థుల కోసం ఈ స్టడీహాల్‌ను ఏర్పాటు చేసిన నిర్వాహకులు రాధా రవి దంపతులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. స్టడీహాల్‌లోని వసతులను స్వయంగా పరిశీలించి.. అక్కడ చదువుకుంటున్న విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు ఇటువంటి కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

**మహనీయులకు నివాళులు**

స్టడీహాల్ ప్రారంభోత్సవం అనంతరం బస్ స్టాండ్ సమీపంలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్.. విప్లవ వీరులు మహాత్మా జ్యోతిరావు పూలే.. సావిత్రిబాయి పూలే విగ్రహాలకు మంత్రి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశాభివృద్ధికి వారు చేసిన కృషిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు.. విద్యార్థులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమయాన్ని వృథా చేసిన ప్రభుత్వం!

**కేరళ ప్రచారం కోసమే సభ వాయిదా..**

**బీఆర్ఎస్ ఎల్పీ ఉప నేత హరీశ్ రావు..**

**కాళేశ్వరంపై కేంద్రమంత్రి వ్యాఖ్యలను ఖండించిన మాజీ మంత్రి**

**హైదరాబాద్, మార్చి 31 (మనసులో మాట):**





ప్రజా సమస్యలు చర్చకు రాకుండా ప్రభుత్వం అసెంబ్లీ సమయాన్ని వృథా చేసిందని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. కేరళ ఎన్నికల ప్రచారం కోసం సభను 30వ తేదీనే వాయిదా వేశారని ఆరోపించారు. ముఖ్యమంత్రి ఢిల్లీ నుండి వస్తున్నారని ఒకరోజు.. కేరళ నుండి వస్తున్నారని మరోరోజు గంటల కొద్దీ కాలయాపన చేశారని మండిపడ్డారు. విద్యుత్ ఉద్యోగులకు చెక్కులు ఇచ్చే పేరుతో కూడా విలువైన సమయాన్ని పాడు చేశారని ధ్వజమెత్తారు. సభలో ముఖ్యమంత్రి వాడుతున్న భాష అనాగరికమని.. తలలు తీస్తామన్న సభ్యులపై చర్యలు ఎందుకు లేవని ప్రశ్నించారు.

**కాళేశ్వరం తెలంగాణకు వరప్రదాయిని**

కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలు సరికావని హరీశ్ రావు ఖండించారు. ఈ ప్రాజెక్టుకు కేంద్రమే అన్ని అనుమతులు ఇచ్చిందని.. గడ్కరీ వంటి ప్రముఖులు దీనిని తెలంగాణకు వరప్రదాయినిగా కొనియాడారని గుర్తు చేశారు. కేంద్రం ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేలో కూడా కాళేశ్వరం వల్ల సాగు భూమి పెరిగిందని అంగీకరించారని తెలిపారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి సైతం అసెంబ్లీలో ఇదే విషయాన్ని నివేదికలో పేర్కొన్నారని వివరించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రాజెక్టుపై బురద జల్లుతున్నారని ఆయన విమర్శించారు.

**రైతులపై కోపం చూపవద్దు**

కేవలం 50 కోట్ల రూపాయలు కేటాయిస్తే మరో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని.. దీనిపై గత రెండేళ్లలో 20 లేఖలు రాసినా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించడం లేదని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీపై ఉన్న కోపాన్ని రైతులపై చూపవద్దని హితవు పలికారు. సీఆర్ పాటిల్ క్షేత్రస్థాయిలో రైతులను అడిగితే నీళ్లు ఎలా వచ్చాయో తెలుస్తుందని సూచించారు. అసెంబ్లీలో తమ గొంతు నొక్కే ప్రయత్నం చేసినా.. ప్రజాక్షేత్రంలో ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు. అవాస్తవాలతో ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని డిమాండ్ చేశారు.

# ఆస్తి పన్ను ముందస్తు చెల్లింపు.. 5 శాతం రాయితీ!

**ఏప్రిల్ నెలలోనే కడితే పన్నులో తగ్గింపు..**

**జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ పిలుపు..**

**హైదరాబాద్, మార్చి 31 (మనసులో మాట):**

2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్నును ముందస్తుగా చెల్లించి రాయితీ పొందాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ కోరారు. ఏప్రిల్ నెలలో మొత్తం పన్నును ఒకేసారి చెల్లించే వారికి 5 శాతం రాయితీ లభిస్తుందని వివరించారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ రాయితీ కేవలం ప్రస్తుత సంవత్సర పన్నుకు మాత్రమే వర్తిస్తుందని.. పాత బకాయిలపై ఎటువంటి తగ్గింపు ఉండదని కమిషనర్ స్పష్టం చేశారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వానికి సహకరించాలని విన్నవించారు. పన్ను చెల్లింపుదారులు గడువులోగా చెల్లించి లబ్ధి పొందాలని సూచించారు.

# శ్రీశైలంలో అక్రమ విద్యుత్ ఉత్పత్తి

- నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఏపీ ప్రభుత్వం..
- నీటి కష్టాలు వచ్చే ప్రమాదంపై హెచ్చరిక..
- మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, మార్చి 31 (మనసులో మాట):**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం నుండి అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తోందని మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనివల్ల వేసవిలో తాగునీటి కటకట ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీశైలం ప్రాజెక్టులో విద్యుత్ ఉత్పత్తి చేయవద్దని నిబంధనలు ఉన్నాయని.. నిబంధనలకు విరుద్ధంగా పరీక్షలు చేయవద్దని ఉత్తర్వులు ఉన్నాయని గుర్తు చేశారు. తాగునీటి అవసరాల కోసం మాత్రమే ప్రాజెక్టు నీటిని వినియోగించాలని గతంలోనే స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని తెలిపారు.

**కోర్టు తీర్పులను బేఖాతరు చేస్తున్నారు**

తెలంగాణ హైకోర్టులో గతంలో దాఖలైన పిటిషన్ పైన జస్టిస్ పినాకి గోష్ ఇచ్చిన తీర్పు కూడా విద్యుత్ ఉత్పత్తికి వ్యతిరేకంగా ఉందని జూపల్లి వివరించారు. దొంగతనంగా కరెంటు తీసుకోవాల్సిన అవసరం ఏపీకి ఏముందని ప్రశ్నించారు. ధర్నా చేస్తామని హెచ్చరించడంతోనే ఏపీ ప్రభుత్వం పంపింగ్‌ను నిలిపివేసిందని వెల్లడించారు. పాలమూరు రైతాంగానికి.. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**రాష్ట్ర హక్కులను కాపాడుతాం**

నీటి పంపకాల అంశం ప్రస్తుతం కోర్టులో పెండింగ్‌లో ఉందని.. 69 శాతం తెలంగాణకు.. 31 శాతం ఆంధ్రకు వాటా రావాల్సి ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర హక్కులను ప్రభుత్వం ఖచ్చితంగా కాపాడుతుందని స్పష్టం చేశారు. అక్రమంగా నీటిని తరలిస్తే ప్రజల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు. మంత్రి వ్యాఖ్యలతో తెలుగు రాష్ట్రాల మధ్య నీటి వివాదం మరోసారి చర్చనీయాంశంగా మారింది.



# పసుపు రైతులకు సర్కార్ అభయం!

**తడిసిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేయాలి..**

**రైతులను ఇబ్బంది పెడితే అధికారులపై వేటు తప్పదు..**

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**హైదరాబాద్, మార్చి 31 (మనసులో మాట):**



పసుపు రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. అకాల వర్షాల వల్ల తడిసిన పసుపును ఎటువంటి ధర కోతలు లేకుండా కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించి రైతులను వేధించే మార్కెట్ అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు.

**నిజామాబాద్ మార్కెట్‌లో భారీగా నిల్వలు**

నిజామాబాద్ మార్కెట్‌కు పసుపు భారీగా వస్తోందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం యార్డుకు 4,500 కుప్పలు (సుమారు 27,400 బస్తాలు) చేరాయని వివరించారు. ఇందులో 500 కుప్పలు బహిరంగ ప్రదేశాల్లో ఉన్నాయని పేర్కొన్నారు. పసుపు రక్షణ కోసం 1,500 టార్పాలిన్‌లను సిద్ధం చేశామని.. వీటి పంపిణీ ప్రక్రియ కూడా పూర్తయిందని చెప్పారు. ఈదురు గాలులు.. వర్షాల వల్ల సుమారు 80 కుప్పలు తడిశాయని.. దీనివల్ల దాదాపు 40 మంది రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన పసుపును పూర్తి తూకంతో.. ప్రభుత్వం ఖరారు చేసిన ధరకే కొనుగోలు చేయాలని మార్కెట్ యార్డ్ అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రైతులకు చెల్లింపులు సక్రమంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. పసుపు కొనుగోళ్లు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని.. ఆపద సమయంలో అన్నదాతలను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

# ప్రజా పాలన ప్రగతిపై సీఎస్ సమీక్ష!

**ఏప్రిల్ 2 నుండి గ్రామ.. వార్డ్ సభల నిర్వహణ..**

**ఆరో తేదీ నుండి రాష్ట్రవ్యాప్త ఆరోగ్య వారోత్సవాలు..**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణరావు**

**హైదరాబాద్, మార్చి 31 (మనసులో మాట):**



99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు పురోగతిపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణరావు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏప్రిల్ 2 నుండి గ్రామ సభలు.. వార్డ్ సభలను ఇప్పటికే జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఖచ్చితంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పారదర్శకంగా.. క్రమబద్ధంగా ఈ సమావేశాలు జరగాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సమర్థవంతమైన అమలు.. ప్రజల భాగస్వామ్యం.. విభాగాల సమన్వయం ఈ కార్యక్రమ విజయానికి కీలకమని స్పష్టం చేశారు.

**పథకాలపై విస్తృత అవగాహన**

ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ పథకాలు.. సంక్షేమ కార్యక్రమాలు.. బడ్జెట్‌లో ప్రకటించిన కొత్త పథకాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను కోరారు. ఈ సభల ద్వారా ప్రజల అభిప్రాయాలు సేకరించి.. పథకాల ప్రభావాన్ని అంచనా వేసి మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్లానింగ్ శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ గ్రామ సభల నిర్వహణకు అనుసరించాల్సిన కార్యాచరణపై అధికారులకు వివరణ ఇచ్చారు.

**ఆరోగ్య వారోత్సవాలు.. పన్ను వసూళ్లపై గుర్తింపు**

మున్సిపల్ శాఖ కార్యదర్శి టీ.కే. శ్రీదేవి మాట్లాడుతూ.. వార్డ్ సభలలో వంద శాతం పన్ను వసూలు సాధించిన సిబ్బందిని సత్కరించాలని సూచించారు. హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జోంగ్తు.. ఏప్రిల్ 6 నుండి రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొని ప్రగతి నివేదికలను సమర్పించారు.

# మూసీ పునర్జీవనంలో ప్రజా భాగస్వామ్యం!

- నేటి నుండి ఏప్రిల్ 15 వరకు అభిప్రాయ సేకరణ..
- పారదర్శకంగా పనులు.. మెయిల్ ద్వారా సూచనలు..
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మార్చి 31 (మనసులో మాట):**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మూసీ పునర్జీవనం పనుల ప్రగతిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఈ ప్రాజెక్టు పనులు పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతిలో.. పారదర్శకంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ భారీ ప్రాజెక్టులో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు మార్చి 31 నుండి ఏప్రిల్ 15 వరకు ఆన్‌లైన్ ద్వారా అభిప్రాయాల సేకరణ చేపట్టినట్లు తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి సూచనను ప్రభుత్వం గౌరవిస్తుందని పేర్కొన్నారు.

**సూచనల కోసం ప్రత్యేక మెయిల్**

ప్రజలు తమ విలువైన సలహాలను 'ముసి ఆర్ ఆర్ డి సి అట్ జిమెయిల్ డాట్ కామ్' మెయిల్ ఐడీకి పంపవచ్చని భట్టి విక్రమార్క సూచించారు. ప్రజల నుండి వచ్చే ప్రతి సూచనను అధికారులు లోతుగా విశ్లేషిస్తారని వెల్లడించారు. అవసరమైన పక్షంలో సూచనలు చేసిన వారితో సబ్ కమిటీ సభ్యులు నేరుగా భేటీ అవుతారని స్పష్టం చేశారు. నిర్మాణ నమూనాలు.. పునరావాసం.. రక్షణ శాఖ అంశాలు.. బ్యాంకర్లతో చర్చల వంటి పనులను సమన్వయంతో వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

**ప్రజా అవసరాలే ప్రభుత్వ ప్రాధాన్యం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజల ఆలోచనలు.. అవసరాలకు అనుగుణంగా మూసీ ప్రణాళికలు రూపొందిస్తోందని భట్టి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పనుల వేగం పెంచి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు.



మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఆటోలకి గ్యాస్ కటకట.. కేంద్రానికి ఉత్తమ్ లేఖ!

**గ్యాస్ కొరతను వెంటనే తీర్చాలని కేంద్రానికి విన్నపం..**

**ధరల నియంత్రణ.. అదనపు సరఫరాపై తక్షణ జోక్యం..**

**హైదరాబాద్, మార్చి 31 (మనసులో మాట):**



నగరంలో ఆటో రిక్షాలు ఎదుర్కొంటున్న గ్యాస్ కొరతపై కేంద్ర మంత్రి హరిదీప్ సింగ్ పూరీకి రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి లేఖ రాశారు. ఆటో కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అదనపు గ్యాస్ సరఫరాను పెంచాలని డిమాండ్ చేశారు. గృహ అవసరాల కోసం ఇచ్చే గ్యాస్ సరఫరా నూరు శాతం కొనసాగించాలని విన్నవించారు. వాణిజ్య అవసరాల గ్యాస్ పంపిణీపై కేంద్ర మార్గదర్శకాలు కచ్చితంగా అమలు చేయాలని కోరారు.

### ప్రైవేటు కంపెనీల ఆధిపత్యం

రాష్ట్రంలో సుమారు లక్ష ఆటోలు గ్యాస్ ఇంధనంతో నడుస్తున్నాయి. ఇందులో ప్రభుత్వ సంస్థల వాటా కేవలం ఇరవై శాతమే ఉండగా.. ప్రైవేటు కంపెనీలు ఎనభై శాతం మార్కెట్ ను ఆక్రమించాయి. రాష్ట్రవ్యాప్తంగా వందకు పైగా ప్రైవేటు గ్యాస్ కేంద్రాలు ఉన్నాయి. ప్రస్తుతం రోజుకు యాభై ఐదు మెట్రిక్ టన్నుల గ్యాస్ కొరత ఏర్పడింది. అనేక ప్రైవేటు కేంద్రాల్లో నిల్వలు లేక ఖాళీగా ఉన్నాయి. దీనివల్ల ప్రజా రవాణాకు తీవ్ర అంతరాయం కలుగుతోందని మంత్రి తన లేఖలో పేర్కొన్నారు.

### ధరల పెరుగుదలపై నియంత్రణ

ప్రభుత్వ కేంద్రాల్లో లీటరు గ్యాస్ డెబ్బై ఐదు రూపాయలు ఉంటే.. ప్రైవేటు కేంద్రాల్లో తొంభై మూడు రూపాయల వరకు వసూలు చేస్తున్నారని మంత్రి తెలిపారు. ధరల పెరుగుదలను నియంత్రించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కేంద్రం తక్షణమే స్పందిస్తేనే ప్రజా రవాణా సేవలు నిలకడగా సాగుతాయని వివరించారు. ప్రభుత్వ రంగ కేంద్రాల్లో గ్యాస్ అందుబాటులో ఉంచాలని.. ప్రైవేటు కంపెనీలకు నిరంతర సరఫరా అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# మహాలక్ష్మి సంబరాలు.. బాన్సువాడలో సందడి!

**పది వేల కోట్ల మైలురాయిని చేరిన మహిళల ఆదా..**

**డిపో పరిధిలో 90 కోట్ల మేర ప్రయాణ చార్జీల పొదుపు..**

**శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి**




**బాన్సువాడ, మార్చి 31 (మనసులో మాట):**

బాన్సువాడ బస్ స్టాండ్ లో మహాలక్ష్మి పథకం విజయవంతమైన సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. డిపో మేనేజర్ రవి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సంబరాలకు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు.. స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పది వేల కోట్ల రూపాయల ప్రయాణ చార్జీలను మహిళలు ఆదా చేసుకోవడం గర్వకారణమని కొనియాడారు.

### బాన్సువాడలో రికార్డు స్థాయి ప్రయాణాలు

పథకం ప్రారంభమైనప్పటి నుండి మార్చి 30.. 2026 వరకు బాన్సువాడ డిపో పరిధిలో మహిళలు సాధించిన పురోగతిని పోచారం వివరించారు. ఈ కాలంలో సుమారు 2.42 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఉచితంగా ప్రయాణించారని వెల్లడించారు. దీనివల్ల నియోజకవర్గంలోని మహిళలు 90.32 కోట్ల రూపాయలను ఆదా చేసుకున్నారని తెలిపారు. ఒకప్పుడు ప్రయాణ చార్జీల కోసం ఇబ్బంది పడిన మహిళలకు ఈ పథకం ఒక వరమని.. ప్రతి పైసా వారి కుటుంబ అవసరాలకు ఉపయోగపడుతోందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

### మహిళా సాధికారతకు నిదర్శనం

ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తోందని.. మహాలక్ష్మి పథకమే ఇందుకు నిదర్శనమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పది వేల కోట్ల ఆదా సాధించిన సందర్భంగా మహిళా లోకానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మహిళా ప్రయాణికులను పోచారం శ్రీనివాసరెడ్డి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు.. వివిధ శాఖల అధికారులు.. నాయకులు.. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

# మహాలక్ష్మి మలుపు.. పది వేల కోట్ల ఆదా!

**తాండూర్, మార్చి 31 (మనసులో మాట):** మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు పది వేల కోట్ల రూపాయల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకోవడం అద్భుతమైన విషయమని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కొనియాడారు. ఈ గొప్ప మైలురాయిని చేరుకున్న సందర్భంగా తాండూర్ ఆర్టీసీ డిపోలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సుమారు 290 కోట్ల ఉచిత ప్రయాణాల ద్వారా మహిళా లోకానికి గొప్ప ఆర్థిక వెసులుబాటు కలిగిందని హర్షం వ్యక్తం చేశారు. మహిళామణులందరికీ ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నెరవేర్చిందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళలు సంతోషంగా ఉండాలనే లక్ష్యంతోనే ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేశామని స్పష్టం చేశారు. కొన్ని చోట్ల బస్సుల కొరత ఉన్నట్లు ప్రభుత్వ దృష్టికి రావడంతో.. మహిళా సంఘాలకు ప్రాధాన్యత ఇస్తూ కొత్త బస్సులను ప్రవేశపెట్టినట్లు వివరించారు. ఈ పథకం ముఖ్యంగా నిరుపేద మహిళల జీవితాల్లో ఆర్థిక వెలుగులు నింపిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి.. వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్.. మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు పాల్గొన్నారు. డీసీసీ మాజీ వైస్ ప్రెసిడెంట్ రవీందర్ గౌడ్.. కర్ణం పురుషోత్తం.. ప్రభాకర్ గౌడ్ తో పాటు పలువురు కౌన్సిలర్లు.. నాయకులు హాజరయ్యారు.

# ఇప్ప సారాకు వేల ఏళ్ల చరిత్ర..

- నాపై దుష్ప్రచారం ఎందుకు?
- కల్తీ సారా వద్దంటే బద్నాం చేస్తారా అని ఎమ్మెల్యే ఆగ్రహం..
- సినీ తారలు ప్రతి 90 రోజులకు ఒకసారి డ్రగ్ టెస్ట్ చేయించుకోవాలి..
- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి 31 (మనసులో మాట):**

తాను ఇప్పపూవు సారా గురించి మాట్లాడితే కొందరు తనపై దుష్ప్రచారం చేస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆరోపించారు. కల్తీ సారా తాగవద్దని సూచిస్తే తనను బద్నాం చేయడం ఏమిటని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులకు వ్యక్తిగత గోప్యత అనేది లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీలు మద్యం తయారు చేస్తే తప్పా? కార్పొరేట్ కంపెనీలు చేస్తే ఒప్పా? అని ప్రశ్నించారు. ఇప్ప సారాకు మూడు వేల ఏళ్ల నాటి శతాబ్దాల చరిత్ర ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు



చేశారు.

### ఆరోగ్యానికి మేలు చేస్తుంది

ఇప్ప సారాను అసలైన 'ఇండియన్ లిక్కర్' అని అనిరుధ్ రెడ్డి అభివర్ణించారు. ఈ రకమైన సారా తాగడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని.. గతంలో దీనిని తాగిన వారు 110 ఏళ్ల వరకు ఆరోగ్యంగా బతికారని వివరించారు. తన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై ఆయన మండిపడ్డారు. కల్తీ మద్యానికి దూరంగా ఉండాలన్నదే తన ఉద్దేశమని స్పష్టం చేశారు. స్వచ్ఛమైన ఇప్ప సారాకు ఉన్న గొప్పతనాన్ని విస్మరించి తనను తప్పుగా చిత్రీకరించడం సరికాదని హితవు పలికారు.

### సినీ తారలకు డ్రగ్ టెస్ట్ సవాల్

ఈ సందర్భంగా సినీ తారలపై అనిరుధ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను స్వచ్ఛందంగా డ్రగ్ టెస్ట్ చేయించుకున్నానని.. అలాగే సినీ నటులు కూడా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వారిపైనే ఎక్కువగా డ్రగ్స్ ఆరోపణలు వస్తున్నాయని గుర్తు చేశారు. రాజకీయ నాయకులపై ఇలాంటి పుకార్లు తక్కువేనన్నారు. నటులు ప్రతి 90 రోజులకు ఒకసారి డ్రగ్ టెస్ట్ చేయించుకోవాలని.. ఫలితం నెగెటివ్ వస్తేనే షూటింగ్‌లలో పాల్గొనేందుకు అనుమతించాలని డిమాండ్ చేశారు. డ్రగ్స్ బారిన పడిన వారు చిత్ర పరిశ్రమలోనే ఎక్కువగా ఉన్నారని ప్రజలు భావిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్యం.. ధూమపానం వంటి వాటికి దూరంగా ఉంటారని.. తాము కూడా డ్రగ్స్ కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు.

# కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు

- ఏప్రిల్ 4వ తేదీన విచారణకు హాజరు కావాలని ఆదేశం!
- పోలీసు అధికారులపై అనుచిత వ్యాఖ్యల కేసులో సీఐడీ నోటీసులు..
- సాక్ష్యాలను తారుమారు చేయవద్దని అధికారుల హెచ్చరిక..

**హైదరాబాద్, మార్చి 31 (మనసులో మాట):**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు జారీ చేసింది. జనవరి 29వ తేదీన సమ్మక్క సారక్క జాతర వద్ద జరిగిన గొడవలో కరీంనగర్ పోలీస్ కమిషనర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసినందుకు ఆయనపై కేసు నమోదైంది. ఈ కేసు దర్యాప్తును ప్రభుత్వం సీఐడీకి అప్పగించడంతో.. ఏప్రిల్ 4వ తేదీన హైదరాబాద్‌లోని సీఐడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని అధికారులు ఆదేశించారు. హుజూరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు ఆధారంగా ఈ నోటీసులు ఇచ్చారు.

### పోలీసుల విధులకు ఆటంకం

సమ్మక్క సారక్క జాతర సమయంలో రోడ్డుపై బైఠాయించి ట్రాఫిక్‌కు తీవ్ర ఆటంకం కలిగించారని కౌశిక్ రెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. ప్రజలకు అసౌకర్యం కలిగించడమే కాకుండా.. విధుల్లో ఉన్న పోలీసులను అడ్డుకున్నారని కేసులో పేర్కొన్నారు. ఉన్నత స్థాయి పోలీస్ అధికారులను అవమానించేలా వ్యాఖ్యలు చేస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగించారని అధికారులు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు అప్పట్లో సామాజిక మాధ్యమాల్లో బాగా వైరల్ అయ్యాయి.

### సహకరించకపోతే కఠిన చర్యలు

వచ్చే నెల 4వ తేదీ ఉదయం 11:30 గంటలకు విచారణకు రావాలని నోటీసుల్లో స్పష్టం చేశారు. వచ్చేటప్పుడు తన గుర్తింపు పత్రాలు.. ఈ కేసుకు సంబంధించిన ఇతర పత్రాలను వెంట తీసుకురావాలని సూచించారు. దర్యాప్తుకు పూర్తిగా సహకరించాలని..




సాక్ష్యాలను చెడగొట్టే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. ఒకవేళ నోటీసులను పట్టించుకోకుండా విచారణకు గైర్హాజరైతే చట్టపరమైన చర్యలు తప్పవని సీఐడీ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

# చికెన్ షాపుల బంద్.. మార్జిన్ పోరు!

- కిలోకు 30 రూపాయల లాభం కావాలని డిమాండ్..
- నేటి నుండి నిరవధిక సమ్మెకు పిలుపు..
- చికెన్ దుకాణ యజమానుల సంఘం

**హైదరాబాద్, మార్చి 31 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నేటి నుండి చికెన్ దుకాణాలు మూతపడనున్నాయి. పౌల్ట్రీ కంపెనీలు తమకు ఇచ్చే మార్జిన్లను పెంచే వరకు నిరవధిక బంద్ పాటిస్తామని చికెన్ షాపుల యజమానుల సంఘం హెచ్చరించింది. గతంతో పోలిస్తే ప్రస్తుతం ఇస్తున్న లాభం చాలా తక్కువగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఇరవై ఏళ్లుగా కిలోకు 26 రూపాయల మార్జిన్ ఇచ్చేవారని.. కానీ ఇటీవల దానిని 16 రూపాయలకు తగ్గించారని వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.



### వ్యాపారం భారంగా మారింది

ప్రస్తుతం చికెన్ విక్రయాలపై వస్తున్న లాభాలతో దుకాణాలు నిర్వహించడం అసాధ్యంగా మారిందని అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. కిలో చికెన్ పై కనీసం 30 రూపాయల మార్జిన్ ఇవ్వాలని వారు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. పెరిగిన అద్దెలు.. కరెంటు బిల్లులు.. పనివారి జీతాల దృష్ట్యా పాత మార్జిన్లతో బతకలేమని స్పష్టం చేశారు. మార్జిన్ పెంపుపై పౌల్ట్రీ యాజమాన్యాల నుండి స్పష్టమైన హామీ వచ్చే వరకు తమ నిరసన ఆగదని ప్రకటించారు.

### వినియోగదారులకు ఇబ్బందులు

దుకాణదారుల ఆకస్మిక బంద్ నిర్ణయంతో సామాన్య ప్రజలకు చికెన్ దొరకని పరిస్థితి ఏర్పడింది. తక్కువ మార్జిన్ వల్ల తమ జీవనోపాధి సవాల్‌గా మారిందని.. అందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని వ్యాపారులు చెబుతున్నారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని.. ప్రభుత్వం కూడా ఇందులో జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

# మురళీధర్ రావు సేవలు మరువలేనివి!

**నిబద్ధత కలిగిన అధికారికి ఘన వీడ్కోలు..**

**భూపాలపల్లి, మార్చి 31 (మనసులో మాట):**

జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పరిపాలన అధికారిగా విధులు నిర్వహించిన ఆర్. మురళీధర్ రావు సేవలు ఎంతో గొప్పవని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కొనియాడారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో మురళీధర్ రావు పదవీ విరమణ సందర్భంగా నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కలెక్టరేట్ పాలనా వ్యవస్థకు మురళీధర్ రావు ఒక తలమానికం వంటి వారని.. తన పనితీరుతో ఆ పదవికే వన్నె తెచ్చారని ప్రశంసించారు. మురళీధర్ రావు ఎంతో నిజాయితీ.. బాధ్యత గల అధికారి అని కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. విధుల్లో ఆయన చూపిన నిబద్ధత.. కర్తవ్య పాలన ఇతర ఉద్యోగులకు ఆదర్శప్రాయమని చెప్పారు. రెవెన్యూ శాఖలో ముప్పై ఏళ్ల పాటు ప్రజలకు విశిష్ట సేవలు అందించడం అభినందనీయమని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎంతో చురుకుగా ఉంటూ.. పారదర్శకతతో కార్యాలయ పనితీరు మెరుగుపర్చడంలో ఆయన కీలక పాత్ర పోషించారని వివరించారు.

### ఘన సత్కారం

అంకితభావంతో పనిచేసే అధికారుల వల్లనే పాలనా వ్యవస్థపై ప్రజల్లో గౌరవం.. విశ్వాసం పెరుగుతుందని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మురళీధర్ రావును పూలమాలలు.. శాలువాతో అధికారులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్.. అదనపు కలెక్టర్లు



అశోక్ కుమార్.. విజయలక్ష్మి.. టీజీఓ కార్యదర్శి సునీల్ కుమార్.. టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి షఫీ సర్కార్.. నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శంకరయ్య పాల్గొన్నారు. పలువురు అధికారులు.. సిబ్బంది మురళీధర్ రావుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# హైదరాబాద్‌లో జయలలిత ఇల్లు సీజ్!

- ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకపోవడంతో జీహెచ్ఎంసీ కఠిన చర్య..
- 2017 నుండి సుమారు 83 లక్షల రూపాయల బకాయిలు..





**హైదరాబాద్, మార్చి 31 (మనసులో మాట):**

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి.. దివంగత జయలలితకు చెందిన హైదరాబాద్ నివాసాన్ని అధికారులు సీజ్ చేశారు. ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకపోవడంతో జీహెచ్ఎంసీ ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. శ్రీనగర్ కాలనీలో ఉన్న ఈ భవనానికి సంబంధించిన పన్ను బకాయిలపై అధికారులు ఫిబ్రవరిలోనే నోటీసులు జారీ చేశారు. జయలలిత వారసుల నుండి ఎటువంటి స్పందన రాకపోవడంతో సోమవారం ఈ ఇంటిని సీజ్ చేశారు. 2017 నుండి ఈ ఇంటికి సంబంధించి సుమారు 83 లక్షల రూపాయల ఆస్తి పన్ను బకాయిలు ఉన్నట్లు సమాచారం.

### భారీగా పేరుకుపోయిన బకాయిలు

మార్చి 31 వరకు ప్రభుత్వం కల్పించిన వన్ టైమ్ సెటిల్మెంట్ (ఓటీఎస్) రాయితీ పోను.. మొత్తం 82,91,822 రూపాయలు చెల్లించాల్సి ఉందని అధికారులు తెలిపారు. జీహెచ్ఎంసీ ఏఎంసీ బాల్‌రాజ్ ఆధ్వర్యంలో సిబ్బంది శ్రీనగర్ కాలనీలోని ఈ భవనాన్ని స్వాధీనం చేసుకున్నారు. గతంలో ఈ భవనంలో ప్రైవేట్ కార్యాలయం నిర్వహించేవారని అధికారులు పేర్కొన్నారు. గడువు ముగిసినా స్పందించకపోవడంతోనే ఈ చర్యలు చేపట్టాల్సి వచ్చిందని వివరించారు.

### నివాస భవనంగా మార్చాలని విన్నపం

ఈ భవనాన్ని 2017 నుండి నివాస అవసరాలకే వాడుతున్నామని.. కాబట్టి దీనిని రెసిడెన్షియల్ విభాగం కిందకు మార్చాలని జయలలిత మేనల్లుడు దీపక్ జయకుమార్ గతంలో అధికారులను కోరారు. అయినప్పటికీ పన్ను బకాయిలు చెల్లించకపోవడంతో అధికారులు సీజ్ చేశారు. నిబంధనల ప్రకారం బకాయిలు పూర్తిగా చెల్లిస్తేనే సీజ్ తొలగిస్తామని స్పష్టం చేశారు. నగరంలో పన్ను ఎగవేతదారులపై కఠినంగా వ్యవహరిస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# పాతబస్తీలో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ

- 22 లక్షల విలువైన సామగ్రి సీజ్.. నిందితుడు అదుపులోకి..
- రసాయనాలు కలిపి ప్రజల ఆరోగ్యంతో చెలగాటం..
- కమిషనర్ టాస్క్‌ఫోర్స్, హెచ్-ఫాస్ట్ బృందం



**హైదరాబాద్, మార్చి 31 (మనసులో మాట):**

నగరంలో కలుషిత ఆహార పదార్థాల తయారీపై పోలీసులు మరోసారి కఠిన చర్యలు తీసుకున్నారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కాటెదాన్ పారిశ్రామిక ప్రాంతంలో నాసిరకం అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేసి విక్రయిస్తున్న కేంద్రంపై కమిషనర్ టాస్క్‌ఫోర్స్.. హెచ్-ఫాస్ట్ బృందం సంయుక్తంగా ఆకస్మిక దాడి నిర్వహించాయి. పక్కా సమాచారంతో ఐడీఏలోని తయారీ సంస్థపై దాడులు చేసి అబిడ్స్ ప్రాంతానికి చెందిన హసన్ అలీ రూపానీ (55) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. తనిఖీల్లో ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రంలో తీవ్ర అపరిశుభ్ర పరిస్థితులు వెలుగుచూశాయి.

### ప్రమాదకర రసాయనాలతో తయారీ

ప్లాస్టిక్ డబ్బాల్లో నిబంధనలకు విరుద్ధంగా పేస్ట్ తయారు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నాణ్యత లేని అల్లం.. వెల్లుల్లి తొక్కలను ఉపయోగిస్తూ.. అందులో ఎసిటిక్ యాసిడ్.. గమ్ పౌడర్ వంటి రసాయనాలు కలుపుతున్నట్లు అధికారులు నిర్ధారించారు. తయారు చేసిన పేస్ట్‌ను బహిరంగ ప్రదేశాల్లో నిల్వ చేయడంతో దుమ్ము.. ఈగలు వాలి ఉన్నట్లు గమనించారు. ఈ కల్తీ పేస్ట్‌ను హోల్‌సేల్ కిరాణా దుకాణాలు.. క్యాటరింగ్ సర్వీసులకు సరఫరా చేస్తూ ప్రజల ఆరోగ్యంతో నిందితుడు చెలగాటం ఆడుతున్నాడని పోలీసులు పేర్కొన్నారు.

### భారీగా సామగ్రి స్వాధీనం

ఎటువంటి ఫుడ్ సేఫ్టీ సర్టిఫికేట్ లేకుండా కేవలం లాభాపేక్షతో ఈ అక్రమ వ్యాపారం సాగిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ దాడిలో సుమారు 22 లక్షల విలువైన సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 4,032 కిలోల అల్లం వెల్లుల్లి పేస్ట్.. 6,000 కిలోల నాసిరకం వెల్లుల్లి.. 210 కిలోల అల్లం.. ఐదు గ్రైండింగ్ యంత్రాలు ఉన్నాయి. అరెస్టయిన నిందితుడిని.. స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి విచారణ కోసం మైలార్‌దేవ్‌పల్లి పోలీసులకు అప్పగించారు. ప్రజల ప్రాణాలతో ఆడుకునే ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# నగరంలో కల్తీ నూనె దందా.. వాడేసిన నూనెతో వ్యాపారం!

- హోటళ్లలో వాడిన నూనెను సేకరించి ప్యాకెట్లలో నింపి విక్రయం..
- ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న ముఠా గుట్టురట్టు..

**హైదరాబాద్, మార్చి 31 (మనసులో మాట):**

భాగ్యనగరంలో కల్తీ వంట నూనె దందా తీవ్ర కలకలం రేపుతోంది. హైటెక్ సిటీ ప్రాంతంలో కల్తీ నూనె విక్రయాలు జోరుగా సాగుతున్నాయన్న సమాచారం వెలుగులోకి వచ్చింది. హోటళ్లలో ఒకసారి వాడి పక్కన పడేసిన నూనెను కిలోకు కేవలం 20 రూపాయలకే ఈ ముఠా సేకరిస్తోంది. ఆ తర్వాత దానిని శుద్ధి చేసినట్లు నమ్మించి.. వీధి వ్యాపారులకు 70 రూపాయలకు అమ్ముతున్నట్లు బయటపడింది. కేవలం లాభాల కోసమే ఈ ముఠా సామాన్య ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతోంది.

### నాచారంలో ప్యాకింగ్ కేంద్రం

నాచారం ప్రాంతంలో ఈ వాడేసిన నూనెను మళ్లీ కొత్త ప్యాకెట్లలో నింపుతూ దందా నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. సమాచారం అందిన వెంటనే రంగంలోకి దిగిన మాదాపూర్ పోలీసులు.. ఈ అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులను అరెస్ట్ చేశారు. మాదాపూర్.. గచ్చిబౌలి ప్రాంతాల్లోని రెస్టారెంట్ల నుండి వాడిన నూనెను సేకరించి.. కర్ణాటక రిజిస్ట్రేషన్ ఉన్న ఆటోలో తరలిస్తుండగా పోలీసులు మాటు వేసి పట్టుకున్నారు.

### నిందితుల అంగీకారం

సోదాల్లో భాగంగా సుమారు 20 డబ్బాల్లో ఉన్న కల్తీ నూనెను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు మొదట సరైన పత్రాలు చూపించలేక తప్పించుకునే ప్రయత్నం చేసినా.. చివరకు విచారణలో వీధి వ్యాపారులకు ఈ నూనె అమ్ముతున్నట్లు ఒప్పుకున్నారు. ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే ఇలాంటి ముఠాల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని అధికారులు హెచ్చరించారు. ఆహార పదార్థాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# నిజామాబాద్ జిల్లాలో అకాల వర్షం..

- పంటలకు అపార నష్టం!
- తడిసి ముద్దయిన వరి.. పసుపు పంటలు.. లబోదిబోమంటున్న రైతన్నలు..
- కరెంటు కష్టాలు తోడై సాగుకు తీరని ఇబ్బందులు..

**నిజామాబాద్, మార్చి 31 (మనసులో మాట):**

జిల్లాలో సోమవారం అర్ధరాత్రి నుండి కురుస్తున్న అకాల వర్షాలకు పలుచోట్ల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ప్రధానంగా వరి.. మామిడి పంటలకు భారీ నష్టం వాటిల్లింది. బాన్సువాడ.. బోధన్ నియోజకవర్గాల్లో వరి కోతలు చురుగ్గా సాగుతున్నాయి. చేతికి వచ్చిన ధాన్యాన్ని ఆరబోయగా.. అవి తడిసి ముద్దవ్వడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోటగిరి.. పోతంగల్.. బోధన్.. ఎడపల్లి.. ధర్పల్లి.. సిరికొండ మండలాల్లో కోతకు వచ్చిన వరి పంట నేల వాలింది. జుక్కల్.. బిచ్కుంద.. నిజాంసాగర్ మండలాల్లో కూడా పంట నష్టం భారీగా ఉంది.

### నీట మునిగిన పసుపు కుప్పలు

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో అకాల వానలు పసుపు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశాయి. పసుపు అమ్మేందుకు వచ్చిన రైతులు నష్టపోయారు. మరో ఒకటి రెండు రోజుల్లో పసుపు అమ్మేందుకు రైతులు సిద్ధమవుతుండగా.. పసుపు కుప్పలు వరద నీటిలో మునిగిపోయాయి. కళ్లముందే కష్టం నీళ్లపాలవ్వడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. మార్కెట్‌లో సరైన వసతులు లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### కరెంటు కష్టాలపై రైతుల ఆగ్రహం

పంట నష్టానికి తోడు విద్యుత్ సరఫరా సరిగా లేకపోవడంపై రైతులు వాపోతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కరెంటు సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. ఒకవైపు రాత్రిపూట కరెంట్ సరఫరా చేస్తుండటం వల్ల రైతులు ఇబ్బందులు పడుతుంటే.. మరోవైపు పగటిపూట తక్కువ వోల్టేజీ కారణంగా ప్రజలు సతమతమవుతున్నారు. గతంలో 18 గంటల వరకు ఉన్న త్రీఫేజ్ కరెంటు.. ఇప్పుడు కేవలం 12 నుండి 16 గంటలకే పరిమితమైంది. సాంకేతిక లోపాల వల్ల సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి పంట నష్టపరిహారం అందించి ఆదుకోవాలని విన్నవిస్తున్నారు.

# ప్రేమించి పెళ్లి.. కుటుంబ తగాదాలతో యువకుడి ఆత్మహత్య!

**వేర్వేరు సామాజిక వర్గాలు కావడంతో పెద్దల నిరాకరణ..**

**మనస్తాపంతో ప్రియుడు మృతి.. ఆసుపత్రిలో ప్రియురాలు..**

**సిద్దిపేట, మార్చి 31 (మనసులో మాట):**

ప్రేమించుకుని పెళ్లి చేసుకున్న ఒక జంట కథ విషాదాంతమైంది. పెద్దల అంగీకారం లభించకపోవడం.. కుటుంబ సభ్యులు తమను కలవనివ్వడం లేదనే మనస్తాపంతో యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలో ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. ముస్త్యాలకు చెందిన అనుముల రాకేశ్ (30) కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన ఒక యువతి హైదరాబాద్‌లోని ఒక ఆసుపత్రిలో నర్సుగా చేస్తోంది. వీరిద్దరూ కొంతకాలంగా ప్రేమించుకుని.. రహస్యంగా నామమాత్రపు పెళ్లి చేసుకున్నారు.

### పెద్దల అభ్యంతరంతో దూరం

విషయం బయటకు పొక్కడంతో రాకేశ్ కుటుంబ సభ్యులు ఈ వివాహానికి నిరాకరించారు. వీరిద్దరి సామాజిక వర్గాలు వేరు కావడంతో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. రాకేశ్ సోదరి వివాహం పూర్తయ్యే వరకు వేరుగా ఉండాలని.. ఆ తర్వాత పెద్దల సమక్షంలో వివాహం జరిపిస్తామని హామీ ఇవ్వడంతో ఇరువురు విడివిడిగా ఉంటున్నారు. అయితే రోజులు గడుస్తున్నా కుటుంబ సభ్యుల నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో మనస్తాపానికి గురైన యువతి మొదట ఆత్మహత్యాయత్నం చేసింది. ప్రస్తుతం ఆమె ఆసుపత్రిలో కోలుకుంటోంది.

### యువకుడి ఆత్మహత్య

పోలీసులు ఈ విషయమై రాకేశ్ కుటుంబీకులను విచారించారు. పెద్దలు తమను కలవనివ్వడం లేదనే తీవ్ర మనోవేదనకు గురైన రాకేశ్ సైతం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. కుటుంబ సభ్యులు వెంటనే అతడిని హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి పరిస్థితి విషమించి రాకేశ్ మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రేయసి ఆత్మహత్యాయత్నం.. తల్లిదండ్రుల నిరాకరణే రాకేశ్ మృతికి కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. గ్రామంలో ఈ ఘటన విషాదం నింపింది.

# కూకట్‌పల్లిలో ఘోర కలి.. ఇద్దరు చిన్నారులను చంపి తల్లి ఆత్మహత్య!

**భర్త రెండో వివాహం చేసుకున్నాడని తీవ్ర మనస్తాపం..**

**రాఘవేంద్ర కాలనీలో విషాదం.. విగతజీవులుగా పడి ఉన్న కార్తీక్, కౌశిక్..**

**హైదరాబాద్, మార్చి 31 (మనసులో మాట):**

కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కైతలాపూర్ రాఘవేంద్ర కాలనీలో గుండెలు పిండేసే దారుణ ఘటన చోటు చేసుకుంది. ఒక మహిళ తన ఇద్దరు కన్న కొడుకులను ప్రాణాలతో బలి తీసుకుని.. ఆ తర్వాత తాను కూడా తనువు చాలించింది. ఈ దారుణం స్థానికంగా పెను కలకలం సృష్టించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతురాలు తన ఇద్దరు కుమారులు కార్తీక్ (12).. కౌశిక్ (10) లతో కలిసి రాఘవేంద్ర కాలనీలో నివాసం ఉంటోంది. కుటుంబ గొడవల కారణంగా భర్త ప్రవీణ్ ఆమెకు కొంతకాలంగా దూరంగా ఉంటున్నాడు.

### రెండో పెళ్లి తెచ్చిన తంటా

భర్త ప్రవీణ్ ఇటీవలే రెండో వివాహం చేసుకోవడం ఆ మహిళను తీవ్ర వేదనకు గురి చేసింది. ఆ మనస్తాపంతోనే తన బిడ్డలను చంపి.. తాను కూడా ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. దీనిని గమనించిన స్థానికులు వెంటనే కూకట్‌పల్లి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను పరిశీలించి.. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి చెందడంతో కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

### దర్యాప్తు వేగవంతం

ఈ విషాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు. తల్లి ఇంతటి కఠిన నిర్ణయం తీసుకోవడానికి గల ఇతర కారణాలను కూడా ఆరా తీస్తున్నారు. నిందితుడు ప్రవీణ్ తీరుపై కూడా పోలీసులు విచారణ జరుపుతున్నారు. కన్న బిడ్డలనే చంపుకునేంత మానసిక వేదనకు ఆ మహిళ ఎందుకు గురైందనే కోణంలో సాక్ష్యాధారాలు సేకరిస్తున్నారు. చిన్నారుల మృతి పట్ల స్థానికులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఒక చిన్నారి ప్రాణం తీసే హక్కు ఎవరికీ లేదని.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నారు.

# రాష్ట్రంలో భానుడి ప్రతాపం..

## సాయంత్రం వేళల్లో వరుణుడి పలకరింపు!

**పగలు వడగాల్పులతో బెంబేలెత్తుతున్న జనం.. ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి..**

**ముప్పై జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్.. మరో నాలుగు రోజులు ఇదే పరిస్థితి..**

**హైదరాబాద్, మార్చి 31 (మనసులో మాట):**



రాష్ట్రంలో ప్రస్తుతం భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొంటున్నాయి. పగలంతా భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండటంతో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండ తీవ్రతకు తోడు వడగాల్పులు.. ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. అయితే సాయంత్రం కాగానే ఆకాశం మేఘావృతమై ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తోంది. సోమవారం ఎండలు మండిపోయి దాదాపు 30 జిల్లాల్లో 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ తీవ్రతను గమనించిన అధికారులు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు.

### ఆరుట్లలో రికార్డు స్థాయి ఉష్ణోగ్రత

జగిత్యాల జిల్లా ఆరుట్లలో అత్యధికంగా 41.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం.. మంచిర్యాల జిల్లా కాసీపేట.. నల్లగొండ జిల్లా పెద్దవూర.. నిజామాబాద్ జిల్లా భీంగల్‌లో 41.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. మండుతున్న ఎండల వల్ల మధ్యాహ్నం వేళ జనం బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఉష్ణోగ్రతల పెరుగుదల వల్ల సామాన్య ప్రజలు.. వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

### మరో నాలుగు రోజులు ఎండలు

రాబోయే నాలుగు రోజుల పాటు ఉష్ణోగ్రతలు ఇదే స్థాయిలో కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సాయంత్రం వేళల్లో అక్కడక్కడా ఉరుములు.. మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. వాతావరణంలో వస్తున్న ఈ ఆకస్మిక మార్పుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ముఖ్యంగా వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు.

# పీఆర్సీ.. డీఏలు వెంటనే విడుదల చేయాలి!

**లేనిపక్షంలో పదో తరగతి స్పాట్ బహిష్కరణ..**

**కులగణన బకాయిలు చెల్లించాలని డిమాండ్..**

**పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షంగౌడ్**

**నల్లగొండ, మార్చి 31 (మనసులో మాట):**

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ ప్రకారం పీఆర్సీ.. డీఏలను తక్షణమే విడుదల చేయాలని పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షంగౌడ్ డిమాండ్ చేశారు. నల్లగొండలోని పలు పాఠశాలల్లో జరిగిన ఉపాధ్యాయుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. మంగళవారం రాత్రిలోగా బకాయిలు విడుదల చేయని పక్షంలో.. ఏప్రిల్ 1 నుండి ప్రారంభమయ్యే పదో తరగతి స్పాట్ వాల్యుయేషన్ విధులను బహిష్కరిస్తామని హెచ్చరించారు.

**బకాయిల చెల్లింపులో జాప్యం**

కులగణన సర్వే చేసినందుకు ఇవ్వాల్సిన రెమ్యూనరేషన్ ఇంతవరకు అందలేదని భిక్షంగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాదికి సంబంధించిన పదో తరగతి స్పాట్ వాల్యుయేషన్ నిధులను పూర్తి స్థాయిలో చెల్లించాలని కోరారు. కేవలం కంటితుడుపు చర్యగా కాకుండా.. ఉపాధ్యాయులకు.. పెన్షనర్లకు రావాల్సిన అన్ని బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ మొండి వైఖరి వల్ల ఉపాధ్యాయ లోకం తీవ్ర నిరాశలో ఉందని పేర్కొన్నారు.

**ఉద్యమ బాట తప్పదు**

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నేటికీ అమలు చేయకపోవడం వల్ల ఉపాధ్యాయులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని భిక్షంగౌడ్ చెప్పారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పోరాటం ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా మాజీ అధ్యక్షుడు ఫణికుమార్.. ఎంఈఓ అరుంధతి.. మండల అధ్యక్ష కార్యదర్శులు భాస్కర్ గౌడ్.. బొడ్డు నాగయ్య.. పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో తల్లి మృతి.. అనాథలైన ముగ్గురు బిడ్డలు!

**బట్టలు ఆరవేస్తుండగా విషాదం.. రోడ్డున పడ్డ నిరుపేద కుటుంబం..**

**అమ్మానాన్న ఇద్దరూ లేని చిన్నారుల రోదనలు..**

**మంచిర్యాల, మార్చి 31 (మనసులో మాట):**

మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలం కొమ్మెర గ్రామంలో తీరని విషాదం నెలకొంది. సోమవారం జరిగిన ఒక దురదృష్టకర విద్యుత్ ప్రమాదం ఒక నిరుపేద కుటుంబాన్ని రోడ్డున పడేసింది. గ్రామానికి చెందిన జ్యోతి అనే మహిళ ఉదయం సమయంలో ఉతికిన బట్టలు ఆరవేస్తుండగా.. ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురయ్యారు. కరెంట్ షాక్ బలంగా తగలడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కళ్లముందే తల్లి ప్రాణాలు విడవడం చూసి ఆ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

**అంధకారంలో చిన్నారుల భవిష్యత్తు**

ఈ ఘటనలో అత్యంత బాధాకరమైన విషయం ఏమిటంటే.. ఆ ఇంట్లోని ముగ్గురు పిల్లలు ఇప్పుడు అనాథలుగా మారారు. గతంలోనే తండ్రిని కోల్పోయిన ఆ ముగ్గురు పిల్లలకు.. ఇప్పుడు తల్లి కూడా దూరమవడంతో వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఒక కుమారుడు.. ఇద్దరు కుమార్తెలు అమ్మానాన్న ఇద్దరూ లేక అల్లాడుతున్న తీరు గ్రామస్థులను కలిచివేస్తోంది. తల్లి మరణంతో ఆ పిల్లల రోదనలు చూసి పల్లె జనం కన్నీరు పెడుతున్నారు.

**ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్**

ఈ ప్రమాదంతో కొమ్మెర గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అనాథలైన ఆ ముగ్గురు చిన్నారులను ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదుకోవాలని.. ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించి అండగా నిలవాలని గ్రామస్థులు.. స్థానిక నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఆ చిన్నారుల చదువు.. ఇతర అవసరాల కోసం అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విన్నవిస్తున్నారు. మానవతా దృక్పథంతో దాతలు కూడా ముందుకు వచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.

# తెలంగాణలో వానల వణుకు.. మారిన వాతావరణం!

**అల్పపీడన ప్రభావంతో అకాల వర్షాలు..**

**నాలుగు రోజుల పాటు గాలివానల హెచ్చరిక..**

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం**

**హైదరాబాద్, మార్చి 31 (మనసులో మాట):**



తెలంగాణ వ్యాప్తంగా వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అకాల వర్షాలు కురుస్తున్నాయి. గత రెండు రోజులుగా ఎండలు.. వర్షాలతో కూడిన భిన్నమైన వాతావరణం ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఇబ్రహీంపట్నం.. బి.ఎన్.రెడ్డి నగర్.. మీర్‌పేట్.. బాలాపూర్.. చంద్రాయణగుట్ట.. ఎల్బీ నగర్.. సరూర్ నగర్.. వనస్థలిపురం.. హయత్ నగర్.. ఉప్పల్.. నాగోల్ వంటి ప్రాంతాల్లో ఉరుములు.. మెరుపులతో కూడిన వాన పడే అవకాశం ఉంది.

**చీకట్లు అలుముకున్న జిల్లాలు**

మార్చి 31న ఉదయం నుంచే కొమరం భీం ఆసిఫాబాద్.. మంచిర్యాల.. నిర్మల్.. నిజామాబాద్.. కరీంనగర్.. జగిత్యాల.. యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. ఆకాశం మేఘావృతమై ఉండటంతో పగటిపూట కూడా చీకట్లు అలుముకున్నాయి. రాబోయే 4 రోజుల పాటు రాష్ట్రంలో ఇదే పరిస్థితి కొనసాగనుంది. గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని.. కొన్ని చోట్ల వడగళ్ల వాన పడే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

**అన్నదాతల కన్నీరు**

ఈ అకాల వర్షాలు రైతన్నలకు కన్నీరు మిగిలిస్తున్నాయి. కోతకు సిద్ధంగా ఉన్న మామిడి పంట ఈదురు గాలుల వల్ల నేలపాలయ్యే ప్రమాదం ఉంది. ఇప్పటికే పలు చోట్ల మామిడి తోటలు దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పగటి ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పు ఉండకపోయినా గాలిలో తేమ పెరగనుంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి తమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. వాతావరణ

# 2న హనుమాన్ జయంతి వేడుకలు!

- **కర్మాన్‌ఘాట్ నుండి తాడ్‌బండ్ వరకు భారీ శోభాయాత్ర..**
- **భద్రత.. ఏర్పాట్లను పర్యవేక్షించిన ఉన్నతాధికారులు..**
- **వీర హనుమాన్ విజయ యాత్ర**



**హైదరాబాద్, మార్చి 31 (మనసులో మాట):**

ఏప్రిల్ 2వ తేదీన శ్రీ హనుమాన్ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలో అత్యంత వైభవంగా 'వీర హనుమాన్ విజయ యాత్ర' నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో గత 22 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ భారీ శోభాయాత్ర.. ఈ ఏడాది కూడా కర్మాన్‌ఘాట్ నుండి ప్రారంభమై గౌలిగూడ రామ్ మందిరం చేరుకుంటుంది. అక్కడి నుండి సికింద్రాబాద్‌లోని తాడ్‌బండ్ హనుమాన్ దేవాలయం వరకు ఈ యాత్ర సాగనుంది. ఈ భారీ యాత్రను పురస్కరించుకుని వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

**అధికారుల సమన్వయం.. క్షేత్రస్థాయి పరిశీలన**

ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సజ్జనార్.. జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్.. వీహెచ్‌పీ.. భజరంగ్‌దళ్ నాయకులు పాల్గొన్నారు. యాత్ర సాగే మార్గంలో భద్రత.. ట్రాఫిక్ నియంత్రణ.. పారిశుధ్యం.. ఇతర మౌలిక వసతుల కల్పనపై సుదీర్ఘంగా చర్చించారు. సమావేశం అనంతరం అధికారులు గౌలిగూడ రామ్ మందిరం నుండి అఫ్జల్ గంజ్ మీదుగా తాడ్‌బండ్ వరకు రూట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించి.. క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**నిర్వాహకుల విజ్ఞప్తి**

ఈ సందర్భంగా భజరంగ్‌దళ్.. పలు హిందూ సంఘాల నాయకులు పోలీసులకు కొన్ని ముఖ్యమైన విజ్ఞప్తులు చేశారు. గతంలో అబిడ్స్ చౌరస్తా వంటి ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి యాత్రకు ఆటంకం కలిగించారని.. ఈసారి అలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు. అలాగే యాత్ర ముగిసే వరకు ఏర్పాటు చేసిన కాషాయ జెండాలను.. అలంకరణలను తొలగించవద్దని విన్నవించారు. గణేష్ ఉత్సవాల తరహాలోనే శ్రీరామనవమి.. హనుమాన్ జయంతి వేడుకలకు కూడా ఎటువంటి ఆంక్షలు లేకుండా పండుగ వాతావరణంలో జరుపుకునేలా సహకరించాలని అధికారులను కోరారు.

# వరద కాలువ కబ్జా.. ప్లాట్లుగా విక్రయం!

- **జూబ్లీహిల్స్‌లో కోట్లు విలువ చేసే స్థలం ఆక్రమణ..**
- **రేకుల షెడ్లు.. వాచ్‌మన్ గదులు నేలమట్టం..**
- **ప్రజావాణి ఫిర్యాదుతో రంగంలోకి హైడ్రా**



**హైదరాబాద్, మార్చి 31 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్‌లో గజం స్థలం కొనాలంటే రెండు లక్షల రూపాయలు పెట్టాల్సిందే. ఈ విపరీతమైన డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని కొందరు అక్రమార్కులు ఏకంగా వరద కాలువలను కబ్జా చేశారు. జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీకి గతంలో ప్రాతినిధ్యం వహించిన వారు నిబంధనలు తుంగలో తొక్కారు. అక్కడ వరద కాలువలు ఉన్నాయన్న స్పృహ లేకుండా.. ఒక చోట 120 గజాలు.. మరోచోట 180 గజాల చొప్పున ప్లాట్లు సృష్టించి అమ్మేశారు. విచిత్రమేమిటంటే వీటికి స్టాంపులు.. రిజిస్ట్రేషన్ల శాఖలో రిజిస్ట్రేషన్ కూడా పూర్తయింది.

**బాక్స్ డ్రైన్ల పైనే నిర్మాణాలు**

జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీకి చెందిన ఒక ప్లాట్ యజమాని ఈ అక్రమాలపై హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీనిపై జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి హైడ్రా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టింది. మాదాపూర్ మెట్రో స్టేషన్ నుండి వచ్చే వరద కాలువ.. జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడి వైపు నుండి వచ్చే మరో కాలువ బాక్స్ డ్రైన్లుగా ఉన్నాయని గుర్తించారు. ఈ డ్రైన్ల పైన నిర్మాణాలు చేపట్టాలనే పన్నాగంతో రేకుల షెడ్లు.. ప్రహరీ గోడలు నిర్మించినట్లు తేలింది. వాచ్‌మన్ కోసం లోపల గదులు కూడా కట్టారు.

**రంగంలోకి హైడ్రా బృందం**

అక్రమ నిర్మాణాలను గుర్తించిన హైడ్రా మంగళవారం ఆక్రమణలను తొలగించింది. సుమారు 300 గజాల విలువైన ప్రభుత్వ స్థలాన్ని కాపాడింది. వరద కాలువలను పరిరక్షించడమే కాకుండా.. అక్రమార్కుల ఆట కట్టించినందుకు స్థానికులు హైడ్రా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఖరీదైన ప్రాంతాల్లో కబ్జాల పట్ల రాజీ పడేది లేదని అధికారులు స్పష్టం చేశారు.

# నాగిరెడ్డి కుంటను కాపాడిన హైడ్రా!

**ఎనిమిది ఎకరాల చెరువును మింగేసేందుకు బడా సంస్థల పన్నాగం..**

**ఇరవై అడుగుల రేకులతో అడ్డుగోడ.. కట్టడాల కూల్చివేత..**

**రంగంలోకి దిగి ఆక్రమణలు తొలగించిన హైడ్రా బృందం**



**రంగారెడ్డి, మార్చి 31 (మనసులో మాట):**

గండిపేట మండలం మంచిరేవుల గ్రామంలో ఏకంగా చెరువును మాయం చేయాలని చూసిన కబ్జాదారుల ప్రయత్నాలను హైడ్రా మంగళవారం అడ్డుకుంది. సుమారు 8.24 ఎకరాల విస్తీర్ణమున్న నాగిరెడ్డి కుంటను కబ్జా చేసేందుకు బడా నిర్మాణ సంస్థలు.. ఒక మాజీ ప్రజాప్రతినిధి వేసిన పన్నాగం విఫలమైంది. రెవెన్యూ రికార్డులతో పాటు హెచ్ ఎం డి ఏ రికార్డుల్లోనూ ఇది స్పష్టంగా చెరువుగా ఉన్నప్పటికీ అక్రమార్కులు తెగబడ్డారు.

**రేకుల గోడలతో చెరువు మాయం**

ఈ చెరువు కనిపించకుండా ఒక బడా రియల్ ఎస్టేట్ సంస్థ ఏకంగా 20 అడుగుల ఎత్తులో రేకులతో ప్రహరీ నిర్మించింది. లోపల చెరువు ఉందనే విషయం తెలియకుండా నాలుగు ఎకరాలకు ఫెన్సింగ్ వేసింది. మరో నిర్మాణ సంస్థ మూడు ఎకరాలను ఆక్రమించగా.. స్థానిక మాజీ ప్రజాప్రతినిధి ఒకరు ఎకరానికి పైగా స్థలాన్ని కబ్జా చేసి ఇతరులకు అమ్మేశారు. ఇలా మొత్తం ఎనిమిది ఎకరాలకు పైగా ఉన్న నాగిరెడ్డి కుంటను ప్లాట్లుగా మార్చి సొమ్ము చేసుకునేందుకు సిద్ధమయ్యారు.

**హైడ్రా బోర్డుల ఏర్పాటు**

స్థానికుల ఫిర్యాదుతో కదిలిన హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపారు. అక్రమంగా నిర్మించిన రేకుల గోడలు.. ప్రీకాస్ట్ ఇటుకల ప్రహరీలను.. తాత్కాలిక గదులను పూర్తిగా కూల్చివేశారు. అనంతరం చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేసి హైడ్రా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. సకాలంలో స్పందించి చెరువును కాపాడిన అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అక్రమ కట్టడాల పట్ల రాజీ పడే ప్రసక్తే లేదని అధికారులు హెచ్చరించారు.



# అసెంబ్లీలో బీసీల ఊసే లేదు

**హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలం..**

**సబ్ ప్లాన్.. ఫీజుల బకాయిలపై తేలని స్పష్టత..**

**బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్**

**హైదరాబాద్, మార్చి 31 (మనసులో మాట):**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బీసీలను తీవ్ర నిరాశకు గురిచేశాయని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. మంగళవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల డిమాండ్లపై కనీసం చర్చించకుండా.. వారికి జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దకుండా సభను ముగించడం దారుణమన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని మండిపడ్డారు.

**తప్పిన మాట.. అందని నిధులు**

జ్యోతిబాపూలే పేరుతో బీసీ సబ్ ప్లాన్ చట్టాన్ని తెస్తామని.. ఏటా 20 వేల కోట్లు కేటాయిస్తామని చెప్పి ఇప్పుడు మాట మారుస్తున్నారని విమర్శించారు. గత రెండు సంవత్సరాల్లో కేవలం నామమాత్రపు నిధులు కేటాయించి.. అందులోనూ సగం కూడా ఖర్చు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజుల రీయింబర్స్ మెంట్ నిధులు రాక విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్రభుత్వంలో కనీసం చలనం లేదని ధ్వజమెత్తారు. ఉన్నత విద్యను అభ్యసించే పేద విద్యార్థుల ఉసురు పోసుకోవద్దని హితవు పలికారు.

**పరిశ్రమల ఏర్పాటులో అన్యాయం**

సూక్ష్మ.. చిన్న.. మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటు కోసం ఎస్సీ.. ఎస్టీ.. వికలాంగులకు రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో నంబర్ ఆరు విడుదల చేశారని.. కానీ ఇందులో బీసీలను విస్మరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బీసీల అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న 7500 కోట్ల ఫీజుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో ఏప్రిల్ నెల మొత్తం బీసీ ఉద్యమాల మాసంగా మారుస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుజ్జ కృష్ణ.. కుందారం గణేష్ చారి.. కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్.. పిట్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానం శక్తి అయితే.. లైబ్రేరియన్లు ఎందుకు నిర్లక్ష్యం చేయబడ్డారు?

గ్రంథాలయాలు జ్ఞానానికి వెన్నెముక. అవి చరిత్రను సంరక్షిస్తాయి, సమాచారానికి ప్రాప్యతను కల్పిస్తాయి మరియు నేర్చుకోవడానికి, అభివృద్ధి చెందడానికి, ఆవిష్కరణలు చేయడానికి ప్రజలకు సాధనాలను అందిస్తాయి. కానీ ఈ సంస్థల గుండె వద్ద ఉన్న నిపుణులు, గ్రంథపాలకులు (లైబ్రేరియన్లు), సమాచార సంపన్న సమాజాలను రూపొందించడంలో వారు పోషించే కీలక పాత్ర ఉన్నప్పటికీ, తరచుగా నిర్లక్ష్యం చేయబడుతున్నారు, తక్కువ అంచనా వేయబడుతున్నారు. "జ్ఞానమే సర్వస్వం" అని చెప్పుకునే మన సమాజం, ఆ జ్ఞానాన్ని అందించే గ్రంథపాలకులను మాత్రం ఎందుకు మరచిపోతుంది?

### లైబ్రేరియన్ల నిశ్శబ్ద ప్రభావం.. కనిపించని యోధులు

గ్రంథపాలకులు పుస్తకాలను నిర్వహించడం లేదా రికార్డులను భద్రపరచడం మాత్రమే చేయరు. వారు విద్యార్థులను పరిశోధనలో మార్గనిర్దేశం చేస్తారు. సంక్లిష్ట సమాచార వ్యవస్థలను నావిగేట్ చేయడంలో కమ్యూనిటీలకు సహాయపడతారు, అక్షరాస్యత మరియు విమర్శనాత్మక ఆలోచనను పెంపొందిస్తారు. నేటి డిజిటల్ యుగంలో వారి పాత్ర మరింత కీలకంగా మారింది.

"లైబ్రేరియన్లు విద్యా భాగస్వాములు" అని ఎన్ సి ఈఆర్టీ జర్నల్‌లో ప్రచురితమైన ఒక వ్యాసం వివరిస్తుంది. వారు సమాచార మరియు డిజిటల్ అక్షరాస్యతను బోధిస్తారు, విచారణ-ఆధారిత అభ్యాసాన్ని ప్రోత్సహిస్తారు, బోధన మరియు అభ్యాసం కోసం సాంకేతికతను ఉపయోగించడంలో సహాయపడతారు, చదివే అలవాటును మరియు జీవితకాల అభ్యాసాన్ని పెంపొందిస్తారు. పాఠ్యాంశాల అభివృద్ధిలో వారు కళాశాల నిర్వాహకులు మరియు అధ్యాపకులతో సహకరిస్తారు. ప్రతి విజయవంతమైన విద్యార్థి, పరిశోధకుడు లేదా ప్రొఫెషనల్ తమ సాధనలో కొంత భాగాన్ని గ్రంథపాలకుల మార్గదర్శకత్వానికి రుణపడి ఉంటారు. కానీ వారి సహకారాలు తరచుగా కనిపించవు. "జ్ఞానాన్ని పొందడం ఒక కళ, దానిని అందించడం మరో కళ" - ఈ రెండో కళను ప్రదర్శించేవారే గ్రంథపాలకులు, కానీ వారి కళకు సరైన గుర్తింపు దొరకడం లేదు.

**"జ్ఞానానికి విలువ లేని సమాజంలో, జ్ఞాన సంరక్షకులకు విలువ ఉండదు" అనే నానుడి ఇక్కడ నిజమవుతుంది.**

లైబ్రేరియన్లు పుస్తకాలు మరియు అభ్యాసం పట్ల ప్రేమతో పనిచేస్తారని ఒక సాధారణ కథనం ఉంది. అభిరుచి ప్రశంసనీయమే అయినప్పటికీ, అధ్యాపకులతో సమానంగా జీతం ఉన్నప్పటికీ అధికారిక హోదా మాత్రం కరువైంది. ఇప్పటికీ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో గ్రంథ పాలకులను లైబ్రేరియన్లు గానే పరిగణిస్తున్నారు. కానీ, అధ్యాపకులతో సమానంగా అర్హత ఉన్నప్పటికీ అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా ఇప్పటికీ గ్రంథ పాలకులకు అధికారిక హోదా ఉన్నత విద్యాశాఖ ఇంతవరకు ఇవ్వలేదు. దురదృష్టకరమైన విషయం ఏమిటంటే ఇంకా కూడా కొంతమంది ప్రిన్సిపాల్సు గ్రంథ పాలకులను నాన్ టీచింగ్ సిబ్బందితో సమానంగా చూస్తున్నారు. దేశంలోని అన్ని ఇతర రాష్ట్రాలలో గ్రంథపాలకులను టీచింగ్ సిబ్బంది అనే కాకుండా, అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా అధికారిక హోదా ఉంది.



### ఆధునిక లైబ్రేరియన్లు.. కొత్త సవాళ్లు

"సాంకేతికత మారవచ్చు, కానీ మానవ మార్గదర్శకత్వం యొక్క అవసరం ఎప్పటికీ మారదు" - ఈ మాటను లైబ్రేరియన్లు నిరూపిస్తున్నారు. వారు ఇప్పుడు డిజిటల్ రిసోర్స్‌ల నిర్వాహకులు, డేటా అనలిస్టులు, ఇన్ఫర్మేషన్ ఆర్కిటెక్ట్‌లుగా మారుతున్నారు.

వ్యక్తిత్వ వికాసం, ఉన్నత విద్యా సంస్థల బలోపేతం, ఉన్నత విద్య అంతర్జాతీయీకరణ, విద్యార్థులకు నిర్దిష్ట నైపుణ్యాలు మరియు విలువలు, పరిశోధకులు మరియు ఉపాధ్యాయులకు ప్రేరణ, ఉన్నత విద్యలో సమానత్వం మరియు సమగ్రత వంటి 21వ శతాబ్దపు సవాళ్లను లైబ్రరీలు సమర్థవంతంగా ఎదుర్కోగలవు .

డాక్టర్ సుంకరి రాజారామ్
సెల్:7799910222

### చర్య లేకుండా గౌరవం.. ఖాళీ ప్రశంసల విషాదం

లైబ్రేరియన్లను ప్రత్యేక కార్యక్రమాల సమయంలో గుర్తించవచ్చు, ప్రసంగాలలో ప్రస్తావించవచ్చు, మీడియాలో ప్రశంసించవచ్చు. కానీ ఈ సంజ్ఞలు వారి పని పరిస్థితులను లేదా వృత్తిపరమైన స్థితిని మెరుగుపరచడంలో పెద్దగా సహాయపడవు. ఆచరణాత్మక మద్దతు లేకుండా గుర్తింపు, శిక్షణ అవకాశాలు, కెరీర్ వృద్ధి - ఖాళీగా ఉంటుంది మరియు వారి నిజమైన విలువను ప్రతిబింబించడంలో విఫలమవుతుంది.

### ముందుకు సాగే దారి.. పరిష్కార మార్గాలు

లైబ్రేరియన్ల సమస్యలకు పరిష్కారాలు అనేకం ఉన్నాయి, కానీ వాటిని అమలు చేయడానికి రాజకీయ సంకల్పం అవసరం. జ్ఞానం నిజంగా శక్తి అయితే, లైబ్రేరియన్లు అదృశ్యంగా ఉండకూడదు. వారిని గౌరవించాలి, సాధికారత కల్పించాలి, అభ్యాసం మరియు మేధో వృద్ధికి రూపశిల్పులుగా జరుపుకోవాలి. "ఒక సమాజం యొక్క నాగరికతను దాని లైబ్రరీలు మరియు లైబ్రేరియన్ల పట్ల చూపించే గౌరవంతో కొలవవచ్చు"లి - ఈ మాటను మనం ఎప్పటికీ మరచిపోకూడదు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేసే గ్రంథపాలకులకు అసిస్టెంట్ ప్రొఫెసర్ గా అధికార హోదా ఇవ్వాలని కోరుతున్నారు. లైబ్రేరియన్ల పట్ల మన నిర్లక్ష్యం, మన స్వంత భవిష్యత్తు పట్ల మనం చూపించే నిర్లక్ష్యం. ఎందుకంటే వారు లేని సమాజం, గతం లేని వ్యక్తి లాంటిది - దారి తెలియని అంధకారంలో సంచరించేవాడు. ఆ అంధకారం నుండి బయటపడాలంటే, జ్ఞాన సంరక్షకులకు న్యాయం చేయాల్సిందే.




# బాసర అభివృద్ధికి కట్టుబడి ఉన్న సర్కారు

**ఆరో తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక.. పటిష్ట ఏర్పాట్లు..**

**గోదావరి పుష్కరాలకు సిద్ధమవుతున్న పుణ్యక్షేత్రం..**

**రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు**



**బాసర, మార్చి 31 (మనసులో మాట):**

నిర్మల్ జిల్లాలోని బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక.. పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు తెలిపారు. ఏప్రిల్ 6న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర ఆలయానికి రానున్న నేపథ్యంలో.. మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి ఏర్పాట్లను సమీక్షించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారని వెల్లడించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు.

### ఆధ్యాత్మిక శోభతో కొత్త నిర్మాణాలు

బాసర ఆలయానికి దేశవ్యాప్తంగా చారిత్రాత్మక గుర్తింపు ఉందని.. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని కమిషనర్ పేర్కొన్నారు. కొత్తగా చేపట్టబోయే నిర్మాణ ప్రాంతాలను.. శంకుస్థాపన స్థలాలను ఆయన స్వయంగా పరిశీలించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సకల వసతులు కల్పించాలని ఆదేశించారు. పనుల ప్రారంభోత్సవాల కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

### పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లు

రానున్న గోదావరి పుష్కరాల కోసం బాసరలో భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు హనుమంతరావు వివరించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పాత పుష్కర ఘాట్ల మరమ్మతులతో పాటు కొత్త ఘాట్లు నిర్మిస్తామని చెప్పారు. మౌలిక సదుపాయాల నిర్మాణ పనులను ఇప్పటి నుండే వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాల నిర్వహణను తాను స్వయంగా పర్యవేక్షిస్తానని తెలిపారు. కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని శాఖల అధికారులను సమాయత్తం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్.. సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్.. ఈవో విజయరామారావు పాల్గొన్నారు.

# మహిళల ప్రగతికి 'మహాలక్ష్మి' భరోసా!

- పది వేల కోట్లు ఆదా చేసిన మహిళా లోకం..
- ఆర్టీసీ బలోపేతానికి ప్రభుత్వం కొత్త ప్రణాళిక..
- మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, మార్చి 31 (మనసులో మాట):**

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు. డిసెంబర్ 9.. 2023న ప్రారంభమైన మహాలక్ష్మి పథకం అద్భుత ఫలితాలను ఇస్తోందని వెల్లడించారు. ఇప్పటి వరకు 290 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించి.. సుమారు 10 వేల కోట్ల రూపాయలను ఆదా చేసుకున్నారని తెలిపారు. మహిళలను కేవలం ప్రయాణికులుగా కాకుండా.. ఆర్టీసీకి యజమానులుగా చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

### బస్సుల నిర్వహణ.. కార్మికుల కృషి

రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజూ 65 లక్షల మంది ప్రయాణిస్తుండగా.. అందులో 40 లక్షల మంది మహిళలే ఉండటం విశేషమని మంత్రి చెప్పారు. 97 డిపోల పరిధిలో రోజూ 35 లక్షల కిలోమీటర్లు బస్సులు తిరుగుతున్నాయని వివరించారు. ఈ భారీ లక్ష్యాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్న డ్రైవర్లు.. కండక్టర్లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా రాఖీ వంటి పండుగ దినాల్లోనూ కుటుంబాలకు దూరంగా ఉండి సేవలందించిన కార్మికుల కృషి వెలకట్టలేనిదని కొనియాడారు.




### భవిష్యత్తు ప్రణాళికలు.. సంక్షేమం

ఆర్టీసీని రాష్ట్రంలోని ప్రతి మూలకు చేర్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తోందని పొన్నం తెలిపారు. ఇప్పటికే హైదరాబాద్‌లో 340 కొత్త రూట్లలో బస్సులను ప్రారంభించామని.. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని సర్వీసులు అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేశారు. ఎలక్ట్రిక్ బస్సుల విషయంలో కొందరు కావాలని తప్పుదోవ పట్టిస్తున్నారని.. అటువంటి చర్యలు మానుకోవాలని హెచ్చరించారు. కార్మికుల బకాయిలను తీరుస్తున్నామని.. యూనియన్ల ఏర్పాటు.. ఆర్టీసీ విలీనం అంశాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని వెల్లడించారు.

# ప్రజావాణి సమస్యల సత్వర పరిష్కారం.. బాధితులకు అండ!

**ఇందిరమ్మ ఇళ్లు.. పెన్షన్ల దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి..**

**ఆర్టీసీ కార్మికుల విధులకు కమిటీ నిర్ణయమే కీలకం..**

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్, మార్చి 31 (మనసులో మాట):**

మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌లో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. సమస్యల పరిష్కారం కోసం వచ్చిన బాధితులతో నేరుగా మాట్లాడి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని.. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు. ప్రజలు ఇచ్చే వినతిపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి.. వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

### ఇందిరమ్మ ఇళ్లు.. భూ సమస్యలపై ఆరా

ముఖ్యంగా ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం.. పెన్షన్ల సమస్యలు.. ధరణి ద్వారా భూ రికార్డుల్లో ఉన్న ఇబ్బందులపై ఆయన అధికారులతో చర్చించారు. భూ భారతిలో తలెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. వినతులు ఇచ్చేందుకు వచ్చిన ప్రతి ఒక్కరి సమస్యను సావధానంగా విని.. పరిష్కార దిశగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

### ఆర్టీసీ కార్మికులకు హామీ

ఆర్టీసీలో వివిధ కారణాల వల్ల శాశ్వతంగా ఉద్యోగాలు కోల్పోయిన వారు.. తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని మంత్రిని కోరారు. వీరి సమస్యను త్రిమెన్ కమిటీ పరిశీలిస్తుందని.. కమిటీ నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి వారికి హామీ ఇచ్చారు. ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డితో కలిసి దరఖాస్తుల పురోగతిపై చర్చించారు. పోలీస్ కేసులకు సంబంధించిన ఫిర్యాదులపై కూడా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# మీరు వాడుతున్న తేనె స్వచ్ఛమైనదేనా..? ఇలా సులభంగా గుర్తించండి..!

తేనెను తీసుకోవడం వల్ల మనకు ఎలాంటి ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. ఎన్నో రకాల విటమిన్లు, మినరల్స్, పోషకాలకు తేనె నిలయం. పలు అనారోగ్యాలను తగ్గించడంలో, శరీరానికి శక్తినివ్వడంలో తేనెకు అధిక ప్రాధన్యత ఉంది. ఆయుర్వేదంలోనూ తేనెను పలు ఔషధాలతోపాటుగా ఇస్తారు. అయితే ప్రస్తుత తరుణంలో తేనె వాడకం ఎక్కువవడంతో వ్యాపారులు దాన్ని కూడా కల్తీ చేసి మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో ప్రజలకు స్వచ్ఛమైన తేనె ఏదో నకిలీ తేనె ఏదో గుర్తించడం కష్టతరమైంది. అయితే పలు సూచనలు పాటిస్తే నకిలీ తేనెను ఇట్టే గుర్తించవచ్చు. దీంతో ఆరోగ్యంపై ప్రభావం పడకుండా జాగ్రత్తగా ఉండవచ్చు.

**నీటిలో కలిపితే..**

మీరు కొన్న తేనె అసలుదో, నకిలీదో గుర్తించాలంటే దాన్ని ఒక టేబుల్ స్పూన్ మోతాదులో తీసుకుని ఒక గ్లాస్ నీటిలో వేయాలి. నకిలీ తేనె అయితే వెంటనే నీటిలో కరుగుతుంది. అసలు తేనె గ్లాస్ అడుగు భాగంలోకి చేరుతుంది. అంతే తప్ప నీటిలో అంత త్వరగా కరగదు. అలాగే ఒక కాటన్ బాల్‌ను తీసుకుని దాన్ని తేనెలో ముంచాలి. అనంతరం దానికి అగ్గిపుల్లతో నిప్పు పెట్టాలి. అసలు తేనె అయితే కాటన్ బాల్ మండుతుంది. నకిలీ తేనె అయితే కాటన్ బాల్ మండదు. అదేవిధంగా ఒక తేనె చుక్కను గోరుపై వేసుకోవాలి. ఆ చుక్క గోరుపై అటు ఇటు కదిలితే అది నకిలీ తేనె అన్నమాట. అదే ఆ చుక్క కదలకుండా స్థిరంగా ఉంటే ఆ తేనెను అసలైందిగా భావించాలి.

**నురగ వచ్చిందంటే..**

ఇక సాధారణంగా మొలాసిస్, మొక్కజొన్న పిండి తదితర పదార్థాలను ఉపయోగించి నకిలీ తేనెను తయారు చేస్తారు. ఈ క్రమంలో నకిలీ తేనెను గుర్తించడం చాలా సులభమే అని చెప్పవచ్చు. కొద్దిగా తేనె తీసుకుని దానికి 2, 3 చుక్కల వెనిగర్ ఎస్సెన్స్ కలపాలి. అనంతరం వాటిని బాగా మిక్స్ చేయాలి. ఇలా వచ్చిన మిశ్రమం ఎక్కువగా నురగను విడుదల చేస్తుంటే దాన్ని నకిలీ తేనెగా గుర్తించాలి. ఎందుకంటే నకిలీ తేనె కోసం ఉపయోగించే పదార్థాల్లో చక్కెర కూడా ఉంటుంది. ఇది వెనిగర్‌తో కలిసినప్పుడు నురగలాంటి ద్రవాన్ని ఇస్తుంది. అసలైన తేనె ఇలా నురగను ఇవ్వదు. అలాగే కొద్దిగా తేనెను తీసుకుని బొటనవేలిపై వేయాలి. అనంతరం దాన్ని జాగ్రత్తగా పరిశీలించాలి. ఆ తేనె చుక్క వేలిపై చుట్టూ విస్తరిస్తే దాన్ని నకిలీ తేనెగా గుర్తించాలి.



**తేనెకు అసలు ఎక్స్‌పైరీ ఉండదు..**

ఇక సాధారణంగా స్వచ్ఛమైన తేనె అయితే అసలు ఎక్స్‌పైరీ ఉండదు. కానీ మనకు మార్కెట్‌లో లభించే తేనెలో కొందరు రసాయనాలు కలుపుతారు. కనుక మనం కొనే తేనెకు ఎక్స్‌పైరీ ఉంటుంది. కానీ సహజసిద్ధంగా కొన్న తేనె అయితే ఎన్ని రోజులు ఉన్నా పాడవదు. రోజులు గడిచే కొద్దీ ఇంకా రుచి పెరుగుతుంది. మార్కెట్‌లో మీరు తేనె కొంటే వీలైనంత వరకు బ్రాండెడ్ కంపెనీలకు చెందిన తేనె అయితే మంచిది. అది కల్తీ అయ్యే అవకాశాలు తక్కువగా ఉంటాయి. ఇలా పలు సూచనలు పాటిస్తే నకిలీ తేనెను గుర్తించడంతోపాటు దాన్ని కొనకుండా జాగ్రత్త పడవచ్చు.

# రోజూ ఒక నారింజ పండు తింటే డిప్రెషన్ తగ్గుతుందా?



నారింజ పండ్లలో అనేక పోషకాలు పుష్కలంగా ఉండటం వల్ల వాటిని సూపర్ ఫుడ్ అంటారు. అవి శరీరాన్ని అనేక వ్యాధుల నుండి రక్షిస్తాయి. నారింజ పండ్లను చర్మానికి కూడా మంచివిగా భావిస్తారు. ఈ ప్రయోజనాలతో పాటు, రోజు నారింజ పండ్ల వినియోగం మానసిక స్థితిని మెరుగుపరుస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. రోజూ ఒక నారింజ పండు తినడం వల్ల డిప్రెషన్ ప్రమాదం 20 శాతం తగ్గుతుందని ఇటీవల ఓ అధ్యయనంలో తేలింది.

**మానసిక స్థితి ఎలా మెరుగుపడుతుంది?**

నారింజ పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. విటమిన్ సి న్యూరాన్ల సరైన పెరుగుదలకు సహాయపడుతుంది. ఇంకా, ఇది కణాల మధ్య కమ్యూనికేషన్‌ను వేగవంతం చేయడానికి ఒక రక్షణ పొరను ఏర్పరుస్తుంది. విటమిన్ సి మెదడులోని కీలక రసాయనాల స్రావాన్ని నియంత్రిస్తుంది. వాటి ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. ఆరోగ్యకరమైన రక్త నాళాలను నిర్వహించడానికి, మెదడు పనితీరును మెరుగుపరచడానికి, వయసు పెరిగే కొద్దీ ఆరోగ్యకరమైన రక్త నాళాలను నిర్వహించడానికి ఇది చాలా అవసరం. నారింజ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉన్నందున, వాటిని తినడం వల్ల విటమిన్ సి రోజువారీ అవసరాన్ని కూడా తీరుస్తుంది. అంతేకాకుండా, మానసిక స్థితిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

**నారింజ తినడం వల్ల కలిగే ఇతర ప్రయోజనాలు**

నారింజ పండ్లలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతాయి. వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తాయి. ఇంకా, నారింజ పండ్లను తినడం వల్ల మొటిమలకు చికిత్స చేయడంలో, మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఫలితంగా చర్మం స్పష్టంగా, ప్రకాశవంతంగా ఉంటుంది .

నారింజ పండ్లు తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. క్రమం తప్పకుండా తినడం వల్ల కాలానుగుణ ఫ్లూ, బ్యాక్టీరియా, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది.

నారింజ పండ్లను గుండె ఆరోగ్యానికి మంచి పండుగా పరిగణిస్తారు. నారింజ పండ్లలోని పొటాషియం, ఫైబర్ గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి.

రోజూ నారింజ పండ్లు తినడం వల్ల ఎముకలు బలపడతాయి. నారింజ పండ్లలో విటమిన్ సి, కాల్షియం, భాస్వరం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి ఎముకలను ఆరోగ్యంగా, బలంగా ఉంచడానికి సహాయపడతాయి.

# కాల్షియం లోపం.. ఈ లక్షణాలతో జాగ్రత్త.!

శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి కాల్షియం చాలా అవసరం. చిన్న పిల్లల నుండి పెద్దల వరకు అన్ని వయసుల వారికి కాల్షియం చాలా అవసరం. బలమైన ఎముకలను నిర్మించడం, గుండెతో సహా కండరాల సంకోచాలను నియంత్రించడం, బలమైన దంతాలు కలిగి ఉండటం లేదా ఆరోగ్యకరమైన నాడీ వ్యవస్థను నిర్వహించడం వంటి వాటికి కాల్షియం చాలా ముఖ్యం. తేలికపాటి కాల్షియం లోపం అలసట లేదా అసౌకర్యాన్ని కలిగించవచ్చు. దీర్ఘకాలిక, తీవ్రమైన లోపాలు గుండె సమస్యలకు దారితీయవచ్చు. కాల్షియం స్థాయిలు పడిపోయినప్పుడు ఈ లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయని నిపుణులు అంటున్నారు..

**తిమ్మిర్లు:**

కండరాల నొప్పి, కదలిక సమయంలో తొడలు, చేతుల్లో నొప్పి కలుగుతుంది. ఇందులో చేతులు, పాదాలు, కాలి వేళ్లలో తిమ్మిరి, జలదరింపు కూడా ఉండవచ్చు. కండరాల పనితీరుకు కాల్షియం చాలా ముఖ్యమైనది. కాల్షియం స్థాయిలు తక్కువగా ఉంటే, కండరాలు సరిగ్గా పనిచేయవని నిపుణులు అంటున్నారు.

**అలసిపోయినట్లు అనిపించడం:**

తక్కువ కాల్షియం స్థాయిలు తీవ్రమైన అలసటకు కారణమవుతాయి. ఇందులో శక్తి లేకపోవడం, నీరసం వంటి భావన కూడా ఉంటుంది. ఇది నిద్రలేమికి కూడా దారితీస్తుంది. కాల్షియం లోపం వల్ల తల తిరగడం, మతిమరుపు, గందరగోళం వంటి ప్రమాదం కూడా పెరుగుతుంది.

**పెళుసైన గోర్లు:**

గోళ్లను ఉపయోగించి కాల్షియం స్థాయిలను గుర్తించవచ్చని నిపుణులు అంటున్నారు. శరీరంలో కాల్షియం లేకపోతే, గోళ్లు పెళుసుగా మారుతాయని, గోళ్ల చివరలు విరిగిపోతాయని చెబుతారు.

**దంతక్షయం :**

కాల్షియం పంటి ఎనామిల్‌లో ఒక ముఖ్యమైన భాగం. ఇది ఎనామిల్‌ను రక్షిస్తుంది. తగినంత కాల్షియం లేకపోతే, ఎనామిల్ బలహీనపడుతుందని, దంతక్షయం వంటి సమస్యలకు దారితీస్తుంది. కాల్షియం లోపం వల్ల జుట్టు విరిగిపోయి ముక్కలుగా రాలిపోతుంది. తామర, చర్మం వాపు, దురద లేదా పొడి మచ్చలు సంభవించవచ్చు.

**ఆర్థరైటిస్:**

బలమైన, ఆరోగ్యకరమైన ఎముకలకు కాల్షియం చాలా ముఖ్యమైనది. దీర్ఘకాలిక కాల్షియం లోపం ఎముకలను బలహీనపరుస్తుందని, ఆర్థరైటిస్ వంటి పరిస్థితులకు దారితీస్తుందని చెబుతారు.

**కాల్షియం కోసం ఏం తినాలి?**

కాల్షియం పొందడానికి మీరు ప్రతిరోజూ కొన్ని ఆహారాలు తినాలని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా పాలు, పెరుగు, జున్ను, సలాడ్, కాలే వంటి ఆకుపచ్చ కూరగాయలు తీసుకోవాలి. బాదం, సోయా ఉత్పత్తులు, టోఫు, జున్ను కూడా తీసుకోవచ్చు. సాల్మన్, సార్డిన్ వంటి చేపలను కూడా తినాలని నిపుణులు సూచిస్తున్నారు.





# డయాబెటిస్ పేషెంట్స్ స్వీట్ కార్న్ తినవచ్చా?

డయాబెటిస్ పేషెంట్స్ తమ ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. తీపి పదార్థాలు అస్సలు తీసుకోకూడదు. ఎందుకంటే, దీని వల్ల ఆరోగ్యం మరింత దిగజారిపోతుంది. శీతాకాలంలో చాలా మంది స్వీట్ కార్న్‌ను తినడానికి ఇష్టపడతారు. కానీ, మధుమేహ వ్యాధిగ్రస్తులు దీనిని తినడం ఆరోగ్యానికి మంచిదేనా? స్వీట్ కార్న్ తింటే ఏమవుతుందో ఇప్పుడు తెలుసుకుందాం..

**డయాబెటిస్ పేషెంట్స్ స్వీట్ కార్న్ తినవచ్చా?**

శీతాకాలంలో, చాలా మంది స్వీట్ కార్న్‌ను ఉడికించి ఉప్పు, కారం వేసుకుని తింటారు. కొంతమంది దీనిని సలాడ్‌లు, కూరగాయలలో కూడా ఉపయోగిస్తారు. ఇది ఆరోగ్యానికి ఎంత ఉపయోగకరంగా ఉంటుందో అంతే రుచికరంగా ఉంటుంది. స్వీట్ కార్న్‌లో ఇనుము, జింక్, రాగి, మాంగనీస్, సెలీనియం, విటమిన్ సి, విటమిన్లు బి1, బి2, బి3, బి6, ఎ2 వంటి ఖనిజాలు ఉంటాయి. ఈ పోషకాలన్నీ అనేక వ్యాధుల నుండి రక్షిస్తాయి. శరీర పోషక అవసరాలను తీర్చడంలో సహాయపడతాయి.

ఆరోగ్య నిపుణుల ప్రకారం, డయాబెటిస్ పేషెంట్స్ స్వీట్ కార్న్‌ను మితంగా తినవచ్చు. ఎందుకంటే ఇందులో ఫైబర్ ఉంటుంది. ఇది రక్తంలో చక్కెరను అదుపులో ఉంచడానికి సహాయపడుతుంది. అయితే, దీనిని ఉడికించిన లేదా కాల్చిన ఫైబర్ అధికంగా ఉండే కూరగాయలతో మితంగా తినాలని నిపుణులు సూచిస్తున్నారు.

స్వీట్ కార్న్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కార్బోహైడ్రేట్ల జీర్ణక్రియను నెమ్మదిస్తుంది. రక్తంలో చక్కెరలో ఆకస్మిక పెరుగుదలను నివారిస్తుంది. ఇది శక్తికి మంచి మూలం. బి విటమిన్లు, మెగ్నీషియం, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు జీవక్రియను నియంత్రించడంలో సహాయపడతాయి. ఉడికించిన మొక్కజొన్నలో గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.



# పారా ఆర్చర్ ఆఫ్ ది ఇయర్‌గా శీతల్

**ఢిల్లీ :** భారత యువ పారా ఆర్చర్ శీతల్ దేవీకి అరుదైన గుర్తింపు దక్కింది. 19 ఏండ్ల ఈ జమ్మూకశ్మీర్ అమ్మాయి 2025 సంవత్సరానికి గాను 'పారా ఆర్చర్ ఆఫ్ ది ఇయర్'గా ఎంపికైనట్టు వరల్డ్ ఆర్చరీ ప్రకటించింది. నిరుడు గ్వాంగ్జూలో జరిగిన వరల్డ్ పారా ఆర్చరీ చాంపియన్‌సిప్‌లో స్వర్ణం గెలిచిన మొదటి మహిళా ఆర్మ్‌లెస్ (చేతుల్లేని) ఆర్చర్‌గా రికార్డులకెక్కిన ఆమె నిలకడగా రాణిస్తుండటంతో వరల్డ్ ఆర్చరీ శీతల్‌కు ఈ అవార్డును ప్రకటించింది. వరల్డ్ చాంపియన్‌లో స్వర్ణమే గాక శీతల్.. పారిస్ పారాలింపిక్స్‌లో మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో కాంస్యం, వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లోనే మహిళల టీమ్ సిల్వర్, మిక్స్‌డ్ టీమ్ కాంస్యంతో సత్తాచాటింది. ఇక 'ఆర్చర్ ఆఫ్ ది ఇయర్'గా టర్కీకి చెందిన ఎమిర్కన్ హేనీ ఎంపికైంది.



# ప్రీతి, దీపక్ శుభారంభం

**ఢిల్లీ :** సోమవారం నుంచి మంగోలియాలో ప్రారంభమైన ఆసియా బాక్సింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో భారత బాక్సర్లు శుభారంభం చేశారు. యువ బాక్సర్ ప్రీతి పవార్‌తో పాటు దీపక్ తొలి రౌండ్ బౌట్‌లో తమ ప్రత్యర్థులను చిత్తుచేసి విజయాలతో రెండో రౌండ్‌కు ముందంజవేశారు. మహిళల 54 కిలోల విభాగంలో ప్రీతి.. 5–0తో కజకిస్థాన్ బాక్సర్ ఎలీనా బజరోవను చిత్తుచేసి ఏకపక్ష విజయం సాధించింది. పురుషుల 70 కిలోల విభాగంలో దీపక్.. 3–2తో ఖవస్బెక్ అసదుల్లెవ్ (ఉజ్బెకిస్థాన్)ను ఓడించాడు.



# పంజాబ్ పంజా.. టైటాన్స్ విలవిల!

## అరంగేట్రంలోనే అదరగొట్టిన కూపర్..

### ఆఖరి వరకు ఉత్కంఠ.. మూడు వికెట్ల తేడాతో గెలుపు..



**పంజాబ్, మార్చి 31:** మొదటి వికెట్ త్వరగా పడింది.. ఆ తర్వాత కాసేపటికే కీలక బ్యాటర్లు పెవిలియన్ చేరారు. లక్ష్యం కష్టంగా మారి ఓటమి తప్పదనుకున్నారంతా! కానీ ఆ అరంగేట్ర కుర్రాడికి మాత్రం అదొక్కటే ఇష్టం లేదు. గుజరాత్ బౌలర్ల పాలిట సింహస్వప్నంలా మారి.. ఒంటరి పోరాటంతో పంజాబ్ కింగ్స్ కు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. మంగళవారం రాత్రి ముల్లన్‌పూర్ స్టేడియంలో జరిగిన ఉత్కంఠభరిత పోరులో గుజరాత్ టైటాన్స్ పై పంజాబ్ కింగ్స్ జట్టు మూడు వికెట్ల తేడాతో అద్భుత విజయం సాధించింది.

### రాణించిన గిల్.. బట్లర్..

టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత ఇరవై ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (39).. జోస్ బట్లర్ (39 నాటౌట్) రాణించారు. గ్లెన్ ఫిలిప్స్ (25) కాసేపు మెరుపులు మెరిపించాడు. పంజాబ్ బౌలర్లలో విజయ్ కుమార్ వైశాఖ్ తన అద్భుత బౌలింగ్ తో మూడు వికెట్లు తీసి గుజరాత్ ను గట్టి దెబ్బకొట్టాడు. యజువేంద్ర చాహల్ రెండు వికెట్లు పడగొట్టగా.. మార్కో జాన్సెన్ కు ఒక వికెట్ దక్కింది.

### కూపర్ శివతాండవం.. ప్రసిద్ధ్ బౌలింగ్ మాయ

163 పరుగుల లక్ష్య ఛేదనలో పంజాబ్ కింగ్స్ జట్టుకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య కేవలం ఏడు పరుగులకే వెనుదిరిగాడు. ఆ తర్వాత వచ్చిన ప్రభ్‌సిమ్రన్ సింగ్ (37).. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (18) స్కోరు బోర్డును ముందుకు నడిపించారు. అయితే గుజరాత్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ వరుస వికెట్లతో పంజాబ్ ను వణికించాడు. నేహల్ వధేరా (3).. శశాంక్ సింగ్ (4).. స్టాయినిస్ (0) తీవ్రంగా నిరాశపరిచారు.సరిగ్గా అప్పుడే క్రీజులో పాతుకుపోయిన కూపర్ కొన్నోలీ గుజరాత్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. అరంగేట్ర మ్యాచ్‌లోనే ఆకాశమే హద్దుగా చెలరేగి కేవలం 44 బంతుల్లోనే ఐదు ఫోర్లు.. ఐదు భారీ సిక్సర్లతో 72 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. జాన్సెన్ తొమ్మిది పరుగులు చేసి అవుట్ కాగా.. చివర్లో జేవియర్ బార్ట్‌లెట్ కేవలం ఐదు బంతుల్లోనే పదకొండు పరుగులు చేసి అతనికి అండగా నిలిచాడు. దీంతో మరో ఐదు బంతులు మిగిలి ఉండగానే పంజాబ్ కింగ్స్ ఏడు వికెట్లు కోల్పోయి 165 పరుగులు సాధించి లక్ష్యాన్ని చేరుకుంది. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ అద్భుతంగా బౌలింగ్ చేసి మూడు వికెట్లు తీయగా.. రషీద్ ఖాన్.. వాషింగ్టన్ సుందర్.. అశోక్ శర్మ.. కగిసో రబడ తలా ఒక వికెట్ పడగొట్టారు. మహ్మద్ సిరాజ్ రెండు ఓవర్లలో పదిహేను పరుగులు ఇచ్చి వికెట్లేమీ తీయలేకపోయాడు.







# అయ్యో పాపం..

### ఐపీఎల్ చరిత్రలో అత్యంత నిలకడైన ఆటగాడు సంజు శాంసన్

### సంజు ఖాతాలో చెత్త రికార్డు.. సంజుకు సీఎస్‌కే కలిసి రాలేదా?

**ఢిల్లీ :** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలో అత్యంత నిలకడైన ఆటగాడిగా పేరు తెచ్చుకున్న టీమిండియా కీపర్ సంజు శాంసన్.. ఐపీఎల్ 2026 వేలానికి ముందు ట్రేడ్ డీల్ ద్వారా రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్) నుంచి చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే)లోకి చేరాడు. అయితే కొత్త జట్టు సీఎస్‌కేతో ఆరంభం అతడికి కలిసి రాలేదు. తన మాజీ జట్టు రాయల్స్‌తో జరిగిన మొదటి మ్యాచ్‌లో సంజు కేవలం 6 పరుగులకే పెవిలియన్ చేరారు. ఆర్ఆర్ బౌలర్ నాంద్రే బర్గర్ వేసిన ఇన్నింగ్స్ రెండో ఓవర్ చివరి బంతికి క్లీన్ బౌల్డ్ అయి అభిమానులను నిరాశకు గురిచేశాడు. దాంతో సంజు ఓ చెత్త రికార్డును ఖాతాలో వేసున్నాడు. 2020 నుంచి 2025 వరకు ప్రతి ఐపీఎల్ సీజన్ తొలి మ్యాచ్‌లలో సంజు శాంసన్ అద్భుతంగా ఆడాడు. ప్రతి మ్యాచ్‌లో అర్ధ శతకం లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేస్తూ ఒక అరుదైన రికార్డును కొనసాగించాడు. కానీ ఐపీఎల్ 2026 మొదటి మ్యాచ్‌లో 6 పరుగులకే అవుట్ అవ్వడంతో ఆ రికార్డుకు తెరపడింది. 2020లో సీఎస్‌కేపై 74 పరుగులు, 2021లో పంజాబ్ కింగ్స్‌పై 119 పరుగులు, 2022లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 55 పరుగులు, 2023లో మరోసారి సన్‌రైజర్స్‌పై 55 పరుగులు, 2024లో లక్నో సూపర్ జెయింట్స్‌పై 82 నాటౌట్, 2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 66 పరుగులు చేశాడు. ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు సంజును రూ.18 కోట్ల భారీ మొత్తానికి సీఎస్‌కే కొనుగోలు చేసింది. యెల్లో జెర్సీలో అతడు ఎలా ఆడతాడో అన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. అంతేకాదు 2026 టీ20 వరల్డ్ కప్‌లో అద్భుత ప్రదర్శన చేసిన సంజుపై భారీ



అంచనాలు నెలకొన్నాయి. కానీ తొలి మ్యాచ్‌లోనే తక్కువ స్కోర్ చేయడంతో అభిమానులు నిరాశ చెందారు. తొలి మ్యాచ్‌లోనే సంజు విఫలం కావడంతో సోషల్ మీడియాలో ట్రోల్స్ మొదలయ్యాయి. 'సంజుకు చెన్నై సూపర్ కింగ్స్ జెర్సీ కలిసి రాలేదా?' అని కొందరు, 'రాజస్థాన్ రాయల్స్‌లోనే సంజు బాగుండేవాడు' అని మరికొందరు నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. త్వరలోనే తిరిగి ఫామ్‌లోకి వచ్చి భారీ ఇన్నింగ్స్ ఆడతాడని చెన్నై అభిమానులు ఆశిస్తున్నారు. సంజుకు ఐపీఎల్‌లో మంచి రికార్డు ఉంది. ఇప్పటివరకు 177 మ్యాచ్‌ల్లో 4704 పరుగులు చేశాడు.

మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక KANCHARLA

# వరుస సినిమాలో ప్రభాస్ బిజీ

ప్రస్తుతం స్టార్ హీరోలు ఏడాదికి ఒక సినిమాని రిలీజ్ చేయడానికే భారీగా శ్రమిస్తున్న సమయంలో, పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మాత్రం తన పని తీరుతో ఏకకాలంలో మూడు భారీ ప్రాజెక్టులను నిర్వహిస్తూ చిత్రపరిశ్రమలో చర్చనీయాంశంగా మారారు. ప్రస్తుతం ప్రభాస్ 'స్పిరిట్', 'ఫౌజీ', 'కల్కి 2' వంటి మూడు భారీ బ్జడెట్ చిత్రాల్లో నటిస్తున్నారు. ఈ మూడు సినిమాలు భిన్నమైన కథాంశాలు, వేర్వేరు పాత్రలతో తెరకెక్కుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో ఒకేసారి షూటింగ్‌లలో పాల్గొనడం పెద్ద సవాలే. రెండు మూడు నెలలుగా 'ఫౌజీ', 'స్పిరిట్' షూటింగ్‌లలో నిరంతరం పాల్గొంటున్న ప్రభాస్, ఇప్పుడు 'కల్కి 2' షూటింగ్‌కు కూడా రెడీ అవుతున్నారు. ఇప్పటివరకు ఆయన లేకుండా తీసిన సన్నివేశాలను పూర్తి చేసిన దర్శకుడు నాగ్ అశ్విన్, ఇక నుంచి ప్రభాస్‌తో కూడిన షూటింగ్‌ను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. మూడు సినిమాలు ఒకేసారి చేయడం వల్ల ప్రభాస్ షెడ్యూల్ మరింత బిజీగా మారనుంది. రాత్రింబవళ్లు షూటింగ్‌లతో గడపాల్సి వస్తోంది. ప్రతి సినిమాలో వేర్వేరు లుక్స్, బాడీ లాంగ్వేజ్ అవసరం కావడంతో పాత్రల మధ్య తేడాను కచ్చితంగా చూపించాల్సిన బాధ్యత కూడా ఉంది. ప్రభాస్ పనితీరు ఆయన ప్రొఫెషనల్ కమిట్‌మెంట్‌ను స్పష్టంగా చూపిస్తోంది. గతంలో కూడా 'సలార్', 'కల్కి 2898', 'ఆదిపురుష్' వంటి సినిమాలను ఒకేసారి బ్యాలెన్స్ చేసిన అనుభవం ఆయనకు ఉంది. అయితే ఇప్పుడు పరిస్థితులు మరింత కఠినంగా ఉండటంతో ఆయనపై ఒత్తిడి కూడా పెరిగింది. ప్రస్తుతం పాన్ ఇండియా స్థాయిలో ఉన్న చాలా మంది స్టార్ హీరోలు ఒకేసారి ఒక్క ప్రాజెక్ట్‌పైనే దృష్టి సారిస్తుంటే, ప్రభాస్ మాత్రం తన పని వేగంతో అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారు.















## కథనార్‌తో మళ్లీ బలమైన పాత్రలో అనుష్క

### ట్రైలర్ విడుదల చేసిన చిత్రబృందం



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి 'బాహుబలి' తర్వాత సినిమాల ఎంపికలో జాగ్రత్తగా ముందుకు సాగుతున్న సంగతి తెలిసిందే. అడపాదడపా సినిమాలు చేస్తూ వస్తున్న ఆమె ఇటీవల 'ఘాటీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చినా ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. అయితే ఇప్పుడు భారీ అంచనాల మధ్య మలయాళంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ మూవీ 'కథనార్'తో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. శ్రీ గోకులం మూవీస్ బ్యానర్‌పై గోకులం గోపాలన్ నిర్మాణంలో, దర్శకుడు రోజిన్ థామస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో అనుష్కతో పాటు జయసూర్య, ప్రభుదేవ , సనూప్ సన్, వినీత్, శాండీ మాస్టర్, హరీష్ ఉత్తమన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మలయాళంలో రూపొందుతున్న ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. తాజాగా విడుదలైన 'కథనార్' ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. విజువల్స్, సెట్టింగ్స్, పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ట్రైలర్‌లో అనుష్క కనిపించిన తీరు, ఆమె పాత్రలో ఉన్న గంభీరత, మిస్టరీ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ప్రత్యేకంగా చెప్పాలంటే, ఈ సినిమాలో ఫాంటసీ, హారర్, థ్రిల్లర్ అంశాలను మేళవించి రూపొందించినట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. హాలీవుడ్ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు మేకర్స్ చెబుతున్నారు. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు మరింత పెరిగాయి. 'కథనార్'తో అనుష్క మళ్లీ బలంగా కంబ్యాక్ ఇవ్వాలని అభిమానులు కోరుకుంటున్నారు.

## రామాయణ టీజర్ 2న విడుదల

బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ ప్రధాన పాత్రలో ప్రముఖ దర్శకుడు నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణ'. దాదాపు రూ.3000 కోట్ల బ్జడెట్‌తో రాబోతున్న ఈ చిత్రం దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ఈ సినిమా టీజర్‌కు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ క్లియరెన్స్ ఇచ్చింది. ఈ చిత్రం నుంచి 'రామ' పేరుతో రాబోతున్న ఈ టీజర్ విడుదలకు ముందు సెన్సార్ బోర్డు నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో ఏప్రిల్ 2న టీజర్ విడుదల చేయడానికి మార్గం సుగమమైంది. దీనితో పాటు ఈ టీజర్ నిడివికి సంబంధించిన వివరాలు కూడా వెల్లడయ్యాయి. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, 'రామ' టీజర్ రన్‌టైమ్ 2 నిమిషాల 38 సెకన్లుగా ఉంది. ఈ టీజర్‌కు సెన్సార్ బోర్డు యూనివర్సల్ రేటింగ్ ఇచ్చింది, దీంతో ఈ టీజర్‌ను అన్ని వయసుల వారు థియేటర్‌లలో వీక్షించవచ్చు. ఇప్పటివరకు చిత్రబృందం కేవలం టైటిల్ వీడియోతో పాటు 3 నిమిషాల 3 సెకన్ల నిడివి గల 'రామాయణ: ది ఇంట్రడక్షన్' అనే క్లిప్‌ను మాత్రమే పంచుకుంది. భారీ వీఎఫ్ఎక్స్ హంగులతో కూడిన ఆ వీడియోలో శ్రీరాముడిగా రణబీర్ కపూర్, రావణుడిగా కన్నడ స్టార్ యష్ లుక్‌లకు సంబంధించిన ఫస్ట్ లుక్‌లను చూపించారు. అయితే ఇప్పుడు రాబోతున్న టీజర్ ఎలా ఉండబోతుందని అందరూ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. ఇక ఈ దృశ్యకావ్యం 2026 నవంబర్‌లో దీపావళి కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.




## విమర్శలను పట్టించుకోవడం మానేశా

### నిర్మాత కొణిదెల నిహారిక

తాను ఏం చేసినా కొందరు విమర్శిస్తూనే ఉన్నారని, అందుకే అలాంటివారిని పట్టించుకోవడం మానేసినట్లు నిర్మాత నిహారిక చెప్పారు. ఆమె సొంత బ్యానర్‌పై వస్తోన్న చిత్రం 'రాకాస' సంగీత్ శోభన్, నయన్ సారిక ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు మానస శర్మ దర్శకురాలు. ఈ మూవీ ఏప్రిల్ 3న విడుదల కానుంది. ఈ సందర్భంగా టీమ్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. అందులో నిహారిక మాట్లాడుతూ.. నిర్మాతగా కెరీర్ ప్రారంభించగానే ఎన్నో విమర్శలు ఎదు-రయ్యాయని అన్నారు. కమిటీ కుర్రోళ్లుతో 11 మంది కొత్త వాళ్లను పరిచయం చేశాను. అప్పుడు చాలామంది కామెంట్స్ చేశారు. ఎందుకు చేస్తున్నావు ఇదంతా.. తెలిసిన వాళ్లతో సినిమాలు చేయచ్చు కదా అన్నారు. ఇప్పుడు 'రాకాస' చేస్తుంటే 'కమిటీ కుర్రోళ్లు' లాంటి కథలు చేయచ్చు కదా.. ఇలాంటి వీఎఫ్ఎక్స్‌లు ఎందుకు అన్నారు. చిన్నచిన్న వాళ్లతో సినిమాలు చేయచ్చు కదా అని మరికొందరు అన్నారు. నేనేం చేసినా మాటలు అనేవాళ్లు అంటూనే ఉన్నారు. అందుకే నేను చేయాలనుకున్నది చేస్తూనే ఉంటాను. నిర్మాతగా ప్రతి సినిమా నుంచి నేర్చుకుంటూనే ఉన్నాను. కొణిదెల కుటుంబం నాకు ఎంత ముఖ్యమో నా బ్యానర్ పింక్ ఎలిఫెంట్ ఫ్యామిలీ కూడా అంతే ముఖ్యం అని నిహారిక అన్నారు.



CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861